# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, డిశంబరు 16, 2004

12 వ శా. స. II స. వాల్యూం --VIII నంబరు --2

శక సంవత్సరము - 1926, అగ్రహాయణ - 25

**THURSDAY, THE 16th DECEMBER, 2004**

**12 L.A. II S. VOL-- VIII No. - 2**

25 - Agrahayan , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాజ్‌ఖాన్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

# ( పన్నెండవ శాసనసభ)

( రెండవ సమావేశపు ఎనిమిదవ రోజు )

గురువారము, డిశంబరు **16, 2004**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**16-12-2004**

విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానము గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

5. జీరో అవర్

6. ప్రత్యేక ప్రస్తావన

7. సభా సమక్షములో ఉంచిన పత్రము

8. ప్రభుత్వ బిల్లు

2004, ఆంధ్రప్రదేశ్ రెండవ గ్రేడు భాషాపండితుల (వేతన స్కేలు క్రమబద్ధీ కరణ)బిల్లు

9. సభా కార్యక్రమము

10. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

రాష్ట్రంలో ధరల పెరుగుదల

11. ప్రభుత్వ బిల్లులు

1. 2004, ఆంధ్రప్రదేశ్ వేతనాలు, పింఛను చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు
2. 2004, భారత స్టాంపులు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినవి)

12. చట్టబద్ధ తీర్మానము

2004, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థలు మరియు ఎండోమెంట్ల (సవరణ) ఆర్డినెన్సు

(2004, ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు నెం . 4)

(నిరాకరించబడినది)

13. ప్రభుత్వ బిల్లులు

3. 2004, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థలు మరియు ఎండోమెంట్ల (సవరణ) బిల్లు
4. 2004, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను (సవరణ) బిల్లు
5. 2004, ఆంధ్రప్రదేశ్ రెండవ గ్రేడు భాషాపండితుల (వేతన స్కేలు క్రమబద్ధీ కరణ)బిల్లు

(ప్రతిపాదించబడినవి)

14. ప్రభుత్వ బిల్లులు

1. 2004, ఆంధ్రప్రదేశ్ వేతనాలు, పింఛను చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు
2. 2004, భారత స్టాంపులు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు
3. 2004, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థలు మరియు ఎండోమెంట్ల (సవరణ) బిల్లు
4. 2004, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను (సవరణ) బిల్లు
5. 2004, ఆంధ్రప్రదేశ్ రెండవ గ్రేడు భాషాపండితుల (వేతన స్కేలు క్రమబద్ధీ కరణ)బిల్లు

(ఆమోదించబడినవి)

15. ప్రభుత్వ బిల్లు

1. 2004, ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా సంఘాలు (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానము గురించి

MR.SPEAKER: I have received Adjournment Motions.

1. Adjournment Motion given notice of by Sri N.Janardhan Reddy and others regarding the failure of the Government in providing ex gratia to the families of farmers and handloom weavers who have committed suicide due to severe drought conditions prevailing in the State is disallowed.

2. Other Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding the need for a comprehensive legislation on minimum wages for the anganwadi workers who are in financial crisis is disallowed.

3. One more Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy and others regarding pathetic condition of thousands of anganwadi workers in the State in the absence of a comprehensive Minimum Wages Act is also disallowed.

4. And the other Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi regarding situation arising out of the Supreme Court stay on the Andhra Pradesh High Court orders on the irrigation tenders is also disallowed.

5. The other Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy regarding non reaching of Government assistance to the families of the deceased farmers, handloom weavers and the

poor families of those who died due to starvation and inaction of the Government to overcome low voltage and minimum support price for the agriculture produce is also disallowed.

6. And finally, the Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu regarding acute drinking water scarcity in all the villages of Metpalli Constituency is also disallowed.

Now, we are going to the question hour. Question No.1173. Minister for Home.

*( తెలుగుదేశం, సి.పి.ఐ., సి.పి.ఐ.-ఎం, బి.జె.పి., ఎం.ఐ.ఎం., జనతా పార్టీ సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలుచుని తాము ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్స్‌పై చర్చ జరపవలసిందిగా కోరారు.)*

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): సర్, అంగన్‌వాడీ వర్కర్స్ సమస్య చాలా ప్రాధాన్యత కలిగిన సమస్య. ఆ ఇష్యూ గురించి మాట్లాడాలి.

శ్రీ పి.కేశవ్ (ఉరవకొండ): సర్, రాష్ట్ర రైతాంగం సభవైపు చూస్తున్నారు. ప్రభుత్వం రైతుల ప్రభుత్వంగా చెప్పుకుంటున్నా రైతులు ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు ఎజెండాలో షార్ట్ డిస్కషన్ వుంది. అందులో మీరు రైతుల విషయం, రైతుల విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన విషయాలు చర్చించవచ్చు.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఈ రోజు పవర్ పైన షార్ట్ డిస్కషన్ వుంది. విద్యుత్ సప్లయ్ పైన రైతాంగానికి సంబంధించిన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల పైన చర్చ వుంది. మనం అందరం కలిసే నిర్ణయం తీసుకున్నాము. క్వశ్చన్ అవర్ అయిపోగానే అది టేకప్ చేద్దాము, అందులో మీరు మాట్లాడవచ్చు .

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): సర్, మేము చెప్పింది అంగన్‌వాడి వర్కర్లకు సంబంధించిన సమస్య. ఆ విషయం మీద ప్రభుత్వాన్ని ఒక మాట చెప్పమనండి.

డా.నాగం జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు): ఒకవైపున రాజకీయ హత్యలు జరుగుతుంటే, మరొక వైపున రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ప్రభుత్వం దీని మీద స్పందించాలి.

మిస్టర్ స్పీకర్ : నేను ఇప్పుడే చెప్పాను కదా. ఈ రోజు పవర్ పైన షార్ట్ డిస్కషన్ వుంది విద్యుత్ సప్లయ్ పైన రైతాంగానికి సంబంధించిన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల పైన చర్చ వుంది. మీరు అందులో మాట్లాడవచ్చు.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): The Supreme Court has stayed the Orders of the High Court regarding the Irrigation Projects.

మిస్టర్ స్పీకర్ : మనకు సమయం అయిపోతోంది. 9.30 తరువాత మళ్లీ సింగిల్ సప్లిమెంటరీస్ వుంటాయి. మీరు అనవసరంగా మీ టైమ్ కోల్పోతున్నారు.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

నేను మళ్లీ ఇంకొకసారి చెబుతున్నాను. పవర్ కనెక్షన్స్‌కు సంబంధించిన ఇష్యూలో మీరు మాట్లాడవచ్చు. దయచేసి సహకరించండి. We cannot afford to lose time. నరసింహయ్య గారూ, వెంకటరెడ్డి గారూ, దయచేసి సహకరించండి. I have to complete the question hour. I am telling you, today's agenda is very important. ప్రశ్నోత్తరాలు అయిపోగానే మనం షార్ట్ డిస్కషన్ టేకప్ చేద్దాము. దానికి వున్న ప్రాధాన్యత దృష్ట్యానే ఎజెండాలో పెట్టాము. క్వశ్చన్ అవర్ అయిపోగానే I will take it up today. మనం ఇట్లా వేరే ఇష్యూస్ మీద డైవర్ట్ అయిపోతే మనకున్న సమయం తగ్గిపోతుంది. తరువాత మనం అందరం కూర్చుని చర్చిద్దాము.

SRI AKBARUDDIN OWAISI: New development Sir. We have got a discussion about this.

శ్రీ పి.కేశవ్ : వ్యవసాయంలో 'సాయం' తగ్గిపోయింది. కనీసం రైతాంగాన్ని ఈ సంక్షోభం నుంచి బయటకు తీసుకు రండి.

మిస్టర్ స్పీకర్ : షార్ట్ డిస్కషన్ కావాలని మనం నిర్ణయం చేసాము. మీరు ప్రాధాన్యత వున్నదనే ఎడ్జర్నమెంట్ మోషన్స్ రెయిజ్ చేసారు. దానిని నేను డిజ్-అలౌ చేసాను. ఆ విషయంలో మీరు వేరే రూపంలో రండి. ఇప్పుడు మాత్రం మనకు ప్రశ్నోత్తరాలు పూర్తి కావాలి. Please cooperate with the Chair. Every day we cannot go on like this.

శ్రీ నోముల నర్సింహయ్య : సర్, అంగన్‌వాడి వర్కర్ల ఇష్యూ మీద ప్రభుత్వాన్ని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ : మీరు అడిగిన ఇష్యూకు ప్రాధాన్యత లేదని కాదు. They are all important issues. But we cannot take up like this. Please cooperate.

డా. నాగం జనార్ధన రెడ్డి : సర్, ఒక్క నిమిషం టైమ్ ఇవ్వండి.

MR.SPEAKER: I will look into your request and I will find a way out. ఈ రోజు క్వశ్చన్ అవర్ తరువాత, మీరు ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్స్‌ను ఏ రూపంలో టేకప్ చేయాలో పరిశీలిస్తాను. Janardhana Reddy Garu, I have found a solution. Now, please take your seat.

( ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

ఉ.8.40

మిస్టర్ స్పీకర్ : మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు జనార్ధన రెడ్డి గారు. ఈ రోజు మొత్తం ఆరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. ఆరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను నేను సభ ముందు చదివి వినిపించాను. ఈరోజు మనం ఫ్లోర్ లీడర్స్ అందరూ కూర్చొని నిర్ణయం తీసుకున్నాము.

డా.యన్. జనార్ధన రెడ్డి ః అధ్యక్షా, ప్రభుత్వ స్పందన సరిగా లేదు.

( తెలుగుదేశం పార్టీ సభ్యుడు డా.యన్. జనార్ధనరెడ్డి నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః నేను మాట్లాడేటప్పుడు మీరు ఇంటరప్ట్ చేయవద్దండీ. What is this? When the Speaker is talking also, you want to interrupt. This is a bad practice. When the Chair is speaking, the House is supposed to listen. అటువంటి టైంలో కూడా మీరు ఇంటరప్ట్ చేస్తే ఎలాగండీ? Can't you wait till I complete? You want to keep talking. You want to interrupt even the Chair. What kind of behaviour is this? It is very unfortunate. Kindly listen. I am finding a solution. If you are so insensitive, I cannot help. Now please take your seat. This is a bad thing. I am trying to find a way out. This is the issue relating to the Chair. I am finding a way out. మీరు లేవనెత్తిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను ఏవిధంగా టేకప్ చేయాలో నేను మార్గాలు చెబుతాను. You do not have the patience even to listen to the Chair.

( ఈ దశలో తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులందరు లేచి నిలబడి '' రైతుల ఆత్మహత్యలు ఆపండి, వారి ఆకలి చావులను ఆపండి '' అని నినాదాలు చేయసాగారు.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### ట్రాఫిక్ పోలీసులపై స్పయిరోమెట్రిక్ ఎవాల్యుయేషన్

ప్రశ్న నెం.71(1173)

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) జంట నగరాలలో ఆటోమొబైల్ ఎమిసన్లకు గురైన ట్రాఫిక్ పోలీసులపై శ్వాస మదింపు పరీక్షలను నిర్వహించారా?

(ఆ) అయితే, ఆ పరీక్షల ఫలితాలేమిటి?

(ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**హోం శాఖ మంత్రి ( శ్రీ కె. జానా రెడ్డి )ః**

(అ) అవునండి.

(ఆ) పరీక్షించబడిన 306 మంది ట్రాఫిక్ పోలీసు సిబ్బందిలో 50 మంది పొగ త్రాగేవారు వున్నారు. వీరి శాతం 16.33గా వుంది. పొగత్రాగడం మానివేసినవారు ఆరుగురు వున్నారు. వీరి శాతం 1.96 హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జనరల్, ఛాతీ ఆసుపత్రి ఉస్మానియా వైద్య కళాశాల వారు నిర్వహించిన అధ్యయనంలో క్రింది విషయాలు వెల్లడయ్యాయి.

1. పొగ త్రాగనివారితో పోల్చినట్లయితే పొగ త్రాగేవారిలో కార్బన్ మోనాక్సైడ్ స్థాయి ఖచ్చితంగా ఎక్కువగా వుంది. దీని స్థాయి తాగిన సిగరెట్ల సంఖ్యకు ప్రత్యక్ష దామాషాలో వుంది.
2. పొగ త్రాగడం మానివేసిన వారిలో కార్బన్ మోనాక్సైడ్ స్థాయి తక్కువగా వుంది.

3. పొగ త్రాగని వారిలో 5.6 శాతం మందికి కార్బన్ మోనాక్సైడ్ స్థాయి ఎక్కువగా వుంది. వాహనాలు విడుదల చేసే కాలుష్యం వల్ల ఈ పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తున్నది.

(ఇ) ప్రభుత్వం ఈ విషయంలో క్రింది చర్యలను తీసుకున్నదిః–

1. ట్రాఫిక్ బ్రాంచి సిబ్బంది, అధికారులందరికీ కాలుష్య నిరోధక ముక్కు ముసుగులను పంపిణీ చేయడమయింది.

2. ట్రాఫిక్ కంట్రోలు రూములో 25.7.2004 తేదీన స్వాస్ కేంద్రాన్ని ప్రారంభించడమయింది. ఈ కేంద్రంలో ట్రాఫిక్ పోలీసులు నియతకాలిక ఆరోగ్య పరీక్షలు చేసుకోవడానికి సౌకర్యాలు వుంటాయి.

3. హైదరాబాదులోని ఏదేని అపోలో ఆసుపత్రి కేంద్రంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది అందరూ ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చును.

4. సిబ్బంది, అధికారుల కోసం నియతకాలిక ఉపశమన కార్యక్రమాలను నిర్వహించడమయింది. రామకృష్ణ మఠంలో నిర్వహించిన ఉపశమన కార్యక్రమంలో దాని అధిపతి స్వామి పరమానంద, యోగా ప్రయోజనం గురించి వారికి వివరించారు. అధికారులు సిబ్బందితోపాటు హోం గార్డులను కూడా ఉపశమన కార్యక్రమాలకు ఆహ్వానించడమయింది.

5. పొగ త్రాగవద్దని అందరు అధికారులను, సిబ్బందిని ప్రోత్సహించడమయింది. ట్రాఫిక్ పోలీసు కార్యాలయాల అన్ని ట్రాఫిక్ పోలీసు స్టేషన్లలోని ముఖ్యమైన ప్రదేశాలలో పొగ త్రాగడం ప్రమాదకరమని సూచించే నోటీసులను ఉంచడమైనది.

మిస్టర్ స్పీకర్ : గుమ్మడి నర్సయ్య గారు...

( అంతరాయం )

శ్రీ గుమ్మడి నర్సయ్య : ముందు హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి సార్.

MR. SPEAKER : Ramakrishnudu Garu, kindly take your seat. I have received about six Adjournment Motions today. ఈ రోజు మొత్తం ఆరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను రిసీవ్ చేసుకున్నాను. వాటన్నింటిపైనా స్టేట్‌మెంట్ కావాలని అడుగుతున్నారు. నిన్నగాక మొన్న ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌లో కూర్చొని పవర్ పైన, విద్యుచ్ఛక్తి పైన, రైతులకు సంబంధం వున్నటువంటి విద్యుచ్ఛక్తి కనెక్షన్స్ పైన చర్చించాలని మాట్లాడాము. ఈ రోజున మరలా ఈ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ పైన స్టేట్‌మెంట్ కావాలని అడుగుతున్నారు. What I want to do is immediately after Question hour, we will take it up. One minute. Let me complete. క్వొశ్చన్ అవర్ పూర్తయిన తరువాత ఇమ్మీడియట్లీ షార్ట్ డిస్కషన్ తరువాత మనమందరమూ పవర్ కనెక్షన్స్ పైన నిర్ణయం తీసుకున్న ప్రకారంగా we will take up. ఆ తరువాత షార్ట్ డిస్కషన్ చర్చ నడిచే సమయంలో మీరిచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను ఏవిధంగా సభ చర్చకు తీసుకోవచ్చుననే దానికి సంబంధించి మరలా మిమ్ములను పిలుస్తాను. దయచేసి కూర్చోండి.

శ్రీ పి. కేశవ్ : అధ్యక్షా, సభ్యులు agitate చేస్తున్నారు. The House cannot be insensitive. They can give a reply. Let the Government make a Statement. రైతుల సమస్యల పైన చర్చించకుండా వుంటే ఎట్లా?

(INTERRUPTIONS FROM SRI P.KESHAV)

MR.SPEAKER: Keshav Garu, I have called Ramakrishnudu Garu. Now, please take your seat. I am trying to find a way out. This is the issue related to the Chair. I am finding a way out. You do not have the patience even to listen to the Chair.

SRI GADE VENKATA REDDY(Bapatla): Speaker Sir, I am on a Point of Order?

MR.SPEAKER: Yes, under what Rule?

SRI GADE VENKATA REDDY: I would like to quote Rule 277 of the Rules.

Rules to be observed by Members.

These are the recommendations and observations approved by the Assembly. I would like to read some of the portions under Rule 277.

While the House is sitting, a Member:-

a) shall not shout slogans in the House.

b) shall not obstruct proceedings, hiss or interrupt and shall avoid making running commentaries when speeches are being made in House.

This is the major observation made by all Members. This is the Rule that has been approved by the previous Legislature when Sri Ramakrishnudu Garu was in the Chair. These are the observations. I would like to bring it to the notice of the Members. Further, I would like to bring it to the notice of the Hon'ble Speaker and also the Leaders of the House to observe this and see that the dignity of the House is maintained.

MR.SPEAKER: I advice the Members to kindly follow these Rules. All the Floor Leaders are requested to cooperate on this.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని): అధ్యక్షా, బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఏమి జరిగిందో తమరు చెప్పారు. అయితే బిఏసి.,లో జరిగిందేమిటంటే రోజుకొకటి 304 తీసుకోవాల్సిన అవసరముందని నిర్ణయించాము. అధ్యక్షా, 304 ఎప్పుడు తీసుకుంటాము? 304 ఎజెండాకు ముందు తీసుకోవాలి. కాని మీరు మమ్మలను కన్సల్ట్ చేయలేదు. కన్సల్ట్ చేయకుండానే మీరు షార్ట్ డిస్కషన్‌ను 304 కంటే ముందు తీసుకుంటామంటే బిజినెస్‌ను టాజ్జాజ్జీ చేసినట్లు అవుతుంది. ముందు 304 తీసుకోవాలి. 304ను తీసుకొనిన తరువాత షార్ట్ డిస్కషన్ తీసుకోండి. దానిలో మేము కూడా పార్టిసిపేట్ చేస్తాము. There is a procedure. అందుచేత ఒకదాని తరువాత ఒకటి తీసుకోవాలి గాని 304 ముందు వస్తే తమరు వెనక తీసుకోవడం, వెనక వచ్చేది ముందు తీసుకోవడం కరెక్ట్ కాదు. 304 is ours. ఒకవేళ గవర్నమెంట్‌ది అయితే, రెండూ గవర్నమెంట్‌వే కాబట్టి గవర్నమెంట్ ఇష్టం అనుకోవచ్చు. 304 is ours. అందుచేత 304ని ముందు తీసుకోవాలి, తరువాత షార్ట్ డిస్కషన్ తీసుకోవాలి.

MR. SPEAKER : We will take up the matters posted under Rule 304 immediately after the question hour.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు మీరు షార్ట్ డిస్కషన్ కావాలని అన్నారు. చెప్పండి నోముల నర్సింహయ్య గారు.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో ఏమి జరిగిందో మీకు బాగా తెలుసు. మీ సమక్షంలోనే జరిగింది. నేను కోరేదేమిటంటే వారు ధరల పెరుగుదల మీద 304 అన్నారు. విద్యుచ్ఛక్తి అవర్స్‌కి సంబంధించి, ఇల్లీగల్ కనెక్షన్స్‌కి సంబంధించి రేపు జరిగే బిజినెస్ లేదు. మీరు తీసుకున్న నిర్ణయం నుండి బిఏసి.,లో తీసుకున్న నిర్ణయాన్ని పాటించడంలో ఇక్కడకు వచ్చిన తరువాత మూడ్ ఆఫ్ ది హౌస్ అని చెప్పి దీనిని పాటించకుండా పక్కకు పెడుతున్నాం కాబట్టి

అది ప్రధానమైన సమస్య, మొదట పట్టించుకోండి. విద్యుత్‌కి సంబంధించినది ప్రధానమైన సమస్యను తమరు తీసుకోవలసిన అవసరం వుంది. మీ నిర్ణయాన్ని కొనసాగించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్నోత్తరాలు పూర్తి చేసి టీ బ్రేక్‌లో I will call all of you. Before 304 I will take up. రామకృష్ణుడు గారూ, ఫర్‌దర్‌గా వద్దు.

శ్రీ వై. రామకృష్ణుడు : దీని పైన ఒక స్టేట్‌మెంట్ ఇస్తారో, లేదో గవర్నమెంట్‌ని చెప్పమనండి. There is a procedure. We request to take up the issue listed under Rule 304.

MR.SPEAKER: What I will do, during the tea break, I will call all of you and I will finalise. I will take it up in the tea break. Ramakrishnudu Garu, there is no ambiguity. There is no confusion. I will take your opinion and then take a decision during tea break. Now, let us not get into technicalities, I will call all of you.

ఉ.8.50

శ్రీ గుమ్మడి నర్సయ్య :-అధ్యక్షా, జంటనగరాల్లో వాతావరణ కాలుష్యం ప్రాణాంతకంగా తయారైందని తెలియజేస్తున్నాను. మంత్రి గారు పోలీసులకు చాలా వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్స్ నుండి అసెంబ్లీకి వచ్చే లోపే వేసుకొన్న బట్టలు నల్ల బడిపోతున్నాయంటే పొల్యూషన్ ఏ విధంగా ఉందో అర్థమౌతోంది. ఎమ్.ఎల్.ఏ. క్వార్టర్స్‌లో బట్టలపై, పుస్తకాలపై ఎంతో దుమ్ము రోజు పడుతోంది. ఈ కాలుష్య విషయమై ఎటువంటి చర్యలు తీసుకొంటారు. ట్రాఫిక్ పోలీస్ కానిస్టేబుల్స్ రోడ్డుపై డ్యూటీ చేసే సమయాన్ని నాలుగు గంటలు కాకుండా, కేవలం గంట గంటకు మారిస్తే, వారి ఆరోగ్యాన్ని కొంత వరకైనా బాగుచేయవచ్చేమో ఆలోచించాలని మంత్రి గార్ని కోరుతున్నాను.

'డా.తిప్పన్న' గారు కాలుష్యంపై ఒక నివేదికను ఇచ్చారు. దాంట్లో అనేక అంశాలను ప్రస్తావించారు. దానిని ప్రభుత్వం ఫాలో అవుతుందా. మంత్రి గారు సమాధానం చెప్పాలి.

శ్రీ కె.జానారెడ్డి :- అధ్యక్షా, ఇప్పటి వరకు, డా. తిప్పన్న గారి నివేదిక విషయం నా దృష్టికి రాలేదు. అది తెప్పించుకొని పరిశీలిస్తాను. కాలుష్య నివారణ గురించి, కాలుష్య నివారణ యంత్రాలు ఉన్నాయి. అది వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెపుతాను. ఈ ప్రశ్న కేవలం ట్రిఫిక్ పోలీసులకు సంబంధించింది. ట్రాఫిక్ పోలీసులకు సంబంధించి శ్వాస కేంద్రాన్ని ఏర్పాటు చేశాము. తద్వారా చాలా మందికి ఆక్సిజన్ ఇవ్వడం జరుగుతోంది. ప్రజలు కాలుష్యం బారినుండి బయటపడే విషయాన్ని గురించి ప్రస్తావించారు. దానికి సమాధానాన్ని హెల్త్ డిపార్ట్‌మెంట్ నుండి, వారేమి చేయబోతున్నారో రాబడితే బాగుంటుంది. అయినప్పటికి, మము ఏర్పాటు చేసిన కేంద్రంలో మన ప్రతినిధులు, వేరే వారు కానీ, సమయానుకూలంగా వస్తే వారికి ఆక్సిజన్‌ని ఏర్పాటు చేయడం జరుగుతుంది.

## హోంగార్డులకు ప్రత్యేక అలవెన్సు

ప్రశ్న నెం.72(1338)

సర్వశ్రీ ఆనం వివేకానందరెడ్డి(నెల్లూరు), ఆదాల ప్రభాకరరెడ్డి(సర్వేపల్లి), ఆనం రామనారాయణరెడ్డి(రాపూరు), పి.శ్రీనివాసులురెడ్డి(కోవూరు), శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి (నరసాపూర్) – గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల భద్రత కోసం హోంగార్డులను నియమిస్తున్న విషయం వాస్తవమేనా ?
బి) అయితే, వారికి ప్రత్యేక భత్యాన్ని చెల్లించే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**హోం శాఖ మంత్రి (శ్రీ కె.జానారెడ్డి)ః**

ఎ) లేదండి. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల భద్రత కోసం హోం గార్డులను నియమించడం లేదు. అయితే, స్థానిక అవసరాలను బట్టి స్థానిక పోలీసులకు సహాయ పడడానికి హోం గార్డులను డెప్యూట్ చేయడమవుతున్నది.
బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఆనం వివేకానందరెడ్డి :- అధ్యక్షా, ఈ రెండు ప్రశ్నలకు సమాధానంగా 'ఉత్పన్నం కాదు' అని చెప్పారు. మన రాష్ట్రంలో పనిచేస్తున్న హోం గార్డులకు, కర్నాటక, మహారాష్ట్రలలో పనిచేస్తున్న హోం గార్డులకు అలవెన్సుల విషయంలో ఏమైనా తేడా ఉందా? పోలీసులకు సహాయంగా హోంగార్డులను వేసినా, మరో విధంగా వీరి సేవలు వినియోగించుకొన్న వీరికి టి.ఎ., ఫుడ్, అకామడేషన్‌లను ఇచ్చే పరిస్థితి ఉందా? వీరికి యూనిఫాం, షూజ్ అలవెన్సులు ఇస్తున్నారా? అలాగే హోం గార్డుల పిల్లల పెళ్లిళ్లకు మ్యారేజీ అడ్వాన్స్, ఎడ్యుకేషన్ తదితర అలవెన్సులను ఇచ్చే అవకాశం ఉందా?

శ్రీ కె.జానారెడ్డి :- అధ్యక్షా, హాస్పటల్స్‌లో మీరు హోం గార్డులను అప్పాయింట్ చేస్తునారా అని అడిగితే లేదని సమాధానం చెప్పాను. కానీ, అసిస్టెన్స్ నిమిత్తం డెప్యూట్ చేయడం జరుగుతోందని చెప్పాను. అలవెన్సుల విషయంలో రాష్ట్రానికి రాష్ట్రానికి మధ్య తేడా ఉంది. ఆయా రాష్ట్రాలు నిర్ణయించుకొన్న విధంగా అవి ఉంటాయి. మొన్ననే మనం పెంచడం జరిగింది. రోజుకు రూ.75ల చొప్పున ఇవ్వడం జరుగుతోంది. అలవెన్సు, ఫుడ్, ఇతర విషయాలు రావు. షూజ్, యూనిఫామ్ లను ఏర్పాటు చేస్తున్నాము.

శ్రీ పి. శ్రీనివాసులురెడ్డి :- అధ్యక్షా, హాస్పిటల్స్‌లో హోం గార్డులను కంపల్సరీగా నియమించే విధంగా చూడాలని కోరుతున్నాను. హాస్పటల్స్‌లో విలువైన సామాగ్రి ఉంటుంది. వాటి భద్రత గురించి వీరిని నియమించాలి. పిలిగ్రిమ్ సెంటర్స్‌లో మహిళా హోం గార్డులతోబాటు, మగ హోం గార్డుల అవసరం కూడా ఉంది. మా జిల్లాలో చాలా పిలిగ్రిమ్ సెంటర్స్ ఉన్నాయి. అక్కడ హోం గార్డులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి గార్కి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం. నర్శింహ (ఇబ్రహీంపట్నం):-అధ్యక్షా, హోమ్ గార్డుల్లో బలహీన వర్గాల వారు ,దళితులు అధికంగా ఉన్నారు. ఈ హోం గార్డులతో పై అధికారులు వెట్టి చాకిరి చేయించుకొంటున్నారు. వారికి కనీస వేతనాలు అమలు జరిపే పరిస్థితి లేదు. ఈ వెట్టి చాకిరీ చేస్తున్న హోం గార్డులకు కనీస భద్రతను కల్పించి, ఆదుకోవాలని కోరుతున్నాను. హోం గార్డులు, గ్రామాల్లో పట్టణాల్లో పనిచేస్తున్నా కనీస వసతులకు నోచుకోవడం లేదు. కనీస వసతులను కల్పించి వీరిని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. హోం గార్డులకు కరువు భత్యం, కనీస వసతులు, కనీస వేతనాలను పెంచుతారా? ఇప్పుడు ఎంత ఇస్తున్నారో కూడా తెలియజేయండి. హోం గార్డులకు ఇచ్చే కనీస వేతనాలు కూడా నెల నెలా ఇవ్వడం లేదు. రెండు, మూడు మాసాలకు ఒక పర్యాయం ఇస్తున్నారు. కనీస భద్రత కల్పించి నెల నెలా సక్రమంగా జీతాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్):- అధ్యక్షా, హోం మంత్రి గారు ఈ వ్యవస్థను పటిష్ఠ ం చేయాల్సి ఉంది. జనాభా, వాహనాలు విపరీతంగా పెరగడం వల్ల, గ్రామాల నుండి ప్రజలు వలస రావడం, వల్ల ఈ హోం గార్డుల అవసరం చాలా ఎక్కువగా ఉంది. అన్ని మునిసిపాలిటీల్లో, కాలేజీల ప్రక్కన.......

మిస్టర్ స్పీకర్ :- ఈ ప్రశ్న హోం గార్డులను వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో భద్రత కోసం నియమించడం గురించి. దీనికి సంబంధించే అడగండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి :- పోలీసులతో సమాంతరంగా హోం గార్డుల వ్యవస్థ నడుస్తోంది. హోం గార్డులకు అరా కొరా నిధులు, చాలీచాలని జీతాలు ఇస్తున్నారు. ఉద్యోగస్థులతో సమాన అలవెన్సులు ఈ హోం గార్డులకు ఇచ్చి, ఈ హోం గార్డ్ వ్యవస్థను పటిష్టం చేయాలని కోరుతున్నాను.

శ్రీ షేక్ నాసర్ వలి (విజయవాడ-పడమర):- అధ్యక్షా, హోం గార్డుల రిక్రుట్‌మెంట్ మొన్నీమధ్య విజయవాడలో జరిగింది. అభ్యర్థుల సంఖ్య విపరీతంగా ఉంది. గతంలో హోం గార్డులుగా పనిచేయాలంటే ఇష్టం చూపించేవారు కారు. పెరుగుతున్న నిరుద్యోగ సమస్య వల్ల ఈ ఉద్యోగాలకు వస్తున్నారు. మీరు వీరికి కనీస వేతనాలు అందించాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ, మునిసిపల్ కార్పోరేషన్స్‌లనూ ఇతర చోట్ల వీరిని తీసుకొని నియమించాల్సి ఉంది. పై అధికారుల వత్తిళ్ల నుండి వీరికి తగిన రక్షణ కల్పించి, నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిందిగా హోం శాఖ మంత్రి గార్కి విజ్ఞప్తి చేస్తున్నాను.
ఉ.9.00

శ్రీ జి.సాయన్న (సికింద్రాబాద - కంటోన్మెంట్): అధ్యక్షా, హోం గార్డ్స్‌ను గాంధీ, నిమ్స్ వంటి ఆసుపత్రులలో నియమించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అక్కడ చాలా సార్లు అనేక గొడవలు జరుగుతున్నాయి. రోగులకు, ఆసుపత్రులకు భద్రత కల్పించాలి. అదే విధంగా హోం గార్డులను పూర్తి స్థాయి ఉద్యోగులుగా వారి సమయాన్ని , సామర్థ్యాన్ని వినియోగించుకున్నప్పటికీ వారికి అరకొర శాలరీలను మాత్రమే ఇస్తున్నారు. కానిస్టేబుల్స్‌కు ఇచ్చినట్లు పూర్తి స్థాయి వేతనాలను వారికి ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. నాగేష్ (ఆలేర్): అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా అడుగుతానండీ. 1992 వ సంవత్సరం జూలై ఫస్ట్ నుంచి హాస్పటల్స్‌లో సెక్యూరిటీ సిస్టం పెట్టాలని, నేను అధ్యక్షుడిగా ఉండి కొట్లాడిన తర్వాత , అప్పుడు మంత్రిగా ఉన్న రోశయ్యగారు సెక్యూరిటీని పెట్టాలని చెప్పడం జరిగింది. అయితే ఇంతవరకూ దానిని అక్కడ ఇంప్లిమెంట్ చేయడం జరగలేదు. చాలా హాస్పటల్స్‌లో ఇప్పటి వరకూ సెక్యూరిటీ పెట్టడం లేదు. ఆ బాధ్యతను ప్రైయివేట్ వారికి అప్పగించారు. హోం గార్డులను అన్ని హాస్పటల్స్ లోనూ పెట్టాలి. కె.జి.హెచ్. , గుంటూరులో , హైదరాబాదులోని ఉస్మానియా, గాంధి, నీలోఫర్ తదితర అన్ని హాస్పటల్స్‌లో గొడవలు అయ్యాయి. ఆపడానికి ప్రయత్నం చేశారు. అప్పుడు నేను అధ్యక్షునిగా గుంటూరులో ఉన్నాను. వారు ఇంప్లిమెంట్ చేయవలసిందిగా చెప్పినప్పటికీ ఇంతవరకూ చేయడం లేదు. నేను మిమ్మల్ని కోరేది అన్ని హాస్పటల్స్ లోనూ హోం గార్డులను పెట్టినట్లయితే, ఈ గొడవలు తగ్గుతాయి. దాదాపు 40, 50 లక్షల జనాభా ఈ హైదరాబాద్‌లో ఉంటారు. ఉస్మానియా, గాంధీ హాస్పటల్స్ డాక్టర్స్ మీద అందరూ పడుతున్నారు. అక్కడ డాక్టర్సుకు సెక్యూరిటీ లేదు. రోగులకు సెక్యూరిటీ లేదు. కాబట్టి అన్ని హాస్పటల్స్‌లోనూ ఈ సెక్యూరిటీని ఎక్స్‌టెండ్ చేయాలని తమద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్దన రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, మంత్రి గారి జవాబులో లేదండీ అన్నారు. ప్రభుత్వ హాస్పటల్స్‌లో భద్రత కోసం హోం గార్డులను నియమించడం లేదు అన్నారు. అయితే స్థానిక సంస్థలు అవసరాలను బట్టి పోలీసులకు సహాయం చేయడానికి హోం గార్డులను నియమించారని అంటున్నారు. గత ప్రభుత్వం కూడా వీరిని పర్మినెంట్ చేయడంలో గానీ, పోలీసు కానిస్టేబుల్స్‌ను ఇంటర్వ్యూ చేయడంలో గానీ సెలెక్ట్ చేశారు. నేను ప్రభుత్వానికి మనవి చేసేది, మీరు మీ అవసరాలను బట్టి హోం గార్డులను నియమిస్తున్నామన్నారు. వారు రాష్ట్రంలో ఎంత మంది, ఎన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఎన్ని సంవత్సరాల సర్వీసు ఉంది. వారి వేతనం రోజుకు రూ. 75 చొప్పున మాత్రమే ఇస్తున్నారు. అది కనీస వేతనం కన్నా ఎక్కువా, తక్కువా ? 10, 15 సంవత్సరాలుగా హోం గార్డులుగా పని చేస్తున్న వారున్నారు. పోలీసు కానిస్టేబుల్స్‌గా రిక్రూట్ చేస్తున్నప్పుడు వారికి రిజర్వేషన్స్ ఏమైనా ఇస్తున్నారా? వారి ఎలిజిబిలిటీని బట్టి ఫస్ట్ ప్రిఫరెన్సు ఇచ్చి వారిని రిక్రూట్ చేసుకోవాలని కోరుతున్నాను. వాలంటరీగా రూ. 50 లకు పనిచేస్తున్న వారు వారు. మరి వారికి వైద్య సౌకర్యాలు కల్పిస్తారా? బయటి రాష్ట్రాల వారికి, ఈ రాష్ట్రంలోని వారికి ఏ రేట్స్ ఉన్నాయి.

శ్రీమతి సునీతా లక్ష్మా రెడ్డి : అధ్యక్షా, హోం గార్డులు సెక్యూరిటీ గురించి నియమించబడుతున్నారు. ఏదయినా ప్రమాదం జరిగినపుడు వారిని వారు కాపాడుకునేందుకుగాను వారికి ఏమైనా శిక్షణ ఇప్పిస్తున్నారా? అదే విధంగా కొంత మందిని ప్రభుత్వ సంస్థలను కాపాడడానికి వారిని నియమిస్తున్నారు. టెలిఫోన్ ఎక్స్‌చేంజ్‌ని కాపాడటానికి వారిని నియమించడం జరిగింది. కానీ తిరిగి వారిని వారి హోం డిపార్టుమెంట్‌కు పంపుతున్నారు. కాబట్టి అలాంటి వారి పరిస్థితి ఏమిటి? మళ్లీ వారిని ఎక్స్‌చేంజ్‌లో నియమించడానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా? వారికి ఇచ్చేటువంటి టి.ఏ, డి.ఏలు కూడా వారికి సరిపోవడం లేదు. ఇతర అలవెన్సులు ఏమీ రావడం లేదు. కాబట్టి తిరిగి సరైన అలవెన్సులు ఇవ్వడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ పి. రంగనాయకులు (హిందూపూర్): అధ్యక్షా, స్పెసిఫిక్‌గా కొన్ని హాస్పటల్స్ లో ఈ మధ్య అదే పనిగా కొంత మంది యాంటీ సోషల్ యాక్టివిటీస్ వారు వచ్చి డిస్టబెన్స్ సృష్టిస్తున్నారు. ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడం, అద్దాలు పగలకొట్టడం వంటివి చేస్తున్నారు. అందువల్ల ముఖ్యంగా స్థానికంగా చాలా ఇబ్బందులు ఉంటున్నాయి. హిందూపురం హాస్పటల్‌లో ఇప్పటికి దాదాపు, 3, 4 సార్లు ఈ విధంగా డిస్టబెన్స్ జరిగాయి. కేసులు పెట్టారు. పోలీసు డిపార్టుమెంటు వారికి స్ట్రెంగ్త్ చాలక అక్కడ వారిని కాపాడలేని పరిస్థితులున్నాయి. అందువల్ల మంత్రి గారికి పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రత్యేకంగా హాస్పటల్స్‌లో సెక్యూరిటీ నిమిత్తం అదనంగా హోం గార్డులను నియమిస్తారా?

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా,ఈ హోం గార్డులకు సంబంధించిన విషయంలో 1506 అన్‌స్టార్డ్ క్వశ్చన్‌కు రిప్లై వచ్చింది. తర్వాత 1338 స్టార్డ్ క్వశ్చన్ అయింది. రెండు సింగిల్ క్వశ్చన్స్ నుంచి అయితే there is some sort of laps either in the Home Ministry or here. అప్పుడు సిమిలర్ క్వశ్చన్‌లో - The steps taken to pay monthly honorarium; ఇంకో విషయంలో Is there any proposal to give special allowance to the Home Guards? Let there be humane touch given to the Home Guards. బేసిక్‌గా రూ. 75 లు ఆనరరీగా పర్ డే ఇస్తే ఇది నిజంగా మినిమం వేజ్ అవుతుందా? ఈ రోజు బీడీ లేబర్ గానీ, అగ్రికల్చర్ లేబర్ గానీ బాగా చదువు కున్న వారు ఉంటున్నారు. అలాగే హోం గార్డులు కూడా బాగా చదువుకున్న వారే అంటే గ్రాడ్యుయేట్స్, పోస్టు గ్రాడ్యుయేట్స్ కూడా ఉంటున్నారు. అటువంటి వారు ఉన్నపుడు వారికి ఇచ్చే వేతనాలలో కొంచెం పెంచడానికి ప్రయత్నం చేస్తారా లేదా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారికి మనవి చేసేది హోం గార్డులకు రోజుకు రూ. 75 ఇస్తున్నామన్నారు. వాళ్లు ట్రాఫిక్‌లో గానీ, ఏదైనా ఎమర్జెన్సీలలో గానీ, పోలీసులకన్నా ఎక్కువ పని చేస్తున్నారు. ట్రాఫిక్‌లో వారు

ఉదయం నుంచి సాయంత్రం దాకా పని చేస్తుంటారు. స్పెషల్ డ్యూటీ కూడా ఇస్తున్నారు. అలాంటపుడు వారికి పోలీసులకు ఇచ్చే సదుపాయాలు, అంటే భోజనాలు గానీ, టి.ఏ గానీ , అకామిడేషన్ గానీ ఇప్పటివరకూ ఇవ్వడం లేదు. వాటినైనా కనీసం ఇవ్వండని మంత్రి గారిని అడుగుతున్నా. అదే విధంగా వారికి ఇచ్చే డ్రెస్ సెకండ్ హ్యాండ్‌ది , చివరికి బూట్లు కూడా సెకెండ్ హ్యాండ్‌వి , పాతవి ఇస్తున్నారు. అవే కాకుండా ఎలవెన్సులు కూడా , యాక్సిడెంట్ ఎలవెన్సులు కూడా చలా తక్కువగా ఇస్తున్నారు. అదే విధంగా వారికి కనీస భద్రత కల్పించవలసిన అవసరం ఉంది. ఈ రోజు చాలా ప్రయివేట్ ఏజెన్సీలలో సెక్యూరిటీ గార్డులను ఉపయోగిస్తున్నారు. దానికి బదులు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ సంస్థలు గార్డులను అలాట్ చేస్తే ఆ డబ్బు వారికి ఇస్తే, కనీసం వారి జీవితం బాగు పడే అవకాశం ఉందని మీద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, హోం గార్డుల సర్వీసు అన్నది ఉద్యోగం కాదు. దీనికి ఉద్యోగ నిబంధనలు వర్తించవు. అందుకు ఆ విధంగా ప్రాభుత్వం ఏమీ ఇప్పటివరకూ ఏ నిర్ణయం తీసుకోలేదు.

హాస్పటల్స్‌లో హోం గార్డ్స్ అక్కడ జరిగే శాంతి భద్రతల సెక్యూరిటీ విషయంలో హోం గార్డులను నియమించాము. సెక్యూరిటీ కల్పించడం అన్నది పోలీసులపైన ఉంది. వారు సెక్యూరిటీ ఇస్తారు. ఎక్కడయినా సరే పోలీసులకు వీరు అసిస్ట్ చేస్తారు. కాబట్టి ఎక్కడయినా అవసరాన్ని బట్టి పోలీసులు కానీ, వారి తరఫున హోం గార్డులు గానీ హాజరు అవుతారు. హాస్పటల్స్‌లో ప్రత్యేకంగా హోం గార్డులు కావాలంటే చాలా కాలం ఉండాలన్న ఉద్దేశ్యం ఉంటే ఆ హాస్పటల్స్ యాజమాన్యం వారు ప్రభుత్వానికి తెలియపరచి తీసుకోవచ్చు. వాళ్లు పర్మినెంట్‌గా కూడా ఉండవచ్చు. దానికి రోజుకు రూ. 100 ఆ డిపార్ట్‌మెంటు నుంచి చెల్లించాలనే నిబంధన ఉంది. ఇతర రాష్ట్రాలలో ఇచ్చేది నా వద్ద డీటెయిల్స్ లేవు. ఇతర రాష్ట్రాలతో పోలిక, కొన్ని కొన్ని రాష్ట్రంలో ఎక్కువ, తక్కువ ఉంది. వారికి గ్రాంటు ఏమిస్తున్నారని వివేకానంద రెడ్డి గారు అడిగారు. ఆడపిల్లలకు రూ. 5 వేలు మ్యారేజ్ గ్రాంట్ ఇస్తున్నారు. మగపిల్లలకు లేదు. వారి జీతం పెంచవలసిందిగా ఈఅడుగుతున్నారు. ఇది వారి వృత్తి. వృత్తి రీత్యా ఉన్న నిబంధనలను దృష్టిలో పెట్టుకుని ఎలవెన్సు లేక సౌకర్యాలను పెంచాలని కోరారు. వారి సర్వీసులు ఇంకా బాగా ఉపయోగించుకోవాలని సభ్యులందరి అభిప్రాయం . ప్రభుత్వం పరిశీలనలోకి తీసుకుని ఏమిచేయాలో ఆలోచన చేస్తుంది. తర్వాత వారికి ఉద్యోగాలు కల్పిస్తారా అని అడిగారు. సివిల్ 10 శాతం రిజర్వేషన్స్, ఆర్మ్‌డ్ పోలీసులలు 20 శాతం రిజర్వేషన్ ఉంది ప్రతిసారీ రిక్రూట్‌మెంట్‌లో 10 శాతం, 20 శాతం వారి నుంచి తీసుకుంటున్నారు.

జనార్ధన రెడ్డి గారు ఎంత మంది హోం గార్డులు ఉన్నారని అడిగారు. 17,792 మంది ఈ రోజువ రకు ఉన్నారు. వారికి డబ్బులు పే చేశారా అని అడిగారు. కొన్ని కొన్ని జిల్లాలలో రెండు మాసాల నుంచి పే చేయలేదు. బడ్జెట్‌లో కొంత కొంత ఒకసారి రిలీజ్ చేయడం జరుగుతుంది. కొంతమంది హాజరు కాకపోవడం జరుగుతుంది. గత సంవత్సరం 5 వేల మందికి వారిని పెంచారు. దానితో ఫైనాన్స్ రిలీజ్ చేయడంలో కొంత ఆలస్యం కావడం మూలంగా వారికి డబ్బు ఇవ్వడంలో ఆలస్యం జరిగింది. కానీ వారి వేతనాలు, అలవెన్సులు అన్నీ కూడా వెంటనే ఇవ్వడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సాధ్యమైనంత త్వరలో ఈ నెలలోనే వాటిని ఇచ్చేందుకు ఏర్పాట్లు చూస్తున్నాము.

ఉ.9.10

## దేవాలయాల పునరుద్ధరణ

ప్రశ్న నెం.73(1124)

Sri G.S.S. Sivaji (Sompet)- Will the Minister for Endowments be pleased to state:

(i) whether it is a fact that the Department of Endowments is taking steps to renovate the temples which are in dilapidated condition with Common Good Fund (CGF); and
(ii) if so, the details thereof?

**MINISTER FOR ENDOWMENTS(SRI M. SATYANARAYANA RAO ):**

(I) Yes Sir.
(ii) C.G.F. amounts are being sanctioned to renovate the temples which are in dilapidated condition subject to availability.

శ్రీ జి.ఎస్.ఎస్.శివాజీ:అధ్యక్షా, ఎప్పుడు వివరంగా సమాధానం చెప్పే పెద్దలు చాలా క్లుప్తంగా చెప్పారు. విధి విధానాలు ఏమిటి? ఎవరికి దరఖాస్తు చేసుకోవాలి. అదే విధంగా ఏ స్థాయి దేవాలయాలకు ఈ నిధి వర్తిస్తుంది. ఈ కమిటి సభ్యులెవరు? ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సర్వశ్రేయో నిధికి ఎంత మొత్తం కేటాయించారు. ఎంత మొత్తం ఖర్చు పెట్టడం జరిగింది. ఏ, ఏ, దేవాలయాలకు కేటాయించడం జరిగింది. గతంలో మంజూరు కాబడి పనులు కూడా పూర్తి కాబడిన వాటికి ఇంతవరకు నిధులు విడుదల కాబడలేదు. దానికి కారణాలు ఏమిటి? అనేది వివరంగా చెప్పాలని కోరుకుంటున్నాను.

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట): అధ్యక్షా, రాష్ట్రంలో అనేక పురాతన దేవాలయాలు ఉన్నాయి. వాటిలో చాల దేవాలయాలకి ఆస్థులు కూడా ఉన్నాయి. అయినప్పటికి శిధిలావస్థలో వుండి సరైన ఆదరణ లేక ప్రభుత్వ సహాయం లేక అక్కడ ఉన్న గ్రామాల్లో పెద్దలు భూదానం చేసినప్పటికి ఆ దేవాలయాల్లో నిత్యనైవేద్యాలు ఇప్పటికి చాలా చోట్ల జరగడంలేదు. ప్రభుత్వం నుంచి కామన్ గుడ్ ఫండ్ ద్వారా కొంత నిధిని మంజూరు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి వున్నది. అటువంటి దేవాలయాలు రాష్ట్రంలో ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఆ దేవాలయాలను ప్రత్యేకంగా గుర్తించి నిత్యనైవేద్యాల కోసం ఈ కామన్ గుడ్ ఫండ్ నుంచి కొంత మొత్తం మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రభావతమ్మ(రాజంపేట): అధ్యక్షా, గతంలో కొన్ని వందల దేవాలయాలకు శాంక్షన్ ఇచ్చి ఒక క్లాజ్ పెట్టారు. 'Subject to release of funds from CGF' అంటే దాని అర్ధం ఏమిటి చెప్పాలి . శాంక్షన్ ఇచ్చి చేసినట్టా శాంక్షన్ ఇవ్వక చేసినట్టా అర్ధం కాని పరిస్థితుల్లో అనేక దేవాలయాలు పునరుద్దరణకు నోచుకోకుండా పడి ఉన్నాయి. వాటిని మీరు ఏమి చేస్తారు.

శ్రీ కరణం ధర్మశ్రీ (మాడుగుల):అధ్యక్షా, ధన్యవాదాలు, విశాఖపట్టణం జిల్లాలో సిద్దిలావస్థలో ఉన్న దేవాలయాలు చాలా ఉన్నాయి. విశాఖపట్టణంలో సప్త సప్తాహాలు జరుగుతావుంటాయి. ఏక సప్తాహాలు జరుగుతుంటాయి ఆధ్యాత్మికచింతన చాల ఎక్కువ. ఎందుకంటే అక్కడ సనాతన దేవాలయాలు, సింహాచలం వున్నది, ఉప్పాకలో వెంకటేశ్వరస్వామి దేవాలయం, ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడలేని పార్థసారధి దేవాలయం మాడుగుల నియోజకవర్గంలో ఉన్నది. దాని గురించి పట్టించుకోలేదు. ఆల్‌రెడి మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. కశింకోటలో సత్యనారాయణస్వామి దేవాలయం, వడ్డాదిలో వెంకటేశ్వరస్వామి దేవాలయం, నందిపేటలో శివేశ్వరస్వామి దేవాలయం , ఇవి అన్ని పురాతనమైన దేవాలయాలు, అవి పవిత్రంగా చూసుకోవలసిన బాధ్యత వున్నది. తప్పనిసరిగా వాటిని అభివృద్ధి చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, గతంలో కామన్ గుడ్ ఫండ్ ఎక్కువగా రామాలయాలకు కేటాయించారు. గతంలో వెనుకబడిన జిల్లాలో ఎవరైతే 5 వేల రూపాయలు కంట్రిబ్యూషన్ కడుతున్నారో వారికి ప్రయారిటి ఇచ్చి చాలా వరకు మంజూరు చేసే వారు. మా జిల్లాలో చాలా వరకు కంట్రిబ్యూషన్ కట్టి కూడా కమీషనర్ ఆఫీసులో చాల అప్లికేషన్సు పెండింగ్‌లో ఉన్నాయి. వీలైనంతవరకు క్లియర్ చేయాలని కోరుతున్నాను. సిజిఎఫ్ గ్రాంట్ ఎక్కువ మంది అడుగుతున్నారు. 10, 20, 30 శాతం కంట్రిబ్యూషన్ అక్కడ గ్రామస్థులు ఇస్తే పురాతనమైనటువంటి, అతిప్రాచీనం కల్గినటువంటి దేవాలయాలకు ఎవరైనా సరే కంట్రిబ్యూషన్ కడితే దానికి మీరు ప్రయారిటి ఇచ్చి మంజూరు చేయాలని కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లాలో అతి ప్రాచిన, ప్రాముఖ్యత కల్గిన దేవాలయాలు చాలా ఉన్నాయి శ్రీకుర్మం, శ్రీముఖం, అరుసువల్లి, వీటికి ప్రతి సంవత్సరం భక్తుల తాకిడి

విపరీతంగా పెరుగుతున్నప్పటికి, చాలా చేశాము, ఇంకా చేయవలసిన అవసరం వున్నది. మీరు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చి చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి బి.సత్యవతి(ఆముదాలవలస):అధ్యక్షా, గత ప్రభుత్వంలో అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రి మా ఆముదాలవలస నియోజకవర్గంలో 4,5 దేవాలయాలకు కోట్ల రూపాయలు శాంక్షన్ అయినాయని శిలాఫలకాలు వేయడం జరిగింది. కాని ఇంతవరకు ఆ దేవాలయాలు సిద్దిలావస్థలోనే ఉన్నాయి. గ్రాంటు రిలీజ్ అయినదా? లేదా? ఒకవేళ అది రిలీజ్ అయితే అది సద్వినియోగం చేశారా? యధాతథంగా కైంకిర్యం చేశారా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకర్‌రావు(బుగ్గారం): అధ్యక్షా, పురాతన దేవాలయాలు చాలా వున్నాయి. మా సొంత గ్రామంలో లక్షా 70 వేల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. కామన్ గుడ్ ఫండ్ గురించి అప్పుడు ఉన్న ముఖ్యమంత్రిగారు, అప్పటి దేవాదాయశాఖ మంత్రిగారి దగ్గరకు 4 సంవత్సరాలు తిరిగి శాంక్షన్ తీసుకున్నాము. శాంక్షన్ లెటరు వచ్చింది. ఈ కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత క్యాన్సిల్ చేస్తూ నాకు ఒక లెటరు పంపినారు. ఎవరైతే కంట్రిబ్యూషన్ కట్టినారో వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను. గ్రామాల్లో వెయ్యి రూపాయలు ఇచ్చి, 29 వేల రూపాయలు కామన్ గుడ్ ఫండ్ ఇచ్చి మొత్తం 30 వేల రూపాయలతో చిన్నచిన్న దేవాలయాలు హన్‌మాన్ టెంపుల్, మడేల్, గౌడ్‌లకు సంబంధించిన పోచ్చమ్మ దేవాలయాలు ఇవి అన్ని ఉన్నాయి కాబట్టి వాటిని అభివృద్ధి చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి(ఆత్మకూరు): అధ్యక్షా, ఆత్మకూరు మండలంలో కొలనభారతి టెంపుల్ బాసర తరువాత రెండవ టెంపుల్. చాలా పురాతనమైన టెంపుల్, దీనికి కృష్ణా పుష్కరాల సందర్భంగా 25 వేల రూపాయాలు కేటాయించారు. ఈ దేవాలయం జీర్ణావస్థలో ఉన్నది దీని పునరుద్దరణకు సిజిఎఫ్ నుంచి 40 లక్షల రూపాయలు గ్రాంట్ ఇచ్చి దీనిని పునరుద్దరిస్తారా? మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి పి.రాజేశ్వరీదేవి( నగరం): అధ్యక్షా, ధన్యవాదాలు, నగరం నియోజకవర్గంలో అనేక పురాతన దేవాలయాలు ఉన్నాయి . అప్పటి ప్రభుత్వం శాంక్షన్ ఇచ్చారు. కొంతమంది అయితే మోసపోయి కొన్ని దేవాలయాలు రిపేరు చేశారు. వాటికి ఇప్పటి వరకు గ్రాంటు రాక అనేక మంది మా చుట్టూ తిరుగుతున్నారు. మేము రిపేరు చేసుకున్నాము మాకు గ్రాంటు రాలేదని అడుగుతున్నారు. వారికి ఏమైనా ఈ గ్రాంట్సు అవకాశం వుందా అని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.9.20

శ్రీ ఎమ్. సత్యనారాయణరావు: అధ్యక్షా, శివాజీగారు మాట్లాడుతూ మంత్రిగారు ఎప్పుడు సమాధానం ఇచ్చినా చాలా వివరంగా చెపుతారని, బాగా మాట్లాడతారని అన్నారు. మరల మరల అడగకూడదనే అట్లా పెట్టాను. నావద్ద అన్ని డీటెయిల్స్ ఉన్నాయి. సభ్యులందరికీ ఒక్క విషయం క్లారిఫై చేస్తాను. ఈ ఒక్క డిపార్ట్‌మెంట్‌కు రోశయ్యాగారు నయాపైసా ఇవ్వరు. అది అర్థంచేసుకోండి. భక్తులు ఇచ్చిన ఫండ్ తప్ప నయాపైసా మా రోశయ్యగారు ఇవ్వరు. అదీ పరిస్థితి. సి.జి.ఎఫ్. వ్యవహారం ఏమిటి, ఏయే టెంపుల్స్‌కు ఇస్తారు, అడిగిన వారికల్లా ఇస్తారా అని అడిగారు. సి.జి.ఎఫ్. యాక్ట్ 30, 1987 ప్రకారం ఏర్పాటుచేయటం జరిగింది. దాని ప్రకారం సి.జి.ఎఫ్. ఫండ్ కమిటి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఉంటుంది. ఇప్పుడు ముఖ్యమంత్రినుండి తీసి నాకు అప్పచెప్పారు. ఇప్పుడు నేను ఛైర్మన్, ప్రిన్సిపల్ సెక్రటరి, ఎండోమెంట్స్ కమిషనర్, టి.టి.డి. ఇ.ఓ. మెంబర్స్‌గా ఉంటారు. దీనియొక్క ఉద్దేశ్యం ఏమంటే శిథిలావస్థలో ఉన్న టెంపుల్స్ రెన్నొవేట్ చేయాలని, క్రొత్త టెంపుల్స్ ముఖ్యంగా వీకర్ సెక్షన్స్ ఉన్నచోట రామాలయాలు కట్టాలని, రత్నాకరరావుగారు చెప్పినట్లు అక్కడ ఎక్కువ ఇంపార్టెన్స్ ఇవ్వాలనేది ఒకటి. వేదపాఠశాలలు మరియు ఆగమ పాఠశాలల మెయింటెనెన్స్‌కు ఇవ్వాలి. అర్చకులు వేదాలు వల్లించటానికి అవసరమైన ట్రైనింగ్ ఇచ్చేందుకై ఫండ్స్ ఇవ్వాలి.

చాలా ఊర్లలో అవస్థలు ఉన్నాయి. దాదాపు 34,000 టెంపుల్స్ ఉన్నాయి. ఏవో వెయ్యి, రెండు వేల టెంపుల్స్‌లో తప్ప అర్చకుల పరిస్థితి ఏమీ బాగోలేదు. వారికి శాలరీస్ లేవు. అక్కడ మెయింటెనెన్స్ బాగోలేదు. దానికోసం ఏమిచేయాలన్నది చూస్తున్నాము. ఇప్పుడు మిత్రులు రత్నాకరరావుగారు చెప్పారు. వెళ్లినవారు శాంక్షన్‌చేసి కూర్చున్నారన్నారు. అయ్యా, వారు శాంక్షన్‌చేసి పోయారు. సుమారు రూ.45,000 కోట్ల మైనస్ బడ్జెట్ మా మీద ఉన్నది. సి.జి.ఎఫ్. క్రింద రూ.54 లక్షలు మాత్రమే ఉన్నాయి. మొత్తం మీద రూ.45 కోట్లు ఇస్తామని చెప్పారు కాబట్టి ఆ డ్యూటి మా మీద ఉన్నది. దానికోసం రిసోర్సెస్ మొబిలైజ్ చేస్తున్నాము. ఆఫీసర్స్‌తో మీటింగ్ పెట్టాను. టి.టి.డి.నుండి డబ్బు వస్తుంది. రెండు మాసాలు ఓపిక పట్టండి. అన్ని ఊర్లలో పూర్తిచేస్తాను. తప్పకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నాను. చిన్న, పెద్ద అన్ని టెంపుల్స్ చేస్తాము. రెండు మాసాల టైమ్ అడుగుతున్నాను.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి(వాయల్పాడు): అధ్యక్షా, ఈ క్వశ్చన్‌లో లేదు. అయినప్పటికీ ఒక విషయం ప్రస్తావించదలచాను. మా రిక్వెస్ట్ ఏమంటే 1999 ఎలక్షన్స్‌కు ముందు, ఈ ఎలక్షన్స్‌కు ముందు ఏయే టెంపుల్స్ ఏయే కాన్‌స్టిట్యుయెన్సీలలో శాంక్షన్ చేశారు? ఒక లిస్ట్ సర్క్యులేట్ చేస్తారా? 1999 ఎలక్షన్స్‌కు ముందు 200 వరకు టెంపుల్స్ ఒక్కొక్క కాన్‌స్టిట్యుయెన్సీకి ఇచ్చారు. ఎలక్షన్స్ అయిన తరువాత మర్చిపోయారు. అందువలన ఏయే కాన్‌స్టిట్యుయెన్సీలలో ఎంతెంత ఇచ్చారో చెప్పాలి. దేవాలయాలకే కాదు మసీదులకు, చర్చిలకు కూడా ఎలక్షన్స్‌కు ముందు ఇవ్వటం జరిగింది. సి.జిఎఫ్.గురించి ఒక లిస్ట్ మెంబర్స్ అందరికీ సర్క్యులేట్ చేస్తారా?

శ్రీ ఎన్. సుబ్రమణ్యం(సూళ్లూరుపేట): ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రేటు ఉన్నది. ఒక ప్రాంతంలో రూ.20,000, మరొక ప్రాంతంలో రూ.40,000 తీసుకుంటున్నారు. రాష్ట్రం మొత్తం మీద ఒకటే సిస్టమ్ పెడతారా? ప్రాంతాలవారీగా ఇదే సిస్టమ్ అమలుచేస్తారా? తెలంగాణాలో 10%, రాయలసీమలో 20%, కోస్తాలో 40% పెడుతున్నారు. దయచేసి ఇది క్లారిఫై చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. మోహనరావు(పాతపట్నం): అధ్యక్షా, తమరిద్వారా మంత్రివర్యులను నేను రిక్వెస్ట్ చేసేదేమంటే శ్రీకాకుళం జిల్లా, పాతపట్నం నియోజకవర్గం హెడ్‌క్వార్టర్స్‌లో పాతపట్నం అమ్మవారి కోవెల ఒకటి ఉన్నది. ఆ కోవెల చాలా పురాతనమైనది. ఒరిస్సా, ఆంధ్రాలు బైఫర్కేట్ కాకముందునుండి కూడా ఆయా ప్రాంతాల ప్రజలందరూ, మూడు, నాలుగు జిల్లాల ప్రజలందరూ అక్కడకు వస్తారు. ఆ దేవాలయం శిథిలావస్థలో ఉన్నది. ఆ దేవాలయానికి మంత్రిగారు ప్రత్యేకించి నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపడతారా అని అడుగుతున్నాను. శ్రీముఖలింగముకు రెండవ కాశీ అని పేరు. అక్కడకు శివరాత్రినాడు కొన్ని వేలమంది భక్తులు వస్తారు. ఆ దేవాలయం కూడా ఇప్పుడు శిథిలావస్థలో ఉన్నది. గత ప్రభుత్వాలు కొంత ఎమౌంట్ ఖర్చుపెట్టారు. కాని పూర్తి స్థాయిలో మరమ్మత్తులు అవసరం. ఈ రెంటినీ మంత్రిగారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని నిధులు మంజూరుచేసి రిపెయిర్స్ చేయించాలని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రభావతమ్మ: సర్, నేను స్పెసిఫిక్‌గా అడిగాను. రాజంపేట నియోజకవర్గంలో దాదాపు 250 దేవాలయాలు శాంక్షన్ చేశారు. వాటిగురించి ఇప్పుడు ఎవరూ చెప్పటంలేదు. మా మీద అపవాదు వేస్తున్నారు. కామన్ గుడ్ ఫండ్‌నుండి రిలీజ్ చేసేవరకు మీరు స్టార్ట్ చేయవద్దంటూ కనీసం మీరు ఒక సర్క్యులర్ అయినా పంపించే ఏర్పాట్లుచేయండి. ఎవరో చేసినదానికి మాపై నిందల వేస్తున్నారు. అందులో ఒకటి, రెండు కాదు, 250 దేవాలయాలు శాంక్షన్ చేశారు.

కె. సీతారాము(భీమునిపట్నం): విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గంలో పద్మనాభస్వామి దేవాలయం ఉన్నది. అక్కడ బొబ్బిలి యుద్ధం టైమ్‌లో యుద్ధం జరిగినట్లు గుర్తులు కూడా ఉన్నాయి. ఆ దేవాలయం అతి ప్రాచీనమైన దేవాలయం. శ్రీకృష్ణదేవరాయల టైమ్‌లో కట్టిన దేవాలయం అది. ఈనాడు ఆ దేవాలయం శిథిలావస్థకు చేరుకున్నది. అక్కడ ధూపదీప

నైవేద్యాలు జరగటంలేదు. ఆ టెంపుల్‌ద్వారా ఇన్‌కం రావటంలేదు. వెయ్యి ఎకరాల భూమి దేవునికి ఉన్నప్పటికీ అది అంతా రైతుల అధీనంలో ఉండిపోవటంవల్ల శిస్తులు రాకపోవటమేగాక ఆ భూములన్నీ అన్యాక్రాంతమైపోయాయి. భీమిలిలో వరాహాలక్ష్మీ నరసింహస్వామివారి దేవాలయం ఉన్నది. అది కూడా శిథిలావస్థలో ఉన్నది. ఇవన్నీ సింహాచలం దేవాలయం ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఆ ఇ.ఓ.గారిని ఎప్పుడు అడిగినా సింహాచలం దేవస్థానం నిధులు దానికి ఇవ్వటం కుదరదని చెబుతున్నారు. సింహాచలం శ్రీ వరాహా లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి కొన్ని కోట్ల రూపాయల ఆదాయం వస్తుంది. ఈ దేవాలయాలకు సింహాచలం శ్రీ వరాహా లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం తరపున కొంతైనా ఆదాయం కేటాయించాలని సభాముఖంగా కోరుతున్నాను.

శ్రీమతి ఎల్. లలితకుమారి(పలమనేరు): చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గంలోని బంగారుపల్లి మండల ంలో మొగలి అనే గ్రామం ఉన్నది. ఆ మొగలి గ్రామం నేషనల్ హైవేలో ఉన్నది. ముంబై-చెన్నై-బెంగుళూరు (ఎమ్.సి.బి.) రోడ్డు అది. మొగలి దేవాలయం చాలా ఫేమస్ దేవాలయం. చాలా ప్రసిద్ధిగాంచిన పుణ్య క్షేత్రం. తిరుపతి వెళ్లేముందు, కాణిపాకం వెళ్లేముందు మొగలి దేవాలయం చూసి వెళ్లేవారు. ఈ దేవాలయంకు సంబంధించి మాస్టర్‌ప్లాన్ తయారుచేస్తామని అంటున్నారు. మాస్టర్‌ప్లాన్ ప్లాన్ దశలోనే ఉంటుందా? ఫండ్స్ మంజూరుచేసి రిపెయిర్స్ టేకప్‌చేసి డెవలప్‌చేస్తారా? ఎప్పటిలోగా టేకప్ చేస్తారో తెలియచేయాలని కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీ పి. శశిధర్ రెడ్డి(మెదక్): అధ్యక్షా, నేను సూటిగా మంత్రి గారిని ఒకటే అడుగుతున్నాను. తెల ంగాణా రీజన్‌లో మూడవ అతి పెద్ద పుణ్యక్షేత్రం ఏడు పాయల వన దుర్గా భవాని టెంపుల్. ఇది దాదాపు 500 ఏళ్ల చరిత్ర కలిగి ఉంది. మంజీరా నది ఏడు పాయలుగా చీలిన చోట దేవుడు వెలిసాడు. దాదాపు పది వేల ఎకరాలలో ఈ దేవాలయం ఉన్నది. ప్రతి సంవత్సరం దాదాపు 20 లక్షల మంది ఈ దేవస్థానానికి వస్తుంటారు. గత ప్రభుత్వంలో కూడా ఈ దేవాలయం అభివృద్ధి గురించి చర్యలు తీసుకోవాలని కోరినప్పుడు వారు కొంతవరకు అభివృద్ధి పనులు మొదలు పెట్టడం జరిగింది.అయినప్పటికీ గోపురాలు కొన్ని కట్టడాలు మంటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని ఈ దేవాలయాన్ని అబివృద్ధి చేయుటకు మిగిలిపోయిన పనులన్నిటినీ పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యాం: అధ్యక్షా, దళిత వాడలలో దేవాలయాలమరమ్మత్తుల కొరకు మరియు కొత్తగా దేవాలయాలు నిర్మించడం కొరకు నిధులు ఇవ్వవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా కొత్త దేవాలయాల నిర్మాణం కొరకురు. 30 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. అందులో దేవాలయ కమిటీవారు వెయ్యి రూపాయలు పెట్టుకుంటే సి.జి.ఎఫ్ ద్వారా 29 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. కాని, ఈ రోజు స్టీల్ ధర టన్నుకు ముప్ఫై వేలు అయ్యింది. ఇటుకలు వెయ్యికిరు.1500 అదే విధంగా సిమెంటుధరలు కూడా బాగా పెరిగింది. కాబట్టి ఇటువంటి పరిస్థితుల్లో ఎంత చిన్న దేవాలయమైనా రు. 30 వేలతో నిర్మించడం చాలా కష్టం. ఇటువంటి పరిస్థితులో దళితవాడలలో కాని గిరిజన వాడలలో కాని ఇంత చిన్న మొత్తంతో మాతమ్మ దేవాలయాలు కాని, రామాలయాలు కాని కట్టించడానికి కష్టమవుతుంది. అందువల్ల ప్రభుత్వం దానిని యాభై వేల రూపాయలుగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఈరోజు దేవాలయాల పునరుద్ధరణలో టి.టి.డి నిధులను ఉపయోగించవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం టి.టి.డి నిధులను డైవర్ట్ చేసి విద్య, వైద్యం మొదలగు వాటికి వినియోగిస్తున్నది. వీటికి ఎటు తిరిగి ప్రభుత్వ ఎయిడ్ ఉంటుది . కాని దేవాలయాలనిర్మాణం కొరకు ఎటువంటి ఎయిడ్ ఉండదు కాబట్టి టి.టి.డి నిధులనువిద్య, వైద్యం

లాంటి వాటికి వుపయోగించే బదులు ఆ డబ్బును పూర్తిగా దేవాలయాల పునరుద్ధరణ కోసం ఉపయోగించవలసిందిగా కోరుతున్నాను. దాని వల్ల సభ్యుల ఆందోళన కూడా పరిష్కారం అయ్యే అవకాశముంటుందని మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ హెచ్. అప్పయ దొర(టెక్కలి): అధ్యక్షా, బెండి మా స్వంత గ్రామము. అక్కడ 20 వ శతాబ్ధంలో గంగరాజులు కట్టించిన దేవాలయం ఉంది. అయితే అది బాగా శిథిలమైపోయినందున దానిని పునరుద్ధరించవలసిన అవసరం ఉంది. మా జిల్లా మంత్రి గారుఇచ్చిన సలహా మేరకు గ్రామస్తులే సుమారు పది లక్షలుఖర్చు పెట్టి రెనవేట్ చేశారు. అయినప్పటికీ ఆ పురాతన దేవాలయానికి ఇంకా మరమ్మత్తులు అవసరం అవుతాయి. ఇంకా మండపం లాంటివి నిర్మించవలసిన అవసరం ఉంది. జిల్లాలో కార్తీక మాసం రోజుల్లో మరియు శివరాత్రి రోజులలో ఇక్కడి వెండి నందికేశ్వర స్వామిని దర్శించుకోడానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. ఆ రోజులలో ఉత్సవాలు కూడా జరుగుతాయి. వేలాది భక్తులు అక్కడికి వస్తారు.భక్తులకు కావలసిన సౌకర్యాలు అక్కడ తగినంతగా లేవు కాబట్టి సౌకర్యాలు కల్పించడం కోసం మరియు ఆ దేవస్థానాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడం కోసంతగినన్ని నిధులను మంత్రి గారు కేటాయించాలని కోరుతున్నాను.

ఎస్. రంగరాజు(విశాఖపట్నం–2): అధ్యక్షా, మంత్రి గారు రాష్ట్రంలోని దాదాపు 30 వేల దేవాలయాలలో ఏవో కొన్ని తప్ప దూపదీపనైవేద్యాలకు నోచుకోనివే చాలా వరకు వున్నాయని సెలవిచ్చారు.ఇలాంటి పరిస్థితుల్లో అలాంటిదేవాలయాల పునరుద్ధరణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరముందని మనవిచేస్తున్నాను. అయితే కేవలం నలుగురు భక్తులు కలిసి ముఖ్యమైన రోడ్ల కూడలిలో రోడ్లను ఆక్రమించుకొని గుడి కట్టిస్తామని ముందుకొస్తే అక్కడ గుళ్ల నిర్మాణానికి ఉత్తర్వులు ఇస్తున్నారు. అలా కాకుండా శిథిలమైన దేవాలయాల పునరుద్ధరణకు అధిక ప్రాధాన్యవివ్వాలని కోరుతున్నాను. మా భీమిలి నియోజక వర్గంలో పద్మనాభ స్వామి దేవాలయానికి సంబంధించిన 15 వందల ఎకరాలభూమి మరియు హుండీ అన్యాక్రాంతం అయ్యింది. కాబట్టి ఈ 1500 ఎకరాల భూమిని మరియు హుండీని తిరిగి రికవరీ చేయించేవిధంగా తగిన చర్యలు తీసుకోవలసిందిగా గౌ. మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ(చంద్రగిరి): అధ్యక్షా, మా చంద్రగిరి నియోజక వర్గంలోని పాకాల మండలంలో ఊట్లవారి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి గుడి ఉంది. ఇది చాలా మహిమ గలది. ఇక్కడ ప్రతి సంవత్సరం అడిక్కతికి లక్ష కావిళ్ల ఉత్సవం జరుగుతుంది. ఇది అంతా కొండ ప్రాంతం. ఇక్కడ సింహాచలం కంటే కూడా ఎక్కువ గ్రీనరీ ఉంది. ఇక్కడ సరైన సౌకర్యాలు లేని కారణంగా ఆంధ్రప్రదేశ్ నుండి భక్తులు ఎక్కువగా తిరుత్తణికి వెళ్తుంటారు. అక్కడ జరిగే లక్ష కావిళ్ల ఉత్సవంలో పాల్గొంటుంటారు. అందువల్ల ఇక్కడ కూడా భక్తుల కోసం తగిన వసతి సౌకర్యాలు మరియు ఏర్పాట్లు చేసినట్లయితే అడిక్కతికి లక్ష కావిళ్ల ఉత్సవానికి భక్తులు ఇక్కడనే వేంచేసే అవకాశం ఉంది. తద్వారా తమిళనాడుకు వెళ్లే ఆదాయం ఆంధ్రప్రదేశ్కే వస్తుంది. దీనిని టూరిజం ప్రాంతంగా డెవలప్ చేయాలని కూడా టూరిజం మంత్రి గారిని కోరడం జరిగింది. దేవాదాయ శాఖా మంత్రి గారు కూడా దీనిని దృష్టిలో పెట్టుకొని దీనిని అభివృద్ధి చెయ్యాలని మనవి చేస్తున్నాను.

దేవినేని ఉమామహేశ్వర రావు(నందిగామ): అధ్యక్షా, కృష్ణా పుష్కరాల సంధర్భంగా ప్రభుత్వం అరకొర నిధులు విడుదల చేయడం వల్ల పుష్కరాల సందర్భంలో దేవాలయాల అభివృద్ధి పేరిట గుళ్లూ గోపురాలలోని విగ్రహాలనుబయట వేసిన పరిస్థితి ఉంది. పుష్కరాలు అయిపోయి మూడు నెలలు గడచినా ఆ విగ్రహాలు అలాగే బయట పడివున్నాయి. కాబట్టి ఆ విగ్రహాలన్నిటినీ ప్రయారిటీ బేసిస్ మీద తిరిగి దేవాలయాలలో ప్రతిష్టించడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.పి. కొండా రెడ్డి(మార్కాపూర్): అధ్యక్షా, ప్రకాశం జిల్లాలోని త్రిపురాంతకంలో పురాతన త్రిపురాంతకేశ్వర, త్రిపుర సుందరి దేవాలయం ఉంది. దీనిని శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం వారు అడాప్షన్ తీసుకొని పది సంవత్సరాలు అయ్యింది. శిథిలావస్తకు చేరుకున్న దీనిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ(విశాఖపట్నం -1): అధ్యక్షా, చాలా విచిత్రమైన పరిణామం. ఏమంటే మంత్రి గారే స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రభుత్వ గ్రాంట్లు లేని డిపార్ట్‌మెంట్ ఏదంటే ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ అని. ఈ డిపార్ట్‌మెంటుకు కామన్ గుడ్‌ఫండ్ క్రింద రు.70 కోట్లు వస్తుంది. దీనితో దాదాపు 30 వేల దేవాలయాలను పునరుద్ధరించడానికి సాధ్యమౌతుందా? సామెత చెప్పినట్లు గరిటెడు నూనె అత్తగారి నెత్తికి, మామగారి జుట్టుకి మంగలోడి కత్తికి దీపం వత్తికి సరిపోవాలన్నారట! ఈ 70 కోట్లు ఎక్కడ? ఆరపై ఆరు వేల దేవాలయాలెక్కడ? కాబట్టి ప్రభుత్వం నుండి సహాయం పొందడానికి మంత్రి గారు ప్రయత్నం చేస్తారా?

శ్రీ నరేష్ కుమార్ అగర్‌వాల్(ఇచ్చాపురం): అధ్యక్షా, కిరణ్‌కుమార్ రెడ్డి గారు చెప్పినట్లు 99 ఎన్నికల ముందు కాని, 2004 ఎన్నికల ముందు కాని అప్పటి ప్రభుత్వాలు దేవాలయాలను నిర్మిస్తామని ఓటర్లను ఆకర్షించడానికి ఎన్నో దేవాలయాల నిర్మాణం కోసం, మసీదుల నిర్మాణం కోసం ముందుకురావడం జరిగింది. వీటి నిర్మాణం కోసం అప్పట్లో ఎన్ని గ్రాంట్స్ ఇచ్చారని, వాటి లిస్టు బయట పెడతారా అని అడగడం జరిగింది. సరిగ్గా 1999 ఎన్నికల ముందు మా ఇచ్చాపురం నియోజకవర్గంలోని కంచిలి మండలంలో యాదవులకు సంబంధించిన కృష్ణ దేవాలయానికి అప్పటి స్పీకర్ గారు, ఫైనాన్స్ మినిస్టర్ గారు మరియు నలుగురు మంత్రులు వచ్చి శంకుస్థాపన చేయడం జరిగింది. కాని ఆ దేవాలయం ఈనాటికి కూడా పూర్తి కాలేదు. దానిని పూర్తి చేయటానికి చర్యలు తీసుకుంటారా?

ఉ.9.40

శ్రీ ఉప్పలపాటి వెంకటరమణమూర్తి రాజు(యలమంచిలి): సార్, మా యలమంచిలి నియోజకవర్గంలో పంచధారలనే పురాతన దేవాలయం వుంది. అక్కడ 365 రోజులు కూడా పంచ ధారలుంటాయి. అటువంటి దేవాలయం ఈ రాష్ట్రంలో ఎక్కడా లేదు. అది చాలా పురాతన దేవాలయం కాబట్టి దాని పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని ఈ సభాముఖంగా కోరుతున్నాను.

శ్రీ ఎం . సత్యనారాయణ రావు : అధ్యక్షా, మిత్రులు కిరణ్‌కుమార్ రెడ్డి ఒక ప్రశ్న వేశారు. 1999 లో ఎలక్షన్స్ కంటె ముందు అప్పటి ప్రభుత్వం ఎన్ని శాంక్షన్ చేసింది, మొత్తం జిల్లాలలో ఎన్నెన్ని శాంక్షన్ చేశారు, ఆ టెంపుల్స్ వివరాలు కావాలన్నారు. ఆ వివరాలు నాదగ్గర వున్నాయి, మీకు పంపిస్తాను. ఇవన్నీ చదవాలంటే మరో రెండు గంటల సమయం కావాలి. ఎన్ని టెంపుల్ వాళ్ల శాంక్షన్ చేశారు, అందులో ఎన్ని గ్రౌండ్ అయ్యాయి, గ్రౌండ్ కానివి ఎన్ని వున్నాయి తదితర వాటికి సంబంధించి అన్ని వివరాలు ఉన్నాయి. ఒక ప్రాంతానికి పది శాతం మ్యాచింగ్ గ్రాంటు, మరొక ప్రాంతానికి ఇంకొక రకంగా ఇచ్చారన్నారు, అది కాదు. రాయలసీమ, తెలంగాణా, ఉత్తరాంధ్ర జిల్లాలైనశ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు 20 శాతం మ్యాచింగ్ గ్రాంటు, గోదావరి జిల్లాల నుంచి నెల్లూరు వరకు 40 శాతం ఇవ్వడం జరుగుతోంది.

గౌరవ సభ్యులు ద్రోణంరాజు సత్యనారాయణ గారు మాట్లాడుతూ, రూ. 70 కోట్ల మేరకు సిజిఎఫ్ మాకు వస్తుందన్నారు, అది రాంగ్, మీరు తప్పుగా అంచనా వేశారు. సంవత్సరానికి రూ. 7.50కోట్లు మాత్రమే మాకు సిజిఎఫ్ వస్తుంది. దాదాపు 250 నుంచి 300 టెంపుల్స్ నుంచి మూడు శాతం సిజిఎఫ్ కంట్రిబ్యూషన్ ఇవ్వాలి. అయితే ఆ వేంకటేశ్వరస్వామి పుణ్యమా అని కాస్తో కూస్తో అది జరుగుతోంది. దాదాపు సంవత్సరానికి ఆ టెంపుల్‌కు రూ. 600 నుంచి 610కోట్ల మేరకు

ఇన్‌కమ్ వుంటుంది. ఆ దేవుడే అందరినీ రక్షిస్తున్నాడు, అయితే వాళ్లు కూడా కొంతవరకు ఫిక్స్ అయిపోయారు. రూ. 500 కోట్ల వరకు మెడికల్ కాలేజెస్ తదితర ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ కు ఖర్చు పెడుతున్నారు. మిగిలింది రూ. 150కోట్లు, అందులో రూ. 50కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని చెప్పారు. ఎందుకంటే ముందు ముందు భక్తులు ఏవిధంగా వస్తారో తెలియదు. స్వాములు కొట్లాటలు పెట్టుకున్నారు కాబట్టి ప్రస్తుతం అటుఇటు భయపడుతున్నారు ఏమవుతుందోనని. దాంతో రూ. 50కోట్లు తప్పకుండా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని చెప్పాం . మిగిలింది రూ. 100కోట్లను పంచాలి, భక్తి బాగా ఎక్కువైంది. ప్రతి గ్రామంలో ఒక టెంపుల్ కావాలని కోరుతున్నారు. సంతోషమే, దాన్ని ఎంకరేజ్ చేయాలని అనుకుంటున్నాం . నాకు చాలా ఆశ్చర్యమేసింది, నేను పిసిసి అధ్యక్షునిగా వున్నపుడు నన్ను ఓల్డ్ సిటీ అంతా తిప్పారు ఆ ఫంక్షననీ ఈ ఫంక్షననీ. అపుడు 1600 టెంపుల్స్ వున్నట్లు నాకు తెలిసింది. నిజాం పరిపాలించాడు కాబట్టి టెంపుల్స్ వుంటాయో వుండవోనని అనుకున్నాను . మా ఎండోమెంట్స్ డిపార్టుమెంటుకు సంబంధించి 34వేల దేవాలయాలున్నాయి. ఇంకా వస్తూనే వున్నాయి, ప్రతి గల్లీకి ఒకటి రెండు టెంపుల్స్ వున్నాయి, ఎంకరేజ్ చేయవలసిందే. వీటన్నింటినీ కలిపితే మొత్తం లక్ష వరకుంటాయి. అందరికీ సహాయం చేయాలంటే రోశయ్యగారికి ఇబ్బంది కావచ్చు . ఇప్పటికే ఇరిగేషన్, పవర్ కు సంబంధించి వారికుండే అవస్థలు వారికున్నాయి. టెంపుల్స్‌కు సహాయం చేస్తారో చేయరో తెలియదు. అయ్యా, మీరు సహాయం చేయకపోతే ఇక లాభం లేదు. సమయం వచ్చింది . అన్నింటికీ లార్డ్ వేంకటేశ్వరుని మీద ఆధారపడితే ఆఖరికి ఆయన పని కూడా అయిపోతుంది, ఆఖరికి మనం ఆయనను కూడా ఎగ్జాస్ట్ చేసి పడేస్తాం . వైశ్యులకు సంబంధించి కొన్ని టెంపుల్స్ వున్నాయి. మీరు తీసుకోనవసరం లేదు, మేమే మెయిన్‌టెయిన్ చేసుకుంటామనే నిర్ణయం తీసుకున్నారు. For this, I am really happy and also grateful to them. మేము ఏ టెంపుల్స్‌ను టేకోవర్ చేయడం లేదు. ఉన్నవి చాలు, ఉన్నటువంటి 34వేల టెంపుల్స్‌నే మెయిన్‌టెయిన్ చేయలేక చస్తున్నాం, ఇక వేరే టెంపుల్స్ మాకెందుకు? వద్దని చెబుతున్నాం . ఇప్పుడు రూ. 30కోట్లు టిటిడి నుంచి రావాలి, రాలేదు. తీసుకరావడానికి ప్రయత్నం చేస్తున్నాం . ఈరోజు బిల్లు కూడా వస్తోంది, దాని ద్వారా మా ప్రిన్సిపల్ సెక్రటరీని కూడా మెంబర్‌ను చేస్తున్నాం. ఆ రూ. 30 కోట్లు వస్తే, ఇప్పుడు మీరంతా ఏవైతే రెయిజ్ చేశారో, అందులో శాంక్షన్ అయిన వాటికి తప్పకుండా ఇస్తామని ఈ సందర్భంగా అస్యూరెన్స్ ఇస్తున్నాను.

## సమాజ వికాస సంఘాలకు ఎన్నికలు

ప్రశ్న నెం.74(1204)

సర్వశ్రీ ఎన్. దివాకర్ రావు(లక్సెట్టిపేట), కోనప్ప(సిర్‌పూర్), ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్) – గౌరవనీయులైన మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు చెందిన సమాజ అభివృద్ధి సంఘాల పదవీ కాలం 2002 సంవత్సరం నాటికి ముగిసిపోయిన విషయం వాస్తవమేనా?

ఆ) అయితే, ఈ సంఘాలకు ఎన్నికలు నిర్వహించడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఇ) కొన్ని సమాజ అభివృద్ధి సంఘాలకు చెందిన అధ్యక్షులకు నిధుల దుర్వినియోగంలో ప్రమేయం వున్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ) అయితే, వారిపై తీసుకున్న చర్య ఏమిటి?

**మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు)ః**

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) సామర్లకోట, ఖమ్మం, బెల్లంపల్లి మునిసిపాలిటీలకు చెందిన సమాజ అభివృద్ధి సంఘాల అధ్యక్షులకు నిధుల దుర్వినియోగంలో ప్రమేయానికి సంబంధించిన వాస్తవాలను రూఢి పరచడానికి విచారణలకు ఉత్తరువు చేయడమైంది.

ఈ) విచారణలు ముగించిన తరువాత అట్టి దుర్వినియోగానికి బాధ్యులని కనుగొన్నట్లయితే, సంబంధించిన వారిపై చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎన్. దివాకర్ రావు : అధ్యక్షా, మంత్రిగారు మొదటి రెండు ప్రశ్నలకు తన సమాధానంలో అవునండీ, అవునండీ అని చెప్పడం జరిగింది. గత ప్రభుత్వం ఈ సిడిఎస్ పదవీ కాలం 2002 నాటికి ముగిసిన తర్వాత మళ్లీ పదవీ కాలాన్ని పొడిగించడం, దాని వల్ల అవినీతి జరిగింది, కావున దాని మీద తక్షణమే చర్యలు తీసుకోవాలి. మూడు మున్సిపాలిటీలలో నిధుల దుర్వినియోగం జరిగినట్లుగా మంత్రిగారు చెప్పారు. ఆవిధంగా జరిగిన మున్సిపాలిటీలు చాలా వున్నాయి. బెల్లంపల్లిలో నిధుల దుర్వినియోగం జరిగిన మాట వారు ఒప్పుకోవడం జరిగింది. అధ్యక్షా, పట్టణాలలో కూడా మురికి వాడలుంటాయి. అక్కడ అణగారిన కులాలుంటాయి. వాటి అభివృద్ధి కోసం ఎన్ఎస్‌డిపి క్రింద నిధులు కేటాయిస్తే, ఆ ప్రాంతంలో కమ్యూనిటీ డెవలప్‌మెంటు సొసైటీలను ఏర్పాటు చేసుకుని వాటి ద్వారా పనులు చేపట్టాలి. కాని దానికి విరుద్ధంగా జరుగుతోంది. సిడిఎస్ ఛైర్మన్‌గా ఎవరుండాలంటే, మురికి వాడలలో నివశించే వారే ఛైర్మన్ గా వుండాలి, వారు కూడా దారిద్ర్య రేఖకు దిగువన వుండాలి. కాని బెల్లంపల్లిలో సిడిఎస్ ఛైర్మన్‌గా ఒక మహిళ వుంది, ఆమె పేరు కె. పద్మ, వైఫ్ ఆఫ్ బాపురెడ్డి . ఈ బాపురెడ్డిగారు సింగరేణి ఎస్ఎంజి-1 లో ఫిట్టర్ జాబ్ చేస్తారు, ఈయనకు నెలకు రూ. 10 వేల పైబడి ఆదాయం వుంటుంది. పదవుల కోసం ఏవిధంగా ప్రాకులాడుతున్నారంటే, తండ్రి పేరు పెట్టుకుని పద్మ, డాటర్ ఆఫ్ మొండయ్య అని పెట్టుకుని , రూ. 11 వేల ఇన్‌కమ్ వున్నట్లు పత్రాన్ని సృష్టించి ఆమె సిడిఎస్ ఛైర్మన్ కావడం ఏ రకంగా చెల్లుబాటవుతుందో చెప్పండి. భారత ప్రభుత్వానికి సంబంధించిన ఈ సిడిఎస్ నిధులపై మున్సిపాలిటీ ఒక తీర్మానం చేసింది. ఒకటి, రెండు, నాలుగు, ఐదు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది వాడలలో డబ్బులు ఖర్చు పెట్టాలని చెప్పడం జరిగింది. కాని దాదాపు రూ. 20 లక్షల నిధులను బెల్లంపల్లి మెయిన్ రోడ్డుకోసం ఖర్చు పెట్టారు. వాస్తవంగా ఎవరు చేయాలి ఆ పనులు, ఆ వాడల కమిటీల వాళ్లు . ఈరోజు పట్టణాలలోని మురికి వాడలో అణగారిన కులాలకు చెందిన మహిళలు ఒంటి నిండా బట్టలు ధరించలేని పరిస్థితి వుంది. అటువంటి పరిస్థితుల్లో, మురికి వాడలలోని కమిటీలు పనులు చేయకుండా, ఒక పెద్ద మనిషి ఆ పనులు చేస్తే ఇక ఆ ప్రాంతాలలోని కమ్యూనిటీ ఏవిధంగా డెవలప్ అవుతుంది? సిడిఎస్ నిధులు దుర్వినియోగం అవుతున్నాయని చెప్పడానికి ఇది మంచి నిదర్శనం . ఆమె అంతటితో సరిపుచ్చుకోకుండా శ్రీవాణి మహిళా సంఘాన్ని ఏర్పరిచారు. అందులో ఎన్నో గ్రూపులను చేర్చుకుని అక్కడ కూడా డబ్బులు తీసుకున్నారు. అందులో కె. పద్మ, డాటర్ ఆఫ్ మొండయ్య అని పెట్టుకున్నారు. ఆమె కులం రెడ్డిగండ్ల . కాని ఇక్కడ ఎస్.సి. అని పొందుపరిచారు. ఏ కులం వున్నా గ్రూపులో డబ్బులు ఇస్తారు. ఆనాడు అధికారం పూర్తి స్థాయిలో అండగా వుండడం వల్ల దాదాపు పది గ్రూపులను చేయడం జరిగింది.

ఉ.9.50

ఆ పది గ్రూపులకు వచ్చిన రివాల్వింగ్ ఫండ్ ఎవరికీ ఇవ్వకుండా స్వాహా చేసి , బ్యాంకులో ఖాతా నెం .2535 ఇచ్చింది. ఏ బ్యాంకులో ఖాతా లు లేవు. ఆమె పేరే బ్యాంకులో ఖాతా పెట్టి ఆ డబ్బులను స్వాహా చేసింది. సిడిఎస్‌కు సంబంధించి డీటెయిల్డ్‌గా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఒక సర్క్యులేషన్ కూడా ఇచ్చింది. దాని ప్రకారం కార్యక్రమం చేపట్టాలి తప్ప ఆ సొమ్ముతో సుమోలు, ట్రాక్టర్లు కొనుక్కొని ఆ విధంగా డబ్బులు దుర్వినియోగం చేసింది. ఆమె సింగరేణి ఎంప్లాయి భార్య కాబట్టి ఆమె ఒక్క క్షణం కూడా ఆ పదవిలో ఉండడానికి వీలు లేదు. ఆమెను ఆగమేఘాల మీద ఆ పదవి నుండి తొలగించాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, బెల్లంపల్లి సిడిఎస్ అధ్యక్షురాలు పద్మగారి మీద చాలా ఎలిగేషన్సు వచ్చిన మాట వాస్తవము. మాకు ఎలిగేషన్సు అందగానే రీజనల్ డైరెక్టరును ఎంక్వైరీ జరపడానికి ఆదేశించడం జరిగింది. ఆ నివేదిక రాగానే గౌరవ సభ్యులు

కోరినట్టు ఇంకేదైనా ఎంక్వైరీ వేయమంటే వేస్తాము. లేదా వెంటనే చర్య తీసుకుంటాము. సిడిఎస్‌లో ఉన్న వాటిసన్నిటిని కూడా రద్దు చేయడానికి నిర్ణయం తీసుకున్నాము. అతి త్వరలో సిడిఎస్‌లన్నీ రద్దు చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.దివాకర్ రావుః ఎప్పటిలోగా రద్దు చేస్తారు? ఎందుకంటే డబ్బులు పెద్దయెత్తున వస్తున్నాయి. రద్దు చేసిన తరువాత ఆ డబ్బులు ఇంకా దుర్వినియోగం అవుతాయి. కాబట్టి ఎప్పటి లోగా రద్దు చేస్తారని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావుః అతి త్వరలో రద్దు చేస్తాము. రోజులలోనే రద్దు చేస్తాము.

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న నెం .1273 పోస్ట్‌పోన్డ్ ఎట్ ది రెక్వెస్ట్ ఆఫ్ ది మెంబర్.

## కొల్లేరు సరస్సు భూముల దురాక్రమణ

ప్రశ్న నెం .76(1468)

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు) – గౌరవనీయులైన అటవీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. గోదావరి జిల్లాలోని కొల్లేరు సరస్సు భూములను కొంత మంది ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకొన్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఆ భూములను రాబట్టుకోవడానికి తీసుకున్న చర్యలేమిటి?

**అటవీ శాఖామాత్యులు (శ్రీ శత్రుచర్ల విజయరామ రాజు)ః**

అ.అవునండీ.

ఆ. ఆ భూములను రాబట్టుకోవడానికి ఈ క్రింది చర్యలను తీసుకోవడం జరిగింది.

2/3 వంతు /175 కి.మీ.లలో/ అభయారణ్య పరిధిని నిర్ణయించడమైంది.

ఆక్రమణదారులపై అటవీ శాఖ 132 కేసులను నమోదు చేసింది.

54 చేపల చెరువులకు గండి పెట్టడమయింది.

1230 మంది నేరస్తులను అరెస్టు చేసి, జుడీషియల్ రిమాండుకు పంపడమయింది.

కొల్లేరు సరస్సు ప్రాంతంలో ఆక్రమణలకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించేందుకు 25.10.2004 తేదిన ఆరుగురు మంత్రుల బృందాన్ని /జి.ఒ.ఎం/ ఏర్పాటు చేయడమయింది. ఈ మంత్రుల బృందం సమావేశమై, ఈ శాసనసభ సమావేశాల తరువాత కొల్లేరు ప్రాంతంలో అక్కడక్కడ తనిఖీలు చేయాలని నిర్ణయం తీసుకున్నది.

అభయారణ్య జోను స్థితిని రూఢి పరచుకోవడానికి వీలుగా రెవిన్యూ రికార్డులను తనిఖీ చేసేందుకు అటవీశాఖ క్షేత్ర సిబ్బందికి ఆదేశాలను జారీ చేయడమయింది.

సరస్సు ప్రాంతాన్ని అక్రమంగా, మారు పేరుతో ఆక్రమించుకోవడంలో ప్రమేయం వున్న పలుకుబడి గల వ్యక్తుల వివరాలను అందచేయవలసిందిగా పోలీసు శాఖ కోరడమయింది.

తదుపరి ఆక్రమణలు జరగ కుండా నివారించడానికి రెవిన్యూ, పోలీసు అధికారుల సహకారంతో అభయారణ్య సిబ్బంది రెగ్యులరు పెట్రోలింగును చేపడుతున్నారు.

శ్రీ దేవినేని రాజశేఖర్:స్పీకర్ సర్, ఈ ప్రశ్న కొంచెం టైమ్ తీసుకుంటుంది. ముఖ్యమంత్రిగారు కూడా దయచేసి వినండి. తిలాపాపం తలా పిడికెడు అన్నట్టు, ఏ ఒక్క పార్టీని బ్లేమ్ చేయడం లేదు. కూస్తో, కాస్తో అందరికి ఇది ఉన్నది. కృష్ణా, గోదావరిలు కలిసే చోట సహజ సిద్ధమైన మంచినీటి సరస్సు ఉంది. అది కొల్లేరు సరస్సు. మన దేశంలో మణిపూర్‌లో లోక్‌తక్కు, కాశ్మీర్‌లో దాల్‌వేకు, మన ఆంధ్రలో కొల్లేరు సరస్సు. దీని విస్తీర్ణం 345 చ.మీ.. ఆక్రమణలు జరగకుండా చూస్తామని మంత్రిగారు అన్నారు. అసలు అక్కడ ఆక్రమణలకు స్థలం ఉంటే కదా. ఒక్క సెంటు భూమి కూడా ఖాళీ లేదు. ఎలా చేస్తారు? అంతర్జాతీయ రామ్ సరోవర్ కన్‌విక్షన్‌లో 9.3.84లో భారత ప్రభుత్వం సంతకం చేసింది. దానిని పరిరక్షిస్తామని, ఏ మాత్రం ఆక్రమణలు జరగవని ఆ రోజున భారత ప్రభుత్వం సంతకం చేసింది. దాని దరిదాపుల ప్రతి సంవత్సరం మామూలుగా పడే వర్షాభావం కాక వచ్చే డ్రెయిన్స్‌తో కలిపి 330 టిఎమ్‌సి వాటర్ నిల్వ ఉంటుంది. దీనికి పొల్యూషన్ బెడద కూడా వచ్చింది. కృష్ణా జిల్లాలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలు, గోదావరి జిల్లాలో ఉన్న పేపర్ మిల్లులు ద్వారా వచ్చే వేస్ట్ వాటర్ అంతా కొల్లేరులోకి వస్తుంది. ఏలేరు మున్సిపల్ డ్రెయినేజి వాటర్ కూడా దీనిలో కలుస్తుంది. దీని చుట్టుప్రక్కల 98 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. అక్కడ ఇప్పుడు ఒక్క సెంటు భూమి కూడా లేదు. ఒడ్డీరీస్ అని ఒరిస్సా నుండి వచ్చిన వారు కట్టకట్టలుగా వేసి ఆక్రమిస్తారు. అది ఒక పెద్ద రాకెట్. లీజుకు ఒక్కో ఎకరం రు.18 వేలు నుండి రు.20 వేలు ఉంది. దీనిని బడా పారిశ్రామిక వేత్తలు లీజుకు తీసుకున్నారు. దీని మీద వడ్డీలు రు.300కోట్లు వస్తుంటే లీజుకు తీసుకున్న వారికి సంవత్సరానికి రు.100 కోట్లు లాభాలు వస్తున్నాయి. ఇది 1955వ సంవత్సరంలో జి.ఒ..1162 ద్వారా కొల్లేరులో వ్యవసాయ భూమికి అనుమతించడం జరిగింది. అప్పుడు ప్రభుత్వం 1977-78లో బి-ఫార్మ్ పట్టాలు ఇచ్చింది. కాంటూరు అంటే ఒక అడుగు వాటర్. ఐదవ కాంటూరు పైన, ఏడవ కాంటూరు లోపల ఇవ్వడం జరిగింది. ఐదవ కాంటూరు లోపల ఉన్న పట్టాలను రద్దు చేయడం జరిగింది. అయినా ఇవన్నీ ఆక్రమణలోనే ఉన్నాయి.

ఉ.10.00

సార్, ఈ కొల్లేరులో సాధారణ వర్షపు నీరే కాకుండా, బుడమేరు, రామలేరు, తమ్మిలేరు, ఎర్ర కాలువ ఇంకా 18 డ్రెయిన్స్, ఇరిగేషన్ ఛానల్స్, చంద్రయ్య డ్రెయిన్, పోలవరం డ్రెయిన్, ఒడ్డూరు డ్రెయిల్ ఈ విధంగా డ్రెయిన్స్ అన్నీ కలసి దాదాపు 50 టి.యం.సిల వాటర్ నిలువ ఉంటుంది. ఆ వాటర్ అంతా కూడా ఉప్పుటేరు మీదుగా మొత్తం సముద్రంలో కలుస్తుంది. సీజనల్‌గా పక్షులు కూడా అక్కడకి వస్తాయి. కాని ఇప్పుడు జరిగేదేమిటంటే ఈ ఎంక్రోచ్‌మెంట్స్ అన్నిటినీ హైకోర్టు తప్పు పట్టింది. హైకోర్టు డెసిషన్ కూడా ఇచ్చింది. హైకోర్టులో 4.10.99లో ప్రభుత్వం ఇచ్చినటువంటి జి.ఒ నెం. 120ను అమలుపరచవలసిందిగా, వ్యర్థపదార్థాలు, నీరు విడుదల చేసే ఫ్యాక్టరీలను గట్టిగా నిరోధించాలని, కొల్లేరు సరస్సులో సాంప్రదాయకమైన చేపల పెంపకాన్ని మాత్రమే అనుమతించాలని, మొత్తం ఆక్రమణను తొలగించాలని ప్రభుత్వం గైడ్‌లైన్స్ ఇచ్చింది. ఇది కాకుండా, అమ్మడు బ్రాహ్మయ్య గారి కమిటీ అని ఒక కమిటీ వచ్చింది. ఆ కమిటీ కొన్ని రికమండేషన్స్‌ని పాస్ చేసింది. తరువాత ఎడ్ల కమిటీ అని, రామకృష్ణయ్య కమిటీ అని ఈ విధంగా వచ్చాయి. వీళ్లందరూ కూడా కొల్లేరును పరిరక్షించాలని, ఈ వింటర్‌లో వచ్చే వలస పక్షులను పరిరక్షించాలని చెప్పడం జరిగింది. ఇప్పుడు పరిస్థితి ఏమిటంటే, కొల్లేరు అనేది ఎక్కడికక్కడ అడ్డుకట్టలు వేసి ప్రతి చేట నీళ్లన్నీ కూడా ట్యాంకర్స్‌తో తోడడం వల్ల కొల్లేరులో ఒక్క చుక్క కూడా నీరు లేదు. సముద్రంలో నుండి వచ్చే వాటర్ మొత్తం కూడా ఈ కొల్లేరులోకి రావడం మూలంగా చేపలు చనిపోతున్నాయి. అంతేకాకుండా, ఆ ప్రాంతాలలో ఉన్నటువంటి లక్షలాది ఎకరాలు కూడా నాశనం అయిపోతున్నాయి. అంతకు ముందు చాలా కమిటీలు వేసారు, విద్యాధర రావు కమిటీ అదే విధంగా అసెంబ్లీ కమిటీలు చాలా వేశారు కాని అవన్నీ కూడా దానిని రక్షించలేదు. దయచేసి సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలని కోరుతున్నాను. ముదినేపల్లి, గుడివాడ, మలేలశ్వరం తదితర నియోజక వర్గాలను ఆదుకోడానికి నీరు లేకుండా, ఉప్పునీరుగా తయారవుతుంది కాబట్టి ఇమ్మీడియేట్‌గా చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ శత్రుచర్ల విజయరామ రాజు: అధ్యక్షా, చాలా వాస్తవాలను గౌరవసభ్యులైన మిత్రులు నెహ్రూ గారు చెప్పడం జరిగింది. వారు ఒక మాట చెప్పారు. వైల్డ్ సాంచరీకి సంబంధించి 1 నుండి 5 కాంటూరు వరకు దాదాపు 77,130 ఎకరాలు ఉన్నాయి, దీంట్లో ఇప్పటికి 55,286 ఆక్రమణకు గురి కాబడ్డాయి. ఇంకా ఉన్నాయని చెబితే ఎక్కడ ఆక్రమించుకుంటారోనని నాకు భయంగా ఉంది. Still there is 21,852 acres of land is left. దానిని ఎవరూ ఆక్రమించుకోకుండా ఉండడానికి, దానిని పరిరక్షించడానికి సెక్యూరిటీని ఏర్పాటు చేసాము. సభ్యులు జుడీషియల్ ఎంక్వయిరీ వేయమని అన్నారు. జుడీషియల్ ఎంక్వయిరీ కాదు, మన ప్రభుత్వం వచ్చిన తరువాత గ్రూప్ అఫ్ మినిస్టర్స్‌తో ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేసారు. అందులో రఘువీరా రెడ్డి గారు కన్వీనర్‌గా ఉన్నారు. మేము తప్పకుండా చేస్తాము, చట్ట పరంగా చర్యలు తీసుకుంటాము, మా వల్ల కాకపోతే మీరు కొంచెం టైం ఇవ్వండి, మా వల్ల కాకపోతే అప్పుడు వారు చెప్పినట్లు జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తాము.

శ్రీ దేవినేని రాజశేఖర్: అధ్యక్షా, జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తేనే కరెక్ట్! కాబట్టి జుడీషియల్ ఎంక్వయిరీ జరగాలి.

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు: నేను ఆల్‌రెడీ సబ్మిట్ చేసాను. మా వల్ల కాకపోతే జుడీషియల్ ఎంక్వయిరీ వేస్తాము. We are no way concerned with this West Godavari and Krishna Districts. I am basically from Vizianagaram District. నా క్యారెక్టర్ గురించి మీకు 1976 నుండి తెలుసు. ఎటువంటి అవినీతి లేకుండా రాజకీయాలలో ఉన్నాను. ఎవరైనా సరే, ఈ విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.

శ్రీ చాడా వెంకటరెడ్డి : అధ్యక్షా, అధ్యక్షా ......

(అంతరాయం)

## ట్రాక్టర్ల కొనుగోలుపై సబ్సిడీ

ప్రశ్న నెం. 77 (958)

సర్వశ్రీ ఎ. గోవింద్ నాయక్(ఖానాపూర్), ఎస్. రామలింగా రెడ్డి(దొమ్మాట), శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట)– గౌరవనీయులైన సహకార శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. ఇతర బ్యాంకులు ఇస్తున్న విధంగా ట్రాక్టర్లు, వరికోత యంత్రాల కొనుగోలు కోసం సహకార బ్యాంకులు 25 శాతం సబ్సిడీని ఇవ్వడం లేదన్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**సహకార శాఖామంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ)**

అ. లేదండి. ఇతర బ్యాంకుల మాదిరిగానే ప్రభుత్వం సమకూర్చిన సబ్సిడీతో పాటు ట్రాక్టర్లు/పవర్ ట్రిల్లరు, వరికోత యంత్రాల కొనుగోలు కోసం సహకార బ్యాంకులు రుణాలను ఇస్తున్నాయి.

ఆ. ప్రశ్న ఉత్పన్నం కాదు.

(గౌరవమంత్రి గారు జవాబు చదవ సాగారు)

మిస్టర్ స్పీకర్: వెంకట్ రెడ్డి గారు I will not allow you. మీరు వేరే ఫార్మ్‌లో రండి. మీ దగ్గర సమాచారం ఉంటే నాకు పంపించండి . I am sorry, I cannot allow. It is only single person supplementary after 9.30 a.m. We cannot deviate from this. Please take your seat.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, ఇది అన్యాయం. కొల్లేరు రాష్ట్రంలోనే పెద్ద సరస్సు. మీరు తప్పనిసరిగా నాకు అవకాశం ఇవ్వాలి. 59 ఎకరాలు ఆక్రమించుకున్నారు. చెరువులన్నీ త్రవ్వేసారు. ఒక్క నిమిషం నాకు అవకాశం ఇవ్వండి. ఇదేమి సభా సాంప్రదాయం?

మిస్టర్ స్పీకర్: మీరు వేరే ఫార్మ్‌లో రండి. మీరు పాస్ ఆన్ చెయ్యండి. ప్రతి ప్రశ్న ఇక్కడ ఇంపార్టెంట్. నేను చాలా క్లియర్‌గా చెబుతున్నాను. ఉ. 9.30 తరువాత సింగిల్ పర్సన్ సప్లిమెంటరీస్ అనే నిర్ణయం ఈనాటిది కాదు. గత కొద్ది సంవత్సరాల నుండి ఉంది. మీ ఆవేదనను నేను అర్థం చేసుకున్నాను, మీ దగ్గర ఇన్‌ఫర్మేషన్ ఉంది అది నాకు పంపించండి, I will pass on to the Government. లేదా ఇంకా ఇంపార్టెంట్ అనుకుంటే, రేపు మీరు వేరే ఫార్మ్‌లో రెయిజ్ చెయ్యండి. నేను ఎలౌ చేస్తాను. I have to run the Question hour. I have told you. I do not want to deviate. I am requesting all of you to take your seats. I will pass on the information to the Government. Or else, you come in a different form. I will take it up. Everyday, you want me to deviate. I cannot allow. You pass on the information. I will call you during tea break.
ఉ.10.10

శ్రీ ఎ. గోవింద్ నాయక్ : అధ్యక్షా, మంత్రిగారు చాలా ఉత్సాహవంతులు, రోజూ అసెంబ్లీలో చూస్తున్నాము. సమస్యల పైన చాలా బాగా స్పందించి పరిష్కారం చేస్తారు గాని ఈసారి ఎందుకో వారికి అర్థం కాలేదు. మేము చెప్పడంలో ఏమైనా పొరపాటు జరిగిందా? నేను స్పెసిఫిక్ ప్రశ్నను అడిగాను. స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ గాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గాని, ఆంధ్రా బ్యాంకు గాని భారతదేశంలో వున్న అన్ని నేషనలైజ్డ్ బ్యాంకులు ఈవెన్ సరస్వతీ గ్రామీణ బ్యాంకు ద్వారా గాని లోన్స్ ఇండస్ట్రీస్ కొరకు, ట్రాక్టర్స్ కొరకు లేదా వరి, గోధుమ, సోయాబీన్ కోత మిషన్స్ కొరకు కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా లోన్స్ తీసుకుంటున్నారు.మరి అటువంటి లోన్స్‌కు అంటే కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా తీసుకున్న లోన్స్‌కు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వడం లేదు. వేరే అన్ని బ్యాంకుల ద్వారా తీసుకున్న రైతులకు సంబంధించిన ఇష్యూ ఇది. అన్ని బ్యాంకుల ద్వారా లోన్స్ తీసుకున్నవాటికి ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. ఇది కోఆపరేటివ్ బ్యాంకు, నేషనలైజ్డ్ బ్యాంకు కాదని దీని పైన 25 శాతం సబ్సిడీ చాలా పెద్ద మొత్తం. ఇది కంప్లీట్‌గా రైతులకు సంబంధించిన ప్రశ్న కాబట్టి మీ బ్యాంకు ద్వారా సబ్సిడీ అడగడం లేదు. ప్రభుత్వం అన్నిటికీ సబ్సిడీ ఇస్తుంది. రైతులకు, కోఆపరేటివ్ బ్యాంకులకు చాలా దగ్గర సంబంధాలు వున్నాయి. అందరూ కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారానే లోన్స్ తీసుకుంటున్నారు కాబట్టి అన్ని బ్యాంకులకు ప్రభుత్వం ఇస్తున్నట్లు మీ కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా తీసుకున్న లోన్స్‌కు కూడా వర్తించేవిగా ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకుంటారు? ప్రభుత్వం స్పందించవలసిన అవసరముందని మీద్వారా నేను ప్రభుత్వానికి తెలియపరచుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, నేను సమాధానం చెప్పినప్పుడు గౌరవసభ్యులు గోవింద్ నాయక్ గారు విన్నారో,లేదో? అన్ని బ్యాంకుల మాదిరిగానే ఏదైతే అగ్రికల్చర్ డిపార్టుమెంట్ నుండి సబ్సిడీ ప్రొవైడ్ చేస్తుందో, కోఆపరేటివ్ బ్యాంకులు కూడా అలాగే చేస్తాయి. వారి ఇన్‌ఫర్‌మేషన్‌కి చెబుతాను. కాకినాడలో ఇప్పటిదాకా రెండు జిల్లాలలో మాత్రమే అప్లికేషన్స్ కోఆపరేటివ్ బ్యాంకులకు రావడం జరిగింది. కాకినాడలో 25 యూనిట్స్‌కు లోన్ కాంపోనెంట్‌గా ఇచ్చిన 22.75 లక్షలలో 7.50 లక్షలు సబ్సిడీ ఇచ్చారు. ఏలేరులో 20 యూనిట్స్‌కు లోన్ కాంపోనెంట్‌గా ఇచ్చిన 18 లక్షలలో 6 లక్షలు సబ్సిడీ ఇచ్చారు. తతిమ్మా జిల్లాలలో ఇంతవరకు పెద్దగా వచ్చినటువంటి సందర్భాలు కూడా లేవు. నిన్ననే నేను వెరిఫై చేశాను. తతిమ్మా జిల్లాలలో ఎక్కడైనా వచ్చి సెంట్రల్ బ్యాంకులలో పెండింగ్‌లో వున్న అప్లికేషన్స్ ఏవున్నాయో దృష్టికి తీసుకుంటే ఎక్కడా కూడా పెద్దగా వచ్చిన సందర్భాలు కూడా లేవు. వచ్చినటువంటి వాటికి అన్ని బ్యాంకుల మాదిరిగానే సహకార బ్యాంకులు కూడా. అగ్రికల్చర్ ఇన్‌పుట్స్‌కి

సంబంధించి అగ్రికల్చర్ డిపార్టుమెంట్ 10.6.2004న వేటినైతే ప్రిస్క్రైబ్ చేస్తూ ఇచ్చాయో అదే మాదిరిగా సహకార బ్యాంకులు కూడా ఇస్తున్నాయని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలోని పశువైద్యశాలల నిర్వహణ

ప్రశ్న నెం. 78 (1404)

సర్వశ్రీ కె. వెంకట రెడ్డి(నల్గొండ), ఆనం వివేకానంద రెడ్డి, ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి – గౌరవనీయులైన పశుసంవర్ధన, పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

(అ) రాష్ట్రంలో పశు వైద్యశాలల నిర్వహణ సరిగా లేని మాట వాస్తవమేనా?

(ఆ) సిబ్బంది కొరత, చాలా ఆసుపత్రులు ప్రయివేటు భవనాలలో వున్న మాటా కూడా వాస్తవమేనా?

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి? పరిస్థితిని మెరుగు పర్చడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

**పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ గొల్లపల్లి సూర్యారావు )ః**

(అ) లేదండి.

(ఆ) పశు వైద్యశాలలలో పనిపై ప్రభావం చూపేంత సిబ్బంది కొరత ఏమి లేదు. రాష్ట్రంలో 4 పశు వైద్యశాలలు మాత్రమే ప్రస్తుతం ప్రయివేటు భవనాలలో పని చేస్తున్నాయి.

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. వెంకట రెడ్డి ః అధ్యక్షా, మీద్వారా మంత్రిగారికి తెలియజేసేది ఏమంటే నిజంగా ఈ పశు వైద్యశాలలు చాలా అన్యాయంగా వున్నాయి. మొత్తం పశు వైద్యశాలల్లో సగం పశు వైద్య శాలలకు డాక్టర్లు వుండరు. డాక్టర్లు వున్న చోట అసలు మందులు లేవు. నిజంగా మనుషులకు అన్యాయం జరిగితే ప్రతి ఒక్కరూ వెళ్లి ధర్నాలు చేసి, రాస్తారోకోలు చేసి సమస్యలను పరిష్కారం చేసుకుంటాము.ఈ మాట రాని మూగజీవాలకు నిజంగా చాలా అన్యాయం జరుగుతుంది. గత పది సంవత్సరాలుగా ఈ పశు వైద్యశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఒక్కొక్క హాస్పిటల్‌కు సంవత్సరానికి ఇచ్చే బడ్జెట్ చూస్తే పదివేల రూపాయలు మాత్రమే పెట్టారు. అది ఒక్క నెలకు మాత్రమే సరిపోతుంది. కాని ఈ రోజు ఎంతోమంది రైతులకు సంబంధించిన సమస్య ఇది. నిరుద్యోగ యువతకు సంబంధించిన సమస్య ఇది. వీరందరికీ కామధేనువులు లాగా ఈ పశువులు వుంటాయి. ఇలాంటి పశు వైద్యశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది. నాలుగు ప్రయివేటు బిల్డింగ్‌లలో మాత్రమే నడుస్తున్నాయని మంత్రిగారు చెప్పింది వాస్తవం కాదు. మా నల్గొండ జిల్లాలోని నార్కట్‌పల్లి మండలంలో దాదాపు మూడు ప్రైవేటు బిల్డింగ్స్‌లో నడుస్తున్నాయి. దీనికి సంబంధించి మంత్రిగారికి ఒక విషయం విజ్ఞప్తి చేయదలచుకున్నాను. హాస్పిటల్ టైమింగ్స్ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వుండాలి. ఆఫ్టర్‌నూన్‌కి సంబంధించి 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వుండాలి. వాళ్లు ఉదయం వచ్చి ఒక గంట మాత్రమే హాస్పిటల్ తెరుస్తారు, ఆ తరువాత కాంపౌండర్ కూడా వుండడు. 11 గంటలకే హాస్పిటల్ లాక్ అయిపోవడం జరుగుతుంది. డాక్టర్లు ఎప్పుడు వస్తారో తెలియదు. ఒక్కొక్క డాక్టర్ 5,6 హాస్పిటల్స్‌కు ఇన్‌ఛార్జ్‌గా వుంటారు. ఇక్కడ అడిగితే పక్క మండలములో వున్నారని అంటారు కాని వారు మాత్రం ఏ హాస్పిటల్‌కు కూడా వెళ్లేది లేదు. ఎక్కడా ఇన్‌స్పెక్షన్ చేసేది లేదు. రైతులే సొంతంగా డబ్బులు పెట్టుకొని మందులు కొనుక్కుంటారు. మీద్వారా మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే ఈ విషయంపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. రాష్ట్రంలో ఖాళీగా వున్న వెటర్నిటీ డాక్టర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. దీనితోబాటు గొర్రెలకు సంబంధించి నాలుగు నెలలకు గాని నట్టల మందులు ఇవ్వడం లేదు. దాని గురించి మర్చిపోయారు. గతంలో మూడు నెలలకు ఒకసారి రెగ్యులర్‌గా గొర్రెలకు నట్టల మందు వేసేవారు. దానికి సంబంధించి మనం ఏ

గ్రామానికి వెళ్లినా గొర్రెల పెంపకందార్లు ఆ విషయమును అడగడం జరుగుతుంది. దాని పైన కూడా శ్రద్ధ తీసుకోవాలని మరొకసారి కోరుతున్నాను. దీనికి సంబంధించి మీరు ఇచ్చే పదివేల రూపాయలను సంవత్సరమునకు కాకుండా నెలకొకసారి పది వేల రూపాయలు ఇచ్చేలా నిధులు కేటాయించేలా తగిన చర్యలను చేపట్టాలని కోరుతున్నాను. ప్రతి ఏడు కిలోమీటర్ల లోపల ఒక హాస్పిటల్‌ను ఏర్పాటు చేయాలని, ఆ విధంగా ఏర్పాటు చేసేలా తగిన చర్యలను తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.20

శ్రీ గొల్లపల్లి సూర్యారావు : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో వున్న అన్ని ప్రభుత్వ పశు వైద్యశాలలకు మేము నిధులు కేటాయించడం జరుగుతుంది. ఏ ఒక్క హాస్పిటల్‌కు కూడా మేము నిధులు ఇవ్వకుండా వున్నటువంటి సందర్భాలు గాని, పరిస్థితులు గాని లేవు. వున్నటువంటి నిధులను ఆ నిధులకు లోబడి మాత్రమే అక్కడ వున్న పశువుల ఆరోగ్యం విషయంలో అక్కడ వున్న డాక్టర్లు కృషి చేయవలసి వుంది. నిధులు సరిపోవడం లేదన్న మాట వాస్తవం. ఎందుకంటే ఈనాడు కేవలం రూరల్ లైవ్ స్టాక్ యూనిట్‌లో తొమ్మిది వేల రూపాయలు ఇస్తున్నాము. ఒకవేళ ఇవి సరిపోవడం లేదనే మాట వాస్తవమే గాని అసలు నిధులు ఇవ్వడం లేదనే మాట మాత్రం వాస్తవం కాదు. ఈ రోజున ఆంధ్ర రాష్ట్రంలో 4,998 పశు వైద్యశాలలు వున్నాయి. ప్రతి ఒక్క పశు వైద్యశాలకు కూడా మేము నిధులు ఇస్తున్నాము. ఆ నిధులను వారు సక్రమంగా కృషి చేస్తున్నారు. అలాగే ప్రభుత్వ పశువైద్యాధికారులు ఎవరైతే వున్నారో వారు కేవలం ఆ హాస్పిటల్‌లో వుండి, పశువులకు వైద్యం చేయడమే తప్ప వారికి ఎక్కడా కూడా వేరొక బాధ్యతలు ఇవ్వలేదు. ఆంధ్ర రాష్ట్రములోని ప్రతి డాక్టరు కూడా వారి యొక్క బాధ్యతలను నిర్వహించే సమయంలో తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రులలో వుంటున్నారు, వుండవలసిన అవసరము వుంది. అందుచేత డాక్టర్లు వారి విధులలో, బాధ్యతలలో ఎక్కడా కూడా అప్రమత్తంగా లేని విషయం ఇంతవరకు ప్రభుత్వం దృష్టికి రాలేదు. రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు మాత్రమే అద్దె చెల్లిస్తున్నటువంటి ప్రయివేటు భవనాలలో వున్నాయి. 2,128 ప్రభుత్వ భవనాలు వున్నాయి. రైతులు గాని, గ్రామాలలో వున్నవారిలో దాతృత్వం కలిగిన పెద్దలు ఇచ్చినటువంటి విరాళాలతో కట్టిన భవనాలు 1,780 వున్నాయి. గ్రామస్తులందరూ కలసి గ్రామంలో వున్న పశు సంపద భద్రంగా వుండాలి, వీటి పరిరక్షణకు అన్ని వసతులు కల్పించాలన్న ఉద్దేశ్యముతో గ్రామంలో వున్న రైతులు, ఇతరత్రా ఆస్తులు కలిగిన వారు ఇచ్చినటువంటి భవనాలు 1,086 వున్నాయి. ప్రభుత్వ పరంగా అద్దె చెల్లిస్తున్న భవనాలు నాలుగు మాత్రమేనని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. వెంకట రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారిని ఒక్క విషయం కోరుతున్నాను. సంవత్సరానికి తొమ్మిది వేల రూపాయల బడ్జెట్ అని పెట్టుకున్నారు, అది ఒక్క నెలకు కూడా సరిపోవడం లేదు. ఆ తరువాత పదకొండు నెలలు రైతులే పెట్టుకొని, అవసరమైనవి గ్రామస్తుల దగ్గర కొనుక్కొని తెచ్చుకొని వేసుకుంటున్నారు. ఆ బడ్జెట్‌ను పెంచుతారా అని అడిగాము. ఇంకొకటేమిటంటే మంత్రిగారు డాక్టర్లు వస్తున్నారని చెప్పారు. డాక్టర్లు అసలు లేనే లేరు. నల్గొండ జిల్లాకు సంబంధించి ఎన్ని హాస్పిటల్స్ వున్నాయో, ఎంత మంది డాక్టర్లు వున్నారో చెప్పమనండి. డాక్టర్ల పోస్టులు ఎప్పుడు ఫిలప్ చేస్తారు? ఇంకొకటేమిటంటే అధ్యక్షా, హైవే పోటీ, రోడ్ల పోటీ అని హాస్పిటల్ నుండి తీసుకువెళతారు. హాస్పిటల్‌లో డాక్టర్లు వుండరు, కాంపౌడర్ కూడా వుండడు. హాస్పిటల్ లాక్ చేసుకొని వెళతారు. ఏదైనా అవసరమైతే తాళం పగలగొట్టి తీసుకువెళ్లాలి. దీని మీద మీరు స్పెసిఫిక్‌గా చెప్పండి.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు : నెల్లూరు జిల్లాలో మొత్తం 98 మంది డాక్టర్లు పనిచేస్తున్నారు. ఆ జిల్లాలో సుమారు 8 మాత్రం ఖాళీ వున్నాయి. ఎనిమిది మంది డాక్టర్లు మాత్రమే ఆ జిల్లాలో కొరతగా వున్నారు. ఈ మధ్య కాలంలో ఆరు కొత్త డాక్టర్లను అక్కడ నియమించడం జరిగింది. ఈ విధంగా ఊహించినంత కొరత రాష్ట్రంలో ఎక్కడా లేదు. వెటర్నిటీ సైన్స్ చదువుకున్న యువకులు ఈనాడు రాష్ట్రంలో లేరు. అందువలన మేము 500 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తే 138 మంది మాత్రమే క్వాలిఫికేషన్ వున్న వారు వచ్చారు. వ్రాత పరీక్ష గాని, ఓరల్ ఇంటర్వ్యూ గాని లేకుండా వారికి నేరుగా ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. కొరతకు

సంబంధించిన మాటకు సంబంధించి పెద్దగా, ఊహించినంతగా ఆందోళన చెందవలసిన విషయం లేదు. అందుచేత జిల్లాలో 98 హాస్పిటల్స్ వుంటే ఎనిమిది మాత్రమే కొరతగా వున్నాయి. అవసరమైనప్పుడు వేరే ప్రాంతాలకు కూడా డాక్టర్లను పంపించి ఎక్కడైతే లైవ్ స్టాక్ అయిన గొర్రెలు, మేకలు వున్నాయో, వాటి ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ మా డిపార్టుమెంట్ తీసుకుంటుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అదే విధంగా సంవత్సరానికి తొమ్మిది వేలు సరిపోవడం లేదని అన్నారు. ఈ మాట నిజమే. రూరల్ ఏరియాలలో వున్న హాస్పిటల్స్‌కు యావరేజ్‌గా తొమ్మిది వేలు ఇస్తున్నాము. అక్కడ కేవలం ఒక్కొక్క పశువుకు అర్థ రూపాయి మాత్రమే కేటాయించిన పరిస్థితులు వున్న మాట వాస్తవం. తప్పకుండా వచ్చే సంవత్సరములో ఈ మొత్తమును పెంచడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది. సభ్యులు సూచించినటువంటి సూచనలు, సలహాలను మేము తప్పకుండా పరిగణనలోకి తీసుకొని తొమ్మిది వేల రూపాయల మొత్తాన్ని పెంచడానికి కృషి చేస్తామని మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో డాక్టర్ల కొరతకు సంబంధించి ఈ వృత్తికి సంబంధించి చదువుకొని కూడా నిరుద్యోగ సమస్య వుంది. ఒక్క వెటర్నిటీ చదువుకున్న వారికి ఆ సమస్య లేదు. దాదాపు 400 పైబడి ఖాళీలు వున్నాయి గాని అవుట్ కమ్ మాత్రం ప్రతి సంవత్సరం 160,170 మంది మాత్రమే బివియస్., చదువుకున్న వారు వున్నారు. మొన్ననే ఈ విషయం గురించి నేను మంత్రిగారితోను, యూనివర్సిటీ నా శాఖ పరిధిలోకి వస్తున్నందున యూనివర్సిటీ అధికారులతోను కూర్చొని మాట్లాడాను. ఢిల్లీలో మాట్లాడాను. ప్రస్తుతం వున్న 160 సీట్లను 300 సీట్లకు పెంచగలిగితే దాదాపు నాలుగు సంవత్సరాలలో ఈ సమస్య పరిష్కారం అయ్యే అవకాశం వుంది. దానికి సంబంధించి తగినటువంటి చర్యలను తీసుకుంటున్నాము. వచ్చే సంవత్సరము బివియస్.,లోని 160 సీట్లను 300 సీట్లకు పెంచడం ద్వారా ఈ సమస్య పరిష్కార మార్గాలకు సంబంధించి నిర్ణయం తీసుకున్నాము. రాబోయే రోజులలో it will be solved.

శ్రీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి : అధ్యక్షా, గౌరవనీయులు రఘువీరారెడ్డి గారు చెప్పినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మంత్రిగారిని మీద్వారా అడిగేదేమంటే గోపాలమిత్ర పథకం ద్వారా గత నాలుగైదు సంవత్సరాలలో ఎంతోమందికి ట్రయినింగ్ ఇచ్చాము. ఈ బివియస్., కోర్సులు పూర్తి చేసి, డాక్టర్లు వచ్చేసరికి ఐదు, ఆరు సంవత్సరములు పడుతుంది. గోపాలమిత్ర వారిని రెగ్యులరైజ్ చేసి, వారికి శాలరీ పెంచి, వారినే వుంచమని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు : అధ్యక్షా, గోపాలమిత్ర ద్వారా పనిచేసే కార్యకర్తలకు కేవలం మనం ట్రయినింగ్ ఇవ్వడం వరకే మన యొక్క బాధ్యత. ఈ విషయం గురించి వాళ్లను తీసుకొనే ముందే చెప్పడం జరిగింది. వారికి ఉద్యోగ భద్రత గానీ, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని వాళ్లను తీసుకోవడం లేదు. వారికి పశు వైద్యం, ఆరోగ్యానికి సంబంధించిన విషయాలపై వారి మనసులలో నాలెడ్జ్ పెంపొందించడానికి ట్రయినింగ్ సరిపోతుంది.తద్వారా రాష్ట్రంలో గోపాలమిత్ర కార్యకర్తల ద్వారా కృత్రిమ గర్భోత్పత్తిని చేపడుతున్నాము. గోపాలమిత్ర కార్యకర్తకు సుమారు 15 నుండి 20 రూపాయలు ఇస్తూ వారికి ఒక రకమైన ఉపాధి అవకాశాన్ని మేము చూపించాము. ఆ రకంగా వారిని ప్రోత్సహిస్తున్నాము తప్ప ఆ కార్యకర్తలను తీసుకుంటామని గాని, వారికి ఉద్యోగావకాశాలు కల్పిస్తామనే మాట వాళ్లకు మేము ఎక్కడా చెప్పడం లేదు. ఆ విధంగా గోపాలమిత్ర కార్యకర్తల ద్వారా పశు వైద్యశాలలను ముందుకు తీసుకువెళుతున్నారు. ఒకవేళ భవిష్యత్తులో అవకాశాలు వస్తే తప్పకుండా ముఖ్యమంత్రి గారితో మాట్లాడి వారికి కొంత టెక్నికల్ క్వాలిఫికేషన్స్ వున్నాయి కనుక ఏమైనా ఇతరత్రా భవిష్యత్తులో తీసుకొనే కార్యక్రమంలో వారికి కూడా ఇచ్చే అవకాశాలు లేకపోలేదు.

## కాంట్రాక్టు కార్మికులకు కనీసవేతనాలు చెల్లింపు

ప్రశ్న నెం.79(1799)

Sarvasri M.A.Gafoor(Kurnool),J.Ranga Reddy(Miryalaguda), Nomula Narasimhaiah, P. Ramaiah(Giddaluru), Sunnam Rajaiah(Bhadrachalam),T. Veerabhadram(Khammam), M.

Narsimha(Ibrahmpastnam), K. Venkatanarasaiah(Madhira), K. Lakkshmana Murthy(Naguru) - Will the Minister for Labour and Employment be pleased to state:

a) Whether the Government has evolvbed any mechanism to ensure payment of minimum wages and extension of benefits of PF & ESI to the contrtact labour;
b) Whether there is any proposal to take up welfare measures like provision of house sites for conctract labour; and
b) If so, the details thereof?

**SRI G. VINOD: (MINISTER FOR LABOUR AND EMPLOYMENT):**

a) Yes, Sir.
b) No, Sir.
c) Does not arise.

SRI G. VINOD: It is a fact that we need to review the laws which have been taken in the earlier Government. We are certainly examining them. In the last six months we have found a couple of committees. Certain committes were in force till October and November. Now, it is December. We are taking up those laws which need to be amended. There are certain cases where the enforcement officers have to carry out their responsibility of checking up the minimum wages. It has certainly taken a very important role.

(Interruptions)

Gentlemen, kindly listen to me. It is a fact that what I have been mentioning about minimum wage implementation because this job has been going on for the last forty years. We are trying to see how best we can put this in the right perspective. The employers are exploiting the issue. The employees who have to get their appropriate volume of money are not properly being distributed and regarding the question raised by my hon'ble friend it is being very actively examined by my officers. This law No.40 which needs to be re-examined is being taken up. May be in the first or second week of January this enactment is going to be modified. We are going to ensure that all concerned officers wherever specific complaints come up are going to take up and we ensure that minimum wages are implemented. As of now, my officers are automatically taking care of all cases where minimum wage is not paid in Government works. It is being addressed with due care. As far as the second question about the welfare measures in terms of provision of house sites for the contract labourers is concerned, yes, Sir. It is a matter of deep concern to us. We are examining it. But, when I said no, Sir, it is only to examine whether the contract labourers are being provided with housing facility. This housing facility is being extended under various segments. We are also getting it examined. Wherever necessary we are certainly considering it.

శ్రీ యం.ఏ. గఫూర్ ః అధ్యక్షా, ఇది లక్షలాది మంది కార్మికులకు సంబంధించిన సమస్య. గవర్నమెంట్ డిపార్టుమెంట్స్‌లో ఆథరైజ్‌డ్ సెక్టార్, అనాథరైజ్‌డ్ సెక్టార్స్‌లో కాంట్రాక్ట్ వర్కర్స్ చాలా పెద్ద సంఖ్యలో పెరుగుతున్నారు. ఈ రాష్ట్రంలో ఐదు లక్షల మంది కాంట్రాక్ట్ వర్కర్స్ వున్నారు. అందులో ప్రభుత్వంలోని వివిధ డిపార్టుమెంట్స్‌లో రెండున్నర లక్షల మంది కాంట్రాక్టు ఉద్యోగులు వున్నారు. ఇన్ని లక్షల మందికి సంబంధించిన ప్రశ్న ఇది. ప్రభుత్వం వీరి సంక్షేమం పట్ల ఏమి చర్యలు తీసుకుంటుంది అనే విషయమునకు సంబంధించినది మేము వేసిన ప్రశ్న. ఇళ్ల స్థలాలు వీరికి కాదని అన్నారు. వీరందరూ దారిద్ర్య రేఖకు దిగువన వున్న వారు. ఇన్ని లక్షల మంది అడుగుతూ వుంటే ఇళ్ల స్థలాలు ఇవ్వమని ఈ సభ ద్వారా చెబుతున్నారు. చట్టబద్ధమైన విషయాలకు వచ్చినప్పుడు మినిమం వేజెస్ వున్నాయి. ఈయస్ఐ., పియఫ్., మెటర్నిటీ లీవులు, ఇతరత్రా లీవులు ఇవన్నీ కూడా చట్టబద్ధమైన ప్రభుత్వం యొక్క డ్యూటీలు. వీటిని ఆ కార్మికులకు ఇంప్లిమెంట్ చేయాలి. నిరుద్యోగ సమస్యను అవకాశంగా

తీసుకొని 20,25 రూపాయలతో పనిచేయిస్తున్నారు. గవర్నమెంట్ డిపార్టుమెంట్స్‌లలో లెస్ టెండర్స్ వేసిన వారికి టెండర్లు ఇస్తున్నారు. దాని వలన మినిమం వేజెస్ ఇంప్లిమెంట్ కావడం లేదు. నిరుద్యోగం వుంది కాబట్టి ఎట్లాగైనా సరే పని చేయడానికి కాంట్రాక్ట్ వర్కర్స్ సిద్ధపడుతున్నారు. లెస్ టెండర్స్‌లో బయటి వాళ్లను ఉపయోగించుకుంటున్నారు. లెస్ టెండర్స్ వేస్తాడు కాబట్టి కాంట్రాక్ట్ ఉద్యోగుల వేతనాలు తగ్గిపోతున్నాయి. న్యాయంగా ధరలు పెరుగుతూ వుంటే జీవన వ్యయం పెరుగుతూ వుంటుంది. అటువంటప్పుడు జీతాలు పెరగాలి, కాని ఈ రాష్ట్రంలో విచిత్రమైన పరిస్థితి నెలకొని వుంది. అదేమిటంటే వీరి జీతాలు తగ్గిస్తున్నారు, ఒప్పుకోకపోతే వారిని ఉద్యోగాల నుండి తీసివేస్తున్నారు. ఇవన్నీ కార్మికశాఖా మంత్రి గారి దృష్టిలో వున్నాయా? గత ప్రభుత్వంలో ఒక అన్యాయం జరిగింది అధ్యక్షా. జీవో నెంబరు 40ని ఇస్యూ చేశారు. ఆ జీవో క్రింద ఎవరైతే పర్యవేక్షణ అధికారులు వుంటారో అంటే లేబర్ ఎన్‌ఫోర్సింగ్ అథారిటీ వారి యొక్క పవర్స్‌ను తీసివేశారు. వాళ్లు ఇన్‌స్పెక్షన్ చేయకూడదు, వాళ్లు కేసులు రాయకూడదు అనే పద్ధతిలో జీవో నెంబరు 40ని జారీ చేశారు. ఇప్పుడు ఈ గవర్నమెంట్ వచ్చి ఏడు మాసాలు అయింది. ఇంతవరకూ దానిని రెస్టోర్ చేయలేదంటే మీరు ఎక్స్‌ప్లాయిటేషన్‌ను చట్టబద్ధం చేయదలచుకున్నారు. ఇంత విపరీతంగా మీ డిపార్టుమెంట్స్‌లలో మీ కళ్ల ముందు దోపిడీ జరుగుతూ వుంటే, గవర్నమెంట్ మార్గదర్శకంగా వుండవలసింది పోయి, అట్లా లేకుండా వుంది. గవర్నమెంట్ డిపార్టుమెంట్స్‌లో కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌కి ఈ రకమైన ఎక్స్‌ప్లాయిటేషన్ జరుగుతుంది. దీనిని రెస్టోర్ చేయడానికి, వాటిని అరికట్టడానికి మీరు ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.30

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:- అధ్యక్షా, ఇక్కడ సమస్య ఉంది. గవర్నమెంట్ డిఫరెంట్ జిఓలు జారీ చేసింది. జిఓ నెంబరు 524 ఉంది. దాని ప్రకారంగా మినిమమ్ వేజెస్ టైమ్ టు టైమ్ ఫిక్స్ చేయాలి. మినిమమ్ వేజెస్‌కు వేరియబుల్ డి.ఏ ఉంటుంది. కంట్రాక్టర్స్ వర్కర్స్ అందరికీ ఇవన్నీ ఇంప్లిమెంట్ చేయాలి. ఇది ఇంప్లిమెంట్ చేయడానికి ఎక్కడా పని చేయడం లేదు. నిజం ఔనా, కాదా? దానిని ఎట్లా బాగు చేస్తారు? స్పెసిఫిక్‌గా ఆన్సర్ చెప్పాలి. ఇ.ఎస్.ఐ., పి.ఎఫ్ ఇది సెంట్రల్ గవర్నమెంట్ ఎనాక్ట్‌మెంట్. ఈ రోజు వర్కర్స్‌కి పి. ఎఫ్ అందని ద్రాక్షపండులా ఉంది. మీరు వచ్చి 7 మాసాలు అయింది. ఈ 7 మాసాల్లో ఎన్ని ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్‌స్పెక్ట్ చేశారు?ఎన్ని ఇన్‌స్టిట్యూషన్స్ ఇన్‌స్పెక్ట్ చేసి ఏమేమి ఫాల్ట్స్ ఫైండ్ అవుట్ చేశారు? కంట్రాక్టర్లు మారినప్పుడల్లా ఉద్యోగులు మారుతున్నారు. దీని వల్ల ఉద్యోగ భద్రత లేదు. దీని వల్ల పరిస్థితి దారుణంగా పరిణమించింది. కంట్రాక్టర్ మారవచ్చు. కానీ ఉద్యోగులను కాపాడే పద్ధతిలో చర్యలు తీసుకుంటారా, లేదా? తెలుగు దేశం పార్టీ హయాములో 2003 లో ఒక సర్క్యులర్ ఇస్యూ చేశారు. దానిలో డిపార్ట్‌మెంట్ హెడ్స్ అందరికీ కూడా చెప్పారు. తక్కువ టెండర్స్ వేయడానికి వీలు లేదు అన్నారు. గౌరవ స్పీకర్ గారు ఒక కమిటీ ఏర్పాటు చేస్తే మేము రుజువు చేయడానికి సిద్ధంగా ఉన్నాము. అన్ని గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్ తక్కువ టెండర్స్ యాక్సెప్ట్ చేస్తున్నారు. గవర్నమెంట్ ఇచ్చిన ఇన్‌స్ట్రక్షన్స్ పాటించడం లేదు. అది గవర్నమెంట్ డబ్బుతో పని లేదు. మీరే ఇస్తున్నారు. మధ్యదళారీలు, కమిషన్ ఏజెంట్స్ మింగేస్తున్నారు. వారిని నివారించండి. కనీసం మీరు ఇచ్చిన బెనిఫిట్ ఎంప్లాయీకి పోతుంది. గవర్నమెంట్‌కు మంచి పేరు వస్తుంది. మధ్య దళారీలను మేపడానికి గవర్నమెంట్ సిస్టమ్ ఉందా? ఎవరైతే పని చేస్తున్నారో ఆ వర్కర్‌కి రిలీఫ్ ఇచ్చినట్లు అవుతుంది. దాని పైన స్పందించడానికి ఏముంది? జనవరి, ఫిబ్రవరి, మార్చిలో ఆలోచిస్తాము అంటున్నారు. ఈ సభ ద్వారా లక్షలాదిమంది వర్కర్లను కాపాడతామని ఒక సందేశం పోవాలి. గవర్నమెంట్‌ను ఏమి డిమాండ్ చేస్తున్నామంటే డిఫిరెంట్ ఎనాక్ట్‌మెంట్స్ ఉన్నాయి, వాటిని స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేసే మెకానిజమ్ లేదు. ఆ మెకానిజం కూడా పోయిన గవర్నమెంట్ వారి కోరలు తీసి వేసింది. మీరు ఆ కోరలు ఇస్తారా? మీ డిపార్ట్‌మెంట్‌లో అయినా మినిమమ్ వేజెస్ తక్కువ ఉంటే వారిని యాక్సెప్ట్ చేయము అని చెబుతారా, లేదా? కంట్రాక్టర్ మారితే ఉద్యోగులు మారవలసిన అవసరం లేదు. మీరు వారిని కాపాడతారా, లేదా? లేబర్ అడ్వయిజరీ బోర్డును కూర్చి పెట్టడానికి ఏమి కష్టమో నాకు అర్థం కావడం లేదు. లేబర్ అడ్వయిజరీ బోర్డులో డిఫరెంట్ సెంట్రల్ ఆర్గనైజేషన్స్ ఉన్నాయి. వారిని అందరినీ లేబర్ అడ్వయిజరీ బోర్డులో ఫామ్ చేస్తారా, లేదా? ఎందుకు డిలే జరిగింది? మీరు ఎందుకు నష్టం చేస్తున్నారు?

SRI G.VINOD: Let us go step by step regarding the inspections done by Labour Department. In the year 2001-2002, 539 and 283 inspections were done. It got drastically reduced in the year 2003-2004 on account of this law since this law has not allowed my officers to go and conduct appropriate inspections. As this law is going to be changed, number of inspections is bound to increase and it is certainly going to take up in the matter of one or two months. As far as Advisory Board is concerned, we are certainly going to consider it. Labour Advisory Board is going to be constituted. In January, it is going to be taken up. In fact, after I have taken charge as Labour Minister, I have convened a meeting with the concerned Trade Union Leaders. We have discussed at length and also decided to see that they get appropriate attention in terms of minimum wage. As far as the financial part is concerned, the concerned companies which are trying to say that they are getting under paid or are not getting the required sums of money for the minimum wage, we are certainly getting it examined. Since it is an economic equation, we do not know how the tenders are being paid in terms of lesser minimum wage being given to each individual. We will certainly get it examined. And the request which has been made by the Hon'ble Member will be certainly taken into consideration. And anything specific, we will certainly examine.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ప్రశ్న వేయండి.

శ్రీ ఎమ్.ఏ. గఫూర్:– ఎగ్జామిన్ చేస్తాము అంటే ఏమిటి సర్? మేము చెప్పింది చేస్తున్నట్లా, లేదా? మేము ఏమి అడుగుతున్నాము? మేము గొంతెమ్మ కోరికలు కోరడం లేదు. చట్టం ఇంప్లిమెంట్ చేయమని చెబుతున్నాము. ఇంప్లిమెంట్ చేసి ఎవరైతే రూల్స్ వయొలేట్ చేస్తున్నారో వారిని శిక్షిస్తాము అని చెప్పండి.

SRI G.VINOD: I have already mentioned earlier that there was a Committee which was very active till October, November. In another two months, the Board is going to form a Committee and automatically, what the Hon'ble Member is asking will be examined and law will come into force where the inspections will increase and the freedom to moving to each industry will go up. As far as protection of employment is concerned, it is not a small subject. It needs to be examined because it involves five lakh employees. Each department has got its own flaw. I cannot in an overnight say that I am going to give a commitment for this number. But I am certainly getting it examined. I would like to see as to how exactly we can really put this into practice and ensure that this law is put into force.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– లక్షలాదిమంది వర్కర్లకు సంబంధించి మనం ఏమి న్యాయం చేస్తున్నాము? వారు జిఓ ఇచ్చి పోయారు. కోరలు పీకేశారు. మంత్రిగారు మేము ఇన్‌స్పెక్షన్ చేయలేదు అని వారే అంగీకరిస్తున్నారు. కాబట్టి ఆ జి.ఓ రద్దు చేయడానికి చూస్తున్నాము అని చెప్పడానికి ఏమిటి ఇబ్బంది? మేము స్పెసిఫిక్‌గా అడుగుతున్నాము. జి.ఓ రద్దు చేస్తారా, లేదా? మినిమమ్ వేజెస్ తక్కువ ఉంటే క్యాన్సిల్ చేస్తారా, లేదా? లేబర్ అడ్వయిజరీ బోర్డు తక్షణమే పాస్ చేస్తారా, లేదా? అది చెప్పమనండి.

SRI G.VINOD: I am repeating. This G.O. is being examined and it is not going to be put into action. We are reviewing it and getting a new Act enacted. This will be done in January.

(అంతరాయం)

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– సర్ మీరు మా రెస్క్యూకి రావాలి.

మిస్టర్ స్పీకర్:– కమిటీ కాన్‌స్టిట్యూట్ చేస్తాము అన్నారు. Minister has said that they will examine all these aspects.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– మా కంఠశోష తప్ప మినిస్టర్ గారికి మేము చెప్పేది ఏమీ అర్థం కావడం లేదు. మేము తెలుగులో చెబుతున్నాము. వారు ఇంగ్లీషులో చెబుతున్నారు. ఆ కమిటీకి, జి.ఓ కి ఏమిటి సంబంధం? జిఓ పోయిన గవర్నమెంట్ ఇచ్చింది. లేబర్ డిపార్ట్‌మెంట్ ఇన్‌స్ట్రక్షన్స్ కర్టయిల్ చేస్తూ ఇచ్చింది. ఆ జి.ఓ రద్దు గురించి మేము అడుగుతుంటే కమిటీ ఏదో వేస్తాము అంటారేమిటి? 5 లక్షల మందికి సంబంధించినది.

మిస్టర్ స్పీకర్:– వారు రెవ్యూ చేస్తాము అని చెప్పిన తరువాత ఎట్లా?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– మా ప్రొటెస్ట్ తెలియజేస్తాము.

MR.SPEAKER : If you want to protest, yes. Gafoor Sab.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– మేము స్పెసిఫిక్‌గా అడుగుతున్నాము. ముఖ్యమంత్రి గారు సభలో ఉన్నారు.

మిస్టర్ స్పీకర్:– మంత్రి గారు చెప్పారు. కమిటీ వేస్తాము అన్నారు. మీరు ఏదైతే ప్రశ్న అడిగారో ––

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– స్టాట్యూటరీ కమిటీకి, దీనికీ సంబంధం లేదు.

మిస్టర్ స్పీకర్:– మీరు అడిగిన జి.ఓ కూడా Minister said that they will examine all these aspects.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– కొంచెం వినండి. కమిటీ స్టాట్యూటరీ కమిటీ. కమిటీకి దీనికీ సంబంధం లేదు. దీని వల్ల లేబర్ డిపార్ట్‌మెంట్ ఎనాక్ట్‌మెంట్స్‌ను ఇంప్లిమెంట్ చేయడం లేదు. రెవ్యూ చేయడం లేదు. ఈ గవర్నమెంట్ రద్దు చేస్తుందా, లేదా? రెండవది– కంట్రాక్టర్ మారినప్పుడల్లా కార్మికులను మారుస్తున్నారు. దాని వల్ల ఉద్యోగ భద్రత పోతుంది. ఉద్యోగ భద్రత 5 లక్షల మంది గురించి అడగడం లేదు. ఎంతమంది అయితే పని చేస్తున్నారో వారిని తీసుకోమని అంటున్నాము. ఆ రకంగా గ్యారంటీ ఇస్తారా, లేదా? లేబర్ అడ్వయిజరీ కమిటీ తొందరగా వేయండి. ఈ మూడింటికి సంబంధించి సమాధానం స్పెసిఫిక్‌గా చెప్పమనండి.

SRI G. VINOD : I am repeating the same point. There was a Committee which was there till October-November. In January, we are constituting a Committee. As far as G.O.Ms.No.40 is concerned, it is under active consideration to see that it is not put into practice. We are getting a new enactment so that protection of employees is taken care of.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– ఆయన చెప్పిందే చెబుతున్నారు.

(అంతరాయం)

MR.SPEAKER : Nothing more. మినిస్టర్ గారు చెప్పారు కదా? మినిస్టర్ గారు చెప్పినప్పుడు మీరు వినాలి.

(అంతరాయం)

వారు చెప్పారు.

శ్రీ పి. శశిధర్ రెడ్డి:- క్లారిటీగా ఆన్సర్ రావాలని మేము అడుగుతున్నాము.

మిస్టర్ స్పీకర్:- పరిశీలనలో ఉంది అని చెప్పారు.

ఉ.10.40

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మీరు అడిగిన జీవోకు సంబంధించి ప్రభుత్వ పరిశీలనలో వుందని మంత్రిగారు చెప్పారు. అవునండీ. that is being examined అని చెప్పారు. దానిని ఎగ్జామిన్ చేస్తామని చెప్పారు. ఇప్పుడు మీరు అడిగిన దానికి వారు చెప్పారు. It is under consideration, that is enough. గఫూర్ గారు, ఆ జీవోను ఇంప్లిమెంట్ చేయమని మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. At the same time, కొత్త యాక్ట్ తెస్తున్నామని అంటే అర్థం ఏమిటి?

**బి.టి. పత్తి విత్తనాల విక్రయం**

ప్రశ్న నెం.80 (1168)

సర్వశ్రీ ఎం. వెంకట రమణ(తిరుపతి), ఎం. రాజశేఖర్(చిలకలూరిపేట), వై. వెంకటేశ్వర రెడ్డి (సత్తెనపల్లి)- గౌరవనీయులయిన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) బి.టి. ప్రత్తి విత్తనాలను విక్రయించడానికి రెండు కంపెనీలను మాత్రమే అనుమతించిన విషయం వాస్తవమేనా?
(ఆ) అయితే, ఈ విత్తనాలకు రేటును నిర్ణయించే ఏజెన్సీ ఏది?
(ఇ) లోగడ కుదుర్చుకొన్న అవగాహన ఒప్పందాలను సమీక్షించే ప్రతిపాదన ఏదయినా వుందా?

**వ్యవసాయ శాఖ మంత్రి ( శ్రీ యస్. రఘువీరా రెడ్డి ):**

(అ) అవునండి. బి.టి. ప్రత్తి విత్తనాలను విక్రయించేందుకు మెస్సర్స్ రాశి సీడ్స్ ప్రయివేటు లిమిటెడు, మహికోసీడ్స్ కంపెనీ అనే రెండు కంపెనీలకు కేంద్ర ప్రభుత్వపు జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రూవల్ కమిటీ (జి.ఇ.ఎ.సి) అనుమతిని ఇచ్చింది.
(ఆ) ఈ విత్తనాలకు రేటును నిర్ణయించునట్టి ఏజెన్సీ ఏదీ లేదు.
(ఇ) 2001 నుండి ఈ రెండు సంస్థలు ఇప్పటికే అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకొన్నాయి. అవి ఈ రోజువరకు అవగాహన ఒప్పందం క్రింద కొనసాగుతున్నాయి. వాటి అవగాహన ఒప్పందాలను సమీక్షించే ప్రతిపాదన ఏదీ లేదు.

శ్రీ ఆర్. వెంకట రమణ: అధ్యక్షా, మొదటి ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు రెండు కంపెనీలకు అనుమతిని ఇచ్చారని చెప్పారు. అలా కాకుండా ఈ సంవత్సరం మార్కెట్‌లోకి రెండు కంపెనీలు వస్తున్నట్లు మాకు అందిన సమాచారం బట్టి తెలుస్తుంది. ఇవి బి.టి. బ్యాక్టీరియాను కనిపెట్టినటువంటి మాన్‌సాంటో అమెరికన్ కంపెనీ పేటెంట్ హక్కులు తీసుకొని ఇండియాలో మహికో కంపెనీ ద్వారా మార్కెటింగ్ చేయవచ్చు. అలాగే రాశి రెండవ కంపెని కూడా అమ్మి దాదాపు ఆరు సంవత్సరాల నుండి ........

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : వారు అడుగుతున్నారు, వారిని అడగనివ్వండి. మధ్యలో ఏమిటండి, వారిని అడగనివ్వండి.

శ్రీ ఆర్. వెంకట రమణ : ఇవి క్రాసింగ్ చేయాలంటే దాదాపు ఆరు,ఏడు సార్లు క్రాసింగ్ చేయవలసి వుంటుంది. మొత్తం ఐదు, ఆరు సంవత్సరముల ప్రాసెస్ వుంది. ఈ సంవత్సరం మార్కెట్‌లోకి కొత్తగా వస్తున్న రెండు కంపెనీలు గత సంవత్సరం మార్చిలో మాన్‌సాంటో కంపెనీ పర్చేజ్ చేసి, నాలుగైదు నెలల్లోనే లైసెన్స్‌లను కంప్లీట్ చేసుకొని మార్కెట్‌లోకి రావడానికి అనుమతిని పొందాయి. దాదాపుగా ఈ కంపెనీలు అన్నీ కూడా ఆర్‌సిఇయం., మన సెంట్రల్ గవర్నమెంట్ అప్రూవల్ గాని, అలాగే జెనిటిక్ ఇంజనీరింగ్ అప్రూవల్ కమిటీ గాని, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ రీసెర్చ్ కమిటీ అప్రూవల్ గాని పొందాలి. ఇవన్నీ ప్రాసెస్ చేసుకొని మార్కెట్‌లోకి రావాలంటే నాలుగు సంవత్సరములు పడుతుంది.అయినా గాని రెండు కంపెనీలు కొత్తగా ఈ సంవత్సరం మార్కెట్‌లోకి వస్తున్నాయంటే అవి పూర్తిగా ప్రాసెస్ చేయకుండా వస్తున్నాయని తెలుస్తుంది. గత సంవత్సరం మార్కెట్‌లోకి వచ్చిన రాశి సీడ్స్ గాని, మాన్‌సాంటో మహికో కంపెనీ గాని వాటిలో కూడా చాలా ప్రత్యేకంగా గుంటూరు జిల్లాలో స్పూరియస్ సీడ్స్ కంపెనీ నుండి వచ్చిన సీడ్స్ డూప్లికేట్ సీడ్స్‌గా రావడం జరిగింది. వేసిన వాటిలోనే కాటన్ సీడ్స్‌లోనే దాదాపు 75 శాతం ఈ రోజు మార్కెట్‌లో బి.టి. సీడ్స్ వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 20 లక్షల ఎకరాలు వేసిన పత్తి రైతాంగం పూర్తిగా ఈ బి.టి. సీడ్స్ గురించి ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి ఎదురు చూస్తున్నారు. ఈ క్రాస్ సీడ్స్ వేసి ఫెయిల్ అయిన వారికి నష్టపరిహారం కంపెనీ నుండి ఇవ్వడానికి ఏదైనా అవకాశం వుందా? అలాగే ఈ రెండు సంవత్సరాలలో ఇదే సంవత్సరం పర్మిషన్ తీసుకొని మార్కెట్‌లోకి ఏమేమి వస్తున్నాయో మీద్వారా మంత్రిగారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. రెండవదేమిటంటే ప్రస్తుత విత్తన ధరలు నిర్ణయించే విధానంలో ఏజెన్సీలు ఏవీ లేవని చెప్పడం జరిగింది. అలా కాకుండా 450 గ్రాముల విత్తనం వున్న సంచీ ధర మార్కెట్‌లో 1700 నుండి 1800 రూపాయల వరకు అమ్ముతున్నారు. అంటే దాదాపు ఒక క్వింటాల్ పత్తి మార్కెట్ ధర రైతులు ఈ విత్తనాలకు ఇస్తూ, బి.టి. సీడ్స్ నుండి వచ్చిన బెనిఫిట్స్ అన్నీ కూడా ఈ విత్తనాల కంపెనీలే, ఇంటర్నేషనల్ కంపెనీ, ఇండియా మార్కెట్‌లోకి వచ్చిన ఆ రెండు కంపెనీల వారే అనుభవిస్తున్నారు. మాన్‌సాంటో కంపెనీ వేరే కంపెనీలకు అప్రూవల్ ఇవ్వకుండా ఆ విత్తనాలలో 75 శాతం మార్జిన్ ఇస్తేనే ఆ కంపెనీలకు లైసెన్స్ ఇవ్వడానికి ముందుకు వస్తుందని తెలుస్తుంది. అలా కాకుండా ప్రభుత్వం వారితో చర్చించి 75 శాతం అంటే దాదాపు పదిహేను, పదహారు వందల రూపాయలలో పదకొండు వందల రూపాయలు వాళ్లు తీసుకుంటూ మిగిలిన నాలుగైదు వందల రూపాయలను వీరు తీసుకుంటూ, ఈ రెండు కంపెనీలు రైతాంగమును దోచుకుంటున్నాయి. కాబట్టి ప్రభుత్వం తప్పనిసరిగా వీటిమీద చర్యలు తీసుకొనవలెను. అలాగే మాన్‌సాంటో కంపెనీ వారితో చర్చించవలెను. ఈ సంవత్సరం మార్కెట్‌లోనికి వస్తున్న ఇండియన్ కంపెనీలైన రాశి, మహికో కంపెనీలతో కూడా చర్చించవలెను. వీటన్నింటితో ప్రభుత్వం చర్చలు జరిపి రేటు తగ్గించి, పరిష్కార దిశగా పయనించాలని మంత్రిగారిని కోరుతున్నాను. దాదాపు 95 వరకు గుంటూరులోని లాంఫాం గాని, కర్నాటకలోని ధార్వాడ్ యూనివర్సిటీతో గాని ఈ అగ్రికల్చర్ డిపార్టుమెంట్‌లతో గొప్ప,గొప్ప ట్రయల్స్ వేసుకుంటూ మార్కెట్‌లో దాదాపు 75 వరకు విత్తనాలను వారు సేల్ చేస్తున్నారు. 95 నుండి ఈ విత్తన మార్కెట్‌నంతా ఈ ప్రైవేటు కంపెనీలు దోచుకుంటూ వున్నందువలన ఒక్క సీడ్ ప్యాకెట్ వెయ్యి రూపాయలకు పైగా వచ్చి వున్నది. ప్రభుత్వం వీటన్నింటి గురించి ఆలోచించవలెను. సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చినటువంటి ఈ అప్రూవల్స్‌ను స్ట్రెంతన్ చేయాలి. గవర్నమెంట్ యూనివర్శిటీలు అయినటువంటి గుంటూరు నాంపామ్ గాని, కర్నాటకలోని ధార్వాడ్ యూనివర్శిటీ గాని వీటికి కాంపిటీటివ్‌గా రేట్లు నిర్ణయించడంలో, రేట్ల ధర తగ్గించడంలో గాని, క్వాలిటీస్‌ను స్ట్రెంతన్ చేయడంలోగాని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఎంఓయు., గురించి ఏమీ ప్రతిపాదన లేదని చెప్పారు. తప్పనిసరిగా ప్రతిపాదన తీసుకోవలసిన అవసరముందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. మెమొరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్‌లో పూర్తిగా విత్తన కంపెనీలకే సహకారం అందించి ఈ అండర్ స్టాండింగ్ ప్రతిపాదన రూపొందించబడింది. దాదాపుగా రెండు, మూడు వేల కోట్ల రూపాయలను బిజినెస్ చేస్తున్న విత్తన కంపెనీలలో నష్టం వాటిల్లితే దాదాపు రెండు నుండి ఇరవై లక్షల వరకు వుంటుంది. ప్రభుత్వానికి డిపాజిట్ చెల్లించి, యంఓయులోకి ఎంటరైన వీరు ఏదైనా నష్టం వాటిల్లి ఈ విత్తనాల కంపెనీల నుండి, ప్రజల నుండి కూడా నష్టపరిహారం కావాలంటే దాదాపు రెండు వేల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్ చేస్తున్న విత్తన కంపెనీలు నష్టపరిహారం ఇవ్వాలంటే వీరు ఇవ్వకుండా ప్రభుత్వం మీద తోసివేసేందుకు అవకాశం వుంది.

తప్పనిసరిగా ప్రభుత్వం యంఓయు.,లను స్ట్రెంతన్ చేసి విత్తన కంపెనీలను దీనిలో ఇరికించవలసిందిగా, రైతులకు లాభం చేకూర్చవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

( అంతరాయం )

శ్రీ యన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇప్పటికైతే మహికో అండ్ రాశి రెండు కంపెనీలకు మాత్రమే భారత ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. గత మూడు సంవత్సరాలుగా ఈ కంపెనీలు మన రాష్ట్రంలో బి.టి. కాటన్ విత్తనాలను విక్రయిస్తున్నారు. 2002వ సంవత్సరములో బి.టి. కాటన్ విత్తనాలతో 3,315 హెక్టార్ల విస్తీర్ణం సాగు చేశారు. 2003వ సంవత్సరములో ఆ విస్తీర్ణం 4,959 హెక్టార్లకు పెరిగింది. ఈ సంవత్సరం అంటే 2004 సంవత్సరం ఖరీఫ్‌లో 72,874 హెక్టార్లకు విస్తీర్ణం పెరిగింది. అంటే దాదాపు ఈ రోజు 10% of the extent ఈ బి.టి. కాటన్‌కు రైతులు ఆకర్షితులవుతున్నారు.
ఉ.10.50

దీంట్లో ప్రధానమైనది ఏమిటంటే, ఈ బోల్‌వామ్ అనే పురుగు ఏదయితే ఉందో, అది పంటలకు సోకకుండా నివారించే గుణం, ఆ రెసిస్టెన్స్ శక్తి ఈ బి.టి.కే ఉంది. దురదృష్టం ఏమిటంటే ఈ కంపెనీలు అత్యుత్సాహంతోనే, లేకపోతే వారి వ్యాపారం పెరగాలనో, రైతులకు ఇచ్చిన సమాచారం ఏమిటంటే, ఈ బి.టి. ద్వారా ఎటువంటి వ్యాధులు రావు, మీరు స్ప్రే చేయవలసిన అవసరం ఏమి లేదనే ఒక కల్పన రైతులో కల్పించడం వల్లనే ఈ రోజు ఈ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి . ఈ బోల్‌వామ్ అనే పురుగు చాలా ప్రత్యేకమైన లక్షణం కలది. గతంలో పత్తి మీద స్ప్రే చేయాలంటే 5 నుండి 6 వేల రూ.లు ఖర్చు అయ్యేది. ఈరోజు కూడా అవుతున్నది. కాని బి.టి. దగ్గరకు వచ్చేసరికి కనీసం మూడు, నాలుగు వేల రూ.లు సేవ్ అవుతున్నది. ఎందుకంటే స్ప్రే చేయవలసిన అవసరం లేదు. కాని మిగిలిన పురుగులు ఏవయితే ఉన్నాయో, మిగిలిన చీడ ఏదయితే ఉందో అది వస్తూనే ఉంది. దానికి కావలసిన స్ప్రే చేయాలా వద్దా అనే విషయంలో రైతులు చాలా డోలాయమానంగా ఉన్నారు. ఆ కంపెనీలు చేసిన దానిని ఒక పొరపాటుగా మేము గమనించడం జరిగింది. అంతేకాకుండా, ఇంకా రెండు కంపెనీలు రాబోతున్నాయని గౌరవ సభ్యులు చెపుతున్నారు. ఆ విషయం భారత ప్రభుత్వం నిర్ణయిస్తుంది. మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అటువంటి సమాచారం లేదు. ఇది నాలుగైదు సంవత్సరాల ప్రక్రియ, అటువంటిది కేవలం అయిదారు నెలల్లో రాబోతున్నదని గౌ.సభ్యులు చెపుతున్నారు. అటువంటి సమాచారం ఇచ్చినట్లయితే భారత ప్రభుత్వంతో సంప్రదించి, అన్ని నిబంధనల ప్రకారం ఉంటేనే వాటికి అనుమతి ఇవ్వమని చెప్పి మేము కూడా వారిని కోరడం జరుగుతుంది. అంతేకాకుండా, ఈ సంవత్సరం వరంగల్, నల్గొండ, గుంటూరు, కృష్ణా, ఖమ్మం జిల్లాల నుండి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. బి.టి. కాటన్ వల్ల కొద్దిగా రైతులు నష్టపోయారని. అది మా దృష్టికి వచ్చింది. వాస్తవానికి ఇది చాలా పెద్ద ప్రశ్న. జవాబు చెప్పడానికి దాదాపు అరగంటో, గంటో పడుతుంది. కాబట్టి దీనిని పోస్ట్‌పోన్ చేసి ఉండి ఉంటే బాగుండేది. anyhow, మీరు నన్ను అడిగారు కాబట్టి చెపుతున్నాను.

అయితే దీనికి సంబంధించి ఈ రెండు కంపెనీలు ఎం.ఓ.యు. పరిధిలోకి వస్తాయి. 2001వ సంవత్సరం నుండి ఎం.ఓ.యు. పరిధిలో ఉంది. ఇదివరకే నష్టం జరిగింది. 50 టీములు వేశాము. యూనివర్సిటీ నుండి సైంటిస్టులను పంపించడం జరిగింది. జాయింట్ డైరక్టర్, అగ్రికల్చర్ ఎం.ఓ.యు.కు ఛైర్మన్‌గా ఉంటారు. గ్రౌండ్‌లో ఉన్నటువంటి రియాల్టీస్‌ను తీసుకుని వారు ఎవాల్యుయేట్ చేస్తారు. అసెస్‌మెంట్ చేసి, ఫైనలైజ్ చేసే అధికారం అతనికే ఉంది. నష్టపరిహారం కూడా వాళ్లే నిర్ణయిస్తారు. ఒకవేళ జె.డి.గారు ప్రకటించిన నష్టపరిహారంతో సంతృప్తి చెందని వారు, అంటే అగ్రీవ్డ్ పార్టీ, రైతు గాని, కంపెనీలు కాని ఉంటే, వారు కమీషన్‌కు అప్పీలు చేసుకోవడానికి అవకాశం ఉంది. ఏదేమైనా, రైతుకు భవిష్యత్‌లో నష్టం జరగకుండా ఈ కంపెనీలను పిలిపించి, యూనివర్సిటీ మరియు డిపార్టుమెంట్ వాళ్లను కూడా పిలిపించి, తప్పుడు ప్రచారం చేయకుండా చూస్తాము. బి.టి. వల్ల నష్టం అని చెప్పడానికి వీల్లేదు. నష్టమే అయి ఉంటే, రెండు సంవత్సరాల్లో 3 వేల హెక్టార్ల నుండి 72 వేల

హెక్టార్లకు పంట విస్తీర్ణం పెరిగేది కాదు. రైతుకు ఉపయోగంగా ఉంది ఉపయోగం ఉంది కాని ఉత్పత్తి పెరగడం లేదు. పండించిన పత్తి ఈల్డ్ పెరగడం లేదు. కాకపోతే, స్ప్రే ఖర్చులో మూడు, నాలుగు వేల రూ.లు తగ్గుతున్నది. అదే రైతుకి పెద్ద ఉపశమనంగా ఉంది. Saving is earning అనే థియరీలోకి రైతు కూడా పోతున్నాడు. సభ్యులు అడిగిన దానికి నేను సమాచారాన్ని స్పష్టంగా చెప్పడం జరిగింది. If anything more, I am prepared to answer.

మిస్టర్ స్పీకర్ :క్వశ్చన్ నంబర్ 1871 మినిస్టర్ ఫర్ టూరిజం .....

(గౌ.మంత్రిగారు సమాధానం చదివారు )

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేయాలని డిమాండ్ చేయసాగారు )

శ్రీ ఇ. దయాకర్‌రావు(వర్ధన్నపేట) : సార్, ఇది రైతులకు సంబంధించిన సమస్య. చాలా డిటేల్డ్‌గా చర్చించాలి.

MR.SPEAKER: That issue is closed now. I understand, it is important. But there are limitations. You come in a different form. I will allow.

శ్రీ ఇ. దయాకర్‌రావు :నిజామాబాద్ జిల్లాలో కూడా నష్టం జరిగింది. దానికి సంబంధించి కూడా అగ్రికల్చర్ మినిస్టర్‌గారితో జవాబు చెప్పనీయండి.

మిస్టర్ స్పీకర్ : మిగతా ప్రశ్నలు పోతాయి. దయచేసి కూర్చోండి. ఎస్... అయ్యన్నపాత్రుడు గారు...

(సభలో శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు లేకపోవడంతో )

ఎస్....కళా వెంకట్రావుగారు.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మీరు వేరే రూపంలో రండి.

శ్రీ ఇ. దయాకర్‌రావు : మినిస్టర్‌గారు రెడీగా ఉన్నారు జవాబు చెప్పడానికి.

MR.SPEAKER: It is not the Minister's will. I have to decide. Tomorrow you bring it in a different form. I will talk to you.

(అంతరాయం )

కన్వెన్షన్ ఫాలో కావాలండీ ! . O.K. You want me to postpone it.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు పోస్ట్‌పోన్ చేయవలసిందిగా కోరారు )

MR.SPEAKER: Yes, the question is postponed.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## వైజాగ్, భీమునిపట్నంలో పర్యాటక రంగ అభివృద్ధి

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 80-ఏ(1871-క్యూ)

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం), శ్రీ ఆర్.పి. భాంజ్‌దేవ్ (సాలూరు)- గౌ.పర్యాటక, చక్కెర శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) వైజాగ్, భీమునిపట్నంలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం గత ప్రభుత్వం నిధులను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?
(ఆ) ఆ ప్రదేశాలు పూర్తిగా అభివృద్ధి కాని విషయం కూడా వాస్తవమేనా?
(ఇ) అయినచో, ఆ విషయమై తీసుకొనదలచిన చర్యలు ఏవీ ?

**పర్యాటక, చక్కెర శాఖ మంత్రిణి (డా.జె. గీతారెడ్డి ):**

(అ) అవునండీ.
(ఆ) లేదండీ. పర్యాటక మౌలిక సదుపాయాలలో చాలా వాటిని పూర్తిగా అభివృద్ధిపరచడమయింది.
(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కళా వెంకట్రావు (ఉనుకూరు) : అధ్యక్షా, నిధులు ఇచ్చారా అంటే, ఇచ్చామని ఏ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బి ప్రశ్నకు సమాధానంగా ప్రాజెక్టులన్నీ పూర్తి అయ్యాయి అన్నారు. విశాఖపట్టణంలో టూరిజం ప్రాజెక్టులు పూర్తి అయ్యాయని చెప్పారు. కాని నాకు ఉన్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం, భిమిలీ, విశాఖపట్టణమే కాకుండా, విశాఖపట్టణం కింద అరకు వ్యాలీ కూడా వస్తుంది. అట్లాగే బొర్రా గుహలు కూడా వస్తాయి. అక్కడ చేపట్టిన ప్రాజెక్టులు ఏమిటి? అవి పూర్తి అయ్యాయా లేదా? అట్లాగే , కైలాసగిరి-సింహాచలాన్ని కలుపుతూ కనెక్టివిటీ రోడ్ వేశారు. అది పూర్తయిందా లేదా? గత రెండు మూడు సంవత్సరాల నుండి ఒరిస్సా, బెంగాల్ రాష్ట్రాల నుండి విశాఖపట్టణానికి పర్యాటకుల సంఖ్య బాగా పెరిగింది. ఆ పెరిగిన సంఖ్యకు అనుకూలంగా వారికి కావలిసిన ఫెసిలిటీస్ అంటే ఫైవ్ స్టార్ హోటల్సే కాకుండా, త్రీ స్టార్ హోటల్స్, ట్రాన్స్‌పోర్టేషన్ వంటి సౌకర్యాలు విశాఖపట్టణంలో ఉన్నాయా? లేకపోతే, అటువంటి సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం ఏమి చేయదలచుకుంటున్నది? రెండవది, గత రెండు సంవత్సరాలుగా విశాఖపట్టణం విమానాశ్రయంలో నైట్ ల్యాండిగ్ ఫెసిలిటీస్ రావడం వల్ల సౌత్, ఈస్ట్ ఏషియన్ కంట్రీస్‌కు వెళ్లేందుకు వీలుగా బొంబాయి వెళ్లే ప్రతి ఫ్లయిట్ విశాఖపట్టణంలో దిగుతున్నది. దాని వల్ల ఇంటర్నేషనల్ టూరిజం విశాఖపట్టణంలో బాగా అభివృద్ధి చెందే అవకాశం ఉందనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? రాబోయే రెండు సంవత్సరాల్లో వచ్చే పర్యాటకుల కోసం విశాఖపట్టణంలో ఫైవ్ స్టార్ హోటల్స్ నిర్మించే ప్రతిపాదన ఉందా? అదే విధంగా అంతర్జాతీయ స్థాయిలో అరకు వ్యాలీ, బొర్రా గుహల పర్యాటక ప్రాంతాలను తీర్చిదిద్దుతారా?

డా.జె. గీతారెడ్డి : సార్, నిజంగానే విశాఖపట్టణం గురించి చెప్పాలంటే , మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న వారందరూ గర్వించాలి. అంత అందమైన ప్రదేశం మన రాష్ట్రంలో బహుశా ఇంకా ఎక్కడా లేదంటే అతిశయోక్తి కాదేమో ! ఆ ప్రదేశంపై భగవంతుడు ఎక్కువుగా దృష్టి పెట్టాడేమో అనుకుంటాను. కొండలు, లోయలు, అడవులు, గుహలు వంటి ప్రకృతి అద్భుతాలన్నీ

ఎక్కడైనా ఉన్నాయా అంటే అవి ఒక్క విశాఖ జిల్లాలోనే ఉన్నాయి. విశాఖపట్టణం వాసులు చాలా అదృష్టవంతులు. అటువంటి ప్రాంతాన్ని మరింత అందంగా తీర్చిదిద్దడానికి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో మా శాఖ ఎక్కువుగా నిధులు కేటాయించి, అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నది. ఆ ప్రాంతాన్ని ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌కు తగిన విధంగా, అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని, most preferred destination గా తీర్చిదిద్దాలనే చిత్తశుద్ధితో, కృతనిశ్చయంతో ఉన్నాము. మరి గౌ.సభ్యులు అడిగారు--భీమిలి , విశాఖపట్టణం, బొర్రా కేవ్స్, కైలాసగిరి-సింహాచలం మధ్య కనెక్టివిటీ రోడ్, బెంగాల్, ఒరిస్సా రాష్ట్రాల నుండి పర్యాటకుల సంఖ్య పెరుగుతున్నది, దానికి తగ్గట్లుగా ఫెసిలిటీస్ ఏమైనా కల్పిస్తున్నారా అని. What about night landing facility అని అడిగారు.

ఉ.11.00

Sir, as I said, it is full of nature's bounty and beauty. వైజాగ్ నుంచి భీమిలీ కి 20 - 25 కిలో మీటర్లు ఒక స్ట్రెచ్ ఆఫ్ రోడ్ ఉంది. బొర్రా గుహలులో గత ప్రభుత్వంలో డెవలప్ చేసి, ఇల్యూమినేషన్ చేయడం జరిగింది. ఎలక్ట్రిఫికేషన్ జరిగింది. తర్వాత దాని ఆదాయం ఎంతో పెరిగింది. అక్కడ ట్రైబల్ యూత్ ఎంప్లాయిమెంటు కోసం ఖర్చు చేయడం జరిగింది. ఆ తర్వాత మోడర్నయిజేషన్ వచ్చి డైనమిక్ లైటింగ్ వారు చేశారు. అక్కడ ఏం చేసినా ట్రైబల్ యూత్‌కే ఇవ్వడం జరిగింది. అక్కడ మాకు అరకు వద్ద we have volley resort with 42 rooms. అలాగే యాత్రీ నివాస్ రెనొవేషన్ ఇప్పుడు చేస్తున్నాము. ఇప్పుడు రూ.3 కోట్లు పెట్టి 56 రూమ్సు ఎకామిడేషన్ మొదలు పెట్టాము. For that construction has already begun. Total cost right now is Rs.86 lakhs. Our projected cost estimate goes up to almost Rs.2 crores. అరకు వెళ్లే దారిలో తైదా అని ఒక చక్కని గ్రామం వస్తుంది. ఆ గ్రామంలో చక్కని కాంపైన్ పెట్టి ట్రెక్కింగ్ ఫెసిలిటీస్ పెట్టాము. That is attracting lot of tourists. అక్కడ కాటేజీలు, resorts పెట్టాము. చక్కగా ఎక్కడా లేని విధంగా స్టిల్టెడ్ కాటేజెస్ పెట్టాము. All these cottages are being booked continuously. మీకు తెలుసు. ఈస్టరన్ జోన్‌లోనే most preferred destination అంటే అరకు, వైజాగ్ వస్తుంది. అక్కడ మనం ఎంత చేసినా తక్కువే. అలాగే అరకు వెళ్లే దారిలో అనంతగిరి వద్ద ఆర్ అండ్ బి బిల్డింగ్ తీసుకుని దానిని రూ.3 కోట్ల వ్యయంతో టోటల్‌గా రీస్ట్రక్చర్ చేయదలిచాము. Already there is way side amenity existing at the cost of Rs.35 lakhs. వైజాగ్ మరియు భీమిలీల మధ్య బీచ్ ఫెసిలిటీస్ , ఒక పక్క ఈస్టరన్ ఘాట్స్, ఒక పక్క బీచ్ ఉన్నాయి. కొన్ని చేయాలంటే మాకు Coastal Regulations Act అప్పుడప్పుడు అడ్డు తగులుతూ ఉంటుంది. ఎన్ని చేయాలన్నా చేయలేకపోతున్నాము. According to Coastal Regulations Act, we cannot take up permanent constructions over there. ఒక్క పెరమనెంట్ కన్‌స్ట్రక్షను కూడా చేయలేము. అయినప్పటికీ ప్రైవేటు పబ్లిక్ పార్టనర్‌షిప్‌లో we are going ahead. త్వరలోనే 'సెనోరా బీచ్ రెసార్ట్ ' ఓపెన్ చేయబోతున్నాం. అలాగే ఒక కొత్త బీచ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోసం ఫెసిలిటీస్ ఉండాలని, Change rooms, Lake Park, Snacks Bar, illumination, fencing అన్నీ ఉండాలని, స్పోర్ట్స్, వాలీబాల్ వంటివి ఎంకరేజ్ చేస్తూ రూ.40 లక్షల ఖర్చుతో త్వరలో తీసుకురాబోతున్నాం. అదే కాకుండా ఇంకొక కోటి రూపాయలతో 12 కాటేజీలను శాంక్షను చేయడం జరిగింది. త్వరలోనే వాటిని టేకప్ చేయబోతున్నాం. యాత్రీ నివాస్ ఆల్‌రెడీ ఉంది. 29 రూములు ఉన్నాయి. అవి సరిపోవడం లేదని, ఇంకా 10 రూములు కట్టాలని అనుకుని గత 3-4 మాసాల క్రితమే వాటిని నిర్మించాము. అలాగే beautification of Bhimli Beach కి రూ.5.5 లక్షలతో తీసుకోవడం జరిగింది. రిషికొండ కాటేజెస్‌లో 32 ఉండేవి. వాటిలో conferencing facilities, banquet hall, restaurant వంటి సౌకర్యాలు కల్పించడం జరిగింది. రిషికొండ బీచ్ is very rough. స్విమింగ్ చేయడానికి వీలులేదు. కాబట్టి ఒక అడ్డు కట్ట వేశాము. బ్యాక్ వాటర్సులో వాటర్ స్పోర్ట్సు కొరకు 3 కి.మీ. 'ఉడా' ఇచ్చింది. రిషికొండ కి బీచ్‌కి మధ్యలో 3 కి.మీ. ఇవ్వడం జరిగింది. దానిని తీసుకుని చాలా చక్కగా బీచ్ ఫెసిలిటీస్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. But these are not temporary structures. Then on the way to Bhimili, what is known as ఎర్ర మట్టి దిబ్బలు, అంటే, దుబాయికి వెళ్లిన వాళ్లు చూసే ఉంటారు. అక్కడ beautiful desert safaries చాలా పాపులర్. ఆ మాదిరిగా టూరిస్టు ఐటెమ్ ఒక దానిని ప్రయాస అయినప్పటికీ

ఏర్పాటు చేయాలని ఆలోచన ఉంది. PPEP లో సెనోరా బీచ్ గురించి ఇందాకనే చెప్పాను. Senora beach is costing Rs.4.75 crores. Bay Park Resort అనుకున్నాము. కాని కోస్టల్ రెగ్యులేషన్ యాక్టు వల్ల ఇంతవరకూ మొదలు పెట్టలేకపోయాము. Health resort is sanctioned at the cost of Rs.2 crores on the 3 acres of Government land. Wayside amenities ఇచ్చాము. Land is to be handed over at the cost of Rs.3 crores.

కొత్తగా ఇంకా చేయబోయేది, మంగమ్మరి పేటలో బ్యాక్ వాటర్సు ఉన్నాయి. ఈ రోజు కేరళ బ్యాక్ వాటర్సు మీదనే వాళ్ల టూరిజం ఆధారపడి ఉంది. There are popular ghat zones. బ్యాక్ వాటర్సును ఇంకా బాగా తీర్చిదిద్ది వాటర్ స్పోర్ట్సు ప్రాజెక్టు క్లియర్ చేసుకున్నాం. ఇది రూ.2 కోట్ల ప్రాజెక్టు. బోటింగ్, ఫిషింగ్‌లతో దీన్ని అభివృద్ధి చేసి, ఒక మేజర్ పిక్నిక్ స్పాట్‌గా తీర్చిదిద్దా లనుకుంటున్నాం.

భీమిలీలో ఇంకొక ఎట్రాక్షన్ ఏమిటంటే, we have Dutch symmetry. పాతబడిపోయి, శిథిలావస్థకు వచ్చిన భవనాన్ని రిస్టోర్ చేసి, దానికి రూ.10 లక్షలు శాంక్షను చేయడం జరిగింది. దాని చుట్టూ ఒక పార్కును, ల్యాండ్ స్కేప్‌ను చేయాలనుకుంటున్నాం. అక్కడే ఒక మునిసిపల్ చౌల్ట్రీ ఉంది. అది ఒక హెరిటేజ్ బిల్డింగ్. దాని రెనొవేషన్‌కి అసోసియేషన్ ఆఫ్ ఇంటాక్ట్‌తో కలిసి రూ.5 లక్షలు ఖర్చు చేశాము. భీమిలీ బ్యూటిఫికేషన్ కొరకు టూరిజం శాఖ 'ఉడా'తో కలిసి దాదాపు రూ.13 నుంచి రూ.14 లక్షలు ఖర్చు చేశాము.

ఈ గవర్నమెంటు చిత్తశుద్ధితో ఉంది అనడానికి we have one of the major projoects which will be a major attraction to this State. ఇంకో స్టేట్ తీసుకోలేదు. Tourism Corporation and Tourism Department is going to be a sea cruise. Our feasibility studies have been submitted and accepted by the Government of India. అది కూడా త్వరలో మొదలు పెట్టి, 2006 లోపు దానిని పూర్తి చేస్తామని నాకు నమ్మకం ఉంది.

అలాగే వైజాగ్‌కు air connectivity పెంచాలని, సివిల్ ఏవియేషన్ మినిస్టరు గారితో మాట్లాడటం జరిగింది. ఈ రోజు న్యూస్ పేపర్సులో కూడా అందరూ చూసి ఉంటారు. Civil Aviation Minister has agreed for daily flights from Delhi to Vizag and vice versa. అంతకు ముందు 3 రోజులకు ఉండేవి. That is also a definite facility to the tourists which is attracting more and more number of tourists. మంగమ్మరి పేట గురించి చెప్పాను.

ఇంకా 56 రూములు అరకులో కట్టాలని అనుకుంటున్నాము. అరకులో ఏం చేసినా ట్రైబల్ యూత్ ఎంప్లాయిమెంటును జనరేట్ చేయడం కోసం చేస్తున్నాం. మా ముఖ్యమంత్రి గారు ఈ శాఖకు ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఇచ్చి, ఎంప్లాయిమెంటు జనరేషన్, పావర్టీ ఎలివేషన్ ఈ శాఖ ద్వారా జరుగుతుందని గుర్తించి ఈ శాఖకు 34 శాతం ఎక్కువ బడ్జెట్ కేటాయించారు. ఈ సభాముఖంగా నేను తెలియజేసేది, మేము చిత్తశుద్ధితో ఉన్నాము. ప్రాజెక్టులన్నీ త్వరలో కంప్లీట్ అవుతాయని తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : చాలా కాంప్రెహెన్సివ్‌గా రిప్లయి ఇచ్చారు మంత్రి గారు. Vizag can be rest assured.

శ్రీ కె. కళా వెంకట రావు : అధ్యక్షా, మంత్రి గారు చాలా సుదీర్ఘమైన జవాబు ఇచ్చారు. నాకు 1985 జ్ఞాపకం వస్తోంది. నేను మునిసిపల్ మినిస్టరుగా ఉన్నపుడు ఏ ఏ ప్రాజెక్టులు మా గవర్నమెంటు కట్టిందో, అప్పుడు ఉన్న ఎన్.టి.రామారావు గారు, మధ్యలో వచ్చిన కాంగ్రెసు, తర్వాత వచ్చిన చంద్రబాబు నాయుడు గారు 10 సంవత్సరాలలో కట్టిన ప్రాజెక్టులు అన్నీ మొత్తం

చెప్పారు, చాలా సంతోషం. బాగానే ఉంది. ఇప్పుడు కావలసింది ఈ ప్రాజక్టు లన్నింటినీ మెయిన్‌టైన్ చేస్తూ కొత్తగా తీసుకురాబోయే ప్రాజెక్టులు ఏమిటి? స్పెసిఫిక్‌గా అడిగేను, 2 సంవత్సరాలలో నైట్ ల్యాండింగ్ ఫెసిలిటీస్ వస్తాయి, వచ్చినపుడు ఇంటర్నేషనల్ లెవెల్లో ఏం చేస్తారూ అంటే రూ.4 నుంచి 40 లక్షలు, కోటి రూపాయలు అనేవి చాలవు. దీనికి స్పెసిఫిక్‌గా జవాబు కావాలి.

రెండవది, బెంగాల్ నుంచి, ఒరిస్సా నుంచి టూరిస్టులు వస్తున్నారు. అదే విధంగా మిగతా రాష్ట్రాల నుంచి ఆకర్షించడానికి ఈ ప్రభుత్వం ఏ చర్యలు చేపడుతోంది?

MR.SPEAKER: Any proposal for Three Star and Five Star Hotels in Vizag?

DR.(MRS.) J.GEETA REDDY: Criticism is there. Their business is to criticise us. Development of the Airport and the extension of the same is going on.

ఉ 11 . 10

శ్రీమతి జె . గీతారెడ్డి : నేను మునిసిపల్ మినిస్టరుగా ఎప్పుడూ పనిచేయలేదు . నేను సరిగా విన్నానో లేదో గానీ, నేను ఎప్పుడూ టూరిజం మంత్రిగానే వున్నాను .

మిస్టర్ స్పీకర్ : వారు చేశానని అంటున్నారు .

శ్రీమతి జె గీతారెడ్డి : స్పీకర్ సర్, అయామ్ సారీ, వారు ఏమిచేశారో జరిగింది చెప్పాను, మేము ఏమి చేశామో జరిగింది చెప్పాను . వారు పట్టించుకోకుండా ఉండి, సింగిల్ పాయింట్ ఉంటే క్రిటిసిజం చేయాలంటే దేనికయినా చేయవచ్చు . నేను మాట్లాడేతీరు క్రిటిసిజం చేయవచ్చు, నేను నిలబడ్డతీరు క్రిటిసిజం చేయవచ్చు . Criticism is there. Their decision is to criticize us. The development of the airport is going-on; the extension work is also going-on. Definitely, night landing facilities will be given. ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ జరుగుతున్నది . ఎక్స్‌టెన్షన్ జరుగుతోంది . వచ్చే సంవత్సరానికి పూర్తవుతుంది . మనకు ఈస్టరన్ జోన్‌లో క్రూస్ లేరు . ఇంకొక విషయం గౌరవసభ్యులకు నేను చెప్పేది ఏమిటంటే, గోవా నుండి టూర్ ఆపరేటర్స్‌ను 50 మందిని పిలిపించడం జరిగింది . మన రాష్ట్రమంతటా వారం రోజులు ఫాం టూరు అని పెడుతుంటాము . అది ఎంతో ఎట్రాక్టివ్‌గా ఉంటుంది . Any body who knows tourism can understand about this tour. వారిని ఒకవారం రోజులు తిప్పితే, మా ఫారిన్ టూరిస్ట్‌లకు, ఇతర రాష్ట్రాల టూరిస్టులకు గోవా తీసుకుని వచ్చి ఇక్కడ వున్న బీచ్‌లను మాత్రమే చూపించగలుతున్నాము . మీ రాష్ట్రంలో అయితే ఎన్నయినా మేము చూపించగలుగుతాము . అని వారు అంటే , ఇతర రాష్ట్రాలకు మనవారిని పంపి స్టడీ చేయిస్తున్నాము . ఈ మంగమ్రి ప్రాజెక్టు డెవలప్ అయితే definitely it is attracting tourists from other states. As I told you, it is one of the most preferred destinations in the state. ఈస్టరన్ జోన్‌లో అయితే ఇంతకు మించింది ఏమీ లేదు . హోటల్స్ ఆక్యుపేషన్ బాగుంటుంది . ఒక్కొక్కసారి రూమ్స్ కూడా దొరకవు . త్రీస్టార్, 5 స్టార్ హోటల్స్ కావాలంటే - the Government cannot take up on its own. We are asking the private parties and private investors to come along with the Government and we will definitely encourage them with our single window process.

## కర్నూలు జిల్లాలో ప్రభుత్వ ఆస్తుల జప్తు

టేస్వల్ప వ్యవధి ప్రశ్న నెం.80-బి(1870-S)

Sri E. Pratap Reddy (Atmakur)- Will the Minister for Major Irrigation be pleased to state:

(a) Whether it is a fact that one Dr. Rangasai of Atmakur, Kurnool District, has obtained a decree for attachment of M.R.O. Office and Forest Rest House for not paying compensation for the lands acquired;

(b) Whether it is also a fact that a decree obtained against the Government is a first charge on the Consolidated Fund; and

© If so, the steps taken by the Government to satisfy the decree?

**HON'BLE MINISTER FOR MAJOR IRRIGATION (SRI P. LAKSHMIAH):**

(a) Yes, sir

(b) The amount mentioned in the decree is paid out of provisions available in the Budget. In case, budget provision is not available the decree is honoured by drawing advance from contingency fund.

© The proposal has been received from the District Collector, Kurnool and the same is under examination.

శ్రీ ఇ . ప్రతాప రెడ్డి ః అధ్యక్షా, గత ప్రభుత్వం అవలంబించిన రైతు వ్యతిరేక విధానాల వలన అయితేనేమి, అధికారుల నిర్లక్ష్యం వలన రైతులు నష్టపోతున్నారు . ప్రభుత్వానికి భారం పెరుగుతున్నది . ఒక ఇన్సిడెంట్ ఆత్మకూరుకు చెందిన డా రంగసాయి కోర్టుకు వెళ్లారా అంటే అవును అన్నారు . డిక్రీ అమలుచేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి అంటే కర్నూలు జిల్లా కలక్టరు నుండి ప్రతిపాదన అందించి, ప్రభుత్వ పరిశీలనలో ఉందని అంటున్నారు . ఇప్పటికే కొంత సొమ్ము చెల్లించారు . మిగతా డబ్బు ఇవ్వడానికి సమస్య ఏమిటి ? డిక్రీ ఎప్పడయితే పొందామో ఆర్టికల్ 202 , కన్సాలిడేటెడ్ ఫండ్ క్రింద పోస్ట్‌చార్జ్ అవుతుంది . ఇక్కడ రైతు అపీల్‌కు పొవడం లేదు . గవర్నమెంట్ పోతున్నది . అటువంటి పరిస్థితిలో it is the duty of the Government to pay the compensation. బడ్జెట్‌లో చూపించలేదు . దీనిపై ప్రభుత్వ చర్య ఏమిటి ? విచిత్రమైన సంగతి ఏమిటంటే వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు క్రింద 1984-85 లో సుమారు 4 వేల ఎకరాలు ప్రభుత్వం ఎక్వయిర్ చేసుకున్నారు . చేసుకున్న తరువాత వెలుగోడు విలేజ్‌ను ఒక యూనిట్‌గా తీసుకుని స్పెషల్ కలక్టర్, తెలుగుగంగ దాని ధర కల్టిఫుల్ రైన్‌ఫెడ్‌గా ఎకరం రు 6, 500 గా నిర్ణయించారు . దానిమీద రైతులు కోర్టుకు వెళ్లారు . క్రింది కోర్టు రు 20 వేలు ఇవ్వాలని చెప్పారు . ప్రభుత్వం మళ్లీ దానిపై హైకోర్టుకు వెళ్లడంతో అక్కడ కూడా రు 20 వేలు ఇవ్వాలని చెప్పారు . తరువాత సుప్రీకోర్టు కూడా క్రింది కోర్టు ఆర్డరు కన్‌ఫం చేసింది . ఇప్పటికి 20 సంవత్సరాలు అయింది . డ్రాగాన్ అవుతున్నది . మీ కానిస్టిట్యుయెన్సీలో కూడా ఇదే సమస్య ఉంది . వాళ్లు అక్కడ వున్న భూమి పోగొట్టుకున్నారు . పిల్లల పెండ్లిండ్లు చేసుకోలేని పరిస్థితి ఉన్నపుడు చిన్న చిన్నదానికి కోర్టుకు పోతే , కోర్టుల చూట్టూ తిప్పడం వలన రైతులు నష్టపోతున్నారు . ఇందులో ఎడ్వకేట్లు బాగుపడుతున్నారు . మిమ్ములను ఆడిగేది వెలుగోడు రిజర్వాయరుకు సంబంధించి డా రంగసాయికి నష్టపరిహారం ఎప్పటిలోగా చెల్లిస్తారు ? ఫర్‌దర్ లిటిగేషన్స్‌కు పోకుండా ఇప్పటికే 3, 400 ఎకరాలలో 300 ఎకరాలకు న్యాయంగా ఉందని చెప్పడం జరిగింది . మిగతావాటికి కోర్టులో రైతులు పోరాడడం వలన వచ్చే లాభం ఏమిటి ? వెలుగోడు క్రింది పరిహారం కేవలం రు 70 వేల నుండి రు 80 వేల కంటే రావడం లేదు . వన్‌టైం సెటిల్‌మెంట్ చేయకపోవండం వలన ఆ రోజు తక్కువ ఖర్చుతో పోయేది, హైకోర్టులో ప్యానల్ ఇంటరెస్ట్ 7 . 5 శాతం కలిపి రైతులకు ఇవ్వాలని చెబుతున్నారా ? ఇప్పుడు 17 . 5 శాతం ఇంటరెస్ట్ పే చేస్తున్నాము . తక్కువ శాతం వడ్డీకి తెచ్చుకుంటుది . 5, 6 శాతం తెచ్చుకుంటూ నష్ట పరిహారం 12 శాతం పే చేస్తే కోర్టు మొట్టికాయలు వేస్తుంది . గత 20 సంవత్సరాల నుండి రైతులను పట్టించుకోకుండా, ఆదుకోకుండా ప్రభుత్వం ఉన్న పరిస్థితిలో వారికి నష్ట పరిహారం ఎప్పటిలోగా చెల్లిస్తారని మీద్వారా అడుగుతున్నాను . ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారు ?

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, ప్రతాపరెడ్డిగారు చెప్పింది 20 సంవత్సరాల నాటి క్రిందటి ఇస్యూ . గత 30 సంవత్సరాలుగా నా కానిస్టిట్యుయెన్సీలో కూడా ల్యాండ్ ఎక్విజిషన్ కాంపెన్సేషన్ ఇవ్వని పరిస్థితి ఉంది . ఎస్ ఆర్ ఎస్‌పి క్రింద రత్నాపూర్, ఖుస్నాపూర్, భట్టిపూర్, మీ కానిస్టిట్యుయెన్సీ లో ఆర్మూరు, రత్నాకర రావుగారి బుగ్గారం కానిస్టిట్యుయెన్సీలో జరిగిన దానికి తమ ఛాంబర్స్‌లో మీటింగ్ కూడా అయింది . రెండవసారి లోక్ అదాలత్ ద్వారా చేయించి పేమెంట్ చేయిస్తామని చెప్పారు . ఎస్ ఆర్ ఎస్‌పి పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలో అందరికీ పేమెంట్ జరిగే విధంగా చర్యలు తీసుకుంటారా ?

MR. SPEAKER: The question relates specifically to Dr. Rangasai of Atmakur. The information relating to other than that can be passed on to the Minister.

శ్రీ ఎం ఏ గఫూర్ : అధ్యక్షా, ఇది మరొక ఏలేరు స్కామ్ వంటిది . గవర్నమెంట్ ఇచ్చిన ఆన్సర్‌లో డిక్రీ మొత్తం పే చేయాలనే ఆలోచన చేస్తున్నట్లు ఉంది . ఇది 9 ఎకరాల 60 సెంట్లకు సంబంధించింది మాత్రమే కాదు . ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్ ఏదైతే ఫిక్స్‌చేశారో దానికంటే 10 రెట్లు కోర్టులో పెరిగింది . క్రింది కోర్టును మ్యానేజ్ చేసుకుని, మ్యానిపులేషన్ జుడీషియరీ జరిగింది . కోర్టులో రు 15 లక్షలు అంటున్నారు . రు 15 లక్షలు మా కర్నూలు జిల్లాలో లేదు . కర్నూలులో కూడా రు 15 లక్షలు లేదు . అటువంటిది మారుమూల ఉండే చిన్న గ్రామంలో అంటే దీనిని మ్యానేజ్ చేసుకున్నారు . నేను మినిస్టరుగారిని అడుగుతున్నాను ల్యాండ్ ఓనరు ఎక్కువ వేశారని అతనిపై 420 కేసు బుక్ అయిందా లేదా ? యూకలిప్టస్ చెట్లకు సంబంధించి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఎకరానికి ఎన్ని చెట్లు నాటవచ్చు అని లెక్కలు చెబుతారు . ఆ రకంగా కోర్టుకు సబ్మిట్ చేసినా, కోర్టును ఎలా ప్రభావితం చేశారో నాకు తెలియదు . క్రింది కోర్టులో మేనేజ్ చేసుకుని విపరీతమైన రేటు తీసుకున్నారు . ఒక్క భూమికి ఇస్తే ఆ గ్రామంలో తీసుకున్న 450 ఎకరాలకు ఇదే రేటు ఇవ్వాలి . ఆ రకంగా ప్రజాధనాన్ని పంపకం చేయడానికి సిద్ధంగా ఉన్నారా ? ప్రజాధనం, ప్రజా ప్రయోజనాలు కాపాడడానికి మీరు ఏ ప్రయత్నం చేస్తున్నారు ? ఇంకొక సప్లిమెంటరీ, ఈ కేసు చాలా రోజుల నుండి నడుస్తున్నది . 2001 లో క్రిందిస్థాయి అధికారి గవర్నమెంట్‌కు ఒక లెటరు రాశారు . ఏమి చేయాలో చెప్పండి, అపీల్ చేస్తారా లేక పేమెంట్ చేస్తారా అని ఇరిగేషన్ శాఖకు రాస్తే వారి నుండి స్పందన లేదు . చివరకు ఏమి జరిగిందంటే సంబంధిత ఆర్‌డివో సీరియస్‌గా ఇనస్ట్రక్షన్స్ ఇవ్వవలసిందిగా రాశారు ఎందుకంటే అతను ఏమీ చెప్పనందుకు పర్సనల్ లైబిలిటీ తీసుకోలేడు . అతనిని సస్పెండ్ చేశారు . ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంట్ ఏ మాత్రం పట్టించుకోకుండా కుంభకర్ణుడి నిద్రపోయి ప్రజాధనం దుర్వినియోగం కావడానికి కారణం అవుతున్నారు, ఆయనపై చర్య తీసుకోవలసి ఉంది . ఆర్‌డివోను సస్పెండ్ చేయడం ఏమి న్యాయం ? సస్పెండ్ ఆర్డర్స్ విత్‌డ్రా చేస్తారా లేదా ? అది ఎత్తివేస్తారా ? కోట్ల రూపాయల ప్రజాధనానికి మీ సమాధానం ఏమిటి ? తెలియజేయాలని మీద్వారా కోరుతున్నాను .

ఉ.11.20

శ్రీ పి.లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ కేసు చాలా విచిత్రంగా వుంది. మొదట 9 ఎకరాల 64 కుంటలలో, మార్చి 1991 లోపల భూమికి రు.96,400 గాను, అందులో వున్న యూకలిప్టస్ చెట్లకు 26,992 కు రు.4.45 లక్షలు గాను, మొత్తం రు.10.65 లక్షలుగా అసెస్‌మెంట్ చేస్తే, the land owner filed a petition in Atmakur Civil Court. ల్యాండ్ వాల్యూను మాత్రం కన్‌ఫర్మ్ చేసి, యూకలిప్టస్ చెట్లకు మాత్రం గతంలో రు.5, 10, 30 లుగా చేసిన అసెస్‌మెంట్‌ను రు.122.60 గా కోర్టు చెప్పి, అన్ని చెట్లకు ఒకే రకంగా వర్తించే విధంగా తీర్పునిచ్చింది. మొత్తం రు.4.45 లక్షల నుంచి రు.33.09 లక్షలకు అమౌంట్ పెరిగింది. దానిపై ప్రభుత్వం వెంటనే హైకోర్ట్‌లో అపీల్ వేసింది. హైకోర్ట్‌కు అపీల్ చేస్తే, ఇన్‌టెరిమ్ స్టే ఇస్తూ, 50 శాతం పే చేయమని హైకోర్ట్ చెప్పింది. దానికి రు.41.64 లక్షలు సెప్టెంబర్ 1991లో పే చేసారు. 1998 సెప్టెంబర్‌లో హైకోర్ట్ సివిల్ కోర్ట్ ఆర్డర్‌ను కన్‌ఫర్మ్ చేసింది. పేమెంట్ కరెక్ట్‌గానే వుంది, పే చేసెయ్యమని చెప్పింది.

తరువాత , గవర్నమెంట్ సుప్రీం కోర్టులో అపీల్ చేసింది, అది 2000లో డిస్మిస్ అయింది. ఆ తరువాత, a proposal was received from the R.D.O., through the Collector for balance acquittal charges. అది ఫ్రాడ్యులెంట్‌గా ఆ ఫిగర్‌ను కోట్ చేసారని కంప్లయింట్ చేస్తే, దాని మీద విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎంక్వైరీ కండక్ట్ చేసింది. వారు 2003లో రిపోర్ట్ ఇచ్చారు. ఒక వైపున సుప్రీం కోర్టు కన్‌ఫర్మ్ చేసిన తీర్పు వుంది. రెండో వైపున ఆరోపణలు వచ్చాయి కాబట్టి, దానిపైన ఎంక్వైరీ చేయవలసిన బాధ్యత వుంది కాబట్టి, అక్కడ ఇష్యూ తేలవలసిన బాధ్యత వుంది కాబట్టి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారిని ఎంక్వైరీ చేయమని చెబితే వారు 2003లో రిపోర్ట్ ఇచ్చారు. Based on the departmental enquiry, an enquiry was initiated against the officers.

అట్లాగే a criminal case of Crime No. 20/2003 under section 468 and 420 of Indian Penal Code was filed in Atmakur Police Station. ఈ విషయాలు ఇలా వుండగా, ఒక వైపున సుప్రీం కోర్ట్ డైరక్షన్ పేమెంట్ చేయాలని, మరొక వైపున ఆరోపణల దృష్ట్యా, ఎంక్వైరీ వేస్తే, ఎంక్వైరీ రిపోర్ట్ వచ్చింది. క్రిమినల్ కేసు కోర్టులో పెండింగ్‌లో వుంది. ఈ రెండు విషయాలూ ఇలా వుండగా, ఈ మధ్యనే అడిషనల్ అడ్వొకేట్ జనరల్‌ను కన్సల్ట్ చేసాము. నేను ఛార్జ్ తీసుకున్న తరువాత, కోర్టులో వారు డిక్రీ తీసుకుని ఆక్షన్ చేయడం జరిగింది. ఇందులో ఇటువంటివి పునరావృతం కాకుండా తీసుకోవలసిన చర్యలలో ఇతమిద్ధంగా చేయవలసిన చర్యల గురించి ప్రభుత్వం ఆలోచిస్తోంది. అడ్వొకేట్ జనరల్ నుంచి రిటెన్‌గా సమాధానం వచ్చిన తరువాత ఈ విషయంలో తదుపరి చర్యలు తీసుకుంటాము.

అదే విధంగా గౌరవనీయులైన ప్రతాపరెడ్డిగారు వెలుగోడు ప్రాజక్ట్ క్రింద ఒరిజినల్‌గా రు.6000కు అవార్డు ఇచ్చారని, తరువాత లోయర్ కోర్టులో దానికి రు.20,000 గా నిర్ణయించారని, అటు తరువాత హైకోర్టు, సుప్రీం కోర్టులలో కూడా అదే తీర్పు వచ్చిందని చెప్పారు. ఆ విషయానికి సంబంధించి, ఏవైతే కేసులు సుప్రీంకోర్టుకు పోయాయో, అందులో 300 ఎకరాలు వున్నాయని, అవి ఒకటే ప్రదేశంలో వున్నాయి కాబట్టి, సుప్రీం కోర్టు ఏ రకంగా తీర్పు ఇచ్చిందో, ఆ తీర్పును అనుసరించి మిగతా కోర్టులలో పెండింగ్‌లో వున్న కేసుల వారికి, వేరే కోర్టులలో అపీలు చేసుకున్న వారికీ వర్తింపజేసే అవకాశం వుందా అని అడిగారు.

ఇది గతంలో అసెంబ్లీ సమావేశాల సమయంలో వెలుగోడు ప్రాంత రైతులు వస్తే, ఒక మీటింగ్ ఏర్పాటు చేసి, ఒక నెలలోపల రిపోర్ట్ ఇవ్వమని కలెక్టర్‌ను అడిగితే, గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రతులు మన శాఖలో లేనందువల్ల రైతులు ఆ కాపీలు తీసుకొచ్చి ఇచ్చినందువల్ల, ఆ ఫైల్‌ను సర్క్యులేషన్‌లో పెట్టడం జరిగింది. ఎటువంటి వివాదాలు లేకుండా వుండడానికి గాను ఈ ప్రభుత్వం కొన్ని మార్పులు, సూచనలు చేసింది. ల్యాండ్ అక్విజిషన్ క్రింద కలెక్టర్ల కమిటీకి కొన్ని అధికారాలు ఇచ్చాము. ఆ అధికారాలను మరింత పెంచడానికి ప్రభుత్వం ఆలోచనలో వుంది. ఇటువంటి కేసులు ఏవైతే వున్నాయో, వాటిని కోర్టులో కాకుండా కోర్టు బయట ఈ లిటిగేషన్స్ అన్నీ సాల్వ్ చేసుకునే విధంగా ఈ కమిటీలకు అధికారాలు అతి త్వరలోనే ఇవ్వబోతున్నాము. రు.50000 వరకూ వున్న అధికారాలని రు.1.00 లక్ష వరకూ పెంచి, వారికి మార్కెట్ వేల్యూ ఇచ్చి లిటిగేషన్ లేకుండా చేయాలని ఆలోచిస్తున్నాము. అందువల్ల రు.1.00 లక్ష కంటె ఎక్కువ మొత్తం కానపుడు అటువంటి ఇష్యూస్‌ను సెటిల్ చేసే అధికారాలను కలెక్టర్లకే ఇస్తున్నాము.

అలాగే కొమిరెడ్డి రాములు గారు ఎస్.ఆర్.ఎస్.పి. గురించి చెప్పారు. ఆ సమాచారం నా దగ్గర లేదు. గతంలో రెవ్యూ చేసాము, దానికి అనుగుణంగా ప్రభుత్వం తప్పనిసరిగా చర్య తీసుకొంటుంది. ప్రతాపరెడ్డిగారు టైమ్ లిమిట్ అడిగారు, already, the file is under circulation and it will be expedited at the earliest. I assure you that the compensation will be paid at the earliest.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి : అధ్యక్షా, సుమారుగా 2 లక్షల ఎకరాలను అక్వైర్ చేసారు. రు.46000 కోట్లతో 65 లక్షల ఎకరాలను సాగులోగి తీసుకొచ్చే విధంగా బాధ్యతను మన భుజస్కందాల మీద వేసుకుని ముందుకు పోతున్నాము. అయితే, అటువంటి సమయంలో రైతులందరూ ఎందుకు భయపడుతున్నారంటే ల్యాండ్ పోతే తమకు నష్ట పరిహారం కోసం కోర్టుల చుట్టూ తిరగాలని భయపడుతున్నారు. అందువల్ల రైతులలో కాన్ఫిడెన్స్‌ను బిల్డప్ చేయవలసిన అవసరం వుంది. గతంలో రైతులు అనుభవిస్తున్న కష్టాలను చూస్తే వీరికి భయమేస్తోంది. వెలుగోడును యాజ్ ఎ యూనిట్‌గా తీసుకుని మీరు వెంటనే పరిష్కారం చేసి, అక్కడి ప్రజలలో, రైతులలో ఒక కాన్ఫిడెన్స్‌ను క్రియేట్ చేయాలని, నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమం ఎంత త్వరలో చేయగలరో చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.లక్ష్మయ్య : సుప్రీం కోర్టు తీర్పు మేరకు కంపెన్సేషన్ ఎంతైతే ఇవ్వాల్సి వుందో, అది వారన్నట్లుగా ఆ సంవత్సరంలో ఇచ్చే అవకాశం వుంది. కాని సుప్రీం కోర్టు ఈ ప్రాంతంలో వున్న భూముల గురించి ఇక్కడ తీర్పు ఇచ్చింది కాబట్టి లోయర్ కోర్టులలో కాని, హైకోర్ట్‌లో కాని, సుప్రీం కోర్టులో కాని పెండింగ్‌లో వున్న కేసులను కలెక్టర్‌ల నేతృత్వంలోని కమిటీలు ' అవుటాఫ్ కోర్ట్ సెటిల్‌మెంట్ ' చేయాల్సిందిగా ఆదేశాలు ఇస్తున్నాము. కోర్టులలో ఇటువంటి కేసుల పరిష్కారానికి కొంత ఆలస్యం జరిగే అవకాశం వున్నందువల్ల ఈ ప్రభుత్వం ల్యాండ్ అక్విజిషన్‌లో అనేక మార్పులూ చేర్పులూ తీసుకొచ్చింది. వాటిని అతి త్వరలో అమలు చేయాలని సంకల్పిస్తున్నాము.

ఒక్కటి మాత్రం గుర్తుంచుకోవాలి. This Government has been inhibited with some congenital procedures. I am very clear that these are all congenital procedural problems. వాటిని పరిష్కారం చేయడానికి, మార్పులు చేయడానికి, త్వరితగతిన చేయడానికి సూచనలు, ఆదేశాలు ఇచ్చే ప్రక్రియలో వున్నాము, అది త్వరలోనే చేస్తామని మరొక్కసారి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : అధ్యక్షా, ఇంతకు ముందు ఏలేరు స్కామ్ గురించి చర్చించినపుడు నేను ఇదే సభలో వున్నాను. క్రింది కోర్టులో మానిప్యులేట్ చేసుకుంటే ఏ విధంగా జరుగుతుందతో మనకు తెలిసిందే. ఇంతకు ముందు ఏలేరు స్కామ్‌కు సంబంధించి జడ్జ్‌ను సస్పెండ్ చేసారు, జుడిషియల్ ఆఫీసర్స్ జెయిల్లో వున్నారు. ఈ ల్యాండ్ అక్విజిషన్ ప్రాసెస్‌లో 10 రెట్లు ఎక్కువగా కంపెన్సేషన్ పేమెంట్‌కు జుడిషియరీ అవార్డు పాస్ చేసింది. ఇది పెద్ద స్కామ్. ఒక రంగసాయికే కాదు, ఈ మొత్తం వ్యవహారంలో మొత్తం రు.30 కోట్లు ఇన్‌వాల్వ్ అయి వుంది. కోటి రూపాయలు ప్రజాధనాన్ని జాగ్రత్తగా ఖర్చు పెడతామని అంటున్నారు. అది మీ ఇష్టానికే ఒదిలిపెడుతున్నాను.

రెండో విషయం ఏమిటంటే, ఇందులో ఆర్.డి.ఒ., ఎం.ఆర్.ఒ.లకు ఏమి సంబంధం ? వారిని సస్పెండ్ చేసారు. మీరు సానుభూతితో ఆలోచించి వారి సస్పెన్షన్‌ను రివోక్ చేయండి.

ఉ.11.30

శ్రీ పి. కేశవ్: మంత్రిగారు మాట్లాడుతూ చాలా స్పష్టంగా చెప్పారు. ఇది విచిత్రమైన కేసు అన్నారు. ప్రభుత్వం ముందున్నది రు.46 కోట్లతో మనం చేసే పనులలో, భవిష్యత్తులో ఇటువంటివి వందల, వేల సంఖ్యలో రానున్నావి. ఇది ఒక కేస్ స్టడీగా ప్రభుత్వం తీసుకోవాలి. ఒక ఎకరం రు.15 లక్షలు అంటే, హైదరాబాదులో చాలా కొద్ది ప్రాంతాలలో మాత్రమే అలా ఉంది. గఫూర్‌గారు చాలా బాగా ఎక్స్‌ప్లేన్ చేశారు. దాదాపు రు30, 40 కోట్లు ఇన్‌వాల్వ్ అవుతుందని అన్నారు. అటువంటి కేసులలో రేపు ఉదయం ప్రభుత్వం బోగస్ అయ్యే పరిస్థితి వస్తే, వ్యక్తులు లబ్ధి పొందుతారు తప్ప అనుకున్న అచీవ్‌మెంట్ రాదు. దీని మీద కేస్ స్టడీకి సంబంధించి దాని వివరాలన్నీ సభ్యులందరికి ఇవ్వమనండి. లేకపోతే ప్రభుత్వం తరఫున కమిటి ఫార్మ్ చేసి సర్క్యులేట్

చేస్తారాఅని అడుగుతున్నాను. ఇక్కడ చిన్న సబ్మిషన్. మంత్రిగారు అంటున్నారు, ఒకవైపు సుప్రీం కోర్ట్ ఆర్డర్, మరొక వైపు విజిలెన్స్ రిపోర్ట్ ఉంది, ఏమి చేయాలో ప్రభుత్వానికి దిక్కు తోచని స్థితిలో ఉంది. ఈ పరిస్థితిలో ఎక్కడో క్రింది స్థాయిలో యం.ఆర్.ఓలు, ఆర్.డి.ఓలు ప్రభుత్వం ముందు నివేదిక పెట్టారు. అయ్యా మా సమస్య, డబ్బులు ఇస్తారని చెప్పమంటారా, డబ్బులు ఇవ్వముఅని చెప్పమంటారా అంటే ఈ రోజు ప్రభుత్వం ఆ అధికారులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకొని కూర్చోవడం సరైన పద్ధతి కాదు. ఇక్కడ చేసిన దానికి బాధ్యులైన సెక్రటరీస్ మీద, హైదరాబాదులో నిర్ణయాలు తీసుకునే అధికారులమీద చర్య తీసుకోవాలితప్ప ఎక్కడో క్రింది స్థాయి అధికారులను తీసుకొని ఈ రోజు చాప్టర్ క్లోజ్ చేస్తామని చెప్పే పద్ధతి సరయినది కాదు. దీని మీద స్పష్టమైన వివరాల్లోకి పోవాలి.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డిః ఈనాడు ఆల్‌రెడి కోర్ట్ డిసీషన్ వచ్చింది. 50 శాతం అమౌంట్ పే చేశారు. ఫర్‌దర్‌గా డిలే చేయడంవల్ల ఇంకోబర్డన్ పెట్టుకోవడంతప్ప మరొకటి లేదు. రెండవది, గతంలో వెలిగోడు రిజర్వాయరు రైతులకు నష్టపరిహారం గురించి క్రితంసారి అసెంబ్లీలో చర్చ జరిగింది. మూడు నెలల్లో క్లియర్ చేస్తామన్నారు. ఇక్కడ చెట్లు లేవు. పుట్టలు లేవు. ప్లేన్ ఏరియా. ఆల్‌రెడి విలేజ్‌ని యూనిట్‌గా తీసుకున్నారు. ఈ రోజు ఇస్తున్న కాంపెన్‌సేషన్ పెద్ద కాంపెన్‌సేషన్ కాదు. రు.70,000, రు.80,000లకన్నా ఎక్కువ రావడం లేదు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ క్రింద కూడా ఒక లక్ష రూపాయల వరకూ ఇస్తున్నాము. ఈ రైతులు ఏమి పాపం చేసుకున్నారు, ఇన్ని సంవత్సరాలు బాధ పెట్టాలా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః రైతులు, ఏమి పాపం చేసుకున్నారని అంటున్నారు. నేను పాపం చేసుకున్నారని అనడం లేదు. పాపం, చాలా కాలం నుండి ఎదురు చూస్తున్నారు. ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి దానికి సంపూర్ణంగా పరిష్కార మార్గాల కోసం ప్రయత్నం చేసాము. వారికీ తెలుసు. అది ఫైనల్ స్టేజ్‌లో ఉంది అది అతి త్వరలో ఇప్పిస్తాము. త్వరితగతిన వస్తుంది. కేశవ్‌గారు ఈవిషయం గురించి మాట్లాడారు. వారు ఆ మాట మాట్లాడక ముందే క్లియర్‌గా చెప్పాను. The procedures and the methods are not invented and not brought by this Government when it came to power. Let him take a note of that. That's why I made it a point to mention this. It is a congenital problem inherited by the previous regime or the previous regime could not reform the system to the extent that he is asking. So, the delay is taking place. This Government has paid attention in this direction and we are taking remedial measures keeping in view the proposed projects and implementation programme.

గఫూర్‌గారు చెప్పినదానికి తప్పకుండా ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఈ విషయంలో క్రింది స్థాయి అధికారులను మాత్రమేఅని అన్నారు. I will take a report and see what best we can do.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

(అనుబంధము – 1)

## జీరో అవర్

MR. SPEAKER: Within two minutes you have to complete.

డా.నాగం జనార్ధనరెడ్డిః అధ్యక్షా, ఇది ముఖ్యమైన ఇష్యూ. సమయం లేదు. రేపటితో అసెంబ్లీ అయిపోతుంది. ఉదయం కామెంట్ చేసినందుకు ఈరోజు నేను కామ్‌గా కూర్చున్నాను. మీ మీద గౌరవంతో కూర్చున్నందుకయినా నాకు సమయం ఇవ్వాలి. కొద్దిగా ఎక్స్‌ప్లేన్ చేయాలి...

మిస్టర్ స్పీకర్ః రెండు నిమిషాల్లో ముగించండి. లేకపోతే వేరే రూపంలో రండి...

డా.నాగం జనార్ధనరెడ్డిః అధ్యక్షా, ఇది ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను. మన రాష్ట్రంలో ప్రపంచ వ్యాప్తంగా నర్సుల కొరత ఉంది. చాలా డిమాండ్ కూడా ఉంది. నర్సింగ్ కాలేజ్ ఇవ్వాలంటే, ఒక ఎసెన్షియాలిటి సర్టిఫికేట్ ఇవ్వాలి. దానికి ప్రతి సంవత్సరం నోటిఫై చేసి అప్లికేషన్స్ పిలవడం జరుగుతుంది. గతంలో జస్టిస్ కమిటి ఒకటి వేయడం జరిగింది. టెక్నికల్ కమిటి చూసిన తరువాత....

మిస్టర్ స్పీకర్ః ఇది జీరో అవర్, ప్రభుత్వం రిప్లయి ఇవ్వదు.

డా.నాగం జనార్ధనరెడ్డిః ఫిజికల్ ఫెసిలిటీస్ ల్యాండ్, బిల్డింగ్, క్లాస్ రూమ్స్, ల్యాబ్ ఫెసిలిటీస్, ఇక్విప్‌మెంట్, స్టాఫింగ్ ప్యాట్రన్, కెమికల్ ఫెసిలిటీస్, 200 పడకలు, హాస్పిటల్ విత్‌ది డిపార్ట్‌మెంట్ లైక్ మెడిసిన్ సర్జరీ, పీడియాట్రిక్, మెటర్నిటి, ఈ.ఎన్.టి., రేడియాలజీ, ఆర్తోపెడిక్, ఆప్తమాలజీ, అంకాలజీ,సైక్రాటిక్, క్యాజుయాలిటి, క్లినికల్ ఫెసిలిటీస్ ఉండాలి. ఇప్పుడున్నది నిబంధనల ప్రకారంగా ఉందా. కాలేజీలు ఇచ్చే అధికారం కేవలం ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్‌కే ఉంది. ఇప్పుడు రీసెంట్‌గా ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రిగారు ఇటువంటి అనుమతి ఇస్తున్నారంటే, 2005-06కి ఇప్పుడు అనుమతి ఇస్తున్నారు. 2004-05 ఇంకా ప్రారంభం చేయలేదు. 2005-06కి ఇస్తున్నారు. మంత్రి లేరు, ముఖ్యమంత్రి ద్వారా పెట్టి ఎందుకు అనుమతి ఇస్తున్నారు. నర్సింగ్ కౌన్సిల్ ఒక నోటిఫికేషన్ ఇచ్చింది. Last date for submission of the proposals along with requisite fee, documents, Project Report, Essentiality Certificate of State Government in local and English versions duly attested, Registration Certificate of the Trust Society under the Trust Societies Act by 31.10.2004. The decision of Indian Nursing Council about permission is 30.04.2005. Students should be admitted only after permission from Indian Nursing Council.

(INTERRUPTIONS)

ఇంత క్లియర్‌గా చెబితే, ఇచ్చిన పర్మిషన్స్ ఏ విధంగా ఉన్నాయి? ఏ నిబంధనలూ ప్రభుత్వానికి లేవా? ఒక్కో దానికి 200 బెడ్స్ అంటే, ఉదాహరణకి శ్రీ చైతన్య నర్సింగ్ కాలేజ్, తిరుపతి, శ్రీ వికాస్ కాలేజ్ ఆఫ్ నర్సింగే, తిరుపతి, పద్మావతి స్కూల్ ఆఫ్ నర్సింగ్ ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ః మీరు పంపించండి. ఇది జీరో అవర్. సమాచారాన్ని పంపించండి.

డా.నాగం జనార్ధనరెడ్డిః ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తుంటే, వారు ప్రక్క వారితో మాట్లాడుతున్నారు. ఇవన్నీ కూడా ఒకే ఆసుపత్రికి ఇచ్చారు. ఎస్.వి.ఆర్.ఆర్. కాలేజ్, తిరుపతికి ఇచ్చారు. గతంలో ఉన్న నర్సింగ్ ఇన్స్‌ట్యూషన్స్ ఏమి కావాలి? 2005-06కి ఇవ్వడానికి అధికారాలు లేనప్పుడు మెడికల్ ఇండియన్ కౌన్సిల్‌కి అధికారం ఉంటే, ఏ విధంగా అనుమతి ఇచ్చారు. వీటని క్యాన్సిల్ చేస్తారా? ఎసెన్షియాలిటి సర్టిఫికేట్, జస్టిస్ కమిటికి ఇస్తారా?

మిస్టర్ స్పీకర్: మీకు ప్రాధాన్యత అనుకుంటే వేరే రూపంలో రండి. ఇది జీరో అవర్. ఇలా అడిగితే ఎలా?

డా.నాగం జనార్ధనరెడ్డి: అధ్యక్షా, ఇలా ఇష్టం వచ్చినట్లు ఇవ్వడానికి ఇది ప్రభుత్వమా? లేకపోతే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీనా, ఎలా పడితే అలా ఇస్తే ఎలా?

మిస్టర్ స్పీకర్: ఇది జీరో అవర్. నోట్ చేసుకోవడం జరుగుతుంది..

డా.నాగం జనార్ధనరెడ్డి: అధ్యక్షా, గతంలో ఒక ముఖ్యమంత్రి మెడికల్ కాలేజ్ ఇచ్చి పోయారు. ఈయన నర్సింగ్ కాలేజ్‌కి పోయేటట్లున్నారు. ఇదేమిటి?

( అంతరాయం )

ఉ.11.40

మిస్టర్ స్పీకర్ :- హౌజ్ ఆర్డర్‌లో ఉంటే సమాధానం వస్తుంది. జీరో అవర్‌లో Minister will make a note of it.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- గౌరవ సభ్యులు, డా. నాగం జనార్ధనరెడ్డి గారు చెప్పింది నోట్ చేసుకొన్నాను. తగు చర్యలు తీసుకొంటం.

శ్రీ కె. వెంకటనర్సయ్య :-అధ్యక్షా, నాగార్జున సాగర్ ప్రాజెక్టు లెఫ్ట్ కెనాల్ కట్టల నిర్మాణం బలహీనంగా ఉండడం వల్ల, అనేక సందర్భాలో కట్టలు తెగిపోతున్నాయి. లక్షలాది ఎకరాలు వర్షా కాలంలో ముంపుకి గురౌతున్నాయి. నిన్ననే మిర్యాలగుడా నియోజకవర్గంలోని నెడించర్ల దాచారం దగ్గర పెద్ద గండి పడింది. ఆ నియోజక వర్గ ఎం.ఎల్.ఏ. ఈ విషయం తెలిసిన వెంటనే అక్కడకు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. వందలాది ఎకరాలు నీట మునిగాయి. పది ఇళ్లు కూలిపోయిన పరిస్థితి ఉంది. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్‌లోని కట్టల నిర్మాణాలకు రీపేర్స్ చేయాలని ఈ శాసనసభలో అనేక సందర్భాల్లో చర్చ జరిగింది. అయినప్పటికీ, ఇంతవరకు సరైన చర్యలు తీసుకో లేదు. కల్లూరు దగ్గర 69 కి.మీ. నుండి 71వ కి.మీ. వరకు 20 సంవత్సరాల్లో 15 సార్లు కాలువ

جناب سید احمد پاشاہ قادری۔ جناب اسپیکر صاحب میں آپ کے ذریعہ متعلقہ وزیر کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ دو مہینہ بعد محرم کے مہینہ کا آغاز ہونے والا ہے۔ مساجد اور عاشور خانوں کی مرمت کیلئے گرانٹ دینے کی ضرورت ہے ۔کل ہی ہماری پارٹی کی جانب سے میمورنڈم دیا گیا ۔شہر حیدرآباد کی تاریخ میں 10 محرم کو بی بی کے علم کا جلوس نکالا جاتا ہے ۔ سالہا سال سے یہ علم ہاتھی پر نکالا جاتا ہے۔ چند ماہ قبل ہاشمی نامی ہاتھی جو تربیت یافتہ تھا اور جس پر بی بی کا علم نکالا جاتا تھا فوت ہوگیا ہے ۔ اب ایک ہاتھی کی ضرورت ہے اور اُس ہاتھی کو ٹرینڈ بھی کرنا پڑتا ہے ' اس کیلئے فنڈ کی ضرورت ہے ۔ عاشور خانوں اور مساجد کی نگہداشت اور مرمّت کی ضرورت ہے۔ سابقہ حکومت نے اسکے لئے الیکشن سے پہلے کروڑہا روپیوں کی منظوری دی تھی اور اس تعلق سے جی ۔ اوز بھی جاری کئے گئے تھے لیکن اس پر کوئی عمل آوری نہیں ہوئی ۔میں موجودہ حکومت سے مطالبہ کرتا ہوں کہ منظور شدہ اداروں کو فوری گرانٹ ان ایڈ جاری کردیا جائے۔ سب سے اہم بات یہ ہیکہ بی بی کے الاوہ کے مینار سے مسروقہ کلس کو آج تک بھی برآمد نہیں کیا گیا ۔ عزاء خانہ زہرہ سے مسروقہ علم مبارک کی برآمدگی اور اس کو استادہ کرنے کا وعدہ کیا گیا تھا ۔ پولیس نے کہا تھا کے چور کو پکڑ لیا گیا اور علم کو استادہ کر دیا جائے گا' لیکن آج تک کوئی کاروائی نہیں کی گئی ۔ بادشاہی عاشور خانہ جو چارمینار کے قریب ہے وہاں ناجائز قبضوں کی برخواستگی اور اُس کی حفاظت کی ضرورت ہے اور اس کے علاوہ الاوہ سرطوق کے تقدس کی بھی ضرورت ہے ۔ مساجد اور عاشور خانوں کی جائیدادوں پر جو ناجائز قبضے ہوئے ہیں اُن کو برخواست کرنا چاہیئے۔ میں چیف منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ محرم کا مہینہ بالکل قریب میں ہے ' ہاتھی خریدنے کے بعد اُس کو تربیت دینا پڑتا ہے اور اس کیلئے فنڈ کی ضرورت ہوتی ہے لہذا اس کے لئے فنڈ فوری جاری کیا جائے ۔

جناب محمد فرید الدین۔ معزز رکن اسمبلی نے جس چیز پر توجہ دلائی ہے میں نوٹ کرلیا ہوں ۔ اس پر کاروائی کی جائے گی۔

శ్రీషేక్ నాజర్‌వలీ :– అధ్యక్షా,వాణిజ్య కేంద్రమైన విజయవాడలోకి ఈ నెల 31వ తేదీ అర్ధ రాత్రి నుండి లారీలప్రవేశాన్ని నిషేధిస్తూ, చర్యలు తీసుకొంటామని అధికారులు చెప్పారు. దీనిని సవరించాలని కోరుతున్నాను. విజయవాడ నగరం, వాణిజ్య కేంద్రంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. సరకుల లోడింగ్ అన్ లోడింగ్ విజయవాడలో నిషేధించడం వల్ల చాలా ఇబ్బంది వస్తుంది. దీనిని ఉదయం 11 గం.ల నుండి సా.4.00 గం. ల వరకు, రాత్రి 9 గం. ల నుండి ఉదయం 6.00 గం.ల వరకు అలౌ చేయాల్సిన అవసరం ఉంది. సరకులతో కూడిన లారీలు విజయవాడలోకి రానీయకపోవడం వల్ల, నిత్యావసర వస్తువులు, ఇతర అత్యవసర ఔషధాలు, గృహ పరికరాలు, ఇతర సామగ్రి ధరలు పెరిగే పరిస్థితి వస్తుంది. ఎక్కడో టర్మినల్ నిర్మించిన దగ్గర నుండి, సరకు అన్‌లోడ్ చేసి, నగరంలోకి ఇతర వాహనాల ద్వారా తీసుకురావడం అంతగా సాధ్యపడదు. విజయవాడలో 85 వర్తక సంఘాలు ఉన్నాయి. అనేక వ్యాపారాలు చేస్తున్నారు. 3000మంది కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఉంది. కాబట్టి, ఈ విషయాలన్నిటిని పరిగణలోకి తీసుకొని, చర్యలు గైకొనాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నాయిని నర్శింహారెడ్డి :– అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాను. దీనిపై చర్యల తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కొమ్మిరెడ్డి రాములు :– అధ్యక్షా, మన రాష్ట్రం నుండి దుబాయ్, మస్కత్, బెహరాన్, సౌదీ అరేబియా తదితర దేశాలకు నిరుద్యోగులు ఉద్యోగాలకొరకు వెళుతున్నారు. వారు కష్టనష్టాలకు గురౌతున్నారు. వీరిని పంపే సమయంలో ఏజంట్స్ ఎక్కువ జీతాలు వస్తాయని పంపుతున్నారు. కానీ అక్కడ అంత జీతం ఇవ్వరు. ఈ ఏజంట్స్ మోసం చేస్తున్నారు. వీరి విషయంలో ఎవరూ పట్టించుకోవడం లేదు. నామినల్‌గా కేసులు పెట్టి వదిలేస్తున్నారు. నేను రెండవ పర్యాయం ఈ విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను. ఎన్.ఆర్.ఐ. ల విషయమై మంత్రి షబ్బీర్‌అలీ గారితో కమిటి వేశారు. ఎడ్యుకేటెడ్ ఎన్.ఆర్.ఐ. లు అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాలకు వెళుతున్నారు. బీద ప్రజలు మెట్‌పల్లి, బాల్కొండ, ఆర్మూరు, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్ వంటి ప్రాంతాల నుండి వెళుతున్నారు. వీరు ఫారెన్ ఎక్స్ఛేంజ్‌ని మన రాష్ట్రానికి తెస్తున్నారు. నా నియోజకవర్గంలోని వేములకుర్తి లో ఒక నెలలో కోటి రూపాయల వరకు వివిధ దేశాల్లో పనిచేస్తున్న వారు పంపిస్తున్నారు. ఫారెన్ఎక్స్ఛేంజ్ తెచ్చే వీరిని కాపాడడానికి ఒక 'సెల్‌ని' ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. నారాయణగుడా ల్యాండ్ విషయంలో ముఖ్యమంత్రి గారు స్పందించి పార్కు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పిన విధంగా, ఈ విషయంలో కూడా ఒక 'సెల్'ని ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను.

మహమ్మద్ షబ్బీర్‌అలీ :–గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకొన్నాను. సభ్యులు చెప్పింది మీ ఏరియా, మా ఏరియాలు కూడా ఉన్నాయి. పరిశీలిస్తాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి :–అధ్యక్షా, రాష్ట్రంలో ఆసుపత్రులకు జబ్బు పట్టింది. ప్రభుత్వ, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ పనితీరు అధ్వాన్నంగా ఉంది. రోగులు ఇబ్బంది పడుతున్నారు. రోగులు, రోగాలు నయం చేసుకోడానికి వెళితే, ఉన్న రోగాలు తగ్గకపోగా అంటురోగాలు కూడా వస్తున్నాయి. మినిమం మెయింటెనెన్స్ హాస్పిటల్స్‌లో తగ్గింది. ఆర్థిక మంత్రి నిధులకొరత లేదని అంటున్నారు. కానీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిధుల కొరత బాగా ఉంది. గతంలో యూజర్ ఛార్జీలు వేసేవారు. ఈ ప్రభుత్వంలో వాటిని తీసేసింది. యూజర్ ఛార్జీల స్థానే ప్రభుత్వం డబ్బు ఇస్తానని చెప్పింది. కానీ ఇంత వరకు ప్రభుత్వం ఆసుపత్రులకు ఇస్తానని చెప్పిన యూజర్ ఛార్జీల సొమ్ము ఇవ్వలేదు.
ఉ.11.50

ఎక్కడా కూడా గవర్నమెంట్ హాస్పటల్స్‌లో యూజర్స్ చార్జీలు చెల్లించడం లేదు. దాని కారణంగా మెయిన్టెనెన్సులో చాలా ఇబ్బందులు పడుతున్నాము. ఈ రోజు ఈ హాస్పటల్స్‌లో టాయిలెట్స్ శుభ్రత చేయడం, యాంబులెన్సు, లెకపోతే బల్బులు కాలిపోతే రిప్లేస్ చేయడం ఈ విధంగా చిన్న చిన్ని విషయాలలో చాలా ఇబ్బందులు పడుతున్నాము. ఎక్స్‌రే మిషెన్సు పనిచేయడం లేదు. సి.టి. స్కానింగ్ పెద్ద హాస్పటల్స్‌లో పాడైపోయాయి. ఈసందర్భంగా మంత్రి గారిని కోరేది ఒకసారి వారు హాస్పటల్స్‌ను విజిట్ చేస్తే చాలా బాగుంటుంది. కాబట్టి విజిట్ చేయవలసిందిగా కోరుతున్నాను. గుండె జబ్బులకు సంబంధించి ఆపరేషన్స్ స్పీడ్‌గా చేయడం లేదు. చాలా నత్తనడక నడుస్తున్నాయి. ప్రభుత్వం ఈ విషయమై ఆలోచన చేయాలి. ఇంత పెద్ద కీలక శాఖకు ఈ డిపార్టమెంటుకు మంత్రి లేకపోవడం చాలా దురదృష్టకరం . దీని వల్ల చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. యూజర్స్ చార్జీలు చెల్లించడం లేదు. ప్రతి క్వార్టర్‌కు రావలసిన మెయిన్టెనెన్స్ చార్జీలను చెల్లించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : నోట్ చేసుకున్నాను.

శ్రీ ఎల్. రాజారావు (పాడేరు): అధ్యక్షా, గత ప్రభుత్వం హయాంలో ఈ రాష్ట్రంలో చాలా మంది షెడ్యూల్డ్ కులాలు, తెగల ఉద్యోగులలను అన్యాయంగా ఎసిపి చేత ట్రాప్ చేయబడి సస్పెన్షన్‌కు గురి అయ్యారని నా దృష్టిలోకి తెచ్చారు. అలా సెస్పెడ్ అయిన వారిలో కె. దుర్గారావు అడిషినల్ అసిస్టెంట్ ఇంజినీర్, ఆపరేషన్ , తేదీ. 5-3-2004లో ఎ.సి.బి ట్రాప్ చేయబడ్డాడు. తేదీ.2-1-2004 లో ఎ.సి.బి ట్రాప్ చేయబడ్డాడు. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది ఎస్.సి, ఎస్.టి ఉద్యోగులు అన్యాయంగా ట్రాప్ చేయబడ్డారు. ఆరు మాసాలు అయినప్పటికీ ఇంకా వా రిని రీ ఇన్‌స్టెంట్ చేయలేదు. వారిని ఎప్పటి లోగా రీ ఇన్‌స్టెంట్ చేస్తారని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

ఇ. రాజేందర్ (కమలాపూర్): అధ్యక్షా, హరిజన, గిరిజన కాలనీలకు కరెంటు డిస్కనెక్టు చేయడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో ఈ నాడు కరువుతో ఒక వైపు ప్రజలు అల్లాడుతూ ఉంటే , ఆరా భద్రతా పథకాలని చెప్పి రకరకాలుగా బాధిస్తున్నారు. కరెంటు డిపార్ట్‌మెంట్, విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ రెండూ ఉమ్మడి దాడులు చేసి వారిపై కేసులు బుక్ చేసి అక్కడి వారిని జైళ్ల పాలు చేస్తున్నారు. ఈ విషయాన్ని నెంబర్ ఆఫ్ టైమ్స్ మీ దృష్టికి తీసుకు రావడం జరిగింది. చాలా చాలా గ్రామాలలో ప్రజలు రకరకాల బాధలతో ఉండి, ఉద్యమాలు చేస్తున్నారు. కరువు పోయే వరకూ వాళ్ల పరిస్థితులు బాగుపడే వరకు అయినా కనీసం దీనిని మూడు, నాలుగు నెలల వరకు పోస్ట్‌పోన్ చేయాలని చెప్పి , కరెంటు డిస్కనెక్టు చేసిన చోట్ల కరెంటు ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : వారు చెప్పింది నోట్ చేసుకున్నాను.

శ్రీ జె. రత్నాకర్ రావు : అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో త్రాగు నీటి కరువు ఏర్పడింది. పశువులపరిస్థితి అంతకంటే అధ్వాన్నంగా ఉంది. ఏ గ్రామానికి పోయినా పశువులకు నీటికై తొట్టెలు కావాలని అడుగుతున్నారు. గొర్రెల పరిస్థితీ అదే విధంగా ఉంది. మా వద్ద ఉన్న గోదావరి ప్రవాహానికి ఇబ్బంది ఏర్పడిది. 100 సంవత్సరాల నుంచీ ఎన్నడూ ఏర్పడనంత ఇబ్బంది ఏర్పడింది. ఈసారి గోదావరిలో నీరు లేని పరిస్థితి ఉంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన 13 టి.ఎమ్.సి ల నీరు ఉంది. అక్కడ నుంచి 2 టి.ఎమ్.సిల నీటిని నెల రోజులుగా ఎన్.టి.పి.సికి ఇవ్వడం జరుగుతోంది. వారు కావాలన్నారు. వారికి ఇచ్చారు. మా కరీంనగర్ జిల్లాకు సంబంధించిన కెనాల్స్ దగ్గర, చెరువులు, కుంటలకు త్రాగు నీరు ఇవ్వవలసిందిగా వారిని కోరుతున్నాను. దయచేసి ఎప్పుడు, ఏ తేదీన ఇస్తారో చెప్పవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

పి. లక్ష్మయ్య : రత్నాకర్ రావు గారు మంచినీటి పరిస్థితి గురించి చెప్పారు. గతంలో కూడా దీనిని గురించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.టి.పి.సి కి నీరు ఇచ్చాము. వారు స్పెసిఫిక్‌గా అడిగితే చెపుతాము. ఈ నెల చివరి వరకు నీరు ఇస్తాము. వారు చెప్పింది నోట్ చేసుకున్నాము.

శ్రీ జి. వెంకట రెడ్డి : అధ్యక్షా, నేను షుగర్ మినిష్టరు గారికి సంబంధించిన విషయం అడుగుతున్నాను. రేపల్లె, వేమూరు, దుగ్గిరాల, తెనాలి, మంగళగిరి, పొన్నూరు నియోజక వర్గాలలో దాదాపు రెండున్నర లక్షల టన్నుల చెరుకు క్రషింగ్‌కు సిద్ధంగా ఉంది. జంపనిలో షుగర్ ఫ్యాక్టరీ వద్ద నెలన్నర నుంచి క్రషింగ్‌కు సిద్ధంగా ఉంది. అయితే ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోవడం మూలంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. జీరో అవర్‌లో సమాధానం చెప్పక పోయినా మంత్రి గారు వెంటనే ఒక కార్యక్రమం తీసుకుని వెంటనే క్రషింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. గత ప్రభుత్వం రూ. 18.60 కోట్ల కి ప్రెయివేట్ కంపెనీల వారు దానిని అభివృద్ధి చేయడానికి ఈ రోజు రూ. 1 కోటీ 20 లక్షలు ఖర్చు పెట్టారు. ఆ పరిస్థితులలో వెంటనే కృష్ చేయించవలసిందిగాను, మీరు ప్రెయివేట్ వారి ద్వారా గానీ, కోపరేటివ్స్ ద్వారా గానీ వెంటనే క్రష్ చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి జె.గీతా రెడ్డి : అధ్యక్షా, వారికి ఎంత బాధ ఉందో మాకు తెలుసు. మేము ప్రయత్నాలు చేస్తున్నాము. అది వారికీ తెలుసు. ఇది కోర్టులో ఉంది. త్వరలో కోర్టు కేసు తేలిపోతుంది. మేము ఫార్మర్స్‌కు ఇబ్బంది లేకుండా సత్వరంగా చర్యలు తీసుకుంటాము. ఇంకో విషయంలో వారు మాకు పంపించినట్లయితే మేము రాసి పంపిస్తాము.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీమతి సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, మెదక్ జిల్లా కు సంబంధించి పార్టు టైం స్వీపర్స్ వేతనాలకు కంటెంజెన్సీ గ్రాంటు మంజూరీ గురించి. మెదక్ జిల్లాలో , జిల్లాపరిషత్, మండల పరిషత్ అధీనంలో దాదాపస 541 మంది పార్ట్‌టైం స్వీపర్స్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా పరిషత్ అధీనంలో 29 మంది, మండల పరిషత్ అధీనంలో 512 మంది పని చేస్తున్నారు. వీరికి కంటెంజెన్సీ గ్రాంటు ద్వారా వేతనాలు ఇస్తున్నారు. ప్రభుత్వ ఉత్తరువు 117 ప్రకారం వీరికి నెలకు ఒక్కరికి రూ. 780 లు ఇస్తున్నారు. అంటే రూ. 780 X 541 మందికి రూ. 4 లక్షల, 21 వేల, 980 ప్రతి నెలా అవసరం అవుతుంది. అయితే దాదాపు సంవత్సరానికి రూ. 50 లక్షల అవసరం ఉంటుంది. కేవలం రూ. 20 లక్షలు మాత్రమే రిలీజ్ చేయడం ద్వారా నెలనెలా సరైన విధంగా వారికి జీతాలు అందక, లేక ఉద్యోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అసలే చాలీచాలని జీతాలు కాబట్టి వారు కుటుంబాలను పోషించే పరిస్థితి లేక దయనీయమైన స్థితిలో ఉన్నారు. వారికి నెలనెలా జీతాలు లేకపోవడంతో మరింత ఇబ్బందులను ఎదుర్కొన వలసి వస్తున్నది. కాబట్టి వెంటనే ఈ కంటెంజెన్సీ గ్రాంటును డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రిలీజ్ చేయవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అలాగే గత 15, 20, 30 సంవత్సరాలుగా వారు పార్ట్ టైం స్వీపర్సుగా పని చేస్తున్నారు. వారిని పర్మినెంట్ చేసే ఆలోచన చేయవలసిందిగాను, వారికి న్యాయం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి : అధ్యక్షా, ఇది పరిశీలనలో ఉంది. తగు నిర్ణయం తీసుకుని మీకు తెలియజేస్తాను.

శ్రీ టి. వెంకట రావు : అధ్యక్షా, కార్మిక శాఖా మంత్రి గారికి సంబంధించిన విషయం అడుగుతున్నాను. గుంటూరు –2 వ నియోజక వర్గంలో దాదాపు 3 వేల మంది పని చేస్తున్న బజరంగ్ జూట్ మిల్లు అనేక సంవత్సరాలుగా నడుస్తున్నది. అక్కడ

ప్రతి సంవత్సరం కార్మికులకు ఇవ్వవలసిన బోనస్‌ను యాజమాన్యం ఇవ్వక పోవడంతో, ఆ విషయం అపరిష్కృతంగా ఉండటం మూలంగా , కార్మికులు దానిని ఇవ్వవలసిందిగా యాజమాన్యాన్ని కార్మికులు కోరడం జరిగింది. దానితో నోటీసు ఇవ్వకుండానే , మిల్లు యజమానులు కంపెనీని మూసి వేసి లాకౌట్ ప్రకటించడం జరిగింది. లాకౌట్ ప్రకటించి దాదాపు నెల రోజులు అయింది. మూడు వేల మంది కార్మికులు, వారి కుటుంబాలు అన్నం లేక రోడ్డు మీద పడే పరిస్థితులు వచ్చాయి. కాబట్టి , మంత్రి గారు సమస్యను పరిష్కరించి, ఆ యాజమాన్యాన్ని పిలిపించి తక్షణమే లాకౌట్ తీసి వేయించి వారికి న్యాయమైన విధంగా బోనస్‌ను ఇప్పించవలసిందిగా తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మ.12.00

SRI G. VINOD: Mr. Speaker Sir, this matter is under active consideration of the Government, I have taken note of what the Hon'ble Member has said just now and I will initiate immediate necessary action thereof.

## సభా సమక్షములో ఉంచిన పత్రము

A copy of the 83rd Annual Repot and Accounts of the Singareni Colleries Company Ltd., for the year 2003-04, in compliance with the Section 619-A of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2004, ఆంధ్రప్రదేశ్ రెండవ గ్రేడు భాషాపండితుల (వేతన స్కేలు క్రమ బద్ధీకరణ) బిల్లు (ప్రతిపాదించబడినది)

SMT. N.RAJYA LAKSHMI: Mr. Speaker, Sir, I beg to move:

"That the Andhra Pradesh Language Pandits Grade-II (Regulation of Scale of Pay) Bill, 2004 be introduced"

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Language Pandits Grade-II (Regulation of Scale of Pay) Bill, 2004 be introduced"

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

Now the House is adjourned for Tea Break for ten minutes.

(The House then adjourned for Tea Break for ten minutes at 12.02 p.m.)

(సభ తిరిగి 12.24 నిమిషములకు ప్రారంభమైనది. గౌరవ శాసనసభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## సభా కార్యక్రమము

MR. SPEAKER: Now 304.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్(మేడ్చల్): స్పీకర్ సర్, తమరు ఎనౌన్స్ చేశారు. 5, 6 రోజులుగా జరిగిన చర్చపైన మేము కొన్ని డిమాండ్స్ పెట్టాము. ఆ డిమాండ్స్‌పైన స్పష్టమైన జవాబు చెప్పాలి. నిన్న హౌస్ ఎబ్రప్ట్‌గా ఎడ్‌జర్న్ చేయటం జరిగింది.

మిస్టర్ స్పీకర్: నిన్న చర్చ జరిగింది. మీ డిమాండ్స్ మీరు ప్రభుత్వంముందు పెట్టారు. ప్రభుత్వంనుండి రిప్లై వచ్చింది. The issue is closed.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, .................... (అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఆ ఇష్యూ క్లోజ్ అయినది. నిన్న నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఆప్షన్స్ కూడా ఇచ్చాను. నిరసన తెలుపదలస్తే తెల్పండని చెప్పాను. ఆ చర్చను ఏదో ఒక సమయంలో పూర్తిచేయాలి. ఆ పద్ధతిలో నిన్న చర్చను క్లోజ్ చేశాను. Please cooperate with the Chair. We will get on to the 304. I am sorry, the matter is closed. ఒకసారి ఇష్యూ క్లోజ్ చేశానని చెప్పిన తరువాత మరలా దానిపై మాట్లాడరాదు. ప్లీజ్, కూర్చోండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, .................... (అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఇదే హౌస్‌లో మనం చూశాము. నిన్న క్లోజ్ అయిన చర్చ మరుసటి రోజు టేకప్ చేయము. The issue is closed. You have to cooperate. Yesterday I said very clearly. ప్రభుత్వం తరపున మాట్లాడేది మాట్లాడారు, మీరు మాట్లాడారు. మీరుకొన్ని డిమాండ్స్ పెట్టారు. గవర్నమెంట్ తరపున వారు చెప్పేది చెప్పారు. I gave an opportunity to you for protest and after that I closed the issue.

డా. ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, ...................(అంతరాయం)

MR. SPEAKER: If you want to come in a different form, you please come. షార్ట్ డిస్కషన్‌లో ఎన్ని గంటలు చర్చ జరిగిందో మనం చూశాము. ఎవరెవరు ఎంతెంత సమయం మాట్లాడిందీ వివరాలు ఇచ్చాను. I closed it.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: సర్, క్రొత్త ఇష్యూస్ వచ్చాయి.

మిస్టర్ స్పీకర్: క్రొత్త ఇష్యూస్ వస్తే మీరు వేరే రూల్ క్రింద రండి. I will definitely examine it.

SRI T. DEVENDER GOUD: You permit us now sir.

MR. SPEAKER: We are in Zero Hour. I am sorry, I cann't permit anyone. ప్రతిసారీ క్రొత్త ప్రిసిడెంట్ తీసుకురావటం మంచి సాంప్రదాయం కాదు. నిన్న అవకాశం ఇచ్చాను. ఏ రాజకీయ పార్టీ అయినా, ఎవరైనా నిరసన తెలపదలచుకుంటే తెలపండని చెప్పాను. ఆ తరువాతనే నేను ఇష్యూ క్లోజ్ చేశాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మా డిమాండ్స్ కూడా చెప్పనీయకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్: మీ డిమాండ్స్ మీరు అడిగారు. గవర్నమెంట్ చెప్పేది చెప్పటం జరిగింది. ఆ తరువాత ఇష్యూ క్లోజ్ అయినది. I cann't reopen it. The matter is closed. Kindly understand. నిన్నటి చర్చలో I gave you an

opportunity. నేను నిన్న తెలిపాను. ఎవరైనా కానీయండి, ఏ సైడ్‌వారు అయినా కానీయండి, నిరసన తెలపాలంటే తెలపమని చెప్పాను. అలా చెప్పకూడదు, అయినా చెప్పాను. I cann't go beyond that. I am sorry, the issue is closed.

శ్రీ ఇ. దయాకరరావు: సభ మంచిగా నడవాలి. క్వశ్చన్ అవర్‌లో కూడా మేము సహకరించాము.

MR. SPEAKER: I am sorry, I cann't reopen the issue. We have to go to 304. చాలా ఇంపార్టెంట్ 304 ఉన్నది. నిన్నటి ఇష్యూపైన ఈరోజు మరలా మాట్లాడతామంటే కుదరదు. Please take your seat.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: మా డిమాండ్స్ వినండి.

మిష్టర్ స్పీకర్: మీ డిమాండ్స్ అన్నీ నేను విన్నాను. గవర్నమెంట్ రిప్లై కూడా చెప్పింది. After that I adjourned the House. The issue is closed. సుమారు 10 గంటలు చర్చ, 3 గంటలు రిప్లై అయినది. రూల్స్ ప్రకారం షార్ట్ డిస్కషన్ రెండు గంటలే జరగాలి. అటువంటిది 10 గంటలు చర్చ జరిగింది. ఇంకా ఏమి కావాలి? నిరసన తెలియచేయాలనుకుంటే తెలియచేయమని అడిగాను. ఇంతకంటే ఏమి చేయలేను.

(అంతరాయం)

మ.12.30

(తెలుగుదేశం పార్టీసభ్యులు రు.27 కోట్లా? రు250 కోట్లా? అని వ్రాసివున్న ప్లకార్డులను తమ చేతుల్లో పట్టుకొని ఈ విషయాన్ని భారీ, మధ్య తరహా సేద్యపు నీటి శాఖ మంత్రి గారు క్లారిఫై చేయాలని నినాదాలు చేయసాగారు.)

(అదే సమయంలో సభ్యులు శ్రీ పి. శశిధర్ రెడ్డి తదితరులు లేచి వుయ్ వాంట్ త్రీనాట్ ఫోర్,...........వుయ్ వాంట్ త్రీనాట్ ఫోర్...........అంటూ ప్రతి నినాదాలు చేయసాగారు.)

(Interruptions)

MR. SPEAKER: Under a different rule you come. I will give you opportunity. Right now I cannot re-open the issue which I have closed. If you want to raise the issue you come under different rule and I will examine.

(Interruptions)

MR. SPEAKER: Kindly try to understand. Come under different rule. I will examine it. మీరు వేరే రూపంలో నోటీసు ఇస్తే పరిశీలిస్తానండీ. ప్లీజ్ కం ఇన్ అనదర్ ఫార్మ్.

(Interruptions)

MR. SPEAKER: The House has to run on certain rules and regulations అండీ. ఇది మీకు తెలియనిది కాదు. You come under a different rule and I will examine it. Please take your seats. I have closed the issue. I am sorry. I cannot give you opportunity now. దయచేసి You give me notice and I will examine it.

వేరే  ఫార్మ్‌లో మీరు నోటీసు ఇవ్వండి. ఎగ్జామిన్ చేస్తాను.        మీరు దానికి వేరే నోటీసు ఇవ్వండి తప్పకుండా అలా  చేస్తాను. దయచేసి అందరూ కూర్చోండి. ప్లీజ్………..

(Interruptions)

MR. SPEAKER: We are in 304 now.  You come under a different rule.

(Interruptions)

The live telecast is cut off.  Nothing goes on record.  Please resume your seats. లైవ్ టెలికాస్ట్ కూడా కట్ చేయబడింది. దయచేసి అందరూ కూర్చోండి. Please take your seats. ఇప్పుడు మీరు ఏమి మాట్లాడినా లైవ్ టెలికాస్ట్ లేదు కాబట్టి రికార్డులకు పోదు. ప్లీజ్ అందరూ కూర్చోండి. (ఈ దశలో తెలుగుదేశం సభ్యులు ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం అంటూ నినాదాలు చేశారు.)

(Interruptions)

MR. SPEAKER: The House is adjourned for ten minutes.(The House then adjourned at 12.35 P.M)

**(వాయిదా అనంతరం  సభ  గం 12.52 నిముషములకు ప్రారంభమైనది.  గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)**

(సభ ప్రారంభం కాగానే తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ టి. దేవేందర్ గౌడ్ తాము ఇచ్చిన నోటీసు గురించి చెప్పడానికి ప్రయత్నించారు.)

మిష్టర్ స్పీకర్ ః  దేవేందర్‌గౌడ్ గారూ, I made myself very clear.  చాలా స్పష్టంగా చెప్పాను.  దయచేసి కూర్చోండి, Kindly take your seat.  Once again, I am reiterating, షార్ట్ డిస్కషన్ పది గంటల ఏడు నిముషాలు జరిగింది.   దానికి రిప్లై మూడున్నర గంటల పాటు ఇచ్చారు.   అనంతరం మీరు అడిగిన వాటికి క్లారిఫికేషన్స్ ఇచ్చిన తర్వాత that matter was closed.  Yes, if you are not satisfied and if you are not contended or if you feel there is further more which you should like to say, you are well within your right. But you are supposed to come under a different provision.  మీరు నోటీసు ఇస్తే ఇవ్వండి, I will definitely examine it.

శ్రీ వై. రామకృష్ణుడు ః  అధ్యక్షా, మేము ఏమి నోటీసు ఇచ్చామో చెప్పాలి కదా .  పోనీ మీరైనా చెప్పండి.

MR.SPEAKER: I will examine that notice. I have not yet received any notice. If you have given a notice, I will examine it. I will look into it and then get back to you.

శ్రీ వై. రామకృష్ణుడు ః తమరైనా చెప్పండి, మేము ఏమి నోటీసు ఇచ్చామో.

మిస్టర్ స్పీకర్ ః మీరేమో నోటీసు పంపించామంటున్నారు, but I have not yet received that notice.

SRI Y.RAMAKRISHNUDU: Sir, I am not going into details. ఏ రూలు క్రింద నోటీసు ఇచ్చామో చెబుతాం. మేము రెండు నోటీసులు ఇచ్చాం .

MR.SPEAKER: I have not yet received any notice. Once I get it, I will examine it. If you have given any notice, yes, the notice would come to me. I will examine it and come back to you. These are normal Parliamentary practices. Till I examine it, let us go ahead with 304. I request the members to cooperate.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, నోటీసు ఎప్పుడు ఇచ్చారో మాకు తెలియదు.

(మైకు లేకుండా తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఇ. దయాకర్ రావు – ఒక అరగంట క్రింద ఇచ్చామని గట్టిగా చెప్పారు.)

శ్రీ కె. రోశయ్య ః దయాకర్‌రావు గారూ, కొంచెం ఓపిక పట్టండి, ఇది శాసనసభ, ఎందుకు అలా అరుస్తారు? అధ్యక్షా, వారు నోటీసు ఎప్పుడు ఇచ్చారో తెలియదు. ఆ విషయం మీద మాకు అథారిటీ లేదు, మాకెటువంటి సంబంధం లేదు. మా కాంగ్రెస్ పార్టీ తరపున ఐదు రోజుల నాడు తమరికి ఒక ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాం . మేము ఆ విషయాన్ని రెయిజ్ చేస్తామంటే దానికి తమరు పర్మిషన్ ఇవ్వలేదు. సభా సాంప్రదాయాలకు అనుగుణంగా, స్పీకర్‌గారి అనుమతి లేకుండా రెయిజ్ చేయడం సవ్యంగా వుండదని మేము ఆగాము. ఈరోజు వాళ్లు చెబుతున్నట్లుగా ఏదైనా నోటీసు ఇచ్చి వుంటే, అది మా నోటీసు తర్వాతే వచ్చింది. ముందు మా నోటీసు వచ్చింది కాబట్టి మొదలు మావాళ్లకు అవకాశం ఇవ్వండి, ఆ నోటీసు ఏమిటో చెబుతారు. తర్వాత వరుస క్రమంలో అందరికీ అవకాశం ఇవ్వండి.

శ్రీ వై. రామకృష్ణుడు ః అధ్యక్షా, ట్రెజరీ బెంచెస్ నోటీసు ఇచ్చారో లేదో, ఇస్తే మీరు అడ్మిట్ చేశారో లేదో అదంతా మాకు అక్కర్లేదు. అడ్మిట్ చేయడం, చేయకపోవడమన్నది మీ ఇష్టం . మేము దేని గురించి నోటీసు ఇచ్చామో చెప్పుకోవాలి కదా అధ్యక్షా . లేదా మీరైనా చెప్పండి. లెజిస్లేటివ్ ఎఫైర్స్ మినిస్టర్‌గారు మాట్లాడుతూ ప్రివిలేజ్ మోషన్‌కు సంబంధించిన నోటీసు ఇచ్చామని, దాన్ని మీరు అడ్మిట్ చేయలేదని చెప్పారు. అదే విధంగా మేము నోటీసు ఇచ్చాం, అసలు ఏమి నోటీసు ఇచ్చామో చెప్పుకునే అర్హత, హక్కు మాకు లేదా? కనీసం మీరైనా చెప్పండని అడిగాం, దీంట్లో తప్పేమి లేదు కదా! మేము ఇచ్చిన నోటీసును ఎలా చేస్తారా, లేదా అన్నది మీ ఇష్టం, మేము ప్రెస్ చేయడం లేదు. ఎప్పుడు తీసుకుంటారో మీ ఇష్టం . ఏమి నోటీసు ఇచ్చామో చెప్పుకునే హక్కు లేకుంటే ఎలా?

MR.SPEAKER: You made your point clear. Whatever notice is given, it will be under my consideration. I will look into it and take appropriation action on that. Now we will go to 304.

శ్రీ వై. రామకృష్ణుడు ః రేపైనా చెబుతారా సార్?

MR.SPEAKER: Is there any time limit for the Speaker? You have given notice. I have received so many notices from many political parties. Definitely I will examine it. You made your point clear. Now 304.

మ.1.00

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశం

## రాష్ట్రంలో ధరల పెరుగుదలపై

శ్రీ జి.విజయ రామారావుః అధ్యక్షా, 304 నిబంధన క్రింద శ్రీమతి పడాల అరుణ ఇచ్చిన నోటీసుకు వివరణ యిస్తున్నాను.

సరుకులు, సర్వీసుల రంగంలో వివిధ వస్తువుల ధరల హెచ్చు తగ్గులు అనేది ఒక ముఖ్యమైన ఆర్థిక అంశం . కొన్ని రకాల వస్తువుల ధరల పెరుగుదల ధోరణిని సాధారణంగా ద్రవ్యోల్బణం అని అంటారు. అన్ని స్థాయిలలో అంటే జాతీయ స్థాయి, రాష్ట్ర స్థాయిలలోను, అతి ముఖ్యంగా కుటుంబ స్థాయిలోను మన ఆర్థిక వ్యవస్థపై ఇది ప్రభావం చూపుతుంది.

ఈ అంశానికి వివిధ విషయాలు కారణమవుతున్నాయి. మొదటగా చెప్పాలంటే, పెట్రోలియం ఉత్పత్తుల ధరలలో నిరంతర పెరుగుదల వంటి గ్లోబల్ అంశాలు వున్నాయి. పెట్రోలియం ధరల ప్రభావం అనేది డీజిలు, పెట్రోలు, గ్యాస్, కిరోసిన్ ఆయిల్ వంటి సరుకుల పైనే కాకుండా, అనేక వస్తువుల ధరలలో పెరుగుదలలో కూడా ఉంటుంది. పెట్రోలియం ఉత్పత్తులలో పెరుగుదల ధోరణి ప్రభావం మన జాతీయ ఆర్థిక వ్యవస్థ రంగాలన్నింటిలోను దాదాపు ప్రతి విషయం పైన ఉంటుంది. వీటి ప్రభావం నియంత్రణ అనేది జాతీయ స్థాయిలో కూడా పరిమితులను కలిగి ఉంటుంది.

దిగుమతి ధర సామ్యతను నిర్వహించడానికై పెట్రోలియం ఉత్పత్తుల ధరను పెంచవలసిన అవసరం ఉందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రిగారు 8.10.2004 తేదిన రాజ్యసభలో ప్రకటించారని ఈ సందర్భంగా ప్రస్తావించడం సమంజసంగా ఉండవచ్చును. ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించినంత వరకు, పెట్రోలియం ఉత్పత్తుల ధరలను, ఆయిలు డిపో జారీ ధ, పెట్రోలుపై 30.55 శాతం డీజిలుపై 19.33 శాతం, ఎల్.పి.జిపై 16 శాతం, పిడిఎస్ కిరోసినుపై 8 శాతం చొప్పున అమ్మకం పన్ను, రిటైల్ డీలర్ల కమీషను ఆధారంగా నిర్ధారించడమయింది. 16.11.2004 తేదీన ఇటీవల సవరణ తరువాత, రాష్ట్రంలో పెట్రోలియం ఉత్పత్తుల ధరలు ఈ క్రింది విధంగా ఉన్నాయిః

| వరుస సంఖ్య | నగరం / పట్టణం | లీటరుకు రూపాయి పెట్రోలు | లలో రేటు డీజిలు | 14.2కెజిల సిలిండర్‌కు రూపాయలలో రేటు |
|---|---|---|---|---|
| 1. | హైదరాబాదు | 42.36 | 29.21 | 309.61 |
| 2. | విశాఖపట్నం | 41. 36 | 27.92 | 301.66 |
| 3. | విజయవాడ | 41. 83 | 28.34 | 304.01 |
| 4. | రాజమండ్రి | 41. 69 | 28.20 | 306.30 |
| 5. | కర్నూలు | 42. 10 | 28.58 | 308.35 |
| 6. | వరంగల్లు | 42.00 | 28.49 | 310.65 |
| 7. | నెల్లూరు | 41. 77 | 28.28 | 320.57 |
| 8. | తిరుపతి | 41. 69 | 28.20 | 320.57 |

పిడిఎస్ కిరోసినును రాష్ట్రమంతటా లీటరు ఒక్కింటికి రు.9.50ల చొప్పున సరఫరా చేయడం జరుగుతున్నది.

ప్రపంచ వ్యాప్తంగా వున్న పరిస్థితులే కాకుండా, మనలాంటి బహిరంగ ఆర్థిక వ్యవస్థలోను, జాతీయ స్థాయిలో అమలు అవుతున్న అంశాలున్నాయి. దేశంలో వివిధ రాష్ట్రాల మధ్య చాలా మటుకు అన్ని వ్యవసాయ వస్తువుల రవాణాపై నిర్బంధాలు లేవు. ఈ వస్తువుల ఎగుమతి –దిగుమతి విధానాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. రైతుల శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకుంటూ, వినియోగదారుల సంక్షేమంపైనే ఈ నిర్ణయాలు ఆధారపడి ఉంటాయి.

1955, నిత్యావసర వస్తువుల చట్టం క్రింద గతంలో 57 నిత్యావసర వస్తువులను ప్రకటించడం జరిగింది. వాటిని 1 వ అనుబంధంలో తెలియచేసిన విధంగా ప్రస్తుతం 15 నిత్యావసర వస్తువులుగా ప్రకటించడమయింది. కేంద్ర ప్రభుత్వం ధాన్యం/బియ్యం, గోధుమలు, గోధుమ ఉత్పత్తులు అంటే మైదా, రవ్వ, సూజీ, ఆటా, పిండి, తవుడు, ముతకధాన్యం, చక్కెర వంటనూనె గింజలు, వంటనూనెలు, పప్పుధాన్యాలు, బెల్లం, హైడ్రోజనేటెడ్ విజటబుల్ నూనె లేదా వనస్పతి, వర్తకుల విషయంలో లైసెన్సుల అవసరాలను నిల్వ పరిమితిని రవాణా పరిమితులను కూడా తొలగించింది. కేంద్ర ప్రభుత్వం 2002 ఫిబ్రవ్వరి, 2003 జూన్ మాసాలలో ఉత్తరువులు జారీ చేసినందున ఈ సరకుల వర్తకులు ఎటువంటి లైసెన్సును పొందనవసరం లేదు. ఈ సరకుల వర్తకులకు ఎట్టి నిర్బంధాలు లేవు. నిత్యావసర వస్తువుల సరఫరాను సబబైన, సముచితమైన రీతిలో క్రమబద్ధీకరించడానికి, బహిరంగ మార్కెటులో సరసమైన ధరల చొప్పున వినియోగదారులకు లభ్యపరచాలనే ఉద్దేశ్యంతో అక్రమ నిల్వలను తొలగించడానికి, రాష్ట్ర ప్రభుత్వానికి అధికారాలను అప్పగించే నియంత్రణ ఉత్తరువులను రద్దు చేయడమయింది.

అయినప్పటికీ, పైన తెలియచేసిన అన్ని అడ్డంకులు ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువులు నియంత్రణలో ఉండి వినియోగదారులకు, భరించదగిన ధరలు ఉండేలా అవసరమయిన అన్ని చర్యలు తీసుకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువులు అంటే బియ్యం, కందిపప్పు, ఎండుమిర్చి, చింతపండు, ఉల్లిపాయలు, వేరుశెనగ నూనె వంటి సరకుల ధరలను ప్రతీరోజు పర్యవేక్షిస్తున్నది. అర్థ గణాంక శాఖ అధికారుల ద్వారా రాష్ట్రంలోని 102 కేంద్రాల నుండి చిల్లర ధరల వారీగా పొందుతున్నది. పౌరసరఫరాల శాఖ ధరలను విశ్లేషించి, ధరల పరిస్థితిపై ప్రభుత్వానికి ప్రతీరోజు తెలియజేస్తుంది. ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన గల ధరల పర్యవేక్షణ కమిటీ నియతకాలికంగా సమావేశమై పై నిత్యావసర వస్తువుల ధరలను సమీక్షిస్తుంది. మార్కెటులో జోక్యం చేసుకునే అవసరాల గురించి నిర్ణయం తీసుకుంటుంది. వినియోగదారులకు స్తోమతకు మించి పైన తెలియచేసిన ఏదైనా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన సందర్భాలలో ఈ కార్యకలాపాలను పౌరసరఫరాల శాఖ చేపడుతుంది.

రాష్ట్రం లోపల, రాష్ట్రం వెలుపల నుండి అట్టి నిత్యావసర వస్తువులను సేకరించి, మార్కెటులో జోక్యం కల్పించుకొని, ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల వంతున చౌకధరల దుకాణాల ద్వారా వినియోగదారులకు లభ్యంగా ఉండేలా చూస్తుంది. బడ్జెటులో క్రమబద్ధంగా సమకూర్చిన మార్కెటు ఇంటర్‌వెన్షన్ పథకం నుండి తగు విధంగా భరిస్తూ వస్తువుల ఆర్థిక వ్యయం, అమ్మకం ధర మధ్య గల వ్యత్యాసానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. 2004–05 సంవత్సరానికి ఈ శీర్షిక క్రింద బడ్జెటులో రూ.4,49,00,000 ల మొత్తాన్ని సమకూర్చడమయింది.

మ.1.10

రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల సగటు ధరల తులనాత్మక వివరణ ఈ క్రింది విధంగా ఉంది.

| వరుస సంఖ్య | వస్తువు | 03 డిసెంబర్‌లో సగటు ధరలు రు. | 10.12.04 రు. | పెరుగుదల తగ్గుదల శాతం |
|---|---|---|---|---|
| 1.. | బియ్యం 1వ రకం (కి.గ్రా ) | 14. 73 | 14..81 | + 0.5 శాతం |
| 2. | బియ్యం 2వ రకం (కి.గ్రా ) | 9. 97 | 10.20 | + 2.3 శాతం |
| 3. | కందిపప్పు (కి.గ్రా ) | 27. 31 | 28.20 | + 3.0 శాతం |
| 4. | చింతపండు (గింజలుతీసిన)కి.గ్రా | 30. 75 | 28.50 | + 134 శాతం |
| 5. | చింతపండు (గింజలతో) కి.గ్రా | 15. 64 | 20.36 | + 30 శాతం |
| 6. | మిరపకాయలు (కి.గ్రా ) | 41. 36 | 30.62 | - 26.0 శాతం |
| 7. | ఉల్లిపాయలు (కి.గ్రా ) | 8. 08 | 5.32 | - 34.2 శాతం |
| 8. | వేరుశనగ నూనె (లీటరు) | 54.44 | 54.80 | - 6.7 శాతం |
| 9 | పామోలిన్ నూనె (లీటరు) | 45.61 | 42.71 | - 6.4 శాతం |

చింతపండు ధర మినహా ఏ వస్తువు ధర ఎక్కువగా పెరగలేదని పై స్టేటుమెంటు ద్వారా వెల్లడి అవుతున్నది. ఈ సంవత్సరం చింతపండు తక్కువగా ఉత్పత్తి కావడం వల్ల, 2004, సెప్టెంబరు నెలలో గింజలు తీసిన చింతపండు ధర కిలో గ్రాముకు రు.60 లకు పెరిగింది. చత్తీస్‌ఘడ్ రాష్ట్రం నుండి 15000 క్వింటాళ్ల పరిమాణాన్ని అదనంగా సేకరించడంతోపాటు గిరిజనుల నుండి గిరిజన సహకార సంస్థ సేకరించిన 11,735 క్వింటాళ్ల పరిమాణం గల చింతపండును చౌకధరల దుకాణాల ద్వారా సరఫరా చేయడం జరిగింది. గింజలున్న రకాన్ని కిలోగ్రాముకు రు.12 ల చొప్పున, గింజలు తీసిన రకాన్ని కె.జి.కి రు.25ల చొప్పున సరఫరా చేయడం జరిగింది. మార్కెటులోకి ప్రవేశించి చేపట్టిన ఈ కార్యకలాపాల వల్ల బహిరంగ మార్కెటులో చింతపండు ధరలపై సానుకూలమైన ప్రభావాన్ని చూపించింది. గింజలు తీసిన రకం కిలోధర రు.48.56కు , గింజలు వున్న రకం ధర రు.20.30కు తగ్గింది.

కందిపప్పు ధరను అదుపులో వుంచేందుకు, ఆంధ్ర ప్రదేశ్ మార్క్‌ఫెడ్ ద్వారా సేకరించిన కందిపప్పును చౌకధరల దుకాణాలు/రైతు బజారుల ద్వారా రెండవ రకాన్ని కిలోగ్రాము ఒక్కింటికి రు.27.50ల చొప్పున , మొదటి రకాన్ని కి.గ్రా.ఒక్కింటికి రు.31 ల చొప్పున విడుదల చేయడమయింది. దీని వల్ల బహిరంగ మార్కెటులో కందిపప్పు ధర స్థిరీకరించబడింది.

అదేవిధంగా ఆంధ్ర ప్రదేశ్ ఆయిల్‌ఫెడ్ ద్వారా సేకరించిన వంట నూనెలను మార్కెటు రేట్ల కంటే తక్కువగా చౌకధరల దుకాణాలు, రైతు బజార్ల ద్వారా సరఫరా చేయడమవుతున్నది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

| వరుస సంఖ్య | | లీటరు సాచెటు | రేట్లు |
|---|---|---|---|
| | వంటనూనెలు | ఆంధ్ర ఆయిల్‌ఫెడ్ | బహిరంగ మార్కెట్ |
| 1. | పామోలిన్ ఆయిల్ | రు. 41.50 | రు. 42.71 |
| 2. | సన్‌ఫ్లవర్ ఆయిల్ | రు. 52.00 | రు. 52.84 |
| 3. | వేరుశనగ నూనె | రు. 51.00 | రు. 54.80 |

బహిరంగ మార్కెటులో నిత్యావసర వస్తువుల ధరలను వినియోగదారులకు అందుబాటులో వుంచేందుకు, రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలను చేపడుతున్నదని ఈ గౌరవ సభకు తెలియ చేస్తున్నాను.

అనుబంధ –1

1955 నిత్యావసర వస్తువుల చట్టం క్రింద అవసరమని ప్రకటించిన వస్తువుల జాబితా చట్టంలోని 2వ విభాగపు /ఎ/ ఖండం క్రింద ప్రకటించబడినవి

1. గానుగ పిండి, ఇతర సాంద్రీకృత పదార్థాలతో పాటు పశుగ్రాసం .
2. కోక్‌తో సహా బొగ్గు ఇతర ఉత్పత్తులు
3. ఆటోమోబైల్ అంశ భాగాలు, అనుబంధ భాగాలు
4. కాటన్, ఉన్ని దుస్తులు
5. డ్రగ్స్
6. వంటనూనె విత్తనాలు, నూనెలతో పాటు ఆహార పదార్థాలు
7. తయారైన ఇనుము, ఉక్కు ఉత్పత్తిలతో పాటు ఇనుము, ఉక్కు
8.న్యూస్ ప్రింటు, పేపరు బోర్డు, స్ట్రా బోర్డుతో పాటు పేపరు
9. పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులు
10.గింజలు తీసిన లేద తీయని ముడి ప్రత్తి, ప్రత్తి విత్తనాలు
11. ముడి జనపనార

చట్టంలోని 2వ విభాగంలోని /ఎ/ ఖండానికి గల / Xi/ ఉపఖండం క్రింద ప్రకటించబడినవి

12. జనపనార దుస్తులు
13. సేంద్రీయ, సేంద్రీయేతర లేదా మిశ్రమ ఎరువులు
14. పూర్తిగా ప్రత్తి నుండి తీసిన నూలు
15. ఆహార పంటల విత్తనాలు, పండ్లు, కూరగాయల విత్తనాలు
16. పశుగ్రాస విత్తనాలు
17. జనపనార విత్తనాలు

శ్రీమతి పి. అరుణ(గజపతినగరం): అధ్యక్షా, ఈ రోజు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటింది. ఈ ఆరు నెలల్లో నిత్యావసర వస్తువుల ధరలు కానీయండి, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు మూడుసార్లు పెంచడం జరిగింది. మూడు

సార్లు ధరలు పెంచిన ఘనత యుపిఎ ప్రభుత్వానిది, కాంగ్రెస్ పార్టీది. ఈ విషయం ప్రజలందరికీ తెలిసిందే, నేను కొత్తగా చెప్పవలసిన అవసరం లేదు. మంత్రిగారు చాలావరకు కంట్రోల్ చేసినట్లుగా తమ స్టేట్‌మెంట్‌లో చెప్పారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూడుసార్లు నిత్యావసర వస్తువుల ధరలు పెంచడమే కాకుండా , నాసిరకం వస్తువులను , చింతపండు, పప్పులను రేషన్ షాప్స్‌లో పెట్టడం జరిగింది. ఈనాడు ప్రజలు కొనుక్కోలేని పరిస్థితులు వున్నాయి. ముఖ్యమంత్రిగారు అధికారంలోకి రాకముందు పాదయాత్రలు చేస్తున్నప్పుడు ' అమ్మా, ఇందిరమ్మ రాజ్యం వస్తుంది. మీకు అన్నీ వస్తాయి' అని చెప్పారు. మూడు నెలల్లో మీ కష్టాలన్నీ తీరతాయి అని వారు ప్రజలకు చెప్పారు. ఈ రకంగా చెప్పి ప్రజలను, మహిళలను మోసం చేసి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చారు. మూడు నెలలు కాదు కదా, ఆరు నెలలు గడిచినా ప్రజల కష్టాలు తీర్చకపోగా మూడు సార్లు నిత్యావసర వస్తువుల ధరలు పెంచారు. జూన్ 15 తేదీనాడు మొదటిసారి, ఆగస్ట్ 1 వ తేదీనాడు రెండవసారి, అదే రకంగా నవంబర్ 4వ తేదీనాడు మూడవసారి ధరలు పెంచిన ఘనత ప్రస్తుత ప్రభుత్వానిదే. మహిళలంతా తమకు ఓట్లు వేసి గెలిపించాలని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ' మేము వచ్చిన తరువాత గ్యాస్ పైన రు. 100 సబ్సిడీ యిస్తాము. సేల్స్ ట్యాక్స్ రు. 40 నుండి రు. 50 దాకా తగ్గిస్తాము. రు. 148గా వున్న అమ్మకం పన్ను గణనీయంగా తగ్గిస్తాము' అని చెప్పారు. నిర్ణీతంగా రు. 100 గ్యాస్ సిలిండర్‌పై తగ్గిస్తామని చెప్పి మూడుసార్లు ధరలు పెంచిన ఘనత మీకే దక్కింది. మీరు మహిళల పట్ల ఎటువంటి ఆదరణ చూపుతున్నారనేది ఒకసారి ఆలోచించవలసిన అవసరం వుంది. మహిళలకు మేలు చేస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ పార్టీ మహిళలకు మేలు చేయకపోగా మహిళల నడ్డి విరిచే పరిస్థితిలో వుంది. ఈమధ్యకాలంలో న్యూస్ టుడే సర్వే చేస్తే అందులో విజయనగరం జిల్లా మహిళ యింటర్‌వ్యూ యిచ్చింది. '' కట్టెలు కొట్టుకోవడం కోసం అడవులకు పోతే ఫారెస్ట్ వారు అడ్డుపడుతున్నారు . గ్యాస్ కొందామంటే కొనలేని పరిస్థితి వుంది '' అని ఆమహిళ స్టేట్‌మెంట్ యిచ్చింది. ప్రకాశం జిల్లా మహిళ కనీసం దీపం కూడా పెట్టుకోలేని పరిస్థితి వుందని ఆవేదన వ్యక్తం చేసింది. ధరలు పెంచము అని చెప్పి ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ ఆరు నెలల కాలంలోనే మూడుసార్లు ధరలు పెంచింది. ప్రతి నెల సిలిండర్‌పై రు. 5 పెంచుతామని చెప్పింది. పెంచిన ధరలు ఈ ప్రభుత్వం తగ్గించడం లేదనే ఆవేదనను మహిళలు వ్యక్తం చేస్తున్నారు. కడప జిల్లా లోని వృద్ధురాలు ఒక స్టేట్‌మెంట్ యిచ్చింది. ఆమెకు కంట్లో శుక్లాలు వున్నాయట. ఆపరేషన్ చేయించుకుంది. కట్టెలతో వంట చేస్తే కళ్లు పోతాయనే బాధను ఆమె వ్యక్తం చేసింది. మహిళలకు ఈ ప్రభుత్వం ఏమి చేస్తోందని అడుగుతున్నాను. ఈనాడు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరిగే పరిస్థితులు వున్నాయి. యుపిఎ ప్రభుత్వం వస్తే గ్యాస్ ధరలు తగ్గిస్తాము అని గొప్పలు చెప్పారు అధ్యక్షా. గత జూన్ 15కి ముందు పెట్రోల్ ధర రు. 37 కాగా ఇప్పుడు సుమారు రు.42 వుంది. అంటే 13 శాతం పెరిగింది. డీజిల్ ధర ఆనాడు రు. 24 వుంటే యిప్పుడు రు.29 , అంటే 18 శాతం పెరిగింది. గ్యాస్ రు. 267 నుండి రు. 307కి అంటే 20 శాతం పెరిగింది. యుపిఎ ప్రభుత్వం రు. 300కి యిస్తే రు. 20 పెంచి యిచ్చే పరిస్థితిలో వీరు వున్నారు. వీరు మహిళలను మోసం చేస్తున్న విషయం గుర్తు చేస్తున్నాను. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు పెరుగుతే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతాయని, తగ్గుతే తగ్గుతాయని అంటున్నారు. ' మేము ఏమి చేసినా చెల్లుతుంది. రాష్ట్రంలో కేంద్రంలో మేమే అధికారంలో వున్నాము' అనే భావంతో వారు వున్నారు. ఈనాడు సామాన్య, పేద, మధ్య తరగతి మహిళలకు కావలసిన చింతపండు , ఉల్లిగడ్డలు, కందిపప్పు ధరలు పెరిగి వారు కొనుక్కోలేని పరిస్థితిలో వున్నారు. గత ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు రైతుబజార్లు ఏర్పాటు చేసింది. ఒకసారి ఉల్లిపాయల ధరలు బాగా పెరిగితే ఎక్కడెక్కడి నుండో తెప్పించి రైతు బజార్ల ద్వారా , రేషన్ షాప్స్ ద్వారా సప్లయ్ చేయించడం జరిగింది. సివిల్ సప్లయ్స్ ఆఫీస్‌లో కూడా పెట్టడం జరిగింది. ఈ ప్రభుత్వం కనీసం చెప్పినవి కూడా చేయడం లేదు. మేము జనరల్ బాడీ మీటింగ్‌లో, మహిళా జనరల్ బాడీ మీటింగ్‌లో డిస్కషన్ వస్తే రేషన్ షాప్స్‌లో నిత్యావసర వస్తువులన్నీ పెట్టండని చెప్పడం జరిగింది.

ఉ.1.20

మహరాష్ట్ర నుండి , బయట నుండి మేము తెస్తున్నామని వారు చెబుతున్నారు. ఛత్తీస్‌ఘడ్ నుండి తెస్తున్నామంటున్నారు. అక్కడి నుండి తెచ్చింది నాసిరకం చింతపండు అధ్యక్షా. కనీసం వాడలేని పరిస్థితిలో ప్రజలు వున్నారు.

ధరల సంగతి అలా వుండగా, ముఖ్యమంత్రిగారు పాదయాత్రల సందర్భంగా మహిళలకు పావలా వడ్డీకి రుణాలు యిస్తామని చెప్పారు. వారు ఎన్నో మాయ మాటలు చెబుతున్నారు.

( ఇంటరప్షన్స్ )

వారు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగాయి. బుగ్గ గిల్లి జోకొట్టినట్లుగా పెట్రోల్ ధర రూపాయి తగ్గించారు. ధరలు పెంచుతూ పోతూ ఒక్క రూపాయి తగ్గించినంత మాత్రాన ఏమి ప్రయోజనం? మాటలు కాదు ప్రజలకు కావలసింది, చేతలు కావాలి. సామాన్యుల జీవితాల్లో , మధ్య తరగతి కుటుంబాల్లో ఈయొక్కకార్యక్రమం పెట్టవలసిన అవసరం వుంది. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు గారు 23 లక్షల గ్యాస్ కనెక్షన్స్ యిప్పించారు. కనీసం అన్ని కనెక్షన్స్ అయినా మీరు యివ్వాలి. గ్యాస్ ధరలను పెంచుతూ పోతున్నారు. ప్రధాని మన్మోహన్ సింగ్ గారి భార్య గ్యాస్ ధరలను పెంచవద్దని చెప్పారు. మహిళలను చిన్న చూపు చూడకూడదని ఆమె చెబితే ఈనాడు గ్యాస్ ధరలు పెంచుతున్నారు. ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి వుందో ఆలోచించవలసిందిగా సభాముఖంగా కోరుతున్నాను. అంతే కాదు అధ్యక్షా, దీపం పథకాన్ని కూడా అమలుచేయాలి. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వుండగా మహిళలు ఆరోగ్యంగా వుండాలని , కంటి చూపు చెడిపోకుండా వుండాలని , వారి కుటుంబ అవసరాలు తీర్చడం కోసం దీపం పథకం పెట్టి గ్యాస్ కనెక్షన్స్ యిప్పించారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలు ఎక్కడున్న వారు అక్కడే వుండాలని, వారు బ్యాంకులకు రావడం, ఇతరత్రా రావడం వారు చైతన్యవంతులు కావడం తప్పు అనే వుద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. అధ్యక్షా, నేను ఒకటే కోరుతున్నాను. గ్యాస్ ధరలు పెంచి మహిళలను బాధపెట్టకుండా , ధరలను కంట్రోల్ చేయాలని కోరుతున్నాను. గ్యాస్ సబ్సిడీ క్రింద యిస్తున్న రు. 1000, రు.750కి కుదించారు. అందువల్ల గ్యాస్ వినియోగాన్ని పక్కకు పెట్టి కట్టెలను వినియోగించే పరిస్థితి ఏర్పడింది. పెట్రోల్ ధరల పెరుగుదలకు సంబంధించి కేంద్రప్రభుత్వ వాటా 10 శాతం వుంది. ఈరోజు కేంద్రం వాటా 63 శాతం ఎక్సైస్ వుంది. రాష్ట్రం అంతటా అమ్మకం పన్ను 33 శాతం వుంటే ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్‌కు వాటా యివ్వవలసిన అవసరం ఎంతయినా వుంది. అంతే కాదు గ్యాస్‌లో కేంద్రం వాటా 8 శాతం . పెంచిన ధరలను తగ్గించవలసిన అవసరం వుంది. ఈనాడు అంతర్జాతీయ మార్కెట్‌లో పెరిగిన ధరల ప్రభావం వినియోగదారులపైన మోపకుండా వుండడం కోసం గత యన్‌డిఎ ప్రభుత్వం రెండు సూచనలు చేసింది.

( ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, మహిళలకు ఎంతో చేశామని అంటున్నారు. ఏమి చేశారనేది ప్రజలకు చెప్పాలి కదా. కనీసంమా డిమాండ్స్ చెప్పవద్దా అధ్యక్షా? అంతర్జాతీయ మార్కెట్‌లో పెరిగిన చమురు ధరలకు సబ్సిడీ భరించాలి. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే పన్నులను కూడా సమీక్షించి తగ్గించాలి. ఇవి ఈ ప్రభుత్వం చేయవలసిన అవసరం వుంది. ఈరోజు అడ్డు అదుపు లేకుండా నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరల విషయం ఎన్నికలకు ముందు చెప్పారు. చంద్రబాబు నాయుడు అధికారంలోని వస్తే, ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరలు పెంచుతారని చెప్పారు. అధ్యక్షా, వారు ఏమి చేశారని అడుగుతున్నాను. వారు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో మూడుసార్లు ధరలు పెంచారు. ఆ ఘనత వారికే దక్కుతుంది. యుపిఎ ప్రభుత్వం వచ్చిన తరువాత పేదల బ్రతుకులు ఏమాత్రం బాగుపడలేదు. ఈరోజు ఎక్కడ.యినా అభివృద్ధి చేస్తున్నారా అని అడుగుతున్నాను. నిత్యావసర వస్తువుల ధరలు కంట్రోల్ చేయవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన వుందని సభాముఖంగా తెలియజేస్తున్నాను. మార్కెట్‌లో చింతపండు ధర కిలో రు. 70 వుంది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కిలో చింతపండు ధర రు.22 వుంటే , కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల కాలంలో రు. 70కి పెంచే పరిస్థితి వుంది. అంతేకాదు, ఈనాడు రైతు బజార్లు ఏవయితే వున్నాయో వాటిని నిర్వీర్యంచేశారు. గౌరవ మంత్రివర్యులే చెప్పారు రైతు బజార్ల ద్వారా సరఫరా చేస్తామని.

వ్యవసాయ శాఖ మంత్రిగారేమో అవి సరిగా పనిచేయడం లేదు కనుక తీసివేయాలనే ఆలోచనతో వున్నారు. మాటకు, మాటకు పొంతన లేని ఈ ప్రభుత్వం ఏమి చెబుతుందో నాకు తెలియడం లేదు. సామాన్యుని బ్రతుకు రోజురోజుకు క్షీణిస్తోంది. గత మూడు సంవత్సరాలుగా వున్న వరస కరువులతో, చేయడానికి పనులు లేక పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో కనీసం చారు అన్నం కూడా తినలేని పరిస్థితులను ఈ ప్రభుత్వం కల్పిస్తోంది. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం రైతులు వేసిన పంటలకు గిట్టుబాటు ధరలు యివ్వడం లేదు. కనీసం ఉల్లిపాయలకు కూడా గిట్టుబాటు ధర లేదు. కనీసం ధరలను సూపర్‌వైజ్ చేసే పరిస్థితిలో కూడా ఈ ప్రభుత్వం లేదు. ముఖ్యమంత్రిగారు తమ పాదయాత్రల సందర్భంగా ఇందిరమ్మ రాజ్యం వస్తుందని,గరీబీ హటావో అని చెప్పారు. ' గరీబీ హటావో' అంటే నాకు ఒకటి జ్ఞాపకం వస్తుంది. ఇందిరమ్మ ప్రభుత్వంలో గరీబీ హటావో నినాదం కొత్తగా వచ్చింది. పేదలందరూ కాంగ్రెస్ ప్రభుత్వంలో తాము ధనవంతులము అవుతామని చాలా ఆనందించారట. ఆరు నెలలు చూశారు. సంవత్సరం, రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు చూశారు. వారు ఒకటే అనుకున్నారట నాయకులందరూ చెబుతున్నారు కాని మనం పేదలము పేదలుగానే వున్నాము అని . వారు తమ సందేహాన్ని తీర్చుకోవడానికి ఒక నాయకుణ్ణి అడుగుతే ఆ నాయకుడు చెప్పాడట ' గరీబీ హటావో' అంటే నాయకులలో వున్న గరీబీ హటావో తప్ప పేదలలో వున్న గరీబీ కాదని. ఇంతకంటే సిగ్గుచేటు మరొకటి లేదు. ధరల నియంత్రణలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందింది.

మిస్టర్ స్పీకర్: కంక్లూడ్ చేయండి.

శ్రీమతి పి. అరుణ: ఇనుము, ఉక్కు ధరలు యిటీవలి కాలంలో అంచెలంచెలుగా పెరుగుతూ 100 శాతం వరకు పెరిగాయి. బొగ్గు ధర 16 శాతం పెరిగింది. గత డిసెంబర్‌లో చక్కెర ధర క్వింటాల్‌కు రు. 9800 వుంటే ప్రస్తుతం రు. 15,500 వరకు వుంది. బెల్లంధర క్వింటాల్‌కు రు. 1500 గత డిసెంబర్‌లో వుంటే యిప్పుడు రు. 1950కి పెరిగింది. బియ్యం, పప్పు ధాన్యాలు, నూనెలు మొత్తం నిత్యావసర వస్తువుల ధరలు 20 నుండి 30 శాతం పెరిగాయి. నిత్యావసర వస్తువుల టోకు ధరలు ప్రతి వారం మూడు శాతం పెరుగుతున్నాయి. కూరగాయలు, గోధుమలు, మాంసం మొదలైన వాటి ధరలు 20 శాతం పెరిగాయి. అధ్యక్షా, సామాన్యులకు అందుబాటులో వుండవలసిన పాల ధర రూపాయి పెరిగింది. నిత్యావసర వస్తువుల ధరలను కంట్రోల్ చేసే విషయంలో ఈ ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి వుందో ఆలోచించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
మ. 1.30

ఈ రోజు ఒకటే అడుగుతున్నాను. పెరిగిన ఈ పన్నులను కూడా తగ్గించ వలసిన అవసరం ఉంది. సామాన్యుడి మీద రు. 550 కోట్ల భారం మోపుతూ, 71 రకాల మీద సర్‌ప్లస్ ట్యాక్ పెంచుతూ వచ్చారు. వంటనూనె మీద ఎక్సైజ్ సుంకం పెంచారు. ట్యాక్స్ పరిమితిన 8 నుండి 10 శాతానికి పెంచారు. ఇవన్నీ తగ్గించ వలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కంక్లూడ్ చెయ్యండి.

శ్రీమతి పి. అరుణః అన్ని రకాల పన్నుల మీద 2 శాతం సర్‌ఛార్జ్ విధించారు. 10 శాతం సర్వీస్ ట్యాక్స్‌ను వ్యతిరేకించి ట్రక్ సమ్మె వల్ల ధరలు ఉధృతంగా పెరిగాయి. అవన్నీ కూడా తగ్గించ వలసిన అవసరం ఉంది. ఈ ప్రభుత్వం మహిళలను కానీ రైతులను కానీ మోసం చేసింది. ప్రభుత్వోద్యోగులను మోసం చేసింది. ఇది మోసపూరిత ప్రభుత్వంగా ఉంది. ఎన్నో మాటలు చెప్పారు. మహిళలకు పావలా వడ్డీకే రుణాలిస్తామని, చేనేత కార్మికులను ఆదుకుంటామని చెప్పారు. మోసం చేశారు. రైతుల ఆత్మహత్యలను పెంచిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కింది. ప్రభుత్వం గ్యాస్ కానీ, సామాన్యుడికి అందుబాటులో గల సరకుల ధరలను కానీ తగ్గించవలసిన అవసరం ఉంది. ఎప్పటికప్పుడు సూపర్‌వైజ్ చేస్తూ, ధరలను నియంత్రించ వలసిన అవసరం ఉంది. ఎప్పటి కప్పుడు మానిటర్ చెయ్యకపోతే, దాని మీద కంట్రోల్ లేకపోతే, ఒక ప్రాంతంలో ఒక రేటు, మరొక ప్రాంతలో ఇంకొక రేటు

ఉండే పరిస్థితి ఉంటుంది. కనుక ధరలను నియంత్రణ చేసి, సామాన్యుడికి అందుబాటులో ఉండే ఏర్పాటు చెయ్యాలి. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కానీ చేతల ప్రభుత్వం కాదు. మాటలతో ప్రజలను మోసం చేసే ప్రభుత్వం. సామాన్య కుటుంబాలను ఆదుకోడానికి తప్పకుండా చర్య తీసుకోవాలని మీ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

## ప్రకటన

MR. SPEAKER: I am to announce to the House that the following two Government Bills will be taken up in the afternoon of today. Amendments to the said Bills will be received upto 3.00 p.m. today. :

1) The Andhra Pradesh Language Pandits Grade-II (Regulation of Scale of Pay) Bill, 2004 (L.A. Bill No.14 of 2004)

2) The Andhra Pradesh District Planning Committees Bill, 2004 (L.A. Bill No.5 of 2004)

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశం
## రాష్ట్రంలో ధరల పెరుగుదలపై

(కొనసాగింపు)

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, ధరల పెరుగుల గురించిన ఇష్యూ ఇది. సరకుల ధరలు పెరిగాయనే అభిప్రాయంతో 304 నిబంధన క్రింద డిస్కషన్ జరుగుతోంది. కానీ ఎక్కువగా వివరాలకు పోకుండా చెబుతాను. అరుణ గారు తెలిసి మాట్లాడారో, తెలియక మాట్లాడారో కానీ కొన్ని విషయాలు తమ దృష్టికి తేవాలి.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీమతి పి. అరుణః అధ్యక్షా, ......

శ్రీ గాదె వెంకట రెడ్డిః ఇందిరమ్మ రాజ్యం అంటే వారికి అర్థం కాలేదు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే ఇందిరమ్మ రాజ్యం అని మనవి చేస్తున్నాను. అంతే కాదు. చిన్న కారు, సన్నకారు రైతుల అభివృద్ధే ఇందిరమ్మ రాజ్యం అని మనవి చేస్తున్నాను. మహిళా అభివృద్ధి కార్యక్రమాలన్నీ ఇందిరమ్మ రాజ్యం అని మనవి చేస్తున్నాను. ఇందిరమ్మ రాజ్యం గురించి తక్కువ అంచనా వేసి మాట్లాడడం మంచిది కాదు. 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమరి 1972లో ఇందిరా గాంధీ ప్రవేశ పెట్టింది.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీమతి పి. అరుణః అధ్యక్షా, ......

ఇదే ఇందిరమ్మ రాజ్యం అని , ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించండి అన్నారు రాజశేఖర రెడ్డిగారు. పాద యాత్రల సందర్భంగా చెప్పారు. ఆ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మనవి చేస్తున్నాను. ప్రప్రథమంగా డ్వాక్రా మహిళల గురించి మాట్లాడాలనే అభిప్రాయం ఉంది. డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీకే రుణాలు ఇస్తామన్నారు.

( ఇచ్చారా అంటూ తెలుగు దేశం సభ్యుల నుండి కేకలు)

అందువల్ల ఏదయితే నాయకులు వాగ్దానం చేశారో దానిని జి.వొ.ఎంఎస్ నెం.271, తేదీ 17.9.04న గవర్నమెంట్ ఆర్డర్ ఇచ్చింది. అది రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో 1.7.04 నుంచీ ఎవరయితే ఈ రాష్ట్రంలోని మహిళలు రుణాలు తీసుకుంటారో, బ్యాంకులలో 15 శాతానికి అప్పులు ఇస్తే, వారికి 4 శాతానికి ఇచ్చే విధానం పెట్టాము. తెలుగు దేశం మాదిరి కాదు. ఖచ్చితంగా మహిళలకు 4 శాతానికి రుణాలు ఇవ్వాలనే అభిప్రాయంతో 1.7.04న జి.వొ ఇచ్చాము. దానిని కాదనడానికి వీలు లేదు. 1993 , అక్టోబర్ 13న మహిళలకు చౌక దుకాణాలు ఇవ్వాలనేది కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని మనవి చేస్తున్నాను. మహిళలకు హౌస్ సైట్స్ పట్టాలివ్వాలని 1993లో నిర్ణయం తీసుకుని, వారికి రిజిస్టర్ చేసే విధానం పెట్టాము. అంతే కాదు. ఇళ్లు కట్టించే కార్యక్రమం కూడా వారికే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఇందిరమ్మ రాజ్యంలో గల బడుగు, బలహీన వర్గాలకు స్థానం కల్పించడానికి, వారు కూడా సమాజంలో మనుషులేనని, సమాన హక్కులు కలుగచెయ్యాలని భావించి అందుకే బ్యాంకులను జాతీయం చేసి, వారికి కూడా సమాన స్థాయి ఇవ్వాలని చేసింది ఇందిరమ్మ రాజ్యం అని మనవి చేస్తున్నాను. ఇందిరమ్మ గురించి ఎక్కువ మాట్లాడరాదని వారికి మనవి చేస్తున్నాను. ఆ రకంగా మాట్లాడడం సబబు కాదని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

అసలు విషయం మరచిపోతున్నారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు ఈ దేశంలో కాన్స్టిట్యూషనల్ అమెండ్‌మెంట్ తెచ్చి, మహిళలకు 33 1/3 రిజర్వేషన్ విధానానికి నిర్ణయం చేశారనేది మరచిపోతే పొరపాటని మనవి చేస్తున్నాను.

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యకా, ,....

శ్రీమతి పి. అరుణః అధ్యక్షా, .....

శ్రీ గాదె వెంకట రెడ్డిః నేను మిమ్మల్ని క్రిటిసైజ్ చెయ్యడం లేదు కాదా? అరుణ గారూ .....

మిస్టర్ స్పీకర్ః 5 మినిట్స్‌లో కంప్లీట్ చెయ్యండి. ప్లీజ్ ఛైర్‌ని ఎడ్రస్ చెయ్యండి.

శ్రీ గాదె వెంకట రెడ్డిః మాటలు చెప్పి, వోట్లు వేయించుకున్నారు. మోసం చేశారు. అందుకే 2004 ఎన్నికలలో ఓడిపోయారు.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్, బోత్ సైడ్స్‌కు చెబుతున్నాను. డోంట్ డీవియేట్.

శ్రీ గాదె వెంకట రెడ్డిః 2004 ఎన్నికలలో మహిళలు మేము చెప్పిన మాటలు నమ్మి అత్యధిక శాతంలో ఓట్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చింది. ఇన్ని సంవత్సరాలు మీరు చెప్పిన మాటలు మహిళలు నమ్మలేదు. కాబట్టి ఓడిపోయారు. అధ్యక్షా, ఇది ఆర్థిక సంబంధం గల విషయం. పన్నులు భారం ఉంది. ఏ ప్రభుత్వంలోఅయితే పన్నుల విధానంలో రాష్ట్రంలోఒక విధానం, కేంద్రంలో మరొక విధానం ఉంటుందో , దానిని ఆధారంగా చేసుకుని సమాజంలో గల నిత్యావసర వస్తువుల, సరకుల ధరలు పెరగడం, తగ్గడం కానీ ఉంటుందనేది గమనించాలి అని మనవి చేస్తున్నాను. 1994 డిసెంబర్, 12న అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం పార్టీ 1995లోనే ఒక జి.వొ తెచ్చారు. సర్‌ఛార్జి 20 శాతం అనే మాట మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి పి. అరుణః ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి అధ్యక్షా,,

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్ కూర్చోండి.

శ్రీ గాదె వెంకట రెడ్డిః దీని వల్ల టోటల్‌గా 190 రకాల వస్తువుల ధరలు పెరిగాయి. రామారావు గారు వచ్చిన తరువాత సర్‌ఛార్జిని 20 శాతం విధించారని మనవి చేస్తున్నాను.

శ్రీమతి పి. అరుణః ఒక క్లారిఫికేషన్...

మిస్టర్ స్పీకర్ః సభ్యులు మాట్లాడుతున్నారు. మినిస్టర్‌గారు మాట్లాడిన తరువాత క్లారిఫికేషన్‌కు వస్తుంది. కూర్చోండి.

శ్రీ గాదె వెంకట రెడ్డిః ఒక విషయం మనవి చెయ్యాలి. 190 వస్తువుల మీద సర్‌ఛార్జి వేశారు. 1995లో నిత్యావసర వస్తువుల ధరలు ఎట్లా ఉన్నాయి అనే విషయం ఈ సందర్భంగా మనవి చెయ్యాలి. కంపారిటివ్ స్టడీ చేసుకోవాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీమతి పి. అరుణః అధ్యక్షా, నాకు క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వండి. .

మిస్టర్ స్పీకర్ః అందరూ మాట్లాడిన తరువాత మినిస్టర్ రిప్లయ్ తరువాత క్లారిఫై చేస్తారు. కూర్చోండి.

శ్రీ గాదె వెంకట రెడ్డిః మేడమ్ గారూ ఏం కావాలో చెప్పండమ్మా? ఊరికే ఎందుకు కేకలు వేస్తారు?

(ఇంటరప్షన్స్)

మ 1.40

నిత్యావసర వస్తువుల ధరలు 1995 లో అధికారంలోకి వచ్చిన రోజు ఏ విధంగా ఉన్నాయి? ఈనాడు 2004 లో అధికారం పోయింది. 2003 లో ఏ విధంగా ధరలు ఉన్నాయి? ఆ విషయాలు కూడా కంపారిటివ్ స్టడీ చేసినట్లయితే ఆనాడు కిలో బియ్యం ధర రు.7.50 లు. డిసెంబర్ 2003 లో రు.14.73 లు అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు:– తప్పుడు సమాచారం ఇస్తున్నారు.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్:– ప్రతిసారీ ఇంటరప్షన్ ఏమిటి? This is a bad practice.

శ్రీ గాదె వెంకట్ రెడ్డి:- నాణ్యమైన బియ్యం ధం రు.8.85 లు ఉంటే దానిని రు.14.85 లు చేశారు అన్న విషయం మనవి చేస్తున్నాను. వంట గ్యాస్ గురించి అరుణ గారు చెబుతున్నారు. ఆనాడు 1995 లో రు.108 లు ఉంది. తెలుగు దేశం పార్టీ అధికారం కోల్పోయే నాటికి రు.290 లు ఉంది.

(అంతరాయం)

ఎందుకు గట్టిగా అరచి మా ప్రాణం తీస్తారు? ఆ విధంగా చెప్పుకుంటూ పోతే I cannot narrate about all the commodities.

మిష్టర్ స్పీకర్:- వెంకట్ రెడ్డి గారూ పూర్తి చేయండి.

శ్రీ గాదె వెంకట్ రెడ్డి:- ఆ యమ్మ చింతపండు ధర చెప్పింది. 1995 లో రు. 18.95 లు ఉంటే కిలో రు.20.75 లు 3.12.2003 నాటికి ఉంది. బస్ ఛార్జీలు 5 సార్లు పెంచారు. కరెంటు ఛార్జీలు 5 సార్లు పెంచారు. ఆ డీటెయిల్స్‌లోకి పోతే కరెంటు ఛార్జీ విషయం కూడా ఒకసారి చెప్పవలసిన అవసరం ఉంది. 1995 లో 50 యూనిట్లవరకు 70 పైసలు ఉంది. మీరు అధికారంలోకి వచ్చాక రు.1.45 లు చేశారు. చాలా పేద వారు ఉపయోగించుకునేది. 51 నుంచి 100 యూనిట్లు వరకు 95 పైసలు ఉంటే రు.2.80 చేశారు. 2001 లో మొదలు పెట్టుకుని 300 యూనిట్ల వరకు రు.1.50 లు ఉంటే రు.4.75 లు చేశారు. 301 నుంచి 400 యూనిట్ల వరకు రు.5.50 లు చేశారు. 400 యూనిట్ల నుంచి పైన రు.1.95 లు ఉంటే రు.5.95 లు చేశారు.

(అంతరాయం)

డీజిల్, పెట్రోలు ధరలు గురించి చెప్పారు. రెండు, మూడు సార్లు పెంచారు అంటున్నారు. టిడిపి అధికారంలో ఉండగా, కేంద్రంలో ఎన్.డిఏ అధికారంలో ఉండగా 22 సార్లు పెంచారు. కాదంటారా? చెప్పమంటే డీటెయిల్స్‌తో సహా చెబుతాను. 22 సార్లు పెంచారు. 1.4.98 న పెట్రోలు ధర రు.27.44 లు, డీజిల్ ధర రు.11.31 లు ఉంది.

శ్రీ ఇ. దయాకర రావు:- అన్ని అసత్యాలు చెప్పకండి వెంకట్ రెడ్డి గారూ.

శ్రీ గాదె వెంకట్ రెడ్డి:- ఎందుకు మాట్లాడతారు? కూర్చోండి.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్:- వెంకర్ రెడ్డి గారూ address the Chair.

శ్రీ గాదె వెంకట్ రెడ్డి:- 2003 లో పెట్రోలు ధర రు.42.36 లు, డీజిల్ రు.29.08 లు ఉంది. అందువల్ల పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలని నిర్ణయం చేసి పెట్రోలుకు రు.1.50 లు, డీజిల్‌కు 75 పైసలు తగ్గించారు. ఎందుకు చెబుతున్నానంటే ఇదంతా ప్రభావం ఏమంటే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి వారు కానీ విపరీతంగా టాక్సెస్ ఇంపోజ్ చేయబట్టి అని నేను మనవి చేస్తున్నాను. So far as taxes in Andhra Pradesh State is concerned, we have reached saturation point and all the ways have been exhausted. అన్ని రకాల పన్నులు వృత్తి పన్ను, లక్జరీ పన్ను, టర్నోవర్ ట్యాక్స్, సేల్స్ ట్యాక్స్ ఒక ట్యాక్స్ ఏమిటి? అన్ని ట్యాక్స్‌లే. ఎంట్రీ ట్యాక్స్, టర్నోవర్ ట్యాక్స్ పెడితే రద్దు చేయాలని గోల చేసిన వారే మేము రోశయ్య గారు ఫైనాన్స్ మినిష్టర్ గా ఉన్నప్పుడు తీసి వేసిన తరువాత మరలా మీరు అదికారంలోకి వచ్చి టర్నోవర్ టాక్స్, ఎంట్రీ ట్యాక్స్ వేశారన్న విషయం మర్చిపోకూడదు. జుట్టు పన్ను వేశారు. ఆఖరికి జర్నలిస్టులకు కూడా. అన్ని రకాల పన్నులు వేశారు. మీరు వేయని పన్ను చెప్పండి. పన్నులు వేశారు. ఆదాయం పెంచారు. చాలా సంతోషం. రు.425 కోట్లు ఉన్న దానిని రు.14 వేలు, 17 వేల కోట్లకు వచ్చింది. ఆదాయం పెరుగుతోంది. అది ఏమయిందో? ప్రపంచ బ్యాంకు

అప్పులు తెచ్చారు. ఏషియన్ బ్యాంక్స్ నుంచీ అప్పులు తెచ్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచీ తెచ్చారు. అప్పులు పెరిగాయి. పన్నులు పెరిగాయి. ఎసెట్స్ గురించి రోశయ్య గారు ఎప్పుడూ చెబుతుంటారు - value of assets is .65 - లయబిలిటీస్ మనం సంపాదించింది 63 పైసలు అని చెబుతుంటారు. అందువల్ల ఈ రకమైన ప్రజా వ్యతిరేక విధానాలు ఏవైతే చేశారో ఎలక్షన్స్ ముందు చెప్పిన మాటలకు, అమలు పరచే విధానాలకు తేడా ఉన్నందువల్ల ప్రైస్ పెరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లో ధరలు పెరిగాయి అని అంటే మేము అంగీకరించడానికి సిద్ధంగా లేము. ఒక దానిలో 2, 3 శాతం తగ్గింది. మరో దానిలో 2, 3 శాతం ఎక్కింది. కానీ మొదటి నుంచీ ఉన్నటువంటి ఈ ఆర్థిక విధానాలు ఏవైతే టి.డి.పి అవలంభించిందో టాక్సేషన్ సిస్టమ్ అమలు పరిచిందో ఆ ట్యాక్సేషన్ సిస్టమ్ వల్ల రిపర్‌కషన్స్, కరస్పాండింగ్ లో ప్రైసెస్ ఇంక్రీజ్ అయ్యాయి. దీని వల్ల వచ్చిన ప్రభావం తప్పితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభావం ఏమీ లేదని మనవి చేస్తున్నాను. ఇంకా డీటెయిల్డ్‌గా చెప్పమన్నా చెబుతాను. సేల్స్ ట్యాక్స్ ఎప్పుడు వేశారు, ఎలక్ట్రిసిటీ ఛార్జీలు, ఆర్‌టిసి ఛార్జీలు ఎప్పుడు పెంచారు, లక్జరీ ట్యాక్స్ , ప్రొఫెషనల్ ట్యాక్స్, టర్నోవర్ ట్యాక్స్ పెంచింది ఇవన్నీ కూడా జాబితా ఉన్నాయి. టైమ్ చాలా తక్కువ ఉంది అందుకని చెప్పడం లేదు. అమ్మకం పన్ను ఏ విధంగా పెంచారో కూడా తెలుసు. చాలా ఉన్నాయి చెప్పాలంటే. అసలు విషయం చెప్పాలి. రు.3.00 లు ఉన్న కిరోసిన్ ధర రు.9.05 పైసలకు పెంచారు. ఎవరు రెస్పాన్సిబుల్? అందువల్ల - this is a vicious circle. ఈ విషస్ సర్కిల్ నుంచీ బయటకు రావాలి. పెరిగిన ధరలను ఏ విధంగా కంట్రోలు చేసి రేషనలైజ్ చేసేదానికి, నియంత్రించే దానికి ఆలోచించేది పోయి ఈ విధంగా మాట్లాడడం ధర్మం కాదు. ఏది ఏమైనా సరే నిత్యావసర వస్తువుల ధరలను కుడా రెగ్యులరైజ్డ్ ఎకానమీ ఏదో ఒకటి పెట్టాలి. రెగ్యులేటెడ్ మార్కెట్ కానీ, కమిషన్ కానీ పెట్టకపోతే చాలా కష్టం. ప్రైసెస్ ఇష్టం వచ్చినట్లుగా పెంచకుంటూ పోతే లాభం లేదు. ఈ నాడు కేంద్ర ప్రభుత్వం కొన్ని రిలీఫ్స్ ఇస్తున్నది. ఆ రిలీఫ్‌లో ఆటోమ్యాటిక్‌గా ప్రైసెస్ తగ్గాలి. కానీ ఆ పరిస్థితి లేదు. ఆ ప్రైసెస్ అట్లాగే ఉంటాయి. అందుకని there must be machinery to check up all these issues so that taxes can be reduced, excise duties can be reduced. This would enable corresponding reduction in the prices of various commodities. That policy has not yet come. Once a relief is given, automatically it must result in prices. అన్న విషయం తమకు మనవి చేస్తున్నాను. అందువల్లఈ రేట్లు పెరగకుండా చూడవలసినఅవసరం ఉంది. దానిని రెగ్యులరైజ్ చేసి నియంత్రణ చేయకపోతే ధరలు ఇష్టం వచ్చినట్లు పెంచుకుంటూ పోతే చాలా కష్టం అని మనవి చేస్తున్నాను.

మ.1.50

అధ్యక్షా, రైతులు పండించేటువంటి ధాన్యానికి, కూరాగాయలకి, ఉల్లిపాయలకి రైతుల దగ్గర ఉన్నప్పుడేమో ధర తక్కువగా ఉంటుంది. వీళ్ల దగ్గరకు వచ్చే సరికేమో ఎక్కువగా ఉంటుంది. ఈ విధమైన పరిస్థితులు వస్తున్నాయి. రాయలసీమలో విపరీతమైనటువంటి ఉల్లి పండిస్తారు. ఆనాడు రైతులు ఆందోళనలు చేసారు. అయ్యా రెండు రూపాయలే ఉల్లి ఉంది, ఇప్పుడు చూస్తే మార్కెట్‌లో 5 రూపాయలు, 6 రూపాయలు ఉందనే విషయాన్ని మీకు మనవి చేస్తున్నాను. అందువల్ల రైతు పండించే ధాన్యానికి కాని సరుకులకు కాని ఉన్న రేటు ఏమిటి, మార్కెట్‌లో ఉన్న రేటు ఏమిటి? వీళ్ల దగ్గర ఉన్నప్పుడు ఇంత రేటు ఉంటుంది తరువాతేమో పెరిగిపోతుంది ఈ విధంగా ధరలను పెంచుతూ పోతున్నారు. దీనిని కంట్రోల్ చేయవలసిన అవసరం ఉంది. I request the Government to make out a legislation ఏదో ఒకటి చేయాలి. రైతుకు బాగా లాభం రావాలి. ఈ మెషినరీ, ధరలు తగ్గిపోవాలి, ఏ మెషినరీ అయితే బాగుంటుందో దానిని ఆలోచించాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ఈ సబ్జెక్ట్ ఏమో చాలా వైడ్ సబ్జెక్ట్. అయినా సరే, అతి తక్కువ సమయంలోనే ముగించాలని ఛైర్ ఆదేశించింది కాబట్టి ఆ రకంగా చేస్తాము. ఏదైనా సరే, మంత్రి గారి సమాధానం సంతృప్తికరంగా లేకపోయినా ఎలబొరేట్‌గా ఉంది. దీంట్లో నేను కొన్ని ఆచరణయోగ్యమైన సూచనలు తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేయదలచుకున్నాను. ఇచ్చినటువంటి ధరల పట్టిక ఇచ్చిన స్టేట్‌మెంట్ (తెలుగు) లో ఒకసారి 5 వ పేజీ చూసినట్లయితే, ఇప్పుడు మిర్చి ధర కె.జికి 12 రూపాయలు, 15 రూపాయలు రైతు దగ్గర ఖరీదవుతుంది. అమ్మేది మాత్రం ముప్పై రూపాయల

అరసై రెండు పైసలు. దీనికి మన ప్రభుత్వం ఏజెన్సీ ద్వారా ఖరీదు చేసిందో లేక ఏ జిల్లాలోనైనా మూలుగుతున్న దానికి ప్రజలకు సప్లై చేయడం వల్ల ఇది తగ్గించడానికి వీలు ఉంది కదా ! నిమ్మకాయలకు సంబంధించి పది పైసలు, చింతపండు పులుపు, ఆ పులుపుకు సంబంధించి ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు ఇవ్వగలిగితే, చింతపండుకు సంబంధించిన డిమాండ్‌ను కొంత తగ్గించే వాళ్లము కదా ! ఇది సరఫరాకు సంబంధించినటువంటి సమస్య. ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించకపోవడం బాధాకరం. బి.పి.టికి సంబంధించిన వరిధాన్యం క్వింటాలుకు రు.650 నుండి రు. 680 మార్కెట్‌లో ఉన్నాయి. బియ్యం మాత్రం కె.జికి రు. 14కు పైగా ఉంది. మనం మన వైపు నుండి ఇంటర్‌ఫియరెన్స్ ఏమి చేద్దామని అనుకుంటే, ఏ వైపు నుండైనా ఈ బియ్యం ధర కంట్రోల్ చేయడానికి వీలు ఉంది కదా ! సివిల్ సప్లైస్ విభాగానికి సంబంధించి ఈ ఖచ్చితమైన చర్యలను తీసుకుంటే లాభం జరుగుతుంది. ఇకపోతే, వేరుశనగ నూనె కాని పామాయిల్ నూనెకు సంబంధించి గతంలో నాకు తెలిసినంతవరకు ఎస్సెన్షియల్ కమాడిటీస్ యాక్ట్‌కు సంబంధించి అనేక రకాల కేసులు ఉన్నాయి. ఎస్సెన్షియల్ కమాడిటీస్ యాక్ట్‌కు సంబంధించి దానికి కొద్దిగా రిలాక్సేషన్ చేసిన తరువాత గ్రిప్ తప్పుకుపోయింది. వినియోగదారుడు మోసానికి గురవుతున్నాడు. వినియోగదారుడు దగాకు, దోపిడీకి, ఆర్థికపరమైన దోపిడీకి, అనారోగ్యానికి కూడా గురవుతున్నాడు. దీనిని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. గత ప్రభుత్వం ఏమి చేసింది, గత పాలకులు ఏమి చేశారంటేనే ఇటు వచ్చారు వాళ్లు. అటువైపు అవసరం లేదు. అందుకని ఇది ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉంది. ఈ ప్రయోజనాన్ని గమనించాలి. ఇకపోతే, కిరోసిన్‌కి సంబంధించి ఎక్కడా కూడా ఒక్క లీటర్ తగ్గించలేదని అంటున్నారు. పత్రికలలో వచ్చిన వార్తలు చూస్తే ఎంత దారుణంగా ఉన్నాయంటే : కిరోసిన్ ఉంది అక్కడకి మాత్రం రావడం లేదు, అస్తవ్యస్తంగా ప్రజాపంపిణీ వ్యవస్థ, కిరోసిన్ భారీ కోత, గ్యాస్ సిలెండర్ ఇచ్చారన్న పేరుతో పేద వాళ్లందరికీ కిరోసిన్ ఇవ్వకుండా అయ్యారు. ఇది ప్రాక్టికల్‌గా గ్రౌండ్ రియాలిటీ. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. సివిల్ సప్లైస్‌కి సంబంధించి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. పేద వాడికి గుడ్డి దీపం కూడా వెలగడం లేదు. ఒక వైపేమో కరెంట్ కోత రాత్రి పూట గ్రామాలలో , ఆ గుడ్డి దీపానికి వేరే ఆముదం కాని మరొకటి కాని వేసుకునే ప్రత్యామ్నాయానికి వస్తుంది. కిరోసిన్ ఆయిల్ ఇస్తారా లేదా అని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇకపోతే పెట్రోల్‌కి సంబంధించిన ధరలు, డీజిల్‌కి సంబంధించిన ధరల విషయానికొస్తే, పెద్దలు నాగం జనార్ధన రెడ్డి గారు ఆలోగచించవలసింది ఏమిటంటే, రూ. 16కి మనకు పెట్రోల్ తయారవుతున్న అది రూ. 32 రు. 40 కాని ఎంతైనా పెరగనీ, దీనికి వస్తున్నటువంటి సెంట్రల్ టాక్స్, సేల్స్ టాక్స్ మనం కలిపినవే. కాబట్టి రాష్ట్రప్రభుత్వం కొంత సబ్సిడీ ఏర్పాటుచేస్తే వినియోగదారులకు కొంత భారం తగ్గుతుంది. ఆ రకంగా బెంగాల్‌లో చేస్తున్నారు. కాబట్టి మన వైపు నుండి కూడా చేయవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ప్రజాప్రభుత్వం అన్నాం కదా ! ఇటు వైపు నుండి కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇకపోతే, పడాల అరుణ గారు యు.పి.ఎ గవర్నమెంటు రేట్లు పెంచేస్తుంది, పెంచేస్తుంది అన్నారు. మా కిషన్ వెనుక ఉన్నారు వారేమో పైన కూర్చున్నారు, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నవారేమో మోసారు ఒక్క రోజు కూడా ప్రజావ్యతిరేకమైన దానిని ఆపలేదని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీమతి పడాల అరుణచే అంతరాయం )

ఒకసారి చరిత్ర తెలుసుకోమ్మా ! ఈనాడు గణనీయమైన శక్తి పార్లమెంట్‌లో ఉన్నటువంటి వామపక్షాలు ప్రభుత్వానికి తగిన విధంగా నిర్మాణాత్మకమైన సూచనలు ఇచ్చి నిలబెడుతున్నారు, ఆ రకమైన ఆలోచనలేకుండా ఎంతసేపూ ఏది పైరవీ చెయ్యాలి, ఏది కొట్టుకుతినాలని చూస్తున్నారు. ఊరుకోండి. నాతో తిట్లు తినకండి.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు )

అధ్యక్షా, జి.సి.సి ఉంది. గిరిజనులు వాళ్ల ఉత్పత్తులు మొత్తం అడ్డగోలు ధరలకు, దోపిడీలకు గురవుతున్నాయి. ఆ జి.సి.సిని రక్షించవలసిన బాధ్యత మంత్రి గారిపై ఉంది. మొత్తం గోచీ మాత్రమే మిగిలినటువంటి వారు ఎవరైనా ఉన్నారా ! నిన్న ముఖ్యమంత్రి గారు చెప్పింది నూటికి నూరు శాతం నిజం. నేనుచూడలేము ఇటువంటి వాళ్లను అనుకున్నాను కాని ఒకటే గోచీ ఉన్నవాళ్లను చూసాను. వాళ్ల దగ్గర నుండి వచ్చే అటవీ ఉత్పత్తులను దోచుకుతింటున్నారు. దీనిని మీరు అరికట్టాలి. ఆ రకంగా అరికడితే నిత్యావసర వస్తువుల ధరలకు కొంత కళ్లెం వేయగలమని చెబుతున్నాను. ఒక విషయాన్ని మనం గమనిస్తే, మొత్తం ఈ ఆదాయం పొదుపు కావాలంటే పెద్దలు విజయరామరావు గారి చేతిలోనే ఉంది. అదే రకంగా గిట్టుబాటు ధర రావాలన్నా వారి చేతిలోనే ఉంది. ఎందుకంటే, రైతుకు ఏ ధర రావడం లేదు. వ్యాపారికి ధర వస్తుంది. దీనిని అదుపు చేస్తే రైతుకు లాభం వస్తుంది, వినియోగదారుడికి సరసమైన ధరలకు ఇస్తే ఆయన ఆదాయంలో కొంత పొదుపు మిగులుతుంది. పౌరసరఫరాలకు సంబంధించిన విభాగం ఖచ్చితంగా వారు పని చేస్తే ఇవి జరుగుతాయి. విజయరామా రావు గారు ఆరు మాసాలలో పెంచారని నేనేమి అనను గాని పేపర్ కటింగ్స్ మీ దగ్గర ఉంటే చూడాలి. అస్తవ్యస్తంగా ప్రజాపంపిణీ వ్యవస్థ, మీరు కిరోసిన్ కోత విధించామంటున్నారు, మేము మాత్రం పేరు చెప్పమని అంటున్నారు. మీ వల్లనే జరిగిందని అనను. ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో పెరిగిన ధరలకు సంబంధించిన ఒకసారి పరిశీలన చేస్తే, దేశం హయాములో సమస్యల మయం. కందపప్పు 1999లో 30 రూపాయలకు వచ్చింది అది ఇప్పుడు 32 రూపాయలకు వచ్చింది, పెసరపప్పు రు. 14 ఉంటే 2004కు వచ్చేసరికి 28కి వచ్చింది, అంతకుముందు శెనగపప్పు, చింతపండు 22 ఉంటే 44కు వచ్చింది. ఈ రకంగా పెరుగుతూనే వచ్చింది. ఈ పెరిగిన వాటికి సంబంధించి ఏ ఒక్కరిని తప్పుపట్టడం కాదు కాని, మధ్యదళారుల దోపిడి నిర్విఘ్నంగా సాగుతుంది. ఇది సాగడానికి కారణం ఎవరంటే, పాలకులు. గతంలో పాలకులు ప్రపంచ బ్యాంకు వైపు చూశారు. మీరు ప్రజల వైపు, రైతుల వైపు చూడవలసిన బాధ్యత మీ పై ఉంది. గతంలో ఏ మంత్రికి ఆ మంత్రి బాగా ఇబ్బందులు పడేవారు. ఈనాడు రాజేశేఖర రెడ్డి గారు స్వేచ్ఛ ఇచ్చారు. మీ డిపార్ట్‌మెంట్లకు సంబంధించి మీరు పరిశీలించండి, ఏ మేరకు ప్రజలకు సహాయం చేస్తారో చెయ్యండి అన్నారు. మా మంత్రి గారేమో అన్ని రంగాలలో అణగారిన ప్రజలు తెలంగాణా వాయిస్. అందుకోసం మీరు ప్రత్యేకంగా తెలంగాణా ఉత్పత్తులు కనీసమద్ధత్తు ధర నోచుకోవడం లేదు. దీనికి సంబంధించిన కూరగాయలు, పండ్లు పాలు వీటి విషయంలో మీకు నిఘా ఉంది. ఎస్సెన్షియల్ కమాడిటీస్ యాక్ట్‌కు సంబంధించి మీ చేతుల్లోన్ ఉంది. It is a nice weapon of you. మీరు ఏ రకంగా వాడతారో, ఏ రకంగా కంట్రోల్ చేస్తారో ఆ రకంగా చేస్తే వినియోగదారుడికి లాభం జరుగుతుంది. అదే విధంగా ఉత్పత్తి చేసే వాడికి లాభం జరుగుతుంది. మధ్యదళారుల దోపిడీ నశిస్తుంది. మీ డిపార్ట్‌మెంట్‌లో నిమిషం పోకుండా పని జరుగుతుందని, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మ.2.00

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, పౌరసరఫరాల డిపార్టుమెంట్ అంటే, పూర్తిగా దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న బడుగు, బలహీన వర్గాల వారికి ఆర్థిక స్థోమతు ఉండదు కాబట్టి, వారి ఆర్థిక స్థోమతు పెంచడానికి గాను కనీసం వారికి నిత్యావసర వస్తువులను అయినా చౌకధరలకు అందించి, వారిని ఆదుకోవడానికి గాను, వారు ఆకలి చావులకు గురి కాకుండా చూసి, కనీసం తినడానికి తిండి అయినా అందించే విధంగా ఈ విభాగం పనిచేయవలసి ఉంది. అయితే దీనికి సంబంధించి, గత ప్రభుత్వ హయంలో చాలా మందికి అర్హులైన వారికి రేషన్ కార్డులు అందలేదు. కాబట్టి అర్హులైన వారికి రేషన్‌కార్డులు అందించేందుకు పౌరసరఫరాల విభాగం తక్షణమే స్పందించవలసిన అవసరం ఉంది. అట్లాగే ఇప్పుడు నిత్యావసర వస్తువుల పంపిణీకీ సంబంధించి నాకంటే ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కిరోసిన్ బ్లాక్ మార్కెట్‌లోకి పోతున్నది. ఇప్పుడు ప్రభుత్వ రేటు రూ. 9.50 లీటర్ ఉంటే, బయట మార్కెట్‌లో లీటరు కిరోసిన్‌ను 18, 20 రూ.లకు అమ్ముతున్నారు. దానిని అరికట్టడానికి ఈ పౌరసరఫరాల విభాగం తక్షణమే చర్యలు తీసుకునేందుకు పూనుకోవలసిన అవసరం ఉంది.

అట్లాగే ఆహార సలహా సంఘ సమావేశాలు జిల్లా స్థాయిలో కాని, మండల స్థాయిలో కాని, గ్రామ స్థాయిలో కాని సరిగా జరగడం లేదు. దీనితో అంతా అస్తవ్యస్థంగా ఉంది. దీనివల్ల కొంత మంది లబ్ది పొందుతున్నారు. అందువల్ల దీనిని అరికట్టి, తక్షణమే చర్యలకు పూనుకోవలసిన అవసరం ఉంది. అట్లాగే మధ్యదళారుల ప్రమేయం లేకుండా కిరోసిన్ బ్లాక్‌మార్కెట్‌కు పోకుండా చేయడానికి గ్రామ స్థాయి కమిటీలు విజయవంతంగా పనిచేసేటట్లు చూడాలని నేను మీ ద్వారా మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లాగే, నిత్యావసర వస్తువుల్లో ముఖ్యమైన చింతపండు ధర ఒక్కసారే విపరీతంగా పెరిగిపోయింది. అందుకని రేటును అదుపులో పెట్టేందుకు జి.సి.సి. ద్వారా కొనుగోలుచేసి, అదుపులో పెట్టేందుకు ప్రయత్నించడం జరిగింది. అయితే దీని విషయంలో ఇంకా పౌరసరఫరాల విభాగం కొన్ని పకడ్బందీ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

గ్యాస్ సిలండర్ల విషయానికి వస్తే, గత ప్రభుత్వం దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లకు మంజూరు ఇచ్చారు. అయితే శాంక్షన్ ఉత్తర్వులిచ్చారు కాని, ఇంతవరకు కనెక్షన్స్ ఇవ్వలేదు స్టాక్ లేదని. కాబట్టి గతంలో మంజూరు అయిన వాటికైనా కనెక్షన్లు ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

పెట్రోలు, డీజిల్, కిరోసిన్లకు సంబంధించి, అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న ధరలను బట్టి కేంద్రమే వాటి ధరలను పెంచడం కాని, తగ్గించడం కాని చేస్తుంటుంది. కేంద్రంలోని యు.పి.ఏ. గవర్నమెంట్‌కు వామపక్షాలు మద్దతు ఇస్తున్నప్పటికీ, వీటి విషయంలో అనేక సలహాలు, సూచనలు చేస్తున్నాయి. ఎక్సైజ్ డ్యూటీ, సేల్స్ ట్యాక్స్ కలిపితే, ధరలు 40 శాతం వరకు ఉంటాయి. అంటే 40 శాతం పెరుగుదలకు అనుమతినిస్తే, అదంతా కేంద్ర ప్రభుత్వానికి ఇన్‌కమ్‌గానే వస్తుంది. అందువల్ల ఎక్సైజ్ డ్యూటీ, సేల్స్ ట్యాక్స్ వేయకపోతే, ఆటోమేటిక్‌గా ధరలను కంట్రోలు చేయడానికి అవకాశం ఉంటుంది. అట్లాగే నిత్యావసర వస్తువులను అదుపులో పెట్టడానికి అనేక మార్గాలు ఉన్నాయి. మనస్సు ఉంటే మార్గం ఉంటుంది. మరి ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని, పేదల సంక్షేమం కొరకు ఏర్పడిన ప్రభుత్వం అని అంటున్నారు కాబట్టి ఇప్పుడు ఉన్న పరిస్థితులను అవగాహన చేసుకుని, మిడిల్‌మెన్‌కు అవకాశం ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇందాకే మా గౌ.సభ్యులు చెప్పినట్లుగా, పంట పండిస్తున్న రైతులకు సరైన ధర లభించడం లేదు, ఇటు వినియోగదార్లు ఎక్కువ ధరలు పెట్టి కొనుక్కొంటున్నారు. అంటే అమ్మేవాడికి తక్కువ ధరలు వస్తున్నాయి, కొనే వాడు ఎక్కువ ధర పెట్టి కొనవలసి వస్తున్నది, కాని మధ్యదళారీలు మాత్రం లాభపడుతున్నారు. అందువల్ల ఇటువంటి చర్యలను అదుపు చేయడానికి పౌరసరఫరాల విభాగం ప్రత్యేకమైన చొరవ తీసుకోవలసిన అవసరం ఉంది.

అదే విధంగా గతంలో బడుగు, బలహీన వర్గాల వారికి పౌరసరఫరాల విభాగం వారు జనతా వస్త్రాలను సరఫరా చేసే వారు. ఈరోజు చేనేత రంగం దయనీయ స్థితిలో ఉంది. ఆకలిచావులకు గురవుతున్నారు, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిన్ననే సిరిసిల్లలో మరొకరు ఆత్మహత్య చేసుకున్నారు. ఇటువంటి పరిస్థితిలో అటు చేనేత కార్మికులను ఆదుకోవడంతోపాటు, ఇటు బడుగు, బలహీన వర్గాల వారు కనీసం కప్పుకోవడానికి, నిన్ననే ముఖ్యమంత్రిగారు చెప్పారు గోచి పెట్టుకోవడానికి కూడా బట్ట లేని వారు ఎంతో మంది ఉన్నారని, అటువంటి వారికి జనతా వస్త్రాలను సరఫరా చేయడానికి ఈ విభాగం ద్వారా ప్రయత్నిస్తే, కరవులో ఉన్న పేదలకు కొంత ప్రయోజనం చేకూర్చినట్లవుతుందని నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే ఎక్సైజ్ డ్యూటీ, సేల్స్ ట్యాక్స్ యాక్ట్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కూడా కొంత వెసులుబాటు చేసుకుని తగ్గించుకునే అవకాశం ఉంది. అక్కడ కేంద్రంలో కూడా వామపక్షాలు ఒత్తిడి చేస్తున్నాయి. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆలోచన చేసి, వీలైనంత వరకు నిత్యావసర వస్తువుల ధరలను స్థిరంగా ఉంచేందుకు, ఫ్లక్చుయేషన్స్ అరికట్టడానికి ప్రయత్నం చేయడం సబబుగా ఉంటుంది. ఆ రకమైన పద్ధతుల్లో ప్రభుత్వం పయనించేందుకు ఆలోచించవలసిన అవసరం ఉంది.

వంటనూనెలకు సంబంధించి, ధరలు అదుపులో లేకుండా పెరిగిపోతున్నాయి. దానిని కంట్రోలులో పెట్టవలసిన అవసరం ఉంది. ఇక కల్తీ విషయానికి వస్తే, నూనెల కల్తీ, పాల కల్తీ అనేక రకాలుగా జరుగుతున్నది. ఈ కల్తీని నివారించేందుకుగాను పౌరసరఫరాల విభాగంలో క్వాలిటీ కంట్రోలు ఉంది. దానిని యాక్టివేట్ చేయించవలసిన అవసరం ఉంది. అనేక పదార్థాల కల్తీ వల్ల ముఖ్యంగా పేదలు అనారోగ్యానికి గురవుతున్నారు. దానిని అరికట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది.

అదే విధంగా పౌరసరఫరాల విభాగంలో తూనికల విభాగం ఉంది. దీనిని కూడా యాక్టివేట్ చేయించాలి. ఆ విధంగా చేసి, పేదలు, వినియోగదార్లకు నష్టం జరగకుండా చూడవలసిన బాధ్యత ఈ శాఖపైన ఉంది.

ముఖ్యంగా జిల్లా ఆహార సలహా సంఘాలు, రాష్ట్రస్థాయి ఆహార సలహా సంఘాలు గ్రామ స్థాయి వరకు జరిపి, నిత్యావసర వస్తువుల పంపిణీ వ్యవస్థను పటిష్టవంతంగా అమలుచేయడానికి ఈ ప్రభుత్వం ఆలోచన చేయమని నేను మీ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Sir, the main concern of the price rise is, regarding the petroleum products. Everybody is aware because of the increase in international market of the crude oil prices, more than 140 per cent has been increased and that is the reason for this hike. But the Central Government has cut down the customs duty and excise duty and again in a Statement Sri Manishankar Iyer has mentioned that there would be no further cutting down in customs duty and excise duty by the Central Government. If any cutting down has to be done of any tax, the State Government can do it. In the statement the Hon'ble Minister in so far as AP is concerned, the price of petroleum products are determined based on the oil price of the companies, sales tax 30.55% on petrol, 19.33% on diesel, 16% in LPG and Kerosene and retail dealer commission.

Through you, I would like to ask the Hon'ble Minister only one question whether he gives the details of neighbouring States as to the sales tax that is prevalent in respect of petrol, diesel, LPG and kerosene. If I am wrong I stand corrected. In Andhra Pradesh it is on higher side. The Hon'ble Minister may please say how much is the annual collection of the sales tax. Approximately it is 15 to 16 hundred crores. Is the Government willing or ready to reduce the sales tax on petrol, diesel, LPG and kerosene. If there is a reduction in the sales tax, automatically the prices will come down. I would also like to know how much they have collected sales tax during the last year. I want a specific answer.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, అధికారపక్ష సభ్యులు పదిహేను మంది కూడా లేరు. నిత్యావసర వస్తువుల గురించి వారికి అంత ప్రేమగా ఉంది. అంత పట్టుదల ఉంది. ఇది అన్యాయం సార్ ?

ఛైర్మన్ : మిగతా మెంబర్లు క్లారిఫికేషన్స్ అడగొచ్చు. కాబట్టి ఇప్పుడు మినిస్టర్‌గారూ రిప్లయ్ ఇస్తారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : బిఎసిలో డిస్కషన్‌కు వచ్చినపుడు, నాకు టైమ్ ఇస్తామని చెప్పారు.

ఛైర్మన్ : మాట్లడండి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. అధికారంలోకి రాకముందు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తరువాత మరొక మాట ఈ ప్రభుత్వం చెపుతున్నది. ఎలక్షన్స్‌కు ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పింది.

మ.2.10

کانگریس کا ہاتھ عام آدمی کے ساتھ - کانگریس کا ہاتھ دلالوں کے ساتھ - کانگریس کا ہاتھ عام آدمی کے ساتھ تھا لیکن اب کانگریس کا ہاتھ دلالوں کے ساتھ ہو گیا ہے -

ఈ రోజు కాంగ్రెసు పార్టీ వ్యవహారం అన్ని విషయాలలో బయట పడుతోంది. మధ్య దళారీల అదుపు లేకుండా పోయింది. 1969 నుంచి ఇందిరమ్మ పేరు చెబుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటున్నారు. కంట్రోళ్లు, బ్లాక్ మార్కెటింగ్, అవినీతి ఇవీ ఈ రోజు నిత్యావసర వస్తువుల విషయంలో కాంగ్రెసు పార్టీ అవలంభిస్తున్న విధానం. ఈ రోజు ధరలు పెరుగుతున్నాయి. ఎల్పిజి ధర పెరగడమే కాదు, రెండో సిలిండరు ఇవ్వడం లేదు. రీఫిల్లింగ్‌కి వారం రోజులు తీసుకుంటున్నారు. అనేక విషయాలు ఆ రోజు ప్రజలకు చెప్పారు. కోటి భ్రమలతో, శతకోటి ఆశలతో మహిళలకు ఇది చేస్తాము, అది చేస్తాము అని చెప్పి, అధికారంలోకి వచ్చేక ఏరు దాటి తెప్ప తగలేసే విధానాన్ని కాంగ్రెసు పార్టీ అవలంభిస్తోంది. ఈ రోజు ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఈ రోజు ఫుడ్ ఎడ్వయిజరీ కమిటీ మీటింగ్సు జరగడం లేదు. వైట్ కార్డుల మీద 18 లీటర్ల కంటే ఎక్కువ ఇవ్వడం లేదు. సిలిండరు ఉన్న పేద వారికి 3 లీటర్ల కంటె మించి కిరోసిన్ ఇవ్వడం లేదు. గ్యాస్ కొనలేని పరిస్థితిలో ఉంది. ధరలు పెరిగాయి. ఈ విషయాలను ఆలోచించాలని కోరుతున్నాను. 1977లో జనతా పార్టీ గవర్నమెంటు వచ్చినపుడు రేషను తొలగించామని, ఓపెన్ మార్కెట్ అయిపోయిందని, ఎవరు ఎంతైనా కొనుక్కోవచ్చునని చెప్పారు. ఇదేమి దురదృష్టమో గాని, కాంగ్రెసు పార్టీ ఎప్పుడు అధికారం లోకి వచ్చినా క్యూలు, నల్లధరల మార్కెట్లు వస్తాయి. దీనిని ఆలోచన చేయాలి. వేర్‌హౌస్‌లలో ఫుడ్ స్టాక్సు ఉన్నాయి. ఎమ్ఆర్‌పి ఎక్కడా ఉపయోగించడం లేదు. ఆ ప్రకారంగా ధరలు ఇవ్వడం లేదు. సామాన్యుని వెన్ను విరిచే విధంగా ఉన్నాయి.

కమ్యూనిస్టు పార్టీ మిత్రులు, నోముల నరసింహయ్య గారు చెప్పారు. పెట్రోలు, డీసిలు, ఎల్పిజి విషయంలో మన్మోహన్ సింగు గారు చెప్పారు, మేము వామ పక్షాలతో మాట్లాడేమని చెప్పారు. కాని కమ్యూనిస్టులు లోపల సరే అంటారు, బయటకు వచ్చి వేరేగా చెబుతారు.

اندر آ کے ہرا جھنڈا - باہر آ کے لال جھنڈا

ధరల పెంపుకు లోపల పచ్చ జెండా ఊపి, బయటకు వచ్చి ఎర్ర జెండా చూపిస్తారు ఈ కమ్యూనిస్టు వారు. ధరల పెంపుదల విషయంలో నిజానికి చిత్తశుద్ధితో వ్యవహరించవలసిన అవసరం ఉంది. ఇందిరమ్మ రాజ్యం అంటే, ధరలు పెంచే రాజ్యం కాదని చెప్పాల్సిన పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి : అధ్యక్షా, ధరలు ఎందుకు రెయిజ్ అయ్యాయో అన్నది గవర్నమెంటు ఖచ్చితంగా చెప్పింది. ఎలక్షనును దృష్టిలో పెట్టుకుని బీజేపీ లెడ్ గవర్నమెంటు అక్కడ ఒక సంవత్సరం నుంచి ధరలు పెంచలేదు కాబట్టి ఇప్పుడిలా జరిగింది. టోటల్‌గా పెరిగిన దానికి మీరు రెస్పాన్సిబుల్. మాకు ఏమీ సంబంధం లేదు. 6 నెలలు అయింది మేము అధికారం లోకి వచ్చి.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, పాపం నా సోదరుడు కిషన్ రెడ్డి గారికి కమ్యూనిస్టు పార్టీ విషయం తెలిసి కూడా అంటున్నాడు. బయటకు ఒకటి, లోపల ఒకటి అనేది మాది కాదు. మాకు పరివారం లేదు. వారు పరివారంతో బ్రతుకుతున్నారు. పొద్దున్న ఒక యజ్ఞం, తర్వాత ఒక యజ్ఞం. నేను ఒకటే చెప్ప దలచుకున్నాను. అసలు ఈ ఆయిల్ కంపెనీలు అన్నింటికీ స్వేచ్ఛ నిచ్చిన పెద్దలు, దేశభక్తులు వాజ్‌పేయి గారు కాదా? మీకు ఇష్టం వచ్చినట్లు పెంచుకోడానికి మీకు ఇస్తున్నామని అంటే

బలపరచింది మీ ప్రతిపక్షాలు కాదా? వాస్తవాలు వదలి పెట్టి మాట్లాడితే ఎలా? వామ పక్షాలు ప్రజల పక్షాన నిలబడి పని చేస్తున్నాయి. ఈ రోజు యు.పి.ఎ. గవర్నమెంటుకు దిక్సూచిలా ఉంటున్నాయి. కాని ఎక్కడో మూసుకుని కూర్చోవడం కాదు. ఇప్పటి వరకూ మీకున్న పరిస్థితులలో చేసింది మీరు. తెహల్కాకు సంబంధించింది ఏమిటి? పెట్రోలు బంకులు ఎన్నిచ్చారు? ఎన్నో రోజులలో వారు తిన్నది, వీరు 4 ఏళ్లలో తిన్నారు. అసలు బీజేపీకి ఎజెండా ఉందా? ఫలానా అని, ఇందిరమ్మ ముచ్చట అని నేను చెప్పను. బీజేపీకి అసలు ఏం ఉంది? అయోధ్యలో గుడి కూల గొట్టి, తాంబాళాల్లో ఇటికలు పెట్టుకుని ఊరూరూ తిరిగి అయోధ్యలో గుడి కడతామని తిరుగుతున్నారు. కడితే మళ్లీ రామేమో అని మళ్లీ తిరుగుతున్నారు. వెనకటికి ఒక కథ ఉంది. ఏమయ్యా, ఇలా తిరుగుతున్నావు? అని అడిగితే, చద్దామని తిరిగితే తోడు దొరకడం లేదు అన్నాట్ట. ఒకడు తోడు దొరికేడు. అతడు బావిలోకి దూకేడు. నేను మాత్రం మళ్లీ వచ్చాను అన్నాట్ట. అలా వుంది వీరి పని. అసలు బీజేపీకి పుట్టగతులు లేకుండా పోయింది కమ్యూనిస్టుల వల్లనే. ఈవేళ యు.పి.లో మీరు చేసిన నిర్వాకం వల్లనే సఫ్దర్ అజ్మీని కిరాతకంగా నాశనం చేసి, చంపితే వీధి నాటకాలు ప్రతి సంవత్సరం అవుతూ వుంటే మీ భాగవతం బయట పడుతోంది. అధ్యక్షా, వారు అధికారానికి ఎంత దూరం పోయారో చూడండి. ఆంధ్రలో వారి పరిస్థితి ఏమిటి? కేరళలో ఏమిటి? బెంగాల్లో అడ్రసు లేకుండా పోయారు. కమ్యూనిస్టులు ఉన్నందు వల్లనే వారికీ పరిస్థితి. ఆరెస్సెస్ వారి ఆక్రోశం చూడండి. వారు దేశ భక్తులు. గాంధీని ఎవరు చంపేరు? ఆరెస్సెస్ కార్యకర్తలు కాదా? కథలు చెప్పుకుని తిరుగుతున్నారు. దయచేసి కిషన్ రెడ్డి గారిని ఆ మాటలు అనవద్దని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను చర్చకు సిద్ధంగా ఉన్నాను. లేని ఆరోపణలు చేశారు. కమ్యూనిస్టు పార్టీలు సిద్ధంగా ఉన్నాయా చర్చకు?

శ్రీ పి. శశిధర రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ధరల పెరుగుదల విషయంలో బీజేపీ, తర్వాత టీడీపి విషయానికి వస్తే మొత్తం 9 సంవత్సరాలు టీడీపీ వారు ఒక వైపు, 5 సంవత్సరాలు బీజేపీ వారు ఎన్‌డిఎలో మరోవైపు ఉండి, ధరల పెరుగుదల గురించి మాట్లాడుతున్నారంటే ఇంతకంటే హాస్యాస్పదమైన విషయం ఏమిటుంటుంది? మనకు తెలుసు, పప్పు, ఉప్పు, కారం, అల్లమిల్లి గడ్డ, సోపు, అగ్గిపెట్టె, మహిళలు వేసుకునే గాజులు, పెట్టుకునే బొట్టు, కట్టుకునే చీర వీటన్నిటి ధరలూ పెంచిన ఘనత ఆ ప్రభుత్వాని దని చెప్పక తప్పదు. మీకు తెలుసు, 1955లో నిత్యావసర వస్తువుల చట్టం అమలు లోకి వచ్చింది. దాదాపు 57 సరుకులను నిత్యావసర వస్తువులుగా ప్రకటించిన విషయం గుర్తు చేస్తూ, గత ఎన్‌డిఎ ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ మరియు దాని యొక్క ఎలెయెన్సు పార్టీలు ఫిబ్రవరి, 2002లో అదే విధంగా జూన్, 2003లో సరుకులను నిల్వ చేసేందుకు ఎటువంటి లైసెన్సు పొందనవసరం లేదని బిల్లు తెచ్చి తద్వారా పేద ప్రజల నిత్యావసర వస్తువులను బ్లాక్ మార్కెట్‌లో నిల్వ చేసుకునే విధంగా చట్టం తెచ్చింది మీరు కాదా? ఆ లైసెన్సును ఎందుకు తొలగించారు? ఇంతకు ముందు మంత్రి గారు చెప్పారు. ధరల విషయంలో గత ప్రభుత్వం యొక్క నిర్వాకం వల్లనే ధరలు ఈ విధంగా పెరిగాయి. మొన్న మొన్ననే 7 నెలల 5 రోజు క్రితమే ఈ ప్రభుత్వం వచ్చి, ఇప్పుడిప్పుడే ఈ ప్రభుత్వం పేద ప్రజలకు సంబంధించి అనేక చర్యల విషయంలో ఖచ్చితంగా పట్టించుకుంటూ, సోదరీమణి ఇందిరమ్మ తల్లి వచ్చింది నూటికి నూరు శాతం చాకలి, మంగలి, కమ్మరి, కుమ్మరి, వడ్ల, వడ్రంగి, మున్నూరు, మూత్రాసి, బెస్త, గౌడ, హరిజన, గిరిజన, ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం వచ్చిన ఇందిరమ్మ రాజ్యం ఇది. దీనిలో నూటికి నూరు శాతం పేద బడుగు వర్గాలకు, మైనారిటీలకు, అందరకూ ఖచ్చితంగా భద్రతతో బాటు అనేక విషయాలలో నూటికి నూరు శాతం కష్టపడి, ఈ ప్రభుత్వం ఖచ్చితంగా భద్రత కల్పిస్తుందని గుర్తు చేస్తున్నాను. గ్యాస్ పెట్రోలు విషయానికి వస్తే, గల్లీ గల్లీకి పెట్రోలు పంపులను ఇచ్చిన ఘనత గత ప్రభుత్వ నిర్వాకం కాదా అని ప్రశ్నిస్తూ ముగిస్తున్నాను.
మ.2.20

అధ్యక్షా, ఈ అసెంబ్లీ భవనంలో సెల్ ఫోన్స్ మ్రోగకుండా జామర్స్ ఎలా పెట్టారో అదేవిధంగా లొల్లిపెట్టే వారి నోళ్లకు జామర్స్ పెడితేతప్ప బ్రతకలేము. సభ జరగదు.

( ఇంటరప్షన్స్)

నేను మాట్లాడుతూ వుంటే వాళ్లు లొల్లి చేస్తున్నారండీ.

ఎన్నాళ్లింకెన్నాళ్లీ లొల్లి ? టిడిపి లొల్లి
ఇట్లయితే రాజ్యం వస్తుందా? మీ బాబుకు మళ్లీ??

అడుగడుగున అడ్డుతగిలి కయ్యానికి కాలుదువ్వి
సభ జరుగకుండా జేసి సిగపట్లకు రంకెలు వేసి
పెడబొబ్బలు పెట్టుతున్నారో పచ్చంగీవాళ్లు
స్పీకర్‌ను చుట్టుముడుతుండ్రో – ప్రతిరోజు వీళ్లు
ప్రజలు చూస్తున్నారు.

అధికారం దక్కాలేదని అందలాలు ఎక్కలేదని
అక్కసుతో కక్షగట్టి అరుపులతో ఉరకలు పెట్టి
అందరినీ రెచ్చాగొడుతుండ్రో – మా దయకరన్న
అగ్గిలో గుగ్గిలమైతుండె నాగం జెనన్న

పల్లెపల్లెలో ప్రజలు లొల్లిజేసేటి వాళ్లను
బుల్లి తెరలల్లో చూసి పళ్లన్నీ పటపట కొరికి
నిలదీసి అడుగుతమంటుండ్రే – ప్రజలంత కలిసి
ఒళ్లంతా పునుకుతమంటండ్రే తమ పల్లెకు వస్తే
దుమ్మంతా దులుపుతమంటుండ్రే అయ్యా స్పీకర్‌గారు ఈ సభలో

తెన్నేటి సుందరయ్య గోపాల కృష్ణయ్య
ఆ తరిమెల నాగిరెడ్డి మన మర్రి చెన్నారెడ్డి
వాగ్ధాటితో సమరం చేశాడే ఈ శాసనసభలో మన జైపాల్‌రెడ్డి
విలువైన చర్చలు జరిపారే ఈ శాసనసభలో

ఈ చట్టసభలో ఏమిటండీ ఈ లొల్లి? ఇప్పుడు నిత్యావసర వస్తువుల ధరలను గురించి శ్రీమతి అరుణ గారు కొన్ని వివరాలు అడిగారు. ధరలు ఇట్లా పెరిగాయి, అట్లా పెరిగాయి అని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోల్, డీజిల్, క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గిన తరువాత కూడా ఎందుకు పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి అని వారు అడిగారు.నేను అంటున్నాను. ఈరోజు ఈయన ముఖ్యమంత్రిగా వున్నారు. రేపు యింకొకరు ఎవరైనా వస్తారు. నేను ఏమంటున్నానంటే మంచి జరిగిన నాడు మెచ్చుకోవాలి. చెడు జరుగుతే విమర్శించాలి. పిడుక్కు బియ్యానికి ఒకటే మంత్రమా? ఇది జరగలేదు, అది జరగ లేదని మాట్లాడుతున్నారు. ఏదయినా మేలు జరిగితే మంచిదని చెప్పాలి. ఎడ్లు చచ్చింది లెక్క చెబుతున్నారు కాని వడ్లు ఎన్ని పండించారో రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఆ లెక్క చెప్పరు. ఎడ్లు చచ్చిన లెక్కలు కాదు వడ్లు పండించిన లెక్కలు చెప్పాలి. నేను మిమ్ములను అడుగుతున్నాను. రెండు రూపాయలకు కిలో బియ్యం యిస్తామన్నారు మీ రాజ్యంలో. ఎందుకు రేట్లు పెంచారండీ

మీరు ?మీరు మద్యనిషేధానికి సంబంధించి ఏమి అన్నారంటే, ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది కనుక ప్రజలు పన్నులు భరించక తప్పదు అని పన్నులు వేశారు. మద్యనిషేధం సగం తీసివేశారు. మద్యనిషేధం సగం తగ్గింది. కానీ పెంచిన పన్నులు తగ్గించారా? పన్నులు ఎందుకు తగ్గించలేదండీ మీరు? అప్పుడు ధరలు పెరగలేదా? కంపేరిటివ్‌గా మంత్రిగారు చెప్పారు. మీ లెక్కలు ఎక్కడివో నాకు తెలియదు. మంత్రిగారి లెక్కలు చూస్తే కొన్ని వస్తువుల ధరలు పోయిన డిసెంబర్‌కు, ఈ డిసెంబర్‌కు తగ్గిన విషయాలు, కొన్ని ధరలు పెరిగిన విషయాలు వున్నాయి. కొన్ని వస్తువుల ధరలు పెరిగిన విషయం, వాస్తవాలను వారు ఒప్పుకున్నారు. తగ్గిన ధరల విషయంలో ఏమైనా మెచ్చుకున్నారా? ఆహా . పెరిగిన వస్తువుల ధరలు చూపించి తిడుతున్నారు.నేను మనవిచేసేది ఏమంటే, ఉత్పత్తిదారునికి, వినియోగదారునికి మధ్య ధరల వ్యత్యాసం విపరీతంగా పెరుగుతోంది. సాధ్యమైనంతవరకు ఈ అగాధాన్ని తొలగించడానికి ప్రభుత్వపరంగా సరియగు చర్యలు గైకొనవలసిందిగా కోరుతున్నాను. చింతపండు – దక్షిణాదిలో మనం తిన్నంత చింతపండు ప్రపంచంలో ఎవరూ తినరు. మనం చింతపండు, చింతపులుసు బాగా తింటాము గనుక లెక్కలు బాగా చేస్తామని మిగతా వారి విశ్వాసం . చింతపండు వాడకం వల్ల క్యాన్సర్ రోగాలు రావు. మేము తెలంగాణా పల్లెల్లో తినేది పచ్చిపులుసు, చింతకాయ తొక్కు. కాబట్టి చింతపండు అనేది అతి సామాన్యునికి సంబంధించిన అంశం . అందులోను యిప్పుడు ధర బాగా పెరిగింది. చింతపండు ధర పెరిగిన మాట వాస్తవమని మంత్రిగారు చెప్పారు. చించపండు ధరలో బాగా పెరుగుదల కనబడింది. ఇతర రాష్ట్రాల నుండి బాగా ఎక్కువగా దిగుమతి చేసుకొని అయినా సామాన్యునికి కావలసిన చింతపండు ధర పెరగకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఈ దేశంలో పేదలకు ప్రొటీన్స్ ఏమున్నాయి పప్పు తప్ప . పేదవాడు ప్రొటీన్స్ కొనుక్కొని తినడు. పప్పే పేదవాని ప్రొటీన్. పప్పు విషయంలో కూడా పోయిన డిసెంబర్‌కు, ఈ డిసెంబర్‌కు ధరలో కొద్దిగా వ్యత్యాసం వుంది. ఈ డిసెంబర్‌లో ధర కొద్దిగా పెరిగింది. దీన్ని అనుసంధానం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. నేను ఒక విషయం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. వాస్తవంగా గ్యాస్ నూనెకు కూడా కొంత యిబ్బంది అవుతోంది. గ్యాస్ నూనె కోటా పెంచడానికి తప్పకుండా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. మంచి జరుగుతే మెచ్చుకోండి, చెడు జరుగుతే విమర్శించండి, తప్పు లేదు. కిషన్ రెడ్డి చెబుతున్నారు ' మేము అట్లా చేశాము. మేము యిట్లా చేశాము ' అని . ' ఫీల్ గుడ్' అన్నారు, అది గాడిద గుడ్డు అయింది. ఏమయింది? ఫీల్ గుడ్ అన్నది కాస్తా గాడిద గుడ్డయ్యింది. ఉన్న దాన్ని ముండమోపినారు మీరు. నిజంగా మీరు మంచి చేస్తే ఎందుకు మిమ్ములను ఓడించారు? మిమ్ములను ఓడించారు. మీ సోపతికి వస్తే వారిని కూడా ఓడించారు. కాబట్టి నేననేది ఏమంటే ప్రభుత్వానికి మంచి సూచనలు చేయండి. కరెంటు బిల్స్ కోట్లాది రూపాయలవి మాఫీ అయినాయి. కోట్లాది రైతులకు లాభం చేకూరింది. ఒక్కసారయినా మెచ్చుకున్నారా మీరు? మంచి జరుగుతే మెచ్చుకుందాము, చెడును విమర్శిద్దాము. అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు మధ్య వున్న ఆ కాస్త తేడాను తగ్గించండని కోరుతున్నాను.

డాక్టర్ జి. విజయరామారావు: అధ్యక్షా, నేటి చర్చలో గౌరవ శాసనసభ్యురాలు అరుణగారు, గాదె వెంకటరెడ్డి గారు, నోముల నర్సింహయ్య గారు, ఇంకా చాలామంది సభ్యులు మాట్లాడారు. ధరల పెరుగుదలకు గల కారణాలను బహిర్గతం చేయాలని, ధరల పెరుగుదలను కంట్రోల్ చేయాలని కోరారు. అధ్యక్షా, తమ ద్వారా వారికి మనవి చేస్తున్నాను. ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, ఈ మధ్య కాలంలో ఏ రూపంలో, ఎక్కడా కొత్త ట్యాక్స్‌లు వేయలేదు. ఇప్పటి ట్యాక్సేషన్ అంతా గత ప్రభుత్వం విధించిన ట్యాక్సేషన్ విధానమే. ఆ విధానాన్నే కొనసాగిస్తున్నాము. కొత్త ట్యాక్సులు వేయడం వల్ల అన్ని రకాల వస్తువులధరలు పెరిగాయని మాట్లాడడంలో వాస్తవం లేదని తమ ద్వారా వారికి మనవి చేస్తున్నాను. చర్చ సందర్భంగా చాలా విషయాలు మాట్లాడడం జరిగింది. అందులో నిర్మాణాత్మకమైన విషయాలను తప్పకుండా పరిగణనలోనికి తీసుకోవడం జరుగుతుంది. అధ్యక్షా, ఒక విషయం మీ ద్వారా మనవి చేయవలసిన అవసరం వుంది. ధరలు అన్ని రంగాలలో, అన్ని సరకులకు సంబంధించి పెరిగిన విషయం వాస్తవం కాదు. ప్రధానంగా మధ్యతరగతి వారు, పేదవారు వాడుతున్న కొన్ని సరకుల ధరలను మీ ముందు పెట్టదలచాను. 2004 జనవరిలో కందిపప్పు ధర రు. 27.57 పైసలు కాగా 1999లో రు. 30.41 . 1999 డిసెంబర్‌లో కందిపప్పు ధర రు. 25.24 కాగా ఇప్పుడు రు. 28.20 వున్నది. ఈ మధ్యకాలంలో వున్న వ్యత్యాసాన్ని గమనించండి సర్. కొన్ని

వస్తువుల ధరలు 1999 సంవత్సరపు ధరల కంటే తక్కువగా కూడా వున్నట్లు ధరల పట్టికను బట్టి తెలుస్తోంది. పేదవారు వాడే కామన్ రైస్ ధర 1999 జనవరిలో రు. 9.40 కాగా జనవరిం 2004లో రు. 9.90 . డిసెంబర్ 1999లో రు. 9.92 కాగా ఈ డిసెంబర్‌లో రు. 10.20 వుంది. గత సంవత్సరానికి, ఈ సంవత్సరానికి కూడా పోల్చి చూడవలసి వున్నది అధ్యక్షా.
మ.2.30

గత సంవత్సరం బియ్యం మొదటి రకం ధర జనవరి 2003లో రు.16.18 వుంటే, అది ఈ సంవత్సరం జనవరిలో తగ్గుముఖం పట్టింది. అట్లానే పోయిన సంవత్సరం డిసెంబర్‌లో రు.14.73 వుంటే, అది ఈ సంవత్సరం రు.14.81 వుంది. వ్యత్యాసం పెద్ద గణనీయంగా కనిపించడం లేదు. దీనికి తోడు, ఈ మధ్య చింతపండు ధర బాగా పెరిగిపోయింది. మార్కెట్‌లో అందుబాటులో లేదు. ఇది వాస్తవం. కారణం ఎవరి మీదనో వేయడం కాదు. గత సంవత్సరం చింతపండు ధర తక్కువగా వుంది. పోయిన సంవత్సరం దక్షిణ భారతదేశంలో చేపట్టిన రోడ్ల విస్తరణ కార్యక్రమాల కారణంగానూ, నేషనల్ హైవేస్‌ను విస్తరించే కారణంగానూ చాలా చోట్ల చింతచెట్లు కొట్టివేయబడ్డాయి. దానికి తోడు, పోయిన సంవత్సరం చింతపండు దిగుబడి తక్కువగా వుండడం వల్ల రేట్లు పెరిగాయి.

గత సంవత్సరం మే వరకూ వున్న చింతపండు ధర మీద దృష్టి కేంద్రీకరించాలి. ఈ ప్రాంతంలో చింతపండు ఉత్పత్తి కూడా తగ్గింది కాబట్టి దూర ప్రాంతాల నుంచీ, ఇతర రాష్ట్రాల నుంచీ కొనుగోలు చేసి జి.సి.సి. ద్వారా సప్లయ్ చేసి వుంటే ఈనాడు ఈ పరిస్థితి వుండేది కాదు. ఈ సంవత్సరం వున్న కరువును దృష్టిలో వుంచుకుని, రాబోయే సంవత్సరంలో జి.సి.సి.ల ద్వారా ఎక్కువ చింతపండును కొనుగోలు చేస్తాము. అంతే కాకుండా, ఎక్కడో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో వున్న గిడ్డంగులలో మనం స్టోర్ చేసుకుంటున్నాము. అందువల్ల రాబోయే కాలంలో తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలలో సమానంగా గిడ్డంగులను ఏర్పాటు చేసి, ఎక్కువ చింతపండును కొనుక్కొని అక్కడ భద్రపరుచుకుని కొరత వచ్చినపుడు అక్కడ నుంచి వాడుకునే విధంగా ప్రయత్నాలు చేస్తాము.

అధిక ధరలకు కారణం గౌరవ సభ్యులందరికీ తెలుసు, తెలుగుదేశం పార్టీ సభ్యులకు కూడా బాగా తెలుసు. గతంలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఆయిల్ కంపెనీల వారి 'అడ్మినిస్ట్రేటివ్ ప్రైస్ మెకానిజమ్' (ఎ.పి.ఎం.) కు అనుగుణంగా కిరసనాయిలు, పెట్రోలు ధరలు వుండేవి. ఇంపోర్ట్ ధర ఏదైనా కాని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నష్టాన్ని వారే భరించి, ఒకే మోతాదులో ఎల్.పి.జి., పెట్రోల్, కిరోసిన్ ధరలు వుండేలా ఒక విధి విధానం వుండే పరిస్థితి వుండేది. 2002-03లో వున్న కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని మార్చేసింది. ఎందుకు మార్చింది అంటే, అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్రోలియం ధరలు పెరుగుతున్న సందర్భంగా మనం ఎప్పటికప్పుడు ఈ ఉత్పత్తుల ధరలను పెంచుకోకపోతే, కేంద్ర ప్రభుత్వం పైన అధిక భారం పడుతుందనే ఉద్దేశ్యంతో దానిని మార్చేసి, కొత్త విధానాన్ని కనుక్కొంది.

ఎప్పుడైతే అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధర పెరుగుతుందో, తక్షణమే దేశంలో ఆయిల్ ప్రైసెస్ పెరగడం, తద్వారా రవాణా రంగంపైన అధికభారం పడడం, రవాణా చేయబడుతున్న అనేక వస్తువుల ధరలు పెరగడం మనం చూస్తున్నాము. ఇక్కడ ఇంకొక విషయాన్ని కూడా గమనించాలి. ధరల పెరుగుదలకు కారణం పెట్రోలియం ఉత్పత్తులలో పెరుగుదల. పెట్రోలియం ఉత్పత్తుల పెరుగుదలను నియంత్రించే విధి విధానం మన చేతిలో లేదు, అది కేంద్ర ప్రభుత్వం చేతిలో వుంది.

వారి హయాంలో 2002-03 సంవత్సరంలో ఒక చట్టం తీసుకొచ్చారు. 2002లో 11 సార్లు, 2003లో 12 సార్లు ఈ సంవత్సరంలో 4, 5 సార్లు రేట్లు పెంచారు. మన రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేని దాని గురించి ఎంత వరకూ ఆలోచిస్తాము ? ఇది గౌరవ సభ్యులందరికీ తెలుసు. నిత్యావసర వస్తువులైన బియ్యం, పప్పులు, నూనె వస్తువులు వంటి వాటి ధరలను

నియంత్రించడంలో మన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుంది. రాష్ట్రంలో దాదాపు 102 కేంద్రాలలో రోజువారీగా అందుబాటులో వున్న వస్తువుల ధరలను సమీక్షిస్తూ ఎప్పుడైనా ఏవైనా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతే, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ద్వారా అవసరమైతే ఆ సరుకులను కొనుగోలు చేసి, సబ్సిడైజ్ చేసి, సామాన్యులకు, వినియోగదారులకు సరసమైన ధరలకు అందించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా వుందని మనవి చేస్తున్నాను.

సభ్యులందరూ చాలా చక్కటి సలహాలు, సూచనలూ ఇచ్చారు. రేషన్ కార్డులు, కిరసనాయిలు గురించి చెప్పారు. ఎన్నికల సందర్భంగా, గతంలో 35 లక్షల తెల్ల రేషన్‌కార్డులు ఇచ్చారు. కాని దానికి సరిపోయే కిరసనాయిలు కోటాను కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకోలేదు. అట్లాసే దీపం పథకం క్రింద 27 లక్షల సిలెండర్లను ఇస్తే, ఒక్కొక్క సిలెండర్‌కు 5.5 లీటర్ల చొప్పున మొత్తం 20000 కిలో లీటర్ల కిరసనాయిల్‌ను కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. ఎన్నికలు అయిపోయిన తరువాత తెల్ల రేషన్‌కార్డుదారులు ప్రతి జిల్లాలో మాకు కిరసనాయిలు ఎప్పుడిస్తున్నారు, బియ్యం ఎప్పుడిస్తున్నారని ఆవేదనను వ్యక్తం చేస్తున్న కారణంగా, జిల్లా వ్యాప్తంగా అందుబాటులో వున్న కిరసనాయిలును రీ–ఆర్గనైజ్ చేసి, కొత్తగా ఇచ్చే రేషన్ కార్డుల వారికి గతంలో వున్న వారికి అందరికీ సమానంగా పంచే ప్రయత్నం చేయడం వల్ల కొంత కిరసనాయిలు ఆ జిల్లాకు సంబంధించిన కోటా వరకూ తగ్గు ముఖం పట్టిన మాట వాస్తవం.

దీనిని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిగారు ప్రధాన మంత్రి గారిని, కేంద్ర పెట్రోలియం శాఖా మంత్రి గారినీ రిక్వస్ట్ చేసారు. మా రాష్ట్రానికి ఇంకా 20000 కిలో లీటర్ల కిరసనాయిలు కావాలి, ప్రస్తుతం రాష్ట్రంలో వుండే తెల్ల రేషన్ కార్డుల వారికి అందరికీ, కిరసనాయిలు కొరత వుంది కాబట్టి ఎక్కువ కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్ధించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తగు విధంగా స్పందిస్తుందని ఎదురు చూస్తున్నాము. అది వచ్చిన తరువాత కిరసనాయిలు అందరికీ అందుబాటులో వుండేలా చూస్తామని మనవి చేస్తున్నాను.

ఇంకొక విషయం, కిరసనాయిలు కోటా ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క విధంగా వుంది, యూనిఫార్మ్‌గా లేదు. కిరసనాయిలు కోటా హైదరాబాదులో 19 లీటర్లు వుంటే, ఆదిలాబాదు జిల్లాలో ఒకే లీటర్ వుంది. కొన్ని జిల్లాలలో 7 లీటర్లు, కొన్ని జిల్లాలలో 10 లీటర్లు, కొన్ని జిల్లాలలో 19 లీటర్లు వుంది. అంత తీవ్రమైన తారతమ్యత వుంది, గందరగోళమైన పరిస్థితి వుంది. ఈ తక్కువ, ఎక్కువ ఎప్పటి నుంచో వుంది. దీనికి కారణం ఏమిటనేది చూస్తే, ఎప్పుడో 25, 30 సంవత్సరాల క్రితం కేటాయింపులు జరిగాయి. అవి ఆమోదయోగ్యంగా లేవు. రాష్ట్ర వ్యాప్తంగా యూనిఫార్మ్‌గా వుండవలసిన అవసరం వుంది. సభ్యులందరూ అనుమతిస్తే, రాష్ట్ర వ్యాప్తంగా యూనిఫార్మ్‌గా పేద వర్గాల వారికందరికీ, దారిద్ర్య రేఖకు దిగువన బ్రతికే కుటుంబాల వారికందరికీ సమానంగా కిరసనాయిలు పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో వున్నాము. అందుకు సభ ఆమోదం కావాలని కోరుతున్నాను.

రేషన్ కార్డుల గురించి అడిగారు. రేషన్ కార్డుల విషయంలో మేము నిర్ణయం తీసుకోలేదు, దాని గురించి బాగా ఆలోచిస్తున్నాము. రాష్ట్రంలో ఎవరైతే దారిద్ర్య రేఖకు దిగువన బ్రతికే కుటుంబాల వారికి, అర్హులైన కుటుంబాల వారికి తెల్ల రేషన్ కార్డులు కావాలని ఎదురు చూస్తున్న వారికి ప్రభుత్వం కార్డులు ఇవ్వాలని ఆలోచనతో వుంది.

మ.2.40

కొద్ది రోజుల్లో నిర్ణయం జరుగుతుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తుందనే అనుకుంటున్నాను. రెండు, మూడు నెలల్లో రేషన్‌కార్డ్ పంపిణీలో మిగిలిన వారికి, పేద వారికి ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది. సభ్యులంతా అనేక సమస్యలు లేవనెత్తి, వాటి పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని అంటూ, అనేక సూచనలు చేసినందుకు వారందరికి ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

( కాంగ్రెస్ పార్టీ వైపు నుండి కొందరు సభ్యులు సాడిస్ట్, సాడిస్ట్అని అనసాగారు )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు(కుప్పం)ః అధ్యక్షా, సభ్యులైతే చాలా హరీగా ఉన్నారు. నేను సాడిస్టో, ఎవరు సాడిస్టో ప్రజలు చెబుతారు. అందరికి తెలుసు. వీరు ఆనందంగా ఉంటే అందరూ ఆనందంగా ఉన్నారని అనుకుంటున్నారు, అది వాస్తవం కాదు. అవసరమయితే సాయంత్రం సభ పెట్టుకుందాము. మళ్లీ సమావేశమవుదాము.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డిః మనకు ఈ రోజు ఈవినింగ్ సెషన్ ఉంది. ఇప్పటికే దాదాపు మూడు గంటలవుతోంది. దయచేసి ముగించండి. 304 అరగంటలో పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పటికే మొదలు పెట్టి రెండు గంటలవుతోంది. దయచేసి ముగించమంటున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః మాకు అబ్జక్షన్ లేదు. మళ్లీ కావాలంటే తరువాత మాట్లాడతాను. వారు ఆకలిగా ఉన్నారు. వారంతా వెళ్లాలని అంటున్నారు. మళ్లీ సమావేశమవుదాము. తప్పు లేదు. క్లారిఫికేషన్ చాలా అవసరం. ఇది ముఖ్యమైన సబ్జక్ట్. వారికి హరీగా ఉంటే, వాయిదా వేయమనండి. మీళ్లీ కూర్చొని మాట్లాడదాము. సభను సాయంత్రానికి వాయిదా వేయమనండి.

శ్రీ కె. రోశయ్యః రామకృష్ణుడుగారు, దేవేందర్‌గౌడ్‌గారు ఉన్నప్పుడు బి.ఏ.సిలోఅనుకున్నాము. ఈ304ని అరగటంలో ముగించి తరువాత బిజినెస్ టేకప్ చేద్దామని అనుకున్నాము. వారినికానీ, ఎవరినీ తప్పు పట్టడానికి వీలు లేదు. కొంత ఆలస్యం అయింది. ఇప్పుడు కూడా నాలుగు గంటలకు ప్రభుత్వ బిజినెస్ ఉంది. శాసనసభ సమావేశం అయినప్పటి నుండి ఇప్పటి వరకూ ప్రభుత్వ బిల్లు ఒక్కటి కూడా టేకప్ చేయలేదు. ఇతరత్రా చర్చలు జరుగుతూ ఉంటే, అలాగే సర్దుకుంటూ ఉన్నాము. నా రిక్వెస్ట్ ఏమిటంటే, వారు ఏదయినా ఒకటి రెండు మాటలు అడిగితే ఫరవాలేదు.

( అంతరాయం )

కాదు, ఐదు మాటలు అడగమనండి.

( తెలుగు దేశం పార్టీ సభ్యులు శ్రీ ఇ. దయాకరరావు మాట్లాడసాగారు )

అటు వైపు నుండి దయాకరరావుగారు ఎందుకో, చంద్రబాబునాయుడుగారికి మాటలు మాట్లాడడం చేతకాదనుకొని ప్రాంప్టింగ్ చేస్తున్నారు. ఆ ప్రాంప్టింగ్ ఎందుకో? వారే మాట్లాడుతారు కదా. నా రిక్వెస్ట్ ఏమిటంటే, కనీసం ఈ బిజినెస్‌ని పూర్తి చేసి మళ్లీ నాలుగు గంటలకు ప్రభుత్వ బిజినెస్ టేకప్ చేయాలి. మళ్లీ సాయంత్రం ఇదే కంటిన్యూ చేద్దామంటే, ఇది ఇబ్బందికరంగా ఉంటుందనే మాట చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అటు వైపు కొంత మంది మంత్రులు తప్ప ఎవరూ లేరు. మళ్లీ నాలుగు గంటలకు అందరూ వస్తారేమో, అందరూ కలిసి మాట్లాడతారనే ఉద్దేశ్యంతో చెప్పాను. లెజిస్టేటివ్ అఫేర్స్ మినిస్టర్ రోశయ్యగారిని తమ ద్వారా కోరేదేమంటే, సాయంత్రం పెట్టుకుందామా, ఇప్పుడే పెట్టుకుందామా అని అంటున్నాను. ఎందుకంటే, ధరలు వారికి పట్టడం లేదు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మధ్య తరగతివారు ఇబ్బంది పడుతున్నారు. ఇది అన్నింటికన్నా ప్రధానమైన సమస్య. దీని మీద చర్చ జరగాలి. ఆ అవసరం ఉంది.

( శ్రీ నాయిని నరసింహారెడ్డిగారు మాట్లాడసాగారు )

నాయిని నరసింహారెడ్డిగారు బజార్లోకి వెళితే తెలుస్తుంది. సమావేశాలు సమస్యలు చర్చించడానికే. వారు బాగా ఆకలితో ఉన్నట్లు ఉన్నారు.

శ్రీ కె. రోశయ్యః నేను బిజినెస్ రెగ్యులేట్ చేసుకుందామని అన్నానేతప్ప ఈ సమస్య ప్రాధాన్యత తక్కువ, ప్రజలందరూ సుఖ సంతోషాలతో స్వర్గలోకంలో ఉన్నారని చెప్పడం లేదు. ఇబ్బందులు ఉన్నాయి ఉన్న ఇబ్బందులను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. వారు వారి పద్ధతిలో ప్రయత్నం చేశారు. కొన్ని విజయవంతంగా సాధించారు. కొన్ని చోట్ల ఫెయిల్యూర్, కొంత పాక్షికంగా కావచ్చు. ఇప్పుడున్న ప్రభుత్వం ధరలను నియంత్రించడం కోసం చేయవలసిన ప్రయత్నం చేస్తోంది. మంత్రిగారు వివరంగా చాలా చెప్పారు. ఇక చాలండి అనేవరకూ చెప్పారు. ఇంకా ఏదయినా ఎలిసిట్ చేయవలసిన సమాచారం ఉంటే మేము వారికి అడ్డు రావడం లేదు. దయచేసి బిజినెస్ రెగ్యులేట్ చేయడానికి వారిని కూడా ఆలోచన చేయమంటున్నాను. 7వ తేదీ నుండి సమావేశాలు ప్రారంభమయితే ఇప్పటి వరకూ కూడా బిల్స్ టేకప్ చేయ లేదు. మేము ఎప్పుడు కూడా ప్రభుత్వ బిజినెస్ సాయంత్రం కావాలని అడగలేదు. ఈ రోజు అందరూ కలిసి ఏకగ్రీవంగా అనుకున్నాము. సాయంత్రం నాలుగు గంటల నుండి ప్రభుత్వ బిజినెస్ చేసుకుందామని అనుకున్నాము. దానికి వారి సూచనలు చెప్పమనండి, అభ్యంతరం లేదు.

ఛైర్మన్ః క్లారిఫికేషన్ కావాలంటే అడగండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః చాలా తీవ్రంగా సమస్యలున్నాయి. ప్రతి ఒక్క కుటుంబం, మధ్య తరగతి కన్నా పేద వారు అను నిత్యం ఈ ధరల విషయంలోచాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాలంలో, చూస్తే, ఎప్పుడూలేని విధంగా ఇన్ఫ్లేషన్ రేట్ పెరిగింది. 8 శాతం కన్నా ఎక్కువ పెరిగి ఇప్పుడు 7.5 శాతానికి ఉంది. ప్రతీ దానిలోనూ ధరలు పెరుగుతూ ఉన్నాయి. ఈ ధరలు ఏ విధంగా పెరిగాయంటే, ఒకటి, రెండు ఇష్యూసే కాదు. చాలా సమస్యలున్నాయి. అన్నింటిలోనూ ప్రాముఖ్యమైనవి నిత్యావసర వస్తువులనే కాదు. దేశంలో, రాష్ట్రంలో ఏది చూసినా, స్టీల్ 100 శాతం పెరిగింది. బొగ్గు 16 శాతం పెరిగింది. చక్కెర క్వింటాల్ రు.9,500 నుండి రు.15,500లకు పెరిగింది. బియ్యం, పప్పు ధాన్యాలు తగ్గిందని చెప్పారు. వారి లెక్కలు కొన్ని కరెక్ట్ కాదని చెప్పారు. కూరగాయలతోసహా చాలా విషయాల్లో ధరలు పెరిగాయి. సర్వీస్ ట్యాక్స్ వేశారు. ఈనాడు 71 ఐటెమ్స్ మీద సర్వీస్ టాక్స్ ఉంది. అది కూడా 10 శాతం వేశారు. 8 నుండి 10 శాతం పెంచారు. ఆ విధంగా కొంత ఇబ్బంది అయింది. ఈవిధంగా రు.6,000 కోట్లు అదనంగా సర్వీస్ టాక్స్ వేశారు. ఎక్కడికక్కడ దీని వల్ల ట్రాన్స్పోర్ట్ పెరిగింది. లారీలు పెరిగాయి. ఇది క్యుములేటివ్ ఎఫెక్ట్. లారీల ఛార్జీలు పెరిగితే నిత్యావసర వస్తువులు పెరుగుతాయి. అన్ని ధరలు పెరిగే పరిస్థితి వస్తోంది. ఆ విధంగా చాలా సమస్యలు ఉన్నాయి. 71 సర్వీసులు, చివరకు ఎవరయినా, చిన్న ఫోటో తీయాలని ఫోటో స్టుడియో పెట్టుకున్నా పాత అకౌంట్స్ తీసి మొత్తం అంతా వేస్తున్నారు.

( అంతరాయం )

నేను ఎవరి గురించి మాట్లాడడం లేదు. నాకు తమరు మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. నన్ను వేరే వారు అనరాదు.

( అంతరాయం )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః ఇది తెలుగుదేశం పార్టీ ఆఫీసు కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః ఇది అసెంబ్లీ. ప్రజా సమస్య వేదిక. ప్రజాస్వామ్యం మీద మాట్లాడుతున్నాము. అన్నింటికన్నా ముఖ్యమైన సమస్య ధరల పెరుగుదల. ప్రతి ఒక మహిళ ధరలు పెరగడం వల్ల అను నిత్యం బాధపడుతున్నారు.

అటువంటి సమస్య మీద మాట్లాడుతూ ఉంటే, కాంగ్రెస్ పార్టీ తీరు పట్ల నేను నిరసన వ్యక్తపరుస్తున్నాను. వారికి దీని మీద ఇష్టం లేనట్లుగా ఉంది. వారికి శ్రద్ధ లేకపోతే పోవచ్చు. వారు 9 సంవత్సరాలు వినలేదు కాబట్టి ఇప్పుడు జరగొద్దు అంటే కరెక్ట్ కాదు. పప్పుధాన్యాల విషయానికివస్తే, ఈ రోజు అన్నీ కూడా పెరిగాయి. చక్కెర, చింతపండు ఎవరికి అందుబాటులో లేని విధంగా ధరలు పెరిగాయి. కందుల ధర 7 శాతం పెరిగింది. మినుములు 15 శాతం, చక్కెర ధర 15 శాతం పెరిగింది.
మ.2.50

మంత్రి గారు ధరలు పెరగలేదని అంటున్నారు.8.11.2004 న 134% చింతపండు రేటు పెంచడం జరిగింది. లీటర్ పెట్రోల్ పై కేంద్ర ప్రభుత్వం 23శాతం ఎక్సైజ్ పన్ను, రూ.6 లు సెస్‌గా వేస్తున్నారు. లీటరుకు రూ.1.50 పైసలు అభివృద్ధి పన్ను వేస్తున్నారు. 5శాతం విద్యా సెస్ వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 33.22శాతం సేల్స్ ట్యాక్స్ వేస్తోంది. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రేట్లు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు మీరు ఇంకా పెంచారు. పెరిగిన దాని వల్ల మీకు ఆదాయం వచ్చే పరిస్థితి వస్తుంది. కేంద్ర మంత్రి, కనీసం సేల్స్‌ట్యాక్స్ తగ్గించమని మీకు లెటర్స్ వ్రాశారు. మీకు తగ్గించే ఆలోచన ఉందా? డీజిల్‌లో కేంద్రం వాటా పది శాతం, ఎక్సైజ్ పన్ను పేరిట, లీటరుకు రూ.1.50 పైసలు సెస్ గానూ, 5శాతం విద్యా పన్నుగాను, 22.33శాతం సేల్స్ ట్యాక్స్ గా ఉంది. ఈనాడు, గ్యాస్ విషయంలో 8శాతం సేల్స్‌ట్యాక్స్ ఉందని ఎన్నికల ముందు మీరు చెప్పారు. రాష్ట్రంలో 88 లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఉన్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం పేద వారికి 22 లక్షల వంట గ్యాస్ కనెక్షన్స్‌ని ఇచ్చింది. దీని వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయి. పేద వారి ఆరోగ్యం బాగుపడి, ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్ట్ అవుతుంది. ఈ రోజు 27 లక్షల గ్యాస్ కనెక్షన్స్ ఇస్తే, రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం, కేంద్రంలో ఎన్.డి.ఏ. ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే, గ్యాస్ ధరలు, పెట్రోలు ధరలు పెరుగుతాయని లేఖలు వ్రాశారు. ఆ లేఖలోనే, మేము అధికారంలోకి వస్తే, అవసరమైతే సిలండరు ధరను వంద రూపాయాలు తగ్గిస్తామని కూడా మీరు చెప్పారు. సేల్స్ ట్యాక్స్ తగ్గిస్తామని చెప్పారు. ఈ రోజు మీరు అధికారంలోకి వచ్చారు. మీరు చేశారా? ఆ రోజు గ్యాస్ ధర రూ.267లు ఉంటే, నేడు అది రూ.308లకు పెరిగింది. మీరు తగ్గించే అలోచన చేస్తున్నారా? రాష్ట్రంలో మహిళలు వంట గ్యాస్ వాడడం లేదు. వంట చెరకు వాడుకొనే పరిస్థితి కల్పించారు. దీనికి ప్రధాన కారణం ధరలు పెరగడమే అని తెలియజేస్తున్నాను. కిరోసిన్ దొరక్క పోవడం వల్ల మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు, నష్టపోతున్నారు. దీని విషయంలో డెసిషన్ తీసుకోంటారా ? చెప్పాలి.

'రైతు బజార్ల' విషయమై మంత్రి గారు డబ్బు ఎక్కువగా ఖర్చౌతోందని, ప్రయివేటైజేషన్ చేస్తామని చెప్పారు. రైతు బజార్ల ఏర్పాటు యొక్క ముఖ్యోద్ధేశాన్ని మీరు అర్థం చేసుకోవాలి. రైతులు పండించిన పంటలు నేరుగా రైతు బజారులో అమ్మితే, దళారుల వ్యవస్థ పోయి, ధరలు తగ్గి, వినియోగదారునికి లాభం ఉంటుంది. అందుకే మేము రైతు బజార్లను ఏర్పాటు చేశాము. 'మార్కెట్ ఇంట్రవెన్షన్ స్కీమ్' క్రింద వంద కోట్ల రూపాయలను మేము బడ్జెటులో పెట్టాము. సంవత్సరం చివర, డిసెంబరు మాసం లో మనం ఉన్నాము. మీరు మార్కెట్ ఇంట్రవెన్షన్ స్కీమ్‌లో ఎంత ఖర్చు చేశారు. ఏమైనా వస్తువులు కొన్నారా? ఏదైనా అమ్మారా? ఎంత డబ్బు ఖర్చు చేశారు. మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, దాదాపు 91/2 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఆయన ఉన్నారు. సభ జరిగే తీరు ఆయనకు తెలియంది కాదు. రూల్ 304 క్రింద, ఏ పార్టీలైతే నోటీస్‌లు ఇస్తాయో వారు మాట్లాడతారు. మంత్రిగారు రిప్లయ్ ఇచ్చిన తరువాత, క్లారిఫికేషన్స్ చేశారు. వారి పార్టీ తరఫున వారి సభ్యురాలు మాట్లాడారు. ఆమె మాట్లాడిన విషయాలే ఈయన మాట్లాడుతున్నారు. కొత్త అంశం ఒక్కటి కూడా లేదు. మళ్లీ ఉపన్యాసం ఇస్తున్నారు. He is trying to dictate terms to us, Sir. అది మంచిది కాదు. ఇది ఎన్.టి.ఆర్. ట్రస్ట్ భవన్ కాదు. తెలుగుదేశం పార్టీ ఆఫీస్ కాదు. దయచేసి........

..

(అంతరాయం)

అధ్యక్షా, రైతు బజార్ల గురించి చెప్పారు. పత్రికల్లో, వివిధ క్యాప్షన్స్‌తో వివిధ రకాలుగా వార్తలు వస్తుంటాయి. వారికి ఎవరు చెప్పారో నాకు అర్ధం కావడం లేదు. ఇటీవల, ముఖ్యమంత్రి గారు రైతు బజార్ల పనితీరుని సమీక్షించడం జరిగింది. 97 రైతు బజార్లు బాగా పనిచేస్తున్నాయి. వాటిని మరింత స్ట్రెంథెన్ చేయాలని, సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించాము. అలాగే క్రొత్తగా మూడు రైతు బజార్లను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలు వచ్చాయి. అవి చేయాలని నిర్ణయించడం జరిగింది. 7 రైతు బజార్లు ఊరికి దూరంగా ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ యాక్టివిటీ సరిగా లేదు. అక్కడికి ఎవరూ వెళ్లడం లేదని అధికారులు మా దృష్టికి తెచ్చారు. వాటిని పరిశీలించి, మూసేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. What is wrong in it? దీన్ని తప్పు పట్టాల్సిన అవసరం లేదు.

మేము, అధికారం వీరికి అప్పగించే ముందు, 1995లో లీటరు కిరోసిన్ ధర మూడు రూపాయలుగా ఉంటే, వీరు అధికారంలో ఉన్నప్పుడు 300శాతం పెంచారు. పెట్రోల్ రేటు 1995లో లీటరుకి రూ.20ల ధర ఉంటే, వీరు దిగిపోయేటప్పుడు రూ.40లు ఉంది. అంటే వంద శాతం పెంచారు. డీజిల్ లీటరుకి రూ.8.00 లు 1995లో ఉంటే, వీరు దిగిపోయేనాటికి రూ.108లు ఉంది. అంటే 300శాతం పెంచారు. ఈ ఆరు నెలల కాలంలో చాలా భయంకరంగా రేట్లు పెరిగినట్లు చెపుతున్నారు. వీరికి మాట్లాడడానికి ఇస్యూస్ లేవు. టి. డి.ఎల్.పి.లో ప్రత్యామ్నాయంగా ఇంకెవరు మట్లాడేవారు లేరా అని అడుగుతున్నాను. మీరే ఆలోచన చేయండి. ఆయన అడిగిన దాంట్లో కొత్త అంశాలేమీ లేవు. ఇంతకు ముందే మంత్రి గారు అన్నిటికి సమాధానం చెప్పారు. I request you to close the House.

SRI AKBARUDDIN OWAISI : There are different rates of Sales Tax. It is about 30.55% on Petrol, 19.33% on LPG, 16% on Diesel and 8% on Kerosene. The Hon'ble Minister has not given answer. Is the Government going to reduce the Sales Tax because on comparison the Sales Tax in Andhra Pradesh is on higher side. 30.55% in Andhra Pradesh. In Kerala it is 30% and in Tamil Nadu it is 28%. In Maharastra it is 30%. Is the Government going to reduce the Sales Tax or not. Let them say yes or no. If they reduce the Sales Tax then prices come down.

డా. జి. విజయరామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, నేను చదివిన ధరల గురించి, ఇన్‌ఫ్లేషన్ రేటు గురించి చెప్పారు. నేను చదివిన ధరల్లో వాస్తవాలు లేవని అన్నారు. నేను చదివిన అంకెలు, వారు చదివిన అంకెలు, ఆ డిపార్ట్‌మెంట్ వారి నుండే వచ్చి ఉంటాయి. ఆ అంకెలను నాకుగా నేను తయారు చేయలేదు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో, నియమించిన అధికారుల ద్వారానే సమాచారం వచ్చింది. ప్రభుత్వం అందించిన లెఖ్ఖలు, అధికార యంత్రాంగం ఇచ్చిన లెక్కల వివరాలు తప్పా. నాకుగా నేను కల్పించ లేదు. ఈ మధ్య సర్వీసు ట్యాక్స్ పెట్టడం వల్లే, రేటు పెరిగిం దని అన్నారు. అది వాస్తవం కాదు. గత కేంద్ర ప్రభుత్వం, మీరు అధికారంలో ఉన్నప్పుడు, మీ సలహాల ప్రకారం మీరు ఇచ్చిన గైడెన్స్ ప్రకారంగానే సర్వీస్ ట్యాక్స్ పెట్టబడింది. దీని వల్ల సరకుల రేటు పెరిగింది. ఈ మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్ర ప్రభుత్వం గానీ సర్వీస్ ట్యాక్స్ ఎక్కడా ప్రవేశపెట్టలేదు. దాని వల్ల ధరలు నిన్న, ఈ రోజు పెరిగాయని అనడంలో వాస్తవం లేదు.
మ. 3.00

The rates are hiked in accordance with or as per the inflation overall India and the world as a whole. సార్ , ఇది ఇన్‌ఫ్లేషన్ అంతర్జాతీయ మార్కెటులో క్రూడ్ ఆయిల్ రేటు పెరుగుతున్న విధంగా , నిన్న మొన్న ఇరాక్ యుద్ధం సందర్భంగా ఈ ఆయిల్ సంక్షోభం వచ్చింది. ప్రొడక్షన్ తగ్గించారు. దాని వల్ల అంతర్జాతీయంగా అన్ని దేశాలకూ ఈ సమస్య వచ్చే ఉంటుంది. మనం ఆయిల్ రోడ్డు రవాణా రంగంలో చార్జీలు పెరగడం వల్ల ఇక్కడ కూడా చార్జీలు పెరిగే అవకాశం ఉంది. ఇన్‌ఫ్లేషన్ కూడా అంతర్జాతీయ రంగంలో క్రూడ్ ఆయిల్ రేటు పెరుగుదల మూలంగా ఏర్పడింది. క్రూడ్ ఆయిల్ రేటు పెరుగుదల మూలంగా ఇన్‌ఫ్లేషన్ రేటు పెరిగే అవకాశం ఉంది. ఈ సభలో కానీ ఇక్కడ ఎగ్జిక్యూటివ్ బాడీ గానీ

ఈ శాసన సభల కంట్రోలులో లేని అంశాలను ఇక్కడ లేవనెత్తి బాబు గారు సమాధానం చెప్పమంటే ఇది ఎలా సాధ్యం అవుతుంది? వారికి ఈ విషయాలు తెలియనివి కావు. వారు చాలా సీనియర్ మోస్ట్ , 9 సంవత్సరాలు పరిపాలించిన ముఖ్యమంత్రి గారికి ఈ అంశం మీద , ఈ సభ, లేదా ఈ రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోకి దీనిని ఎలా తీసుకురాగలుగుతుంది? నిర్ణయం, అధికారం అది చేయగలుగుతుంది తెలియదా? విధివిధానాలు, నిర్ణయాలు అనేది మీకు తెలియనివి కాదు. అన్నీ కూడా గతంలో చేయబడ్డ నిర్ణయించబడిన విధివిధానలకు అనుకూ లంగానే ఇప్పుడు ఉన్న ఇన్ఫ్లేషన్ రేటు, ఇప్పుడు ఉన్న ధరలు గత విధానానికి అనుకూలంగానే పెరిగాయని సభ్యులకు మనవి చేస్తున్నాను.

గౌరవ సభ్యులు అగ్బరుద్దీన్ ఒవైసీ గారు హెసిటేట్ చేస్తున్నారు. వారికి మన రాష్ట్రంలోనే ఎక్కువ టాక్సేషన్ ఉందా అని , సేల్స్ టాక్స్ ఎక్కువ ఉందాని , చుట్టు ప్రక్కల రాష్ట్రాలలో ఎలా ఉందని వారు చెప్పమని నన్ను అడుగుతున్నారు. సేల్స్ ట్యాక్స్ నిజంగా మన రాష్ట్రంలో లాగానే వేరే రాష్ట్రాలలో కూడా ఉంది. మన వద్ద రూ. 43.63 లు, చెన్నైలో రూ. 42.51, త్రివేండ్రంలో రూ. 42.11, బెంగుళూరులో రూ. 45.51 అంటే మనకంటే ఎక్కువే ఉంది. అలాగే పాండిచ్చేరీలో రూ. 3754 , మహారాష్ట్రలో రూ.44.49, ట్యాక్స్ ఉంది. ఈ విధంగా అనేక రాష్ట్రాలలో వేరియేషన్ ఉంది. ఇది కూడా ట్యాక్సేషన్ విధివిధానం కూడా , ఈ పద్ధతి అయినా నిన్న మొన్న వచ్చింది కాదు. గంతంలో వారు ఇంపోజ్ చేసిందే. అందువల్ల అదే విధంగా ఉంది. ఇది నిన్న మొన్న మేము ప్రవేశ పెట్టిన ట్యాక్సేషన్ కాదు. ఇది టిడిపి, ఎన్‌డిఏ వారి పద్ధతే అని , వారు ఇచ్చిన ట్యాక్సేషన్ పద్ధతేనని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 4.30 P.M today.

(The House then adjourned at 3.03 P.M to meet again at 4.30 P.M on the same day.)

(The House re-assembled at 4.30 p.m., with Panel Chairman, Sri C.Narsi Reddy in the Chair)

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2004, ఆంధ్రప్రదేశ్ వేతనాలు, పింఛను చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు

SRI K.ROSAIAH, MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS: Sir, on behalf of Hon'ble Chief Minister, I beg to move:

"That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2004 be taken into consideration."

CHAIRMAN: Motion moved.

శ్రీ కె. రోశయ్య: ఈ బిల్లు పెద్దగా చర్చించవలసింది కాదు. చాలా కాలంగా మాజి ఎంఎల్ఏలు అందరికి కూడ చాల తక్కువ పెన్షన్ ఇస్తున్నాము. దుర్భరమైన పరిస్థితులు గడుపుతున్నటువంటి వారు చాలా మంది ఉన్నారు. కనుక పెన్షన్ పెంచాలనే కోరిక మాజి ఎంఎల్ఏ దగ్గర నుంచే కాకుండా ప్రస్తుత శాసన సభ్యులు కూడా ఏదో ఒక రోజు మాజీలు అవుతాము కాబట్టి అందరు కూడా ఈ రకమైన కోర్కెలు వెలిబుచ్చుతూ వచ్చారు. ఇది చాలా కాలంగా చర్చల్లో ఉన్నది కాబట్టి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఇది వరలో ఒక సంవత్సరం శాసనసభ్యుడిగా వుంటే 200 రూపాయలు, రెండు సంవత్సరాలు శాసన సభ్యుడిగా వుంటే 400 రూపాయలు పెన్షన్ ఇచ్చే వారు. మ్యాగ్జిమమ్ లిమిట్ ఎన్ని సంవత్సరాలు ఉన్నా కూడా 2 వేల రూపాయలు ఉండేది. అలాంటి దానిని ఇప్పుడు ఒక టర్మ్ అంటే 5 సంవత్సరాలు కాని లేదా ఏ కారణాంతరాలవల్ల అయినా 5 సంవత్సరాల మధ్యలో శాసన సభలో మార్పు రావడం కాని ఏదన్నా జరిగితే కూడా ఒక టర్మ్ క్రింద లెక్కవేసి 4 వేల రూపాయలు, ఆ తరువాత సంవత్సరానికి 500 రూపాయాలు చొప్పున లెక్క వేసి మ్యాగ్జిమమ్ సీలింగ్ 6,500 రూపాయలు పెన్షన్ పెంచే దానికి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. ఈ ప్రతిపాదనలను దయచేసి అందరు ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె.కళావెంకటరావు: అధ్యక్షా, శ్యాలరీస్, పెన్షన్సు, లెజిస్లేటర్సుకు సంబంధించి ఒకే కేటగిరిలో ఇస్తున్నారు. నా ఉద్దేశ్యం అయితే హరిజన, గిరిజన కాని లేదు అంటే లెజిస్లేటర్ తాలుకు ఇన్‌కంను బట్టి , ఎందుకంటే చాలా మంది బాధపడుతున్నారు. ఈ మధ్య మనం పేపర్లో చూస్తున్నాము. అలాంటి వాళ్లకి ఏమైనా ఎగ్స్ట్రా ఇవ్వడానికి మంత్రిగారు ఏమైనా ఎమెండ్‌మెంటు తీసుకొస్తారా?

శ్రీ నోముల నరసింహ్మయ్య: అధ్యక్షా, మంత్రిగారు తెచ్చిన బిల్లును మానవతాస్వభావంతో ఊరుకోనేకాడా ఏమి సందేహం లేదు. కాని వస్తున్నటువంటి విమర్శలు ఆధారం చేసుకుని చూస్తే మాత్రం ఇబ్బంది వుంది. ఎందుకంటే ఇప్పటికే ఎంఎల్ఏలకు జీతం ఇంతంత అనేక రకాల అలవెన్సులుతో 40 వేల రూపాయల దాకా వున్నది. అయితే నేను సిపిఐ (ఎం) పక్షాన చెప్పే మా అంశం ఏమంటే ఇప్పుడు వెంకటరావుగారు చెప్పినట్టు కనీసం వైద్య ఖర్చులకు నోచుకోనటువంటి మాజీ ఎంఎల్ఏలు ఇబ్బందులకు గురైనవారు ఉన్నారు. అసలు కదలు లేని పరిస్థితులలో ఉన్న వాళ్లు ఉన్నారు. ఇన్‌కం పేయిూలు ఉన్నారు. అనేక రకాలుగా ఆస్థులు ఉన్న వాళ్లు ఉన్నారు. వీటి విషయంలో ఆలోచించవలసిన అవసరం వున్నది. మొదలు ఇప్పుడు ఉన్న ఎంఎల్ఏలకు సంబంధించిన జీతాలు తగ్గించవలసిన అవసరం వున్నది. ఎందుకంటే మనం ఏమో సుఖాలు, సౌఖ్యాలు అనుభవిస్తున్నాము. ప్రజలకు ఏమి లేదు అనే పరిస్థితి రావద్దు అనేది మాకు ఉన్న అభిప్రాయం అని ఈ సందర్భంగా తమరి ద్వారా తెలియచేస్తున్నాను. వైద్యానికి వచ్చినప్పుడు ఇంత లిబరల్‌గాలేదు. మీకంటే ముందు ఉన్న అశోకగజపతిరాజుగారు, లెజిస్లేటివ్ ఎఫైర్సు, ఫైనాన్సు మినిస్టర్‌గా ఉన్నప్పుడు , నిమ్స్ ఆసుపత్రిని దారాదత్తం చేసినప్పుడు, అప్పుడు ఉన్న మా మాజి ఎంఎల్ఏ రాఘవరెడ్డిగారుతో సహా అందరు అడ్డం పడ్డారు. దీనిని మొత్తానికి మొత్తంగా అప్పగించవద్దుఅని. ఈ రోజు ఎంఎల్ఏపోతే ఇన్‌పేషెంట్‌గా వుంటేనే లేకపోతే పే మెంటు ఇవ్వు అంటున్నారు. నాకు వారం రోజులు నడుం నొప్పి వచ్చి లేవలేని పరిస్థితి వుండి, కదలలేను అని అంటే , నీవు ఎవరో సూపర్‌స్పెషాలిటి బయట ఆయన రాసిందిగా ఎంఆర్ఐ , నీవు ఇన్‌పేషెంటుగా ఉండాలి అంటే, ఇన్‌పేషెంట్‌గా ఎక్కడ ఉంటారు ఎంఎల్ఏ , ప్రతిదానికి ఇన్‌పేషెంటుగా వుంటారా? నేను అనేది ఏమంటే ఎంఎల్ఏలకు సంబందించి మాజి ఎంఎల్ఏలకు సంబంధించి మీరు ఒక మంచి చట్టం తెస్తున్నప్పుడు ప్రాక్టికల్‌గా వస్తున్న డిఫికల్టీస్ ఆలోచించవలసిన అవసరం వున్నది. అందుకని నిమ్స్ ఆసుపత్రిలో ఇన్‌పేషెంటు, ఔట్‌పేషెంటుగా వచ్చినా ఎంఎల్ఏ, మాజిఎంఎల్ఏ టెస్టులు కోసం వచ్చినప్పుడు చెప్పి చేయించాల్సిన బాధ్యత అవసరం వున్నది. వాళ్లను బ్రతికీయాలి అసలు దేశంలో ఉన్న ప్రజలందరికి వైద్య సదుపాయం ఉండాలి . కనీసం వీళ్లకి కూడా లేని పరిస్థితి వచ్చే పరిస్థితి వుంది. దయచేసి ఈ సందర్భంగా ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలి. ఈ ఆసుపత్రిలో ఒక పెద్ద మనిషిని తీసుకొచ్చి పెట్టినారు. పాపం ఆయనకు వేరే ఆసుపత్రి సంగతి తెలియదు ఎందుకంటే రాజుగారిని చూసిన వాడు ఇంకొకరిని చూస్తే మొట్టబుద్ది అయినట్టు వుంటుంది. ఇంతకుముందు ఉన్న కాకర్ల సుబ్బారావు మంచి వాడని వందసాలు అనిపిస్తున్నారు. నేను మొఖం మీద అని వచ్చాను. నేను ఒక గిరిజన పెద్ద మనిషిని తీసుకుపోయాను ఎన్ఆర్ఐ కోసం, ఉస్మానియా ఆసుపత్రిలో రిఫర్ చేస్తే తీసుకొనిపోయాను. తరువాత ఆయన దగ్గర, ఆయన దగ్గర, 10 మంది దగ్గర తిప్పి, సగం డబ్బు కడితే చేస్తామంటారు. ఎందుకయ్యా అంటే పేషెంట్ల డబ్బు అంటాడు. ఏమి పేషెంట్లు అండీ ఆస్తులు అన్ని ప్రజలదే కదండి ఎవరికి చూస్తారండీ వీళ్లు, అందుకని ఈ రకమైనటువంటి వైద్యంలో కూడ తప్పుడు పద్ధతి వుంది ఈ తప్పుని సవరించవలసిన అవసరం వున్నది. ఆ రకంగా నిమ్మకాయ వాటంగా ఉన్నట్టు వున్నది. తిరిగి మనం సర్చి కమిటి వేసి తీసుకొచ్చారు. సిగుడ్ అయినది ఈ విషయాలు అన్ని గమనంలోకి తీసుకొని అది ప్రజలఆస్థి తగిన విధంగా వ్యవహరించాలి. మాజి ఎంఎల్ఏలకు తగిన విధమైన వైద్యం అందించాలని చెప్పడం, మీరు స్టేట్ ఇల్‌నెస్‌పన్ను కడితే మేము వైద్యం చేస్తామంటే అది ఎవరిది అండీ ప్రజల ఆస్థి వాళ్లు చేసేదానితోబాటు అందరిని కూడా పరిగణలోకి తీసుకోవాలని తమరి ద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ జి.దేముడు(చిరతపల్లి):అధ్యక్షా, గౌరవ మంత్రి రోశయ్యగారు ప్రవేశపెట్టిన బిల్లును పూర్తిగా మా పార్టీ తరుపున సమర్దిస్తున్నాము. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రూలింగ్‌లో ఉన్నప్పుడు మేము కాంగ్రెస్ పెద్దలు కోదండరెడ్డిగారు మా పార్టీ సభ్యులు సుబ్బరాజు గారు అందరంకలసి స్టీరింగ్ కమిటి ఏర్పాటు చేసి మాజీ శాసన సభ్యులకు సౌకర్యాలు కల్పించాలని పదేపదే అడిగాము. ప్రతిభాభారతి స్పీకర్‌గా ఉన్నప్పుడు చాలా సార్లు తిరిగాము. కాని వారు చేస్తామని చివరికి చేయలేదు. ఈ ప్రభుత్వం ఎమెండ్‌మెంటు తీసుకొచ్చినందుకు మా పార్టీ పూర్తిగా సమర్దిస్తూ ప్రభుత్వానికి అభినందనలు తెలియచేస్తున్నాను. శాసన సభ్యుల భార్యలకు వాళ్ల వాళ్లకు బస్ పాస్ సౌకర్యాలు ఇస్తున్నారు అదే విధంగా మాజి ఎంఎల్‌లకు కూడా బస్‌పాస్ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొమ్మిరెడ్డి రాములు:అధ్యక్షా, ఈ బిల్లును నేను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను, ముఖ్యమంత్రిగారిని, ఫైనాన్సు మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈ బిల్లుకి ఎమెండుమెంటు ప్రపోజ్ చేశాను

Sir, with your permission, I beg to move:

"That in sub-clause (iii) of clause 2 for 'four thousand rupees', substitute 'six thousand and five hundred rupees."

నిన్న, మొన్నో ఒక పేపర్లో చదివాను నేను, బూట్‌పాలీష్ చేసిన మాజీ ఎంఎల్ఏ, ఆయన ఎంఎల్ఏగా పనిచేసింది ఎప్పుడో జమానాలో కాదు. అధికారం ద్వారా నాలుగురాళ్లు కూడేసుకోవలనుకునే నేతలున్న ఆధునిక కాలంలోనే... అయితేనేం నీతిగా బతికాడు. నిజాయతీని నమ్మాడు కాని చివరకు తన ఆరోగ్యానికి చికిత్స చేయించుకు నేందుకు కూడా డబ్బులు లేని పేదరికంలో మిగిలిపోయాడు. అధికారం ఉండగా వెంట తిరిగిన వారు ముఖం చాటేశారు. తాను నమ్ముకున్న పార్టీ కూడా మొండిచేయి చూపింది. చేసేది లేక ఆయన బూట్ పాలీష్ చేసి బ్రతుకుతున్నాడు. ఇంతకు ముందు ఎంఎల్ఏగా ఉన్న నా భార్య జ్యోతక్క, మాజి ఎంఎల్ఏల సదస్సు పెట్టినప్పుడు ఇద్దరు ఎంఎల్ఏలు వచ్చారు . ఒక ఆయన ఖమ్మం నుంచి వచ్చారు. ఇంకొక ఆయన ఎక్కడ నుంచో వచ్చాడు. అగ్రికల్చర్ ఫార్మర్స్ లేబర్స్ కూడా ఉన్నారు. ఇందులో మన టిపికల్ రూరల్ బస్సు సైకాలజి ఉండద్దు . మనం బస్సులో కూర్చున్న తరువాత ఇంకొకరికి బస్సులో ఎక్కనీయద్దు అనే భావం మన దగ్గర ఉండవచ్చు. ఇంతకు ముందు మా మెట్‌పల్లి ఎంఎల్ఏకు అప్పుడు ఒక ప్లాట్ ఇచ్చారు. అది ఇప్పుడు 2 కోట్ల రూపాయల ప్లాట్ అయినది.
సా.4.40

అధ్యక్షా, ఈ ఇళ్లస్థలాలు అనేవి గతంలో శాసనసభ్యులకు దొరికిన వాళ్లకు దొరికాయి. దొరకని వాళ్లకు దొర కలేదు. కాబట్టి మెంబర్స్‌గా పని చేసినమాజీ శాసన సభ్యులకు ప్రస్తుతం పెన్షన్‌గా రు. నాలుగు వేలు ఏదైతే ఇస్తామంటున్నారో దీనిని నేను ఆరు వేలుగా చేయాలని అమెండ్‌మెంట్ తీసుకువస్తున్నాను. దయచేసి నేను ఫైనాన్స్ మినిస్టర్ గారిని కోరేదేమిటంటే, నేను తీసుకొస్తున్న అమెండ్‌మెంట్‌ను కాదని వారే ప్రపోజ్ చేసినట్లయితే బాగుంటుంది. ఎన్ని టర్మ్స్ చేసినప్పటికీ రు. 6000/-గా పెన్షన్ ఇవ్వాలని నేను మనవి చేస్తున్నాను. నేను ఇంతకుముందు ఆఫీసులో కూర్చునప్పుడు ఒక మాజీ ఎం.ఎల్.ఏ ఫోన్ చేశారు. ఆయన మాజీ ఎం.ఎల్.ఎల పెన్షన్ పెంచడానికి అసెంబ్లీలో రెయిజ్ చేయమని నన్ను కోరడం జరిగింది. నేను అసెంబ్లీలో చెప్పవలసింది చెబుతాను. తరువాత మీ అదృష్టమని ఆయనకు చెప్పాను. ఆయన ఎంత పెద్దాయనంటే, ఒక డిప్యూటి ఛీఫ్ మినిస్టర్‌ను ఓడించారు. ఆయనకిప్పుడు తిండికి దిక్కులేదు. ఆయన బిడ్డకు పెళ్లి చేయవలసి ఉంది. ఆయన తరపున కానివ్వండి లేకపోతే బూట్ పాలిష్ చేసిన మాజీ ఎం.ఎల్.ఏ తరపున అనుకోండి. నేను సభ్యులందరినీ అపీల్ చేసేది మాజీ శాసనసభ్యుల పెన్షన్‌ను ఆరు వేలకు చేయాలన్న అమెండ్‌మెంట్‌ని బలపరచమని కోరుతున్నాను. నర్సింహయ్య గారు ఏమి చెబుతారు సార్? Like Sitharam Yechuri, he will stay in five star hotels. He will go to Geneva Conference. ఇక్కడ సభలో నేమో నో... నో... కామ్రేడ్ అంటారు. This is a different psychology.

శ్రీ నో ముల నర్సింహయ్యః అధ్యక్షా……….. రాములు గారు మేము ఫైవ్ స్టార్ హోటళ్లలోనే స్టే చేస్తామంటున్నారు……

CHAIRMAN: Take it in the lighter vein.

శ్రీ కొమిరెడ్డి రాములుః దయచేసి నేను అడిగేదేమిటంటే, ఈ అమెండ్‌మెంట్‌ను నా ద్వారా కాకుండా ప్రభుత్వం వారే తీసుకురావాలని ఈ పెన్షన్‌ను రు. 4000/- నుండి రు. 6,500 /- చేయమని గౌరవ ఫైనాన్స్ మినిస్టర్ గారిని కోరుతున్నాను. నేను నర్సింహయ్య గారిని అనలేదుసార్ , సీతారామ్ ఏచూరి గారిని అన్నాను. సార్, ఈ మాజీ శాసనసభ్యులందరూ తమ పెన్షన్ పెంచడం లేదని బయట ఉండి శాపనార్థాలు పెడుతున్నారు. కాబట్టి ఫైనాన్స్ మినిస్టర్ గారు దయచేసి స్పందించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ నోమల నర్సింహయ్య: అధ్యక్షా, రాములు గారంటే మాకు ఎంతో గౌరవం ఉంది. అసలు వారికి మెట్‌పల్లి విషయం తప్ప వేరేది ఏది గుర్తుకు రాదు. దానిని నేను హర్షిస్తాను. పెద్దలందరికీ తెలుసు కోట్ల రూపాయలు విలువ చేసే ఇళ్ల స్థలాలు శాసనసభ్యులందరూ తీసుకున్నారు. అవి తీసుకునే వారు ఎవరంటే ఒక సి.పి.ఐ (యం) పార్టీ వారు మాత్రమే అని అందరికీ తెలుసు. మేము ఫైవ్ స్టార్ హోటల్ ఉంటామో, సిక్స్ స్టార్ హోటల్‌లో ఉంటామో సంధర్భాన్ని బట్టి మీరు తీసుకెళ్లినప్పుడు. కాని ప్రజలకు సంబంధించిన డబ్బు ప్రజల కోసమే ఖర్చు పెట్టాలి. ప్రజల ఆస్తి ప్రజలకు చెందాలని చెప్పే వాళ్లం మేము. రాములు గారు చెప్పి నట్లు బూట్ పాలిష్ చేసిన మాజీ శాసనసభ్యులున్న మాట నిజం. అటువంటి వారికి మరికొంత అదనంగా ఇవ్వాలనేది నా కోరిక, ఆశ. అంతే తప్ప రాములు గారి లాగ మరొకటి కాదు.

చైర్మన్ః నరసింహయ్య గారూ, మీకు ఇంకొక కోరిక కూడా ఉంది. దేశంలో ఉండే ప్రజలందరూఫైవ్ స్టార్ హోటల్‌లలో ఉండే అవకాశం కలగాలని. అదే కదా?

శ్రీ జి. ముకుంద రెడ్డి(పెద్దపల్లి): అధ్యక్షా, అనేక సంవత్సరాల నుండి మాజీశాసనసభ్యుల పెన్షన్ సౌకర్యాన్ని, వైద్య సదుపాయాలను పెంచాలనేడిమాండ్ ఉంది. గత ప్రభుత్వంలో కూడా చేస్తామని హామి ఇచ్చినప్పటికీ అది నెరవేర లేదు. ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి డా.వై.యస్. రాజశేఖర రెడ్డి గారు, గౌరవ ఆర్థిక మంత్రి శ్రీ కె. రోశయ్య గారు దీనిని పెంచడానికి సముచితమైన నిర్ణయం తీసుకొని ఈరోజున బిల్లు తేవడాన్ని మేము హర్షిస్తున్నాము. అదే విధంగా శాసనసభ్యులకు కాని మాజి శాసనసభ్యులకు కాని on par with medical facilities ఉండాలని నిమ్స్ మరియు ప్రభుత్వ వైద్యశాలలన్నిటిలోనే కాకుండా గవర్నమెంట్ రికగ్నైజ్డ్ హాస్పిటల్స్ అయినటువంటి కార్పొరేట్ హాస్పటల్స్ ఏవైతే ఉన్నాయో, ఈ హాస్పటల్స్‌లో చికిత్స తీసుకోడానికి వాటి చెల్లింపుల విషయంలో శాసనసభ్యులు, మాజి శాసనసభ్యులు చికిత్స చేసుకుంటే 25 to 30% cut impose చేస్తున్నారు. ఆ విధంగా కట్ ఇంపోజ్ చేయకుండా అందరినీ సమాన స్థాయిలో చూడాలని రికగ్నైజ్డ్ హాస్పటల్స్‌లో ఎక్కడ చికిత్స చేసుకున్నా ఈ నిబంధనలను అమలు చెయ్యాలని కోరుతూ మరొకసారి ఈ బిల్లు తీసుకురావడాన్ని హర్షిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి: సార్ ఈ బిల్లు చాలా మంచి బిల్లు అని చెప్పక తప్పదు. పెద్దలందరూ చెప్పారు. చాలా మంది మాజీ శాసనసభ్యులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ మధ్యకాలంలో కాని గత పది సంవత్సరాలలో కాని లేకపోవచ్చు కాని అంతకుముందు ఏమాజీ శాసనసభ్యుని పరిస్థితి చూసినా వారికి సరైన జీవనం గడపడానికి తగిన పరిస్థితులు లేవన్న విషయాన్ని మనం మరచిపోకూడదు. ఇక మెడికల్ బిల్స్ ఫెసిలిటీస్ విషయానికి వస్తే నోముల నర్సింహయ్య గారికి కూడా ఇటీవల ట్రీట్‌మెంట్ తీసుకున్నప్పుడు ఆ బాధ తెలిసొచ్చింది. అందువల్ల ఈ ట్రీట్‌మెంట్ విషయంలో సరైన సౌకర్యాలు మాజి శాసనసభ్యులకుకూడా కల్పించాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను.నర్సింహయ్య గారు శాసనసభ్యులకు జీతం నలభై వేల రూపాయలు వస్తుందని అన్నారు. శాసనసభ్యులు తీసుకుంటున్న నలభై వేలు అది జీతం కాదు. కేవలం 2500/- రూపాయలు మాత్రమే జీతం కింద లెక్క. దానికి కన్వేయెన్స్ అలవెన్స్ కానివ్వండి, ట్రావెలింగ్ అలెవెన్స్ కానివ్వండి, పోస్టల్ అలెవెన్స్ కానివ్వండి ఇంకా ఆ మధ్య చంద్రబాబు నాయుడు గారి టైంలో రూ. 15,000/- సెక్యూరిటీ అలవెన్స్ అని ఇచ్చారు. ఇవన్నీ కలుపుకొని నలభై వేలు వస్తుందే తప్ప, జీతం నలభై వేలు అన్న పాయింట్ లేదు. దాని గురించి మనం చర్చించుకోవలసిన అవసరం లేదు. ఇక మెడికల్ ఫెసిలిటీస్‌కు

సంబంధించి చెప్పేముందు ఈ హాస్పటల్స్‌కి సంబంధించిన మెడికల్ బిల్స్ రీ ఎంబర్స్‌మెంట్ చేసుకోడానికి ఎంత కష్టపడవలసి వచ్చిందో మీ దృష్టికి తీసుకొస్తున్నాను. నేను గతంలో శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు బయట వైద్యం చేసుకున్నప్పుడు ఆ ట్రీట్‌మెంట్ ఖర్చులు కాని మెడికల బిల్స్ కాని ముందుగా ఖర్చు పెట్టుకొని తరువాత వాటిని రీ ఎంబర్స్ చేసుకోడంలో ఎంతో అవస్థ పడ్డాను. మెడికల్ బిల్స్ రీ ఎంబర్స్ కావాలంటే ఇక్కడ నుండి మెడికల్ డిపార్ట్‌మెంట్‌కి పోవాలి. దానికి వాళ్ల దగ్గరకు పది సార్లు తిరిగితే కాని బిల్లు ఇవ్వరు. దానిలో న్యాయమైనవి పెట్టినప్పటికీ మళ్లీ కట్ చేస్తారు. It is a simple procedure. ఈ విషయం అందరికీ తెలుసు. దీని గురించి ఏదో ఒకటి చెయ్యకపోతే కష్టము. ఈ రీ ఎంబర్స్‌మెంట్ బిల్లుల విషయంలో డి.యం.ఇ చుట్టూ తిరిగి లేకపోతే అసెంబ్లీ చుట్టూ తిరిగి మెడికల్ బిల్స్ కన్సిడర్ చేసుకోవాలంటే నాలుగు నుండి ఆరు నెలలు తిరిగే పరిస్థితి ఉంది. శాసనసభ్యులు కాని మాజి శాసనసభ్యులు కాని ఈ ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. ఇక మాజి శాసనసభ్యుల పెన్షన్ విషయానికి వస్తే, ఈనాడున్న పరిస్థితిలో 294 మంది మాజి శాసనసభ్యులు అంటున్నారు. ఈ 294లో వితంతువులు 430 మంది శాసన సభ్యులు భార్యలు కూడా ఉన్నారు. వీరందరికి పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. వీటికి సంబంధించి అంతకు ముందు ఒక కోటి ఇరవై లక్షల ఇరవై ఎనిమిది వేల రూపాయలుంటే, ఇప్పుడు మహా పెరిగితే రెండు కోట్ల ఒక లక్ష అరవై ఆరు వేల నాలుగొందల రూపాయలు అధనంగా అవుతుంది. ఎన్నో విషయాలలో కోట్ల రూపాయల బడ్జెటును ఖర్చుపెట్టే పరిస్థితులలో ఉన్న గవర్నమెంట్‌కు ఇది పెద్ద మొత్తం కాదు. నర్సింహయ్య గారు దీని గురించి బాధపడవలసిన అవసరం లేదు. సంపాదించుకున్న ఎం.ఎల్.ఏలకు ఏమీబాధ లేదు. కాని సంపాదించుకోలేని వారికి దుర్భరమైన పరిస్థితులు ఉన్నాయని మనవి చేస్తున్నాను. అయితే కె. రాములు గారు అమెండ్‌మెంట్ గురించి చెప్పారు. వారి అమెండ్‌మెంట్ గురించికూడా అలోచించాలని మంత్రి గారిని కోరుతున్నాను. రెండవది, ఎం.ఎల్.ఏలకు బస్ పాస్ సౌకర్యం గురించి గతంలో కె.సుబ్బరాజు గారు కన్వీనర్‌గా ఉన్నప్పుడు నేను అప్పట్లో చంద్రబాబు నాయుడు గారికి మరియు ఆర్థిక మంత్రి అశోక గజపతి రాజు గారికి ఎన్నోసార్లు విన్నవించాను. చేస్తాము అంటూనే పది సంవత్సరాలు గడిపారు. అందువల్ల డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం ఇప్పటికైనా సరే దీని గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ఆర్థిక మంత్రి రోశయ్య గారికి ప్రాక్టికల్‌గా స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పడుతున్న అవస్థలు తెలిసిన వారు కాబట్టి ఈ పరిస్థితిలో ఈ అమెండ్‌మెంట్‌ను నిర్ణయం చేశారు. దీని ప్రకారం నాలుగు వేలు కాకుండా పోనీ రాజి మార్గంగా రు. 5000/-లకు చేయాలని పార్ట్ టు పార్ట్ రెండు నెలలు, అయిదు నెలలు అని కాకుండా ఎందుకంటే గతంలో శాసనమండలి సభ్యులకు టర్మ్ రెండు సంవత్సరాలే ఉంది కాబట్టి టైం బౌండ్ లేకుండా మాజీలందరికీ ఒకటే విధంగా పెట్టాలని కోరుతున్నాను. అందువల్ల అనామలీస్ ఏవైతే ఉన్నాయో I request the Government and the Finance Minister especially, to rectify all these anamolies andsee that they willalso be benefitted and one point I would like to bring to your notice is that they are asking for only bus passes.

దీని గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

సా.4.50

అధ్యక్షా, ఈనాడు బస్ పాసెస్ ఇవ్వవలసిన అవసరం ఉన్నది. మేము 1967లో శాసనసభ్యునిగా ఉన్నప్పుడు ఒక్కరికో, ఇద్దరికో మాత్రమే కార్లు ఉండేవి. ఇప్పుడు ఒకరిద్దరు తప్పితే శాసనసభ్యులలో కార్లు లేనివారు లేరు. మాజీ శాసనసభ్యులలో కార్లులేనివారు చాలామంది ఉన్నారు. ఎన్నో డబ్బు సబ్సిడీ రూపేణా మనం ఇస్తున్నాము. ఎంతో డబ్బు భరాయిస్తున్నాము. మాజీ శాసనసభ్యులకు ఈ ఆర్.టి.సి. బస్ పాస్‌లు ఇవ్వాలని నేను కోరుతున్నాను. ఇప్పుడు శాసనసభ్యులకు, శాసనసభ్యుల భార్యకు, సెక్యూరిటీవారికి మనం ఈనాడు ఏవిధంగా అయితే పాస్‌లు ఇస్తున్నామో అదేవిధంగా మాజీ శాసనసభ్యులకు కూడా ఈ సౌకర్యం కల్పించాలి. వితంతువులైన మాజీ శాసనసభ్యుల భార్యలు సుమారు 490 మందివరకు ఉన్నారు. కనీసం వారికైనా ఈ బస్ పాస్‌లు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మిత్రులందరు వారి సలహాలు ఇచ్చారు. వారందరికీ ధన్యవాదాలు. నరసింహయ్యగారు వ్యతిరేకమని నేను అనుకోవటంలేదు. బయట ప్రజానీకం కొన్ని సమస్యలతో సతమతమౌతున్నప్పుడు ఇలా పెంచుకోవటం మర్యాదా అనే శంక ఉన్నది. ఏమైనా వెంకటరెడ్డిగారు చెప్పినట్లు పాత తరానికి చెందిన మాజీ శాసనసభ్యులు దుర్భర స్థితిలో ఉన్నవారు చాలామంది ఉన్నారు. ఇది ఈ రోజుకు ఈ రోజు వచ్చిన ప్రతిపాదన కాదు. ఈ రోజుకు రో రోజు చేసిన నిర్ణయం కూడా కాదు. కొన్ని ఏళ్లనుండి మాజీ శాసనసభ్యులందరూ పార్టీలకు అతీతంగా ఒక ఫోరమ్‌గా ఏర్పడి పెద్దలు విఠల్‌రెడ్డిగారు, సుబ్బరాజుగారు, ఇటీవల చనిపోయిన ఎమ్.వి.ఎస్. సుబ్బరాజుగారు మొదలైనవారు ప్రయత్నం చేశారు. వారు వారందరి కోసం కాదు, అగౌరవ పరిస్థితులలో బ్రతుకు వెళ్లదీస్తున్న మాజీలను దృష్టిలో పెట్టుకుని అడుగుతూ వచ్చారు. కొన్ని ఏళ్లనుండి నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం ఆలోచించి ఉన్నటువంటి పరిస్థితుల్లో చేయగలిగినంతవరకైనా చేద్దామని చేయటం జరిగింది. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన మొదటి ఆరు నెలల్లోనే ఈ నిర్ణయం తీసుకుని ఆర్డినెన్స్ ఇవ్వటం జరిగింది. ఆ ఆర్డినెన్స్‌ను ఈరోజు రీప్లేస్ చేస్తున్నాము. మామూలుగా వెంకటరెడ్డిగారు చెప్పిన ఎనామలీస్‌కంటే పైన ఉండదు. ఒక టర్మ్‌గాని, పార్ట్ ఆఫ్ ది టర్మ్‌గాని మినిమమ్ పీరియడ్ అని పెట్టుకున్నాము. వారికి మంత్లీ మినిమమ్ పెన్షన్ రూ.4,000 వరకు వస్తుంది. ఫ్యామిలి పెన్షన్ 50% వరకు వస్తుంది. పర్ ఇయర్ రూ.500 పెరుగుతూండటంవల్ల మీ వంటి వారికైతే (ఛైర్మన్‌ను ఉద్దేశించి) సీనియారిటీ ప్రకారం రూ.6,500 పైన రావాలి. కాని అప్పర్ లిమిట్ రూ.6,500 వరకు పెట్టాము. ఇది మన తొలి ప్రయత్నం. రాములుగారు మాట్లాడుతూ రూ.4,000 కాదు రూ.6,500 చేయండని అన్నారు. రూ.6,500 మినిమమ్ అయితే మాగ్జిమమ్ లిమిట్‌గా ఉన్న రూ.6,500ను ఎన్ని వేలుచేయాలో ఇంకా లెక్కవేయలేదు. దయచేసి అందరం పెద్ద మనసుతో ఒప్పుకుని ముందు దీనిని మొదలుపెడదాము. ఇది ఒక ప్రయత్నం. 1968లో నేను లెజిస్లేటర్ అయినప్పుడు మంత్లీ ఆనరోరియం రూ.150గా ఉండేది. దానిని బ్రహ్మానందరెడ్డిగారు రూ.250కు పెంచితే, నేను పేరు చెప్పటం భావ్యంగా ఉండదుగాని, ఒకానొక శాసనసభ్యుడు గళంవిప్పి "రూ.100 పెంచుతారా, ఇంత దుర్మార్గం ఎక్కడైనా ఉందా" అని ప్రశ్నించారు. "మిమ్మల్ని ఎవరినీ బలవంతంచేసి రూ.250 తీసుకోమని చెప్పను, అంగీకారం ఉంటే రూ.250 తీసుకోండి లేకపోతే రూ.150 లేక ఒక్క రూపాయి తీసుకోండి" అని బ్రహ్మానందరెడ్డిగారు అన్నారు. అప్పుడు ఆ సభ్యుడు "అట్లా కుదరదు, నన్ను ఎగ్జంప్ట్ చేయటం ఏమిటి? నా ఒక్కడికీ ఒక చట్టమా? అది న్యాయం కాదు" అని అన్నారు. నేను ఆ రకంగా చెప్పటంలేదు. మాజీలైనటువంటి వారికోసం ఈ రకమైన గైడ్‌లైన్స్ పెట్టుకున్నాము.

మెడికల్ ఫెసిలిటీస్‌కు సంబంధించి నిమ్స్‌లో అడ్వాన్స్‌లు కట్టక తప్పటంలేదని వెంకటరెడ్డిగారు అన్నారు. తప్పనిసరిగా ఈ సమస్యను పరిష్కరిస్తాము. నిమ్స్, స్విమ్స్‌లలో అడ్వాన్స్ పేమెంట్‌లతో సంబంధం లేకుండా ప్రస్తుత శాసనసభ్యులకు ఏరీతిగానైతే ట్రీట్‌మెంట్ ఇస్తున్నారో, upto a particular level మాజీ శాసనసభ్యులకు కూడా అదేవిధంగా ఇప్పించే ఏర్పాటు త్వరలోనే వారిద్దరితో కూడా మాట్లాడి తగు ఉత్తర్వులు ఇప్పిస్తామని మనవిచేస్తున్నాను. ఇప్పుడు రూ.75,000 మెడికల్ బిల్స్‌కు యాన్యువల్ లిమిట్ ఉన్నది. మీరు క్షమించాలి. కొన్ని బిల్స్ క్లెయిమ్స్‌లో స్క్రూటినీ జరుగుతోంది. ఈ స్క్రూటినీలో ఏవేవో అంటూంటారు. ఆ రకమైన అగౌరవ పరిస్థితి రాకుండా, రీఇంబర్స్‌మెంట్ అనేది కాకుండా, ట్రీట్‌మెంట్ చేయబోయేముందు అడ్వాన్స్‌తో నిమిత్తం లేకుండా ఉండేట్లు నేను మాట్లాడతాను. వారితో మాట్లాడే ముందు క్యాజువల్‌గా ఏవైనా సలహాలు ఉంటే దయచేసి చెప్పం డి. మాజీ శాసనసభ్యులను గౌరవంగా చూసేదానికి పెట్టిన సదుపాయం ఇది. ఇకపోతే బస్ పాస్ కావాలని మిత్రులు వెంకటరెడ్డిగారు చెప్పారు. ఇప్పటికే సబ్సిడీలతో కొంచెం ఇబ్బందులలో ఉన్నది. కనుక మరలా సబ్సిడి విషయం వచ్చేసరికి ప్రభుత్వం కొంత తటపటాయిస్తుంది.

శ్రీ గాదె వెంకటరెడ్డి: మాజీ శాసనసభ్యుల భార్యలు ఉన్నారు. మానవత్వంతో కనీసం వారికైనా ఇవ్వకపోతే ఎట్లా? వారు దేశాలవెంట తిరగరు. By considering that aspect వారికి కూడా ఇవ్వాలని కోరుతున్నాము. అందరికీ ఇవ్వమని చెప్పటం లేదు, కనీసం విడోస్‌కు అయినా ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, పెద్దలు రోశయ్యగారికి ఒక విజ్ఞాపన ఏమంటే మాజీ ఎం.పి.లకు ట్రైన్ పాస్, ఫ్రీ ట్రావెల్ ఉన్నది. ఇప్పుడు ఉన్న 294 మందిలో 5% సభ్యులను వదిలేస్తే మిగిలిన వారందరూ సొంత వెహికిల్స్‌లో వెళ్లేవారే. సొంత వెహికిల్స్ లేనివారు 5% కంటే ఎక్కువ ఉండరు. ఏ రకంగా చూసినా ఇది ప్రెజెంట్ ఎమ్.ఎల్.ఎ.లకు సంబంధించినది కాదు, మాజీ ఎమ్.ఎల్.ఎ.లకు సంబంధించినది. కొద్దిమంది విడోస్ ఉన్నారు. వీరి కోసం ఈ సౌకర్యం కల్పించినా అదనంగా పడే బర్డెన్ అతి తక్కువ. ఎమినిటీస్ కమిటీలో ఇంతకుముందు చర్చించాము. మొన్న కూడా చర్చించాము. ఖచ్చితంగా ఇది బర్డెన్ కాదు. దయచేసి ఇది కన్‌సిడర్‌చేస్తే మంచిదని నా అభిప్రాయం.

శ్రీ కె. రోశయ్య: నేను ఈ విషయం కొంత ఎగ్జామిన్ చేశాను. దీంట్లో ఒకటి, రెండు ఇబ్బందులు ఉన్నాయి. మాజీ శాసనసభ్యులుగాని, వారికి సంబంధించిన విడోస్‌గాని ఒంటరిగా ట్రావెల్ చేయలేరు. కాబట్టి వారికి ఒక అటెండెంట్ కావాలని అన్నారు. ఈ విషయంలో కొంత పరిశీలన జరిగింది. ఈ బిల్లు పెన్షన్‌కు సంబంధించినది. ఇది ఎమినిటీస్‌కు సంబంధించిన బిల్లు కాదు. మనం ఫ్యూచర్‌లో ఎగ్జామిన్ చేద్దాము. వెంకటరెడ్డిగారు ఒక మాట చెప్పారు. అందరికీ కాకుండా ఎస్.సి., ఎస్.టి.లకు అని చెప్పారు. బిల్స్ పేమెంట్‌లో అటువంటి అవకాశం లేదు. శాలరీస్ విషయంలో ప్రెజెంట్ శాసనసభ్యులలో ఎలా వ్యత్యాసాలు లేవో మనం మాజీలకు ఇచ్చే కొద్దిపాటి పెన్షన్‌లో అటువంటి వ్యత్యాసాలు అవసరంలేదు. అటువంటిదే అయిన రాములుగారు ఇచ్చిన ఎమెండ్‌మెంట్ విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను. ఈ బిల్లు 5 నిమిషాలలో పాస్ అవుతుందని అనుకున్నాను. ఎమెండ్‌మెంట్‌కు ప్రెస్ చేయకుండా ఆ విషయాలను ఇంకొకసారి ప్రయత్నిద్దాము. పరిస్థితులు మెరుగైనప్పుడు పరిశీలిద్దాము. **ఎమెండ్‌మెంట్ విత్‌డ్రా చేసుకుని బిల్లు పాస్‌చేయాలని కోరుతున్నాను.**

SRI K. RAMULU: I am **withdrawing** the amendment.

**సా. 5.00**

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు): అధ్యక్షా, నేను లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారిని అడుగుతున్నది ఒకటే. దీనిని ఇంతకు ముందు ఆర్డినెన్స్‌గా తెచ్చారు. ఇప్పుడు బిల్లు తెస్తున్నారు. నేను అడుగుతున్నాను. ప్రభుత్వం ఏదయితే ఆర్డినెన్స్ తెచ్చిందో, దానిని ఇంప్లిమెంట్ చేసే విధంగా ఆదేశాలు ఇచ్చారా, లేదా ఆర్డినెన్స్ తెచ్చిన రోజున? దానికి ఈ రోజు బిల్లు తెచ్చారు. ఆర్డినెన్స్ ప్రకారం మాజీ శాసన సభ్యులు, ఇతరత్రా వారి కోసం పెంచారో, దానిని అమలు చేశారా, లేదా అనేది అడుగుతున్నాను. ఇంతకు ముందు ఆర్డినెన్స్ ఇచ్చారు కనుక అప్పుడు అసెంబ్లీ సెషన్‌లో లేదు కనుక ఇప్పుడు బిల్లు తెచ్చారు. ఆర్డినెన్స్ ఉద్దేశం తక్షణం అమలులోకి తీసుకురావాలని. అటువంటప్పుడు ఆర్డినెన్స్ ఇచ్చిన రోజు నుంచే ఎవరి కోసం ఈ పెన్షన్ అన్నీ కూడా పెంచామో, వారికి అప్పటి నుంచీ వచ్చే విధంగా చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఆ మేరకు ప్రభుత్వ పరంగా ఆదేశాలు ఇచ్చారా, లేదా అనేది స్పష్టం చెయ్యాలి.

శ్రీ కె. రోశయ్య: ఆర్డినెన్స్ ఉద్దేశం వారు చెప్పినట్లుగా వెంటనే అమలు చెయ్యాలి అని తప్ప, పెండింగ్ గల సమస్యను మరి కొన్నేళ్ల పాటు పెండింగ్ పెట్టాలని, ఉన్న సమస్యను పెండింగ్ పెట్టాలని కాదు. లెజిస్లేచర్ డిపార్ట్‌మెంట్‌కు కొన్ని దరఖాస్తులు వస్తే, వారి వద్ద బడ్జెట్ సరిపోక అడిషినల్ బడ్జెట్ కోసం అడిగారు.ఏ రకమైన జాప్యం లేకుండా రిలీజ్ చెయ్యబడుతుంది.

## 1. 2004, ఆంధ్రప్రదేశ్ వేతనాలు, పింఛను చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు

(ఆమోదించబడినది)

CHAIRMAN : Now, the question is :

" That the Andhra Pradesh of Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2004)."

(Pause)

The motion was adopted and the Bill was Considered.

CHAIRMAN : Now, I will put the Clauses to vote.

There are no amendments to Clause-3, Clause-2, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

" Clause-3, Clause-2, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause-3, Clause-2, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN : Now, I will request the Minister for Finance and Legislative Affairs to move the Bill for Passing.

SRI K ROSAIAH : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2004" be Passed.

CHAIRMAN : Motion moved. Now, the question is :

" That the Andhra Pradesh Payment of Salaries and Pension and Removal of Disqualifications (Amendment) Bill, 2004" be Passed.

(Pause)

The motion was adopted and the Bill was Passed.

**2. 2004, భారత స్టాంపులు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు**

**(ప్రతిపాదించబడినది)**

SRI D PRASADA RAO : Sir, with your permission, I beg to move :

" That the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2004 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, discussion on the Bill.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా ఇది భారత స్టాంప్స్ చట్టం, 1989కి ప్రతిపాదించిన చిన్న సవరణలో మూడు సెక్షన్స్‌కు అనగా సెక్షన్ 2 (10) లోని కన్వేయెన్స్ నిర్వచనానికి సవరణ. 47 (ఎ) లోని ఇన్స్‌పెక్టర్ జనరల్, స్టాంప్స్ విభాగం వారి యొక్క అధికారానికి సంబంధించిన లోటుని సరిచెయ్యడానికి ఉంది. సెక్షన్ 48లో స్టాంప్స్ డ్యూటీ బకాయిల వసూలు కోసం, ఆ ఆస్థి పైన ఛార్జిని కల్పించడానికి షెడ్యూల్ 1(ఎ) లోని 9 ఆర్టికల్స్ రేట్ల సవరణకు సంబంధించినది. ఇవి కూడా ఎందుకు చెయ్యాల్సి వచ్చిందంటే సుమారు 30 సంవత్సరాల క్రితం నిర్ణయించిన రేట్లు చాలా తక్కువగా ఉన్నాయి కనుక చిన్న మార్పులు చేశాము. చాలా చిన్న బిల్లు ఇది. చట్టంలో గల కొన్ని లోపాలను ప్లగ్ చేసి, ఆ లీకేజ్‌ని కంట్రోల్ చేసి, తద్వారా కొంత రెవెన్యూ ప్రభుత్వానికి సమకూర్చడం కోసం పెట్టాము. కంపెనీలు ఏకీకృతం అయినప్పుడు రేటుకి సంబంధించినది. ఇది ధనవంతులకు సంబంధించినది కానీ పేదలకు సంబంధించిన బిల్లు కాదు. కనుక ఏకగ్రీవంగా ఆమోదించాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారు ప్రవేశపెట్టింది చిన్న బిల్లే. ప్రభుత్వానికి ఆదాయం రావలసింది పెద్దల నుంచే. వేరియేషన్ సంక్షేమానికి సంబంధించి ఉపయోగ పడాలి. లక్ష్యం బాగుంది. అయితే రిజిస్ట్రేషన్ ఆఫీసులకు సంబంధించి, కంప్యూటరైజ్ చేసిన తరువాత అవినీతి ఏమయినా తగ్గిందా? ఎంకమ్‌బరెన్స్ సర్టిఫికేట్స్ తీసుకోడానికి ఎవరయినా సరే వినియోగ దారులు వెడితే, ఏ విధమైన సేవలు అందుతున్నాయో ఒకసారి ఆలోచించారా? ఇప్పటికి కూడా మేము అనేది సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుకు సంబంధించి చూస్తే ఇసుకలో నీరు పోస్తే ఉత్తిగానే మాయమవుతుంది, ఆ రకంగా ఉంది. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఏమీ లేకుండాసే డబ్బులు మాయం చేసి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. పటిష్టం చెయ్యడానికి తగిన విధమైన చర్యలు గురించి ఇంకా ఆలోచించాలి. ఎన్ని చేసినా, ఇంకా కూడా స్టాంప్ డ్యూటీ అవాయిడ్ చేస్తున్నారు. పెనాల్టీల కోసం తిరుగుతున్న పరిస్థితి ఉంది. తగిన విధంగా ఉండవలసిన పద్ధతులు ఏర్పాటు చెయ్యాలి. లైసెన్సింగ్‌కు సంబంధించి స్టాంప్ వెండార్స్, దస్తావేజులు వ్రాసే లేఖకులకు ఇబ్బందులు వచ్చాయి. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేవు. ఏ విధంగానయినా ఎంతో కొంత ఇబ్బందులు కలుగకుండా చూడాలని తెలియచేస్తున్నాను. మరొకటి. ఇంకా ప్రధానమైనది ఇది. నేను, వెంకట రెడ్డిగారు, రవీంద్ర రెడ్డిగారు కోఆపరేటివ్ బ్యాంకు మునిగిన వద్దకు వెళ్లాము. అగ్రిమెంట్లకు సంబంధించి డ్యూటీ పెంచేస్తున్నారు. ప్రతి చిట్ హోల్డర్ ఇంత ఎమౌంట్ గ్యారంటీ అని చెబుతున్నారు. ఆ గ్యారంటీ ఉండరాదు. స్టాంప్ డ్యూటీ తగినంత కట్టక, దివాలా తీసిపోతున్నారు. తగిన తనిఖీ లేకుండా తగిన విధంగా ఆలోచించకుండా, తగిన విధంగా విధిని నిర్వహించకుండా ఉండడంతో లోపాలు జరుగుతున్నాయి. ఆ విధంగా లోపాలు జరగకుండా చూడాలి. ఇంకా పటిష్టంగా కంప్యూటరైజ్ చేసి, లోపాలు సవరిస్తే, ఆదాయం పెరుగుతుంది. ఒక విషయం గమనించాలి. స్టాంప్ డ్యూటీ పెరిగిన కొద్దీ, రిజిస్ట్రేషన్స్ తగ్గుతున్నాయి. ఇంకా కూడా ఆర్. వొ.ఆర్‌లు నడుస్తున్నాయి.ఎందుకు? స్టాంప్ డ్యూటీ ఎక్కువగా ఉంది. రూరల్ ఏరియాలో గల స్టాంప్ డ్యూటీని తగ్గించి, రిజిస్ట్రేషన్స్ పెరగడానికి ప్రభుత్వం చర్యలు ఏమయినా తీసుకోవాలి. అప్పుడే రిజిస్ట్రేషన్స్ పెరగడానికి వీలు ఉంటుంది. సామాన్యులు కూడా రిజిస్ట్రేషన్స్ చేసుకుంటారు. పెద్ద వారికి సంబంధించి కూడా ఉన్నాయి. కానీ చిన్న వారి విషయం కూడా గమనంలోకి తీసుకుని, ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ కె. కళా వెంకట రావు: అధ్యక్షా, మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశ పెడుతూ పేదలకు సంబంధం లేదు అన్నారు. ఇందులో ఉండే 2వ పేరాలో " రు. 20 కు మించిన విలువ గల సరకులు డెలివరీ ఆర్డర్స్‌కు పైసలు స్టాంప్ సుంకం విధించడం జరుగుతుంది. అంటే రు. 20 ఉండే డెలివరీ ఆర్డర్స్ మీద కూడా 20 పైసలు ఉంటుంది. చిన్న వారికి, పేదలకు అనేది కాదు కానీ

అన్నిటికీ పెంచుకుంటూ పోవచ్చును. అమెండ్‌మెంట్స్ తీసుకువచ్చారు. గవర్నమెంట్‌కి వచ్చే ఆదాయం ఎంత ఉందో, బయట పే చెయ్యవలసిన డ్యూటీ ఇంచుమించుగా సమానంగా, ఇంకా అదనంగా కూడా ఉంటుంది. ఆ మొత్తంలో చేతులు మారిన దానిని గురించి కూడా వ్రాశారు. ఈ రోజున అమెండ్‌మెంట్స్ వస్తున్నాయి కనుక మంత్రిగారు నాలుగు విషయాలు చెప్పారు.
సా.5.10

ఈ కంపెనీలు కోర్టు ద్వారా తెచ్చుకుని ఆర్డర్సు పైన కాని మదింపు చేసేటప్పుడు చేసే సుంకంలో హెచ్చు తగ్గులు కాని వీటితోబాటు గవర్నమెంటుకు లీగల్‌గా రావలసిన అమౌంటు ప్రక్కకు పోతుంది. దానిని తీసుకోవడానికి ఆలోచన చేయవలసిన సమయము. పేపర్లు ఉదయం చదివి, సాయంత్రం వదలివేస్తాము. కాని అందులో ఉంది నిజమా అంటే ఎలా? దానిని మదింపు చేయవలసి ఉంటుంది కాబట్టి కాగ్నిజెన్సులోకి తీసుకోవాలి.

శ్రీ చాడా వెంకట రెడ్డి: అధ్యక్షా, స్టాంపు డ్యూటి ఇప్పటికే ఎక్కువగా ఉందనే అభిప్రాయం ఉంది. ఇది కంపెనీలకు సంబంధించింది. చిన్న వారికి కాదు అంటున్నారు. ఒకసారి పెరిగిన తరువాత వర్తించదు అనేది లేదు. స్టాంపులంటే కుంభకోణం గుర్తుకు వస్తుంది. రిజిస్ట్రేషన్ అంటే అవినీతికి నిలయమైనటువంటిది అనేది ఉన్నది. కంప్యూటరైజేషన్ చేసిన తరువాత కూడా మార్పు రావడం లేదు. పెంచుకుంటూ పోతే ఎక్కువ అవుతుంది అంటున్నారు కాని తగ్గుతుంది. నర్సింహయ్యగారు చెప్పినట్లుగా గ్రామాలలో ఒక్క ఇల్లు కూడా రిజిస్ట్రేషన్ చేసుకునే పరిస్థితి లేదు. అందువల్ల తగాదాలు పెరిగిపోయి సమస్యలు పెరిగిపోతున్నాయి. గ్రామ ప్రాంతాలలో స్టాంప్ డ్యూటి తగ్గించడానికి ఏమైనా ఆలోచన చేస్తుందా? ఉన్న వారికి కంపెనీలకు పెట్టినప్పుడు, లేని వారికి కూడా వెసులుబాటు ఉండేలా చేస్తే బాగుంటుంది.

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి: అధ్యక్షా, ఈ రోజు గౌరవనీయులు రెవిన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాద రావు గారు పెట్టిన స్టాంపు బిల్లును సమర్థిస్తూ గతంలో తెలుగుదేశం హయాంలో ఈ రోజు మేడ్చల్ల శాసన సభ్యులు దేవేందర్‌గౌడ్‌గారు కూడా ఇక్కడ ఉన్నారు. ఆ ప్రాంతంలో భూములు విపరీతంగా పెంచారు. ఎకరం రు.50 వేలు ఉన్న భూమి రు.5 లక్షలు, ఎకరం రు.5 లక్షలు ఉన్న భూమి రు.50 లక్షలు చేశారు. ఇది చాలా లోపభూయిష్టంగా ఉంది. అది గవర్నమెంట్ ఆర్థిక వనరులను పెంచడానికి ఈ బిల్లు తేవడం తప్పనిసరి ఎందుకంటే ప్రభుత్వం మీద అధిక భారం పడుతుంది. కాని బిలో ది పావర్టీ లైన్ పీపుల్‌ని గుర్తించి స్థలాలు కొనుక్కుంటే వారికి తక్కువ ఖర్చుతో రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే బాగుంటుందని తమరి ద్వారా మంత్రిగారికి సూచిస్తున్నాను. రూరల్ ఏరియాస్ చూస్తే కొంతమంది ఇండస్ట్రీ హోల్డర్సు, ఇండస్ట్రీస్ పెట్టేవారు బ్యాంకు లోన్ల కోసం పొలాలు కొని ఎక్కువ రేట్లతో రిజిస్ట్రేషన్ చేయించుకొని బ్యాంకు రుణాలు తెచ్చుకుంటున్నారు. దానికి ఒక ప్రత్యేక చట్టం తెస్తే బాగుంటుందని కోరుతున్నాను. దీనిని హృదయపూర్వకంగా స్వాగతిస్తూ సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

SRI KOMIREDDI RAMULU: Chairman sir, I have given a non-official amendment to Clause 5 and I will now move it. Sir, I beg to move:

Add the following as sub clause (iii) to Clause 5 (1) after 5(1)(b)(ii):

"The weaker section S.C., S.T., and B.C., farmers are exempted from paying Stamp Duty".

CHAIRMAN: The non-official amendment moved.

శ్రీ కొమిరెడ్డి రాములు: ఇంతవరకు మూడ్ ఆఫ్ ది హౌస్ చూశారు. స్టాంప్ డ్యూటీ చాలా ఎక్కువగా పెరిగిపోయింది. రిజిస్ట్రేషన్‌లో కరప్షన్ చాలా పెరిగింది. అధికార పార్టీ సభ్యులు, లెఫ్ట్ పార్టీ సభ్యులు మాట్లాడారు. ఏమైనా, the worst sufferers

are the weaker sections. గ్రామాలలో ఉంది. ట్రాక్టర్లు, అగ్రికల్చర్ ఇంప్లిమెంట్సు కొనడానికి వెళితే లక్షరూపాయల వరకు మాత్రమే ఎగ్జమ్షన్ ఇస్తున్నారు, తరువాత ఇవ్వడం లేదు. వీకర్ సెక్షన్సుకు ఎగ్జమ్షన్ ఇవ్వాలని కోరుతున్నాను. గ్రామాలలో వారు రిజిస్ట్రేషన్‌కు వెళ్లే పరిస్థితి లేదు. గ్రామ పంచాయితీలలో, మున్సిపాలిటీలలో మార్పిడి చేసుకుంటున్నారు. ఇది ఇల్లీగల్ అవుతుంది. బ్యాంకులలో రుణాలు దొరకడం లేదు. ఈ సెక్షన్సు ఎక్కువ సబ్‌స్టిట్యూట్ చేయాలని కోరుతున్నాను. నర్సింహయ్యగారు వదిలి పెట్టమని చెబుతున్నారు. వదలి పెడుతున్నాను. నేను మూవ్ చేసినట్టుగా కాకుండా ప్రభుత్వం మూవ్ చేసినట్టుగా చేయాలి. Through you, I request the Hon'ble Minister for Revenue to kindly accord exemption in stamp duty to the weaker sections, particularly S.C., S.T., and B.C., and move this amendment from the Government side.

డా.కె.నగేష్ (ఆలేరు)ః అధ్యక్షా, ఈ సవరణ చట్టాన్ని మా పార్టీ తరపున ఆహ్వానిస్తున్నాను. గ్రామీణ ప్రాంతానికి ప్రత్యేకంగా కొన్ని రాయితీలు ఇవ్వవలసిన అవసరం ఉంది. మా జిల్లా హైదరాబాదుకు దగ్గరగా ఉంది. సినిమా యాక్టర్లు, మిగతా వారు కాని వెయ్యి రూపాయల దానిని పది వేల రూపాయల దానిని కొనడం వల్ల రు.10లక్షలు, రు.15 లక్షలకు వచ్చింది. రిజిస్ట్రేషన్ చేయిస్తామంటే పెట్టలేని పరిస్థితి ఉంది. ఫూరెస్ట్ ఆఫ్ ది పూర్ ప్రజానీకానికి రిజిస్ట్రేషన్ వెసులుబాటు కల్పించే విధానం చేయాలని కోరుతున్నాను. రిజిస్ట్రేషన్ విధానంలో కంప్యూటర్ పెట్టినా , వారం రోజులు 15 రోజులు పడుతుంది. ఎన్ని పెంచినా కట్టడానికి రెడీగా ఉన్నా ఒక గంటలో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వస్తుంది, 15 నిమిషాలలో ఆర్ ఆర్, ఇ.సి. వస్తుందని చెబుతున్నా, ఇది వాస్తవంలో రూపుదాల్చలేదు. కన్‌స్యూమర్ నుండి డబ్బులు వసూలు చేసి తీసుకుంటున్నా, స్టాంప్ డ్యూటీ ఏ రకంగా పెంచినా ఆహ్వానిస్తారు. గ్రామీణ ప్రాంతాలను, పట్టణ ప్రాంతాలను వేరుగా చేసి చెప్పారు. ఆంధ్రకు, తెలంగాణాకు తేడా ఉంది. ఆంధ్రలో త్వరగా రిజిస్ట్రేషన్సు జరుగుతాయి. తరువాత కన్‌సర్న్డ్ ఎమ్ఆర్ఒకు పంపి టేకప్ చేస్తారు.తెలంగాణాలో ఇప్పటి వరకు ఇలా జరగడం లేదు.

సా.5.20

కాబట్టి రిజిస్ట్రేషన్స్ వద్దన్నా, కాదన్నా జరిగిపోతున్నాయి. మా బొమ్మనవర మండలంలో అలా చాలా ఉన్నాయి. టి.వి.9లో కూడా వచ్చింది. దానిని మూడు తరాలవారు మారి వారి ఖాయస్తులో ఉన్నా రిజిస్ట్రేషన్ చేసుకునే హక్కు లేకుండా పోయింది. హైదరాబాదు నుండి వెళ్లిన వారు అంతా వాటి రిజిస్ట్రేషన్ చేసుకుంటూ యం.ఆర్.వొ సర్టిఫికేట్ ఇస్తున్నారు. అక్కడున్న రైతులు ఎక్కడికి లోన్స్‌కి వెళ్లినా, రిజస్ట్రేషన్ కాలేదని, మ్యూటేషన్ కాలేదని యం.ఆర్.ఓ ఆపుతున్నారు. ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. నల్గొండ జిల్లా రెవ్యూ మీటింగ్‌లో రెవెన్యూ మినిస్టర్ గారికి చెప్పాము. అయినప్పటికీ ఇప్పటివరకూ ఎటువంటి యాక్షన్ తీసుకోలేని పరిస్థితులు ఉన్నాయి కాబట్టి ఈ రిజిస్ట్రేషన్‌కి సంబంధించి తెలంగాణా ప్రజలలో వాస్తవంగా అనేక కష్టాలు ఉన్నాయి. హైదరాబాదులో రియల్ ఎస్టేట్ గొడవలు దీని వల్లే వస్తున్నాయి. రిజిస్ట్రేషన్ చేసే ముందు కరెక్ట్‌గా డాక్యుమెంట్లు అన్నీ వచ్చిన తరువాత రిజిస్ట్రేషన్ చేస్తే బాగుంటుందని తమ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ డి. ప్రసాదరావుః ఇప్పుడు ప్రతిపాదించిన సవరణలు వేరే విషయాల చర్చలు వచ్చాయి. సవరణలకు సంబంధించి స్పష్టంగా ఉన్నాయి. వేరే వారికి సంబంధించింది కాదు. రెండులో పది, ఈ సెక్షన్ రెండు కంపెనీలు విలీనం అయినప్పుడు ప్రభుత్వానికి రావలసిన స్టాంప్ డ్యూటీ ఎగవేసిన కార్యక్రమం జరుగుతోంది. లీకేజ్‌ని ప్లక్ చేయాలనేదే సవరణ. కొన్ని రాష్ట్రాలలో తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో చాలా కాలం క్రితమే జరగాలి, దురదృష్టవశాత్తు జరగలేదు.ఇప్పుడు ప్రభుత్వం దృష్టికి తెచ్చాము. 2) 47-ఎ ఎక్కడయినా జిల్లాల్లో జరిగే రిజిస్ట్రేషన్ క్రింద అధికారులు ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రాకుండా, ఏదయినా అవినీతికి పాల్పడి తక్కువ వాల్యూయేషన్ చేస్తే ఆ విలువను మరొకసారి చూడడానికి సవరించడానికి ఐజి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌కి అవకాశం ఇచ్చారు. ఈసెక్షన్ మనకు ఎవరికి ఇబ్బంది లేనిది. మూడవది రికవరికి సంబంధించి ఎవరయినా బకాయి ఉన్నప్పుడు ఇప్పటివరకూ ఉన్న రెవెన్యూ రికవరి చట్టం ప్రకారంగా రికవరి ఉందని చెప్పారు. అది లెంతీ ప్రొసీడ్యర్. డిపార్ట్‌మెంట్

పరిధిలో లేదు. కాబట్టి డిపార్ట్‌మెంట్ పరిధిలో రెవెన్యూ రికవరి చేసుకునేందుకు ప్రతిపాదించిన సవరణ. ఆలాగ్ రేట్స్‌కి సంబంధించి చిన్న సవరణచేయడం జరిగింది. దీనిలో గౌరవసభ్యుల ఇంట్రస్ట్ తెలుసుకోవడం జరిగింది. ఇవన్నీ 1971లో నిర్ణయించినవి. రేట్ డెలివరీ ఆర్డర్ 1971లో పూర్వకాలంలో నిర్ణయించింది. 1000 రూపాయల వరకూ 20 పైసలు ఉండింది. అది ఇప్పుడు పది రూపాయలకు పెంచడం జరిగింది. ఈ రోజు రేట్లు చూసినట్లయితే అది గొప్ప విషయం కాదు. డెలివరి ఏ ధరకు తీసుకుంటారో మనకు తెలియనిది కాదు. దీనికి పెద్ద అబ్జక్షన్ ఎవరికీ ఉండదని అనుకుంటున్నాను. ఇతర చిన్న చిన్న అమెండ్‌మెంట్స్ రాములుగారు చెప్పారు. వారు చెప్పిన వీకర్ సెక్షన్స్, లోయర్ ఇన్‌కమ్ గ్రూప్ , స్మాల్ ఫార్మర్స్‌కి లక్ష రూపాయల వరకూ ఎగ్జెంషన్ దీనిలో ఇవ్వడం జరిగింది. ఇదేకాకుండా, ఇటువంటివి అవసరం వచ్చినప్పుడ గతంలో ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తూ ఎగ్జెంషన్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు కూడా అవసరమని భావిస్తే ఎప్పుడు కావాలంటే అప్పుడు నోటిఫికేషన్ ద్వారా కొన్ని సెక్షన్స్ ఎగ్జెంషన్ ఇవ్వడానికి అవకాశం ఉంది. కాబట్టి వారు చెప్పిన అమెండ్‌మెంట్ అవసరం లేదని అనుకుంటున్నాను. దయచేసి వారు ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. ఏకగ్రీవంగా దీనిని ఆమెదించవలసిందిగా కోరుతున్నాను. నర్సింహయ్యగారు ఈ సవరణకు సంబంధం లేని విషయాలను, అక్కడ అవినీతి విషయాలను చెప్పారు. దానికిగాను కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. నేను అవినీతి లేదని చెప్పడానికి సాహసించడం లేదు. అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో ఉన్నట్లుగా, దీనిలో కూడా అవినీతి ఉంది. దీనిని తగ్గించడానికి ఒక ప్రయత్నం జరుగుతోంది. దానిలో కంప్యూటరైజేషన్ మనం ప్రవేశపెట్టడం ద్వారా కొంత వ రకూ వ్యక్తుల ప్రాధాన్యత తగ్గించి వారి ప్రభావం, ఇంటర్‌ఫియరెన్స్ తగ్గించడం జరిగింది. దాని వల్ల పూర్తిగా తగ్గిందని అనడం లేదు. ఇంకా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. అలాగే విజిలెంట్‌గా ఉండడం. దృష్టికి వచ్చిన విషయాల మీద చర్యలు తీసుకోవడం. తప్పులు చేసిన వారి మీద చర్య అవసరం. పనిష్మెంట్ అవసరం. ఈ విషయంలోదృష్టిపెట్టడం జరుగుతుంది. వీలయినంతవరకు తగ్గించే ప్రయత్నాలు చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. స్టాంప్ డ్యూటీకి సంబంధించి హెచ్చుతగ్గులు ఉండడంవల్ల ఎక్కువ చెల్లించలేనందువల్ల అన్ని రిజిస్ట్రేషన్స్ జరగడం లేదనే వాదన ఉంది. నేను అంగీకరిస్తాను. సమగ్రంగా హెచ్చుతగ్గులను పరిశీలించమని జిల్లాలో ఉండే జాయింట్ కలెక్టర్లను ఆదేశించాము. అనామలీస్ కమిటికి సంబంధించి జాయింట్ కలెక్టర్ ఛైర్మన్‌గా ఉంటారు. మిగతా అధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ సవరణ చేసి ప్రతిపాదన తీసుకొని రమ్మని చెప్పాము. ఇదే కాకుండా, ముఖ్యమంత్రిగారు ఒక ఉన్నత స్థాయి సమావేశంలో ఒక ఆలోచనను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్టాంప్ డ్యూటీ తగ్గించుకొనేందుకుగాను, పెరిగిన ఆస్తుల విలువలను వాస్తవంగా తీసుకురావడం వల్ల స్టాంప్ డ్యూటీ తగ్గించే ప్రక్రియ ప్రయత్నం చేయమని వారు ఆదేశించారు. ఆ ప్రక్రియకి ప్రభుత్వం పూనుకుంటోంది. సాధారణంగా ఇటువంటి లోపాలు సవరించేటప్పుడు తప్పకుండా అందరి సలహాలను తీసుకొని సవరణ తీసుకువస్తాము. ఇంతవరకు ఈ లీకేజ్ ఉండకుండా, ఈ ప్రభుత్వానికి ఆర్థికపరమైన నష్టం జరగకుండా ఉండడానికి ఈ సవరణలను ఆమోదించాలని, ఈ రేట్లను ఏకగ్రీవంగా అంగీకరించి ఆమోదించాలని హృదయ పూర్వకంగా కోరుకుంటున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః మంత్రిగారు చెప్పినదాని ప్రకారంగా ఇది ఆమోదించవలసిందే. ఆదాయం తేవలసినదే. మంత్రిగారు నేను చెప్పిన పాయింట్‌ని గమనించలేదు. చిట్‌ఫండ్స్‌కి సంబంధించి రిజిస్ట్రేషన్ అయిన తరువాత వారు మోసం చేస్తే, సబ్‌స్క్రైబర్స్ మోసపోతున్నారు. డబ్బు కోల్పోతున్నారు. సెంట్రల్ యాక్ట్‌కి సంబంధించి 14 రాష్ట్రాల్లో అమలులో ఉంది. మన రాష్ట్రంలో తమిళనాడు, కర్ణాటక ఈ రెండు, మూడు రాష్ట్రాల్లో లేదు. ఈ సెంట్రల్ యాక్ట్‌ని మనం ఇన్‌కార్పొరేట్ చేస్తే, మనం ఈ సబ్‌స్క్రైబర్స్‌ని మోసపోకుండా చూడడానికి వీలుంది. వైట్ కాలర్ అఫెండర్స్ కొంత మందిని చూస్తున్నాము. దీని మీద ప్రభుత్వానికి ఆలోచన ఉందాలని అడుగుతున్నాము. ఈ బిల్లు మంచిది, దీనిని ఆహ్వానిస్తాము. మేము ఖచ్చితంగా సపోర్ట్ చేస్తాము. ఈ రకమైన విషయాలను మీరు ఆలోచన చేస్తున్నారా అనే విషయం తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పడాల అరుణః ఈ స్టాంప్ రిజిస్ట్రేషన్‌లో మహిళలకు 50 శాతం రాయితీ ఇస్తామని చెప్పడం జరిగింది. గౌ.న మంత్రిగారు ఎన్నికల హామీలను ఎంతవరకు నిలబెట్టుకుంటారో, లేకపోతే ఇందులో ఏమైనా పొందుపరుస్తారా? మహిళల కోసం

చాలా చెబుతున్నారు. కానీ ఆచరణలో ఎక్కడా కనబడడం లేదు. దయచేసి ఈ రిజిస్ట్రేషన్‌లో అయినా మహిళా రిజర్వేషన్‌ను అమలుచేస్తారాఅని అడుగుతున్నాను. మహిళా రిజర్వేషన్ ఎప్పుడో స్వర్గీయ ఎన్.టి. రామారావుగారు 9 శాతం పెట్టినప్పుడు మేమంతా రాజకీయాలలోకి వచ్చాము. నేను మండల ప్రెసిడెంట్‌గా వచ్చాను. అదే విధంగా, మహిళలకు ఆస్థి హక్కులో కూడా ఇచ్చారు. ఇప్పుడు ఈ రిజిస్ట్రేషన్స్‌లో కూడా 50 శాతం ఇవ్వవలసిందిగా గౌ.న మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

SRI KOMIREDDI RAMULU: Chairman sir, I am really convinced with the statement made by the Hon'ble Minister for Revenue that he would ensure the exemptions in future through notification for the weaker sections, particularly scheduled castes, scheduled tribes and backward classes in case of registrations relating to these people.

{Interruptions from Sri Nomula Narasimhaiah}

I am requesting it for the entire state. Further, the Hon'ble Lady Member is requesting exemption for women in registration fee. I request the Hon'ble Minister to consider that aspect also.

I may be permitted to withdraw the amendment and I support the Bill whole hearedly.

**<u>Non Official amendment to Clause - 5:</u>**

SRI KOMIREDDI RAMULU: Chairman sir, I may be permitted to withdraw:

Add the following as sub clause (iii) to Clause 5 (1) after 5(1)(b)(ii)

" the weaker section S.C., S.T., and B.C. farmers are exempted from paying Stamp Duty".

CHAIRMAN: Non Official amendment withdrawn.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: చిట్‌ఫండ్స్‌కి సంబంధించి గౌ.న నోముల నర్సింహయ్యగారు చెప్పిన విషయాలు ఎప్పటికప్పుడు మా దృష్టికి వస్తున్నాయి. అటువంటివి అరికట్టడానికి తీసుకోవలసిన చర్యల గురించి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. తప్పకుండా అటువంటి సంధర్భాలు వచ్చినప్పుడు వీరి సలహాలను పరిగణనలోకి తీసుకొని ఎటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా ఉండడానికి ప్రయత్నం చేద్దామని మనవిచేస్తున్నాను. రాములుగారు విత్‌డ్రా చేసుకున్నందుకు వారి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. తప్పకుండా, ఎక్కడ అవసరం అనుకుంటే, అక్కడ బీద వర్గాల అవసరాలకు నోటిఫికేషన్ ద్వారా వారి ప్రయాజనాలను కాపాడడం జరుగుతుంది. అందుకుగాను ఆందోళన పడవలసిన అవసరం లేదు. అరుణగారు స్త్రీలకు సంబంధించి చెప్పారు. దాని గురించి ఇప్పుడు చెప్పాలంటే నాకు రెండు గంటల సమయం కావాలి. ఇప్పుడు జరిగిన ఎన్నికలు 5 సంవత్సరాలకు జరిగాయి. ఇప్పుడు కేవలం ఆరు మాసాల కాలం పూర్తయింది. వారిని ఒక్కసారి బయట అడగమనండి. గతంలో మహిళలకు సహాయం చేసినదానికన్నా, ఎక్కువ సహాయం వారు పొందుతున్నారా లేదా అనేది వారినే గ్రామీణ ప్రాంతాలకి వెళ్లి తెలుసుకోమనండి.
సా.5.30

అధ్యక్షా, మహిళలకు 25 పైసల వడ్డీకి రుణాలిచ్చే కార్యక్రమం జరుగుతుంది. 8 లక్షల ఇళ్లు కట్టే కార్యక్రమం కూడా జరుగుతోంది. సుమారు వెయ్యి కోట్ల ప్రోగ్రామ అది. అదే విధంగా 8 వేల కోట్లకు సంబంధించిన భూమిని పంపిణీ చేయబోతున్నాము. పట్టాలు కూడా మహిళల పేరు మీదే ఇచ్చే కార్యక్రమం జరుగుతుంది. వాళ్లు మమ్మల్ని శాసనసభలో విమర్శించడం కాదు. బయటకు వెళ్లి చూడండి. అదే విధంగా వాళ్లు చెప్పిన స్టాంప్ డ్యూటీ విషయం పరిశీలనలో ఉంది. సందర్భం వచ్చినప్పుడు అది కూడా చేస్తాము, అది కూడా చేసేస్తే మహిళల తరఫున మాట్లాడడానికి మీకు అవకాశం ఉండదు.

దయచేసి ఇది అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఇప్పటికే చాలా నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఇప్పటివరకు అమలు చేస్తున్న అనేక హామీల మాదిరిగా ఇది కూడా ఫుల్‌ఫిల్ చేస్తారని, ఆందోళన చెందవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీమతి పడాల అరుణచే అంతరాయం)

శ్రీమతి కె. సురేఖ(శ్యాంపేట): అధ్యక్షా, మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు తెలుగుదేశం పార్టీకి లేదు. 1999 వ సంవత్సరంలో ఏ మహిళలలైతే గెలిపించారని విర్రవీగారో, మొన్న జరిగిన ఎన్నికలలో వాళ్లను ఓడించినది కూడా మహిళలే! వాళ్లకు లోన్లు ఇస్తామని, ఇళ్లు ఇస్తామని, గ్యాస్ పొయ్యిలు ఇస్తామని ఆర్.టి.సి బస్సులెక్కించి, హైద్రాబాద్ చుట్టూ తిప్పించి వాళ్లకు ఏమి చెయ్యలేదు. ఈనాడు తెలుగుదేశం పార్టీని ఓడించింది మహిళలే! వాళ్లు అంగన్‌వాడీ టీచర్లను నడి రోడ్డు మీద కొట్టించిన సంఘటనలు ఎక్కడికి పోయాయో గుర్తు రావడం లేదేమో! ఈ రోజేమో మహిళల గురించి మాట్లాడుతున్నారు ఆ రోజేమో ఒక్క మహిళా ఎం.ఎల్.ఏ కూడా ఈ శాసనసభలో మాట్లాడలేదు. వాళ్లకు ఏ మాత్రం నైతిక హక్కు లేదని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఛైర్మన్: ఈ బిల్లుకు సంబంధం లేని విషయాలు మాట్లాడొద్దు. కూర్చోండి. I am very sorry.

శ్రీ కె. అచ్చంనాయుడు(హరిశ్చంద్రాపురం): అధ్యక్షా, మహిళలకు ఎవరు ఏమి చేశారో వాళ్లకు తెలుసు. వాళ్ల అవకాశం వచ్చినప్పుడు ....

ఛైర్మన్: అవన్నీ బిల్లుకు సంబంధించిన విషయాలు కావు. బిల్లు పరిధి దాటి పోకూడదు.

శ్రీ కె. అచ్చంనాయుడు: మంత్రి గారిని స్ట్రెయిట్‌గా మేము అడుగుతున్నాము. మహిళల గురించి ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏమి చేసిందో వాళ్లకు తెలుసు, గ్రామాలలో జరుగుతున్న విషయాలు కూడా తెలుసు. దాని జోలికి మేము పోవడం లేదు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో మేము అధికారంలోకి వచ్చిన తరువాత, ఎవరైనా సరే, ఈ రిజిస్ట్రేషన్ మహిళల పేరు మీద చేసుకుంటే ఆ రిజిస్ట్రేషన్ ఖర్చులో యాభై శాతం రాయితీ మేము ఇస్తామని ముఖ్యమంత్రి గారు, వాళ్ల పార్టీ స్పష్టంగా చెప్పింది. రాజశేఖర రెడ్డి గారిచ్చిన హామి నెరవేర్చదలచుకున్నారా? మీరిచ్చిన హామికి తప్పుకున్నారని మేము అడిగాము. మిగతావన్నీ ఎందుకు, మహిళలకు మీరేమి చేశారు, మేమేమి చేశాము, మొన్న నిర్ణయం తీసుకున్నాం అంటున్నారు. మీరు మోసం చేసి అధికారంలోకి వచ్చారు. మీరు మ్యానిఫెస్టోలో చెప్పారు, గ్రామగ్రామానికి తిరిగారు. మేము అధికారంలోకి వస్తే ఎవరైతే మహిళల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకుంటారో అందులో యాభై శాతం రాయితీ ఇస్తామని చెప్పారు. అది ఇస్తున్నారో, లేదా మాటతప్పుతున్నారా ! చెప్పండి. మిగతావన్నీ మాకెందుకు?

ఛైర్మన్: బిల్లుకు సంబంధం లేని విషయాలు మాట్లాడొద్దు. I am very sorry. దీంట్లో మీరేమైనా అమెండ్‌మెంట్స్, క్లాజ్ ఇలా బిల్లు విషయాలు మాట్లాడండి. జనరల్ విషయం మాట్లాడి డిస్కషన్ పెట్టండి. బాగుంటుంది. I am sorry. ఎవరు రెయిజ్ చేసినా కూడా అంతే. ఆమెకు కూడా అదే మాట. మీకు కూడా అదే మాట. ఇది బిల్లుకు సంబంధినవి కావు కాబట్టి I am not taking in to consideration.

## 2. 2004, భారత స్టాంపులు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు
(ఆమోదించబడినది)

The Question is

"That the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2004 be taken into consideration"

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2, 3, 4 AND 5**

CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 5 and they are before the House.

(Pause)

The Motion was adopted and the Clauses 2, 3, 4 and 5 were added to the Bill

**CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

CHAIRMAN: There are no amendments to the Clause 1, Enacting Formula and Long Title and they are before the house.

(Pause)

The Motion was adopted and the Clauses 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI D. PRASADA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2004 be passed"

CHAIRMAN: Motion moved. The question is:

"That the Indian Stamp (Andhra Pradesh Amendment) Bill, 2004 be passed"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

## చట్టబద్ధ తీర్మానము
## 2004, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థలు మరియు ఎండోమెంట్ల (సవరణ) ఆర్డినెన్సు
## (2004, ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్సు నెం. 4)
(నిరాకరించబడినది)

SRI NOMULA NARASIMHAIAH: Mr. Chairman, Sir, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2004 (A.P. Ordinance No.4 of 2004) promulgated by the Governor on 28th October, 2004"

## ప్రభుత్వ బిల్లులు

## 3. 2004, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థలు మరియు ఎండోమెంట్ల (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI M. SATYANARAYANA: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2004 be taken into consideration"

CHAIRMAN: Motion moved. Now discussion.

శ్రీ కె. కళా వెంకట్రావు: అధ్యక్షా, ఈ తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి ప్రభుత్వం ఎంత ఎక్కువ కలుగజేసుకుంటే అక్కడ అన్ని సమస్యలు ఉత్పన్నం అవుతాయి. క్రిస్టియానిటీకి వరల్డ్‌లో వాటికన్ సిటీ ఎటువంటిదో, హిందువులకు సంబంధించి తిరుపతి దేవస్థానం అటువంటిది. రాబడిలో కాని పవిత్రతలో కాని జనం సందర్శించే దాంట్లో కాని సెకెండ్ largest community in the world. పవిత్రత కలిగినటువంటి దేవాలయాలలో ఇదేదో చిన్న పిల్లలకు తాయిలాలు ఇచ్చినట్లుగా ఒక మున్సిపల్ ఛైర్మన్, ఒక హుడా ఛైర్మన్ ను లేదంటే ఆ యాక్ట్‌ని ఎప్పటికప్పుడే తొందర తొందరగా అమెండ్ చేస్తూ అందులో పాలక వర్గ సభ్యులను ఎక్కువ చేసుకుంటూ పోతే అక్కడ ఉన్నటువంటి పవిత్రత తగ్గడానికి అవకాశం ఉంటుంది. ఎంత ఎక్కువ మంది అయితే అంత ఎక్కువ సమస్యలు అక్కడ ఉత్పన్నమవుతాయనేటువంటిది ఉంది. ఇవ్వాళో , నిన్నో నేను పేపర్‌లో కూడా చూసాను. ఇప్పుడున్నటువంటి బోర్డ్ మెంబర్స్ ఎవరికి వాళ్లే, గతంలో వేస్తున్నటువంటి నేషనలైజ్డ్ బ్యాంక్స్‌లో వేసే డిపాజిట్లను, డేకి 70 లక్షల నుండి 80 లక్షలు రాబడి వస్తున్న దేవుని తాలుకా సొమ్మును సంవత్సరానికి 500 కోట్లు దాటి 600 కోట్లు వస్తుందని అదే పేపర్‌లో చూసాను. నేను మార్నింగ్ మంత్రి గారికి కూడా చెప్పాను. అలాంటిది కమిటెడ్ ఎక్స్‌పెండీచర్ ఏదైతే 500 కోట్లు ఉందని వారు చెప్పారో మిగతా నూరు, నూట యాభై కోట్లను .... మనం వ్యాపారస్తులనో లేక ఇంకేదో చేసుకునే వారినో, సినిమా యాక్టర్లనో, వాళ్లనో , వీళ్లనో తీసుకొచ్చి దేవుడి తాలుకా శేష వస్త్రాలని చెప్పి, అవి దొరకకపోతే బజారులో దొరికినటువంటి చీరలను కొనేసి వాళ్లకు సన్మానం చెసో లేదా బ్యాంక్ ఛైర్మన్ వస్తే ఆయనకు శేష వస్త్రమని చెప్పి శేష వస్త్రాలు దొరకకపోతే బయట ఒక చీరో లేక పంచో కొని తీసుకొచ్చి ఆయనను సాటిస్‌ఫై చేసినటువంటి వ్యక్తుల్లో, ఇది పవిత్రమైన స్థలం అని చెప్పి భక్తులు వచ్చి వెళ్తున్నప్పుడు వారికి కానుకలు ఇచ్చుకుండేటవంటి ఆ ట్రస్ట్ నమ్మకం ఆ ట్రస్ట్ అనేది పోతే దైవ సన్నిధికి వచ్చే రాబడి కాని, మనుషులు కాని తగ్గుతారు.

సా.5.40

కాబట్టి ఆ ట్రస్ట్‌ను పెంపొందించే విధంగా, ఆ నమ్మకాన్ని పెంపొందించే విధంగా మనం చేసుకుంటూ పోవాలే తప్ప అక్కడ ఎవరినో శాటిస్‌ఫై చేయడానికి వ్యవహరించే పద్ధతి మంచిది కాదని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ఈరోజు పేపర్లలో చూశారు, ట్రస్ట్ బోర్డులో వున్న వారిలో ఎవరు ఒత్తిడి తీసుకొస్తున్నారు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మీద . ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు ఎగ్జిక్యూటివ్ పవర్స్ according to Act వుంటాయి. అయితే ప్రభుత్వం చిన్నగా ఒక ఫింగర్ పెడుతోంది. ఇక్కడ వున్నటువంటి ప్రిన్సిపల్ సెక్రటరీని గాని, సెక్రటరీని గాని తీసుకెళ్లి బోర్డులో కూర్చోబెడుతున్నారు. ప్రభుత్వానికి ఎప్పుడూ అధికారం వుంటుంది. ఈ శాసనసభకు ఎప్పుడూ అధికారం వుంటుంది, మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి కూడా వుంది. ప్రత్యేకంగా ప్రిన్సిపల్ సెక్రటరీని గాని, సెక్రటరీని గాని తీసుకెళ్లి అక్కడ పెడితే దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు వున్న పవర్స్‌లో ఫింగర్ పెట్టినట్లవుతుంది. ఈ వేలు పెట్టే కార్యక్రమం తగ్గించుకోవాలి. ఇంతకు ముందు మంత్రిగారు శాసనసభలో కమిట్ అయ్యారు. మాకు రూ. 30 కోట్లు రావాలి అక్కడి నుంచి , రావడం లేదు, అందువల్ల మా ప్రిన్సిపల్ సెక్రటరీగారు అక్కడికి వెళుతున్నారు, మేము ఈజీగా తీసుకొస్తాం, సిజిఎఫ్ నిధులు మీకు ఇస్తామని చెప్పారు. ఇంతకన్న ఎవిడెన్స్ ఇంకేమి కావాలి? దేవాలయం, దాని

తాలూకు పవిత్రతను కాపాడే బాధ్యత మన మీద వుంది, ప్రత్యేకంగా ప్రభుత్వానికి వుంది. ప్రభుత్వంలో వుండే పార్టీకి మరీ ఎక్కువగా బాధ్యత వుంటుంది కాబట్టి ఏదైనా ఒక యాక్ట్‌ను చేసినపుడు వీటన్నింటినీ పరిగణలోకి తీసుకోవాలి. అక్కడ వుండే పవిత్రతను కాపాడుతూ ముందుకు సాగే పరిస్థితులుండాలే తప్ప ఎక్కడో బయట చీరెలు కొని తీసుకెళ్లే వాళ్లను ఛైర్మన్‌గా వేయడం, ఏమయ్యా మేము వ్యాపారం చేసుకుంటున్నాం, ఫలానా పంజాబు నేషనల్ బ్యాంకులో ఈ నెలలో వచ్చే రూ. 50 కోట్లు పెట్టండి, వాళ్లు నాకు రూ. 5కోట్ల లోను ఇస్తామని చెప్పే వ్యక్తులను బోర్డు మెంబర్స్‌గా వేయడం, అలాగే తుడా ఛైర్మన్ మనకు ఫ్రెండ్ కాబట్టి ఆయనను తీసుకెళ్లి ఒక మెంబర్‌గా వేయడం లాంటి పద్ధతి మంచిది కాదు. గత ఆరు మాసాల నుంచి, సంవత్సరం నుంచి చూస్తున్నాం హిందూ మతం ఎలా అవుతోందో . ఆరవ శతాబ్దంలో శంకరాచార్యులు, రామానుజాచార్యుల కాలంలో ఏవిధంగానైతే హిందూ మతం ద్వైత మతం, అద్వైత మతం అని డిఫరెంట్ డిఫరెంట్ Sects గా విడిపోయిందో ఇప్పుడు కూడా పేపర్లను బట్టి చూస్తే అదే పరిస్థితి వచ్చే అవకాశాలు గోచరిస్తున్నాయి. ఈ సభ జాగ్రత్తగా లేనపుడు, వ్యక్తులను మెంబర్స్‌గా వేసేటపుడు సరైన నియమాలు పాటించనపుడు, దేవస్థాన విషయంలో ఎక్కువగా కలుగజేసుకుంటూ ఫింగరింగ్ చేస్తే అది దేవాలయ పవిత్రను పాడు చేసినట్లవుతుంది. కాబట్టి తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమంటే , ఇద్దరు సభ్యులు అక్కడ లేకపోయినా పాలకమండలి వారికి గాని, యాక్ట్‌కు గాని వచ్చే నష్టమేమీ లేదు. అక్కడ వున్న వారినే భరించలేక ఆ దేవుడు బాధలు పడుతున్నాడు. మనం వేసే ఛైర్మన్లు గాని, మెంబర్స్ గాని వారి విషయం పేపర్లలో చూడండి. మంత్రిగారు మాట్లాడిన మాటలు చూస్తే, ప్రిన్సిపల్ సెక్రటరీగారు వెళ్లగానే రూ. 30కోట్లు తీసుకొస్తారంటే, అక్కడ వున్నటువంటి దేవుడికి సపర్యలు చేసి అది దాటిన తర్వాత మనకు ఇంకోవిధమైన ఉద్దేశ్యాలుంటే వాటిని నెరవేర్చుకోవడానికే తప్ప మరొకటి కాదు. భక్తులు ఇచ్చే సొమ్మును మనం బలవంతంగా కోయర్సివ్ మెథడ్స్ ద్వారా తీసుకరావలసిన పని లేదు. అలాంటి పరిస్థితి వున్నది కాబట్టి ఈ ఎమెండ్‌మెంటును ఆపుకోమని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, నేను ఈ బిల్లును డిస్అప్రూవ్ చేయడానికి ముఖ్యోద్దేశ్యం ఏమంటే ఈ ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చిన పద్ధతి బాగా లేదు. ఆర్డినెన్స్ ద్వారా బిల్లును తీసుకరావలసిన అవసరం లేదు, రెగ్యులర్ కోర్సులో తీసుకరావచ్చు, ఎలాగూ అసెంబ్లీ నడుస్తోంది. ఆ పద్ధతుల్లో తీసుకరావడానికి వీలుంది. ఆవిషయం పెద్దలు సత్యనారాయణగార్కి బాగా తెలుసు . ఇది against to the Ordinance అని మొదటి నుంచీ అంటున్నాం . పాపం, ఆరకంగా ఆయన ఆలోచన చేయవలసివుండె . ఆయనంటే మాకు చాలా గౌరవం వుంది. కాని ఈ సందర్భంగా వారి దృష్టికి కొన్ని విషయాలను తమరి ద్వారా తీసుకరాదలిచాను.

అధ్యక్షా, వీళ్లు చెప్పిన దాని ప్రకారం తిరుపతి పట్టణాభివృద్ధి ప్రాథికారిక సంస్థ ఛైర్మన్, అలాగే రెవెన్యూ శాఖలో ఎండోమెంట్స్ ఇన్‌ఛార్జ్‌గా వుండే ముఖ్య కార్యదర్శి ఈ ఇద్దరిని బోర్డులో మెంబర్స్‌గా వేస్తున్నారు. వీరిని మెంబర్స్‌గా వేయడంలో తప్పు లేదు. కాని తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన అనేక రకాల ఆస్తులు అనేక రకాలుగా అన్యాక్రాంతం అయ్యాయి . అక్కడికి వెళ్లిన పెద్దలు ఎవరి భక్తి కొద్దీ వారు పని చేసి వస్తున్నారు, ఆ పెద్దలు ఏమైనా వాటిని బయటకు తీశారా? అలాగే రెండో విషయం – భక్తులు ఇస్తున్నటువంటి కానుకలకు సంబంధించిన లెక్కలు లేవు. ఇంతకు ముందు నేను పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీలో వెళ్లాను, ఈసారి ఏమి జరిగిందో ఏమో నాకు తెలియదు. నేను ఆ సందర్భంగా అనేక విషయాలు చెప్పాను. పాపం అవన్నీ చెబుతుంటే, నోముల నరసింహయ్య భక్తిపరుడా, ఈ విషయాలు చెప్పడం ఏమిటి? అని చెమటలు, ముచ్చెమటలు పట్టాయి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కి, అక్కడున్న అధికారులందరికీ . మనం జనరల్‌గా చూస్తున్నాం, గ్రామాలలో వినాయక విగ్రహాలు పెట్టి ఆయన చేతిలో ఒక లడ్డు పెడితే, అది ఐదు రూపాయలదే అయినా యాభైవేలు, లక్ష, ఐదు లక్షల వరకు పోతోంది. భక్తులు తీసుకొచ్చిన ఆభరణాలు తదితర డిస్పోజ్ చేయవలసిన వస్తువులను చూస్తే, వాటికి సంబంధించి అసలక్కడ లెక్కే లేదు. నాకు తెలిసి మన రాష్ట్రానికి చెందిన మాజీ గవర్నర్ ఆయన అక్కడికి వెళ్లిన సందర్భంగా ఒక చీర పెట్టారు. దాని తాలూకు వ్యాల్యుయేషన్ చూస్తే సుమారుగా రూ. 25వేల నుంచి రూ. 30 వేలుంటుంది. ఏమయ్యా, ఫలానా తారీఖు నాడు చీర వచ్చింది,

దాన్ని డిస్పోజ్ చేశారా అంటే వారి దగ్గర ఆ లెక్క లేదు.  పాపం అక్కడ వుండే లోకల్ ఎం.ఎల్.ఏ– ఇవి కూడా వుంటాయా అని ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. డిస్పోజ్ చేస్తే ఎక్కడ చేశారో మాకు తెలియదంటూ ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు అందరూ . ఇంత కిరాతకంగా తింటున్న పరిస్థితి వుంది అక్కడ . నాకు ఈవిధంగా చెప్పడంలో వేరే ఉద్దేశ్యమేమీ లేదు. భక్తులు భక్తి కోసం అక్కడి వచ్చి వాళ్ల విశ్వాసాన్ని చాటుకుంటున్నారు. అధ్యక్షా, కొంతమందికి దేవుడి మీద ప్రేమ, భక్తి మీద శ్రద్ధలుంటాయి. మరి కొంతమందికేమో ప్రసాదం మీదే శ్రద్ధ . ఇక్కడ వుండే ఆస్తులను అనేక రకాలుగా దుర్వినియోగం చేసే వాళ్ల మీద నిఘా వుండాలి. మీరు పెడుతున్న అధికారులు ఎప్పటికప్పుడు మానీటర్ చేయాలి. అక్కడ ఇప్పటి వరకు ఎ.జి. ఆడిట్ లేదు. కూలగొట్టింది కడతారు, కట్టిన దాన్ని కూలగొడుతున్నారు, ఇదేపని పొద్దుందాకా. ఏందిరా అంటే డబ్బులు కావాలి. ఎవరి సొమ్ము సార్ ఇది? ఇది పబ్లిక్ మనీ . ఈ పబ్లిక్ మనీకి సంబంధించి ఈ రకమైన దుర్వినియోగం జరుగుతున్న విషయాన్ని గమనించవలసిన అవసరం వుంది.

ఇకపోతే, దేవాలయాలకు సంబంధించిన భూములు కొన్ని అన్యాక్రాంతమయ్యాయి. కొన్ని భూములను పేదలు చేసుకుంటుంటే వాళ్లను తొలగించే ప్రాసెస్‌లో వున్నారు. సింహాచలం గాని ఇతరత్రా చోట్ల ఆవిధంగా చేస్తున్నారు. దాన్ని మా కొరటాల సత్యనారాయణగారు, నేను పెద్దలు సత్యనారాయణగారి దృష్టికి తీసుకొచ్చాం . పేదవాళ్లంటే అత్యంత విశ్వాసం వుండి పని చేసే ఆలోచన వున్న మంత్రిగారు కాబట్టి దీనిపై శ్రద్ధ పెట్టి ఈ సమస్యను సార్టవుట్ చేయండి. ఏ రకంగా దీన్ని డిస్పోజ్ చేస్తే సవ్యంగా వుంటుందో ఆలోచన చేయాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో వీళ్లను మెంబర్స్‌గా పెట్టడంలో తప్పు లేదు గాని ఒక్కటైతే నిజం సార్. ఇద్దరు అదనంగా వచ్చినా, ఇంకా నలుగురు అదనంగా వచ్చినా, టిటిడి అనగానే అదేదో అత్తగారి సొమ్ము అయినట్లు దాన్ని కొంతమందే దానం చేయాలి, ఇంకొంతమంది దాన్ని దానం చేయకూడదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. అసలు ఛైర్మన్ ఎవరు? మన రాష్ట్ర ప్రభుత్వంలో మన మంత్రిగారిచే నియమించబడినటువంటి వ్యక్తి. మంత్రిగారికి సంబంధం లేదు, మరెవరికీ సంబంధం లేదు, హోల్ అండ్ సోల్ మొత్తం నేనే అనే పరిస్థితి వుంది, ఆ రకంగా వుండకూడదు. Everything should be under the control of the House and the Government. అది లేకుండా మాకు ప్రత్యేకత వుందనే పేరుతో తినడానికి వీలు లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మంత్రిగారు ఒక మంచి ఆలోచన చేశారు. పేదలు, నిర్వాసితులు అనేక రకాలైన ఇబ్బందుల్లో వున్నారు కాబట్టి వారి గురించి కూడా ఆలోచించి ఒక బిల్లు పెడితే మిమ్ములను ఎప్పటికీ తలుచుకుంటారు, ఆ పేదలు మీ ఫోటోను ఇళ్లల్లో పెట్టుకుని పూజలు చేసుకుంటారు, ఆ విషయాన్ని గమనించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
సా.5.50

అధ్యక్షా, నేను ఈ బిల్లులో ఎమెండ్‌మెంట్ మూవ్ చేయడం జరిగింది. కారణం ఏమంటే దానికి ప్రధానంగా తుడా కి సంబంధించి వైస్ చైర్మన్‌ని దీనికి మెంబర్‌గా వేయడం జరిగింది. అదే మాదిరిగా ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి రెవిన్యూ సెక్రటరీని వేయడం జరిగింది. నాకు తెలిసినంతవరకు ఎండోమెంట్స్ రెవిన్యూ సెక్రటరీ హిందూ ఉంటారు. ఎందుకంటున్నానంటే తుడా యాక్ట్ కూడా మార్చవలసిన అవసరం వస్తుంది దీని కారణంగా. ఎందుకంటే టిటిడి యాక్ట్ ప్రకారం ఏ మెంబర్ అయినా కూడా హిందూ ఉండాలని చెప్పి అందులో టిటిడి యాక్ట్‌లో బోర్డులో స్పెసిఫిక్‌గా ఉంది. తుడా కి సంబంధించి చట్టం మార్చకుండా తుడా చైర్మన్ ఎవరైనా సరే ఇందులో మెంబర్‌గా ఉండాలని మీరు ఈ రోజు ఏదైతే ఆర్డినెన్స్ తెచ్చి ఎమెండ్‌మెంట్ అడుగుతున్నారో ఒకదానికి ఒకటి కాంట్రడిక్టరీగా ఉంది. చట్టంలో లొసుగులు ఉంటాయి. ఎందుకంటే టిటిడి యాక్ట్‌లో ఏ మెంబర్ అయినా సరే బోర్డుకు సంబంధించిన వ్యక్తి హిందూ అన్నప్పుడు ఈ రోజు తుడా యాక్ట్‌లో అది లేదు. తుడా యాక్ట్‌లో కూడా హిందూ ఉండాలని చెప్పవలసిన అవసరం ఉంది. ఇది చాలా తొందరపడి తీసుకున్న నిర్ణయం. పెద్దలు నర్సింహయ్య గారు చెప్పినట్లు అంత తొందరగా ఆర్డినెన్స్ తీసుకు వచ్చి పెట్టడం ఏమైనా కొంపలు మునుగుతున్నాయా? ఆర్డినెన్స్ ఎందుకు తీసుకు రావలసి వచ్చింది? ఒకటి రెండు నెలల్లో అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయని తెలిసి ఆర్డినెన్స్ తెచ్చారు. అనాలోచితంగా చట్టం చూడకుండా అందులో ఉన్నటువంటి యాక్ట్ చూడకుండా తీసుకు వచ్చారు. ఈ యొక్క ఎమెండ్‌మెంట్

'provided he is Hindu' అన్నటువంటిది ఈ యొక్క తుడా చైర్మన్‌కి సంబంధించి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎండోమెంట్స్ హిందూ ఉంటారేమో అని నా ఉద్దేశ్యం. తప్పకుండా పెడతారని నేను అనుకుంటున్నాను. లేకపోతే అది కూడా మార్చవలసిన అవసరం ఉంటుది. టిటిడి యాక్ట్ మార్చండి. టిటిడి యాక్ట్‌లో ఆ రకంగా ఉంది. టిటిడి యాక్ట్ నేను చేయలేదు. ఇక్కడ టిటిడి ఎక్జిస్టింగ్ యాక్ట్‌లో ఉంది. అందుకని కాంట్రడిక్టరీగా ఇది వస్తుంది అని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. టిటిడి కి సంబంధించి చర్చ చాలా జరగవలసిన అవసరం ఉంది. చాలా అవకతవకలు జరుగుతున్నాయి. అనేక రకాలుగా టిటిడి కి సంబంధించిన బిల్డింగ్స్ టూరిజం డిపార్ట్‌మెంట్ వారు స్క్వేర్ ఫీట్ 5 రూపాయలకు ఈ చేతి నుంచి తీసుకుని ఆ చేత్తో 500 రూపాయలకు సబ్‌లీజ్‌కు ఇస్తున్నారు. టూరిజమ్ డిపార్ట్‌మెంట్‌ని పెంచి పోషించవలసిన బాధ్యత టిటిడికి ఎందుకు ఉంది? అదే విధంగా100 ఎకరాల భూమిని ఏ రకంగా టూరిజమ్ డిపార్ట్‌మెంట్ వారు టిటిడి నుంచి తీసుకుని సబ్‌లీజ్‌కు ఇస్తున్నది? సబ్‌లీజ్‌కు ఇస్తున్న భూమి మీరు వ్యాపారం కోసం బ్యాంకులలో కూడా దానిని తాకట్టు పెట్టవచ్చు అని చట్టం కూడ ఉంది. ఈ భూమి ఒక్కటే కాదు. చాలా ఉన్నాయి. శ్రీకాళహస్తిలో ఒక కుటుంబంలోమొత్తం ఆడబిడ్డలే. మొత్తం వారికి ఉన్న ఆస్థి అంతా దేవునికి రాసి మరు నిముషం ఆత్మహత్య చేసుకున్నారు. ఆ ప్రాపర్టీని ప్రొటెక్ట్ చేసుకుని అమ్మడంలో కూడా అనేక రకాలుగా అవతవకలు చేశారు. ఈ రకంగా చెప్పుకుంటూ పోతే చాలా టైమ్ అవుతుంది. దీనికి సంబంధించిన విషయం కాదు కాబట్టి ఇప్పుడు అప్రస్తుతం. టిటిడి ఆస్తులను పరిరక్షించవలసిన అవసరం ఉంది. టిటిడి మెంబర్స్ ఎవరైతే ఉన్నారో వారు అక్కడ దర్శనం చేసుకోవడం, వి.ఐ..పి ట్రీట్‌మెంట్ తీసుకోవడం జరుగుతోంది తప్ప టిటిడి ఆదాయం విషయంలో కానీ, టిటిడికి సంబంధించిన ఆస్తులను రక్షించే విషయంలో కానీ, అవినీతి అరికట్టడంలో కానీ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ రోజు టిటిడికి సంబంధించి ఉదయం కూడా చెప్పాను. కోట్ల రూపాయలు ఇతర పనులకు మళ్లిస్తున్నారు. వీరికి ఏమి అధికారం ఉంది? ఒక సెంటిమెంట్‌తో, ఒక పవిత్ర భావంతో దేవుని మీద నమ్మకంతో ఇక్కడ వేస్తున్న డబ్బు ఇతర పనులకు మళ్లించడానికి ఎవరికీ అధికారం లేదు. ఉదయం మంత్రి గారు చెప్పినప్పుడు ఎక్కడైనా దేవాలయ నిర్మాణం కోసం ఒక్క పైసా కూడా స్టేట్ గవర్నమెంట్ ఇవ్వడం లేదు అన్నారు. అలాంటి పరిస్థితులలో టిటిడి డబ్బు ఇతరత్రా కార్యక్రమాలకు మళ్లించడం కాదా? దేవాలయ పునర్నిర్మాణం కొరకు ఖర్చు పెట్టండి. ధర్మ ప్రచారం కోసం ఖర్చు పెట్టండి. తప్పులేదు. కానీ మిగతా కార్యక్రమాలకు ఈ డబ్బు మళ్లించి ఆ రకంగా అనేక అవకతవకలు టిటిడిలో జరుగుతున్నాయి. అక్కడున్న పాలకులు కానీ ఆఫీసర్స్ కానీ వేసిన రోడ్డే మళ్లీ ఒక నెలకే వేస్తారు. ఎందుకంటే కమిషన్ వస్తుంది. ఎక్జిక్యూట్ చేస్తున్న అనేక కార్యక్రమాల మీద విపరీతమైన కమిషన్ తీసుకుని అక్కడ అవినీతి కుంభకోణాలకు పాల్పడి దేవుడికి పవిత్రమైన భావంతో ఇచ్చే డబ్బు దుర్వినియోగం చేస్తున్నారు. మంత్రి గారు వచ్చే బడ్జెట్ సెషన్‌లో అయినా సరే దీని మీద చర్చ జరపాలి. టిటిడిని అనేక రకాలుగా ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉంది. టిటిడి ని పరిరక్షించవలసిన అవసరం ఉంది. టిటిడికి వస్తున్న ఆస్తులు కానీ, డబ్బులు కానీ సక్రమమైన పద్ధతిలో దేవునికి ఉపయోగపడేలా, ధర్మ ప్రచారానికి ఉపయోగపడేలా చేయాలి తప్ప అనవసరంగా వృధా చేయక, అవినీతి లేకుండా అరికట్టవలసిన అవసరం ఉందని కోరుతున్నాను.

SRI K. RAMULU: Mr. Chairman, Sir, while welcoming this Bill, I propose an amendment to the Clause 2 of the Bill that in stead of 13 members, it should be 23 members at least from the each district.

అధ్యక్షా, మా గౌరవ మంత్రి గారు యాక్ట్‌లో ఏదైనా తప్పు రాశారు అనో లేకపోతే ఎమెండ్‌మెంట్‌లో పొరపాటు ఉందీ అనో నేను అనలేను. వారు సుప్రీంకోర్టులో లాయరు. వారు సీనియర్ పార్లమెంట్ మెంబర్‌గా ఉన్నారు. వారు రాత్రింబవళ్లు కృషి చేసి బహుశా ఈ ఎమెండ్‌మెంట్ ప్రపోజ్ చేసి ఉంటారు. రాష్ట్రంలో 23 జిల్లాలు ఉన్నాయి. ప్రతి జిల్లా నుంచి ఒక మెంబర్ ఉంటే కనీసం అక్కడ నుంచీ వెళ్లే భక్తులకు ఏమి డిఫికల్టీస్ ఉన్నాయో తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. మొన్న నర్సింహయ్య గారు చెప్పారు. అక్కడికి వెళ్లినట్లున్నారు. మేము కూడా పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీతో రత్నాకర రావు గారు ఇంకా ఇతర సభ్యులము వెళ్లాము. రూరల్ ఏరియాస్ నుంచీ, గ్రామీణ ప్రాంతాల నుంచి అక్కడికి వెళ్లే వారికి నిజంగా మినిమమ్ గౌరవం దొరకడం లేదు. ఆంధ్రప్రదేశ్ నుంచి ఎవరైతే భక్తులు పోతారో వారిని అక్కడ ఏ విధంగా చూడాలో ఆ విధంగా వారిని చూడడం లేదు. ఎప్పుడైనా లైన్‌లో పోయి చూస్తే where the devotees like cattle are standing in serpentine queues లైన్‌లో వారి ఇబ్బందులు

చూస్తుంటే చాలా బాధ వేస్తుంది. అట్లా జరగకుండా చూడాలి. ఇక్కడ నుంచి ఎమ్ఎల్ఏ ఒక ఉత్తరం ఇస్తే దానిని తీసుకుపోతే అక్కడ చెల్లదని చెప్పిన తరువాత మొన్న పిఏసి కమిటీ వెళ్లినప్పుడు చెప్పాము. దానికి అక్కడ ఇ.ఓ గారు చెప్పారు. ఈ గుడిని రాజులు నిర్మించారు. రాజుల తరువాత ఇప్పుడు నేరుగా గవర్నమెంట్ చేతులలోకి వచ్చింది. తరువాత ఎలెక్టెడ్ మెంబర్స్‌ను ట్రస్ట్ బోర్డులో మెంబర్లుగా తీసుకుంటున్నారు. వారు రాసిన ఉత్తరాలు చెల్లుతాయి అని చెప్పారు. రికమెండ్ చేసిన ఉత్తరాలు తీసుకుని అక్కడకు వెళ్లిన తరువాత కూడా వారు సరిగా చూడడం లేదని నేను వేరే వారిని అడిగితే చెప్పారు. ఇంత దూరం నుంచి వెళ్తారు. మెట్ పల్లి నుంచీ అంటే మళ్లీ నర్సింహయ్య గారు ఏమైనా అనగలరు అందుచేత బాలకొండ నుంచి కమ్మరపల్లి నుంచి, మహబూబ్‌నగర్ జిల్లా నుంచీ పోవడానికి 24 గంటలు పడుతుంది. భార్యా, భర్త, నలుగురు పిల్లలు, రెండు సందూకులు నెత్తిన పెట్టుకుని పోతే అక్కడ కూడా క్యూ లైన్‌లో సరిగా ఉండడం లేదు. లడ్డూస్ మీద రెండు కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం సబ్సిడీ ఇస్తున్నారు అన్నారు. లడ్డూ మీద సబ్సిడీ ఇచ్చే అవసరం లేదు. భక్తులు వందలు, వేలు ఖర్చు పెట్టుకుని స్పెషల్ దర్శనానికి టికెట్లు కొనుక్కుని వెళ్తున్నారు. కనుక లడ్డూ మీద సబ్సిడీ అవసరం లేదు.

చైర్మన్:- ఇవన్నీ మీ ఎమండ్‌మెంట్స్‌లో ఉన్నాయి. మిగతావి చెప్పండి.

శ్రీ కొమిరెడ్డి రాములు:- This is part of an amendment because the Officer should be an Hindu as far as the Hindu Amendment act is concerned and always there should be a muslim member. ప్రతి జిల్లా నుంచి ఒక మెంబర్ ఉంటే 23 మంది ఉంటారు. అక్కడ లోకల్‌గా ఉన్న ఎమ్.ఎల్.ఏ కూడా ఉన్నట్లయితే లోకల్‌గా ఉన్న సమస్యలు తెలుసుకుని అక్కడే చెబుతారు. బయట వారికి సమస్యలు అంతగా తెలియవు కనుక లోకల్ సభ్యులను తప్పక వేయాలి. రెవిన్యూ సెక్రటరీ అన్నారు. హిందూ యాక్ట్‌లో అలాగే ఉంది. అందుకోసం రెవిన్యూ సెక్రటరీ కానీ లేకపోతే తుడా వి.సి కానీ లేక ఇంకొకరు కానీ ఈ ఎమెండ్‌మెంట్ లో క్యారీ అయినట్లయితే ఎలక్షన్ కాకుండా అయిపోతుంది. My only request to the Hon'ble Minister is that instead of 13 members, it should be 23 members so that each district can have its representation in the body. కాబట్టి ప్రతి జిల్లాకు ఒకరిని పెట్టాలి.

సా 6 .00

ఫ్లోర్ లీడర్స్ అందరినీ పెట్టమని అంటున్నారు . తిరుపతి శాసనసభ్యుని కూడా ఇందులో మెంబరుగా పెట్టామని అంటున్నారు సార్ . దయచేసి ఈ ఎమెండ్‌మెంట్ ఆలోచించమని కోరుతున్నాను .

డా కె నాగేష్: స్పీకర్ సర్, 1987 ఎమెండ్‌మెంట్ యాక్ట్, 2004 క్రింద ఎమెండ్ చేయడానికి నేను మనస్పూర్తిగా మాపార్టీ తరఫున ఆహ్వానిస్తున్నాను . సమర్థిస్తున్నాను . ఇప్పటివరకు ట్రస్ట్ బోర్డు మెంబర్లు 13 వరకు ఉంటే రకరకాల వ్యక్తులను, పైరవీ కార్యక్రమాలు ఇందులో ఉండే పరిస్థితి ఉంది . ప్రభుత్వానికి అనుసంధానం చేయడం వలన అటానమస్‌గా ఉండే పరిస్థితి ఉంది . ఇప్పుడు ప్రభుత్వానికి అనుసంధానం చేయడం వలన దేవాలయం భూములు, మిగతా విషయాలు , ధార్మిక విషయాలు , నేరుగా ప్రభుత్వానికి తెలియజేసే అవకాశం కలిగి, దానిపై ఆలోచించే అవకాశం ఉంటుంది కాబట్టి దీనిని ఎటువంటి భేషజాలు లేకుండా కొనసాగించాలి . ఈ విషయంలో గత సెషన్‌లో జూలైలో మాట్లాడాము . టిటిడి లో ప్రధానంగా అర్చక, పరిచారక, ప్రచారక విభాగాలు చాలా కష్టపడుతున్నాయి . వారికి సరైన వేతనాలు తీసుకునే పరిస్థితి లేదు . వేద పాఠశాలలు, వేద సంస్కృతి ప్రచారం చేయడానికి ఉపయోగించే సంస్కృతి తగ్గిపోయింది . కంప్యూటర్ ద్వారా సుదర్శన చక్రం అనే కార్యక్రమం నడుస్తుంది తప్ప దేవాలయాల ధార్మికత పెంచే పరిస్థితి కనిపించడంలేదు . పూజారులను సరిగా పట్టించుకునే పరిస్థితి లేదు . ఆ డబ్బు నీరు మీరుకు డైవర్ట్ చేసే పరిస్థితి ఇప్పటివరకు కనిపించింది . ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా సరైన ధార్మిక ప్రచారం కోసం టిటిడికి వచ్చే ఆదాయం ఉపయోగించాల్సిన అవసరం ఉంది . రు 500 కోట్లు ఆదాయం కల

టిటిడి నుండి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి శైవ, వైష్ణవమతం ఏదయినా మానవత కలిగిన ధార్మిక విధానం కోసం ప్రయత్నం చేయాలి . దీనికోసం, పోయినసారి ఈ ఎమెండ్‌మెంట్ కోసం దీనిని పెడితే బాగుంటుందని అడిగాను . అవకాశం ఉంటే ధార్మిక ప్రచారానికి ఉపయోగపడే విధంగా క్లాజ్ చేయాలని నిగమాగమ శాస్త్రాల గురించి రకరకాల అభిప్రాయాలు వచ్చాయి . దీనిపై పూజారులందరూ హైదరాబాద్‌లో పెద్ద ర్యాలీ తీశారు . ఈ నిగమాగమ శాస్త్ర బేధాలు ప్రజలకు తెలియని పరిస్థితి ఉంది కాబట్టి ఈ విషయంలో ప్రజలను చైతన్యవంతులను చేయడానికి ఈ ధనం వినియోగించాలి . ధార్మికంగా ప్రజలు దగ్గర కావాలి . ఈ విషయంలో టిటిడి ఖచ్చితంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ, దీనిని మనస్పూర్తిగా సమర్థిస్తున్నాను .

శ్రీ ఇ . దయాకర రావు: అధ్యక్షా, ఈ బిల్‌లో కొన్ని లోపాలు కూడా ఉన్నాయి . ముఖ్యంగా టిటిలో చాలా అవకతవకలు జరిగాయి . ఈ 7 నెలల కాలంలో ఇంకా చాలా అవకతవకలు జరిగాయని మంత్రిగారి దృష్టికి కూడా అక్కడ చాలా సందర్భాలలో తీసుకుని రావడం జరిగింది . ఎందుకంటే మహా మండపం విషయంలో కొంతమంది కట్టాలనీ, కొందరు కట్టవద్దనీ, వేద పండితులు ఎక్కువ సంఖ్యలో కట్టాలని చాలామంది చెబుతున్నారు . ప్రభుత్వం కమిటీని వేసింది . రిపోర్టు వచ్చిన తరువాత కట్టము అని చెప్పారు . ఎండొమెంట్స్ మినిస్టరు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఛైర్మన్, చినజియ్యర్ స్వామి గారి దగ్గరకు వెళ్లి తప్పకుండా కడతామని కాగితం వ్రాసి ఇవ్వడం జరిగింది .పేపర్లో చూశాము, మీడియా ద్వారా చూశాము . మళ్లీ తప్పించుకునారు, వాళ్ల ఇబ్బందులు ఏమున్నాయో ఆ విధంగా జరిగింది . మహా మండపం కూల్చడానికి నాకు తెలిసి సుమారు రు 5, 6 కోట్లు ఖర్చుపెట్టారని తెలుస్తున్నది . దీంట్లో ఎంతో అవకతవకలు జరిగాయనే దాంట్లో వాస్తవాలు ఎంతో మంత్రిగారు తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను . అక్కడ కొంతమంది అర్చకులు గానీ, పండితులు గానీ ఉత్సవ విగ్రహాలను తిరుమల నుండి ముంబాయి, మద్రాసు లో కొంతమంది ఉన్నతవర్గాల ఇండ్లకు తీసుకుని పోయి, పూజలు చేయించారు అనేది తెలిసింది . దీనిమీద ఎంక్వయిరీ వేస్తే వాస్తవాలు తెలిసి కూడా దానిని ఇవో గారు తొక్కిపెట్టి బెదిరించి వారితో స్టేట్‌మెంట్లు ఇప్పిస్తున్నారు అని తెలిసింది, ఇందులో వాస్తవాలు కూడా మంత్రిగారు తెలియజేస్తే బాగుంటుందని కోరుతున్నాను . ఇంకొక విషయం అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్‌ను మెంబరుగా వేస్తామని మీరు అంటున్నారు . స్థానిక శాసనసభ్యుడు, మునిసిపల్ ఛైర్మన్‌ను వేయకుండా ఒక అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్‌ను వేయాలని ఎందుకు అనుకుంటున్నారు . భవిష్యత్తులో అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్‌గానీ, ప్రిన్సిపల్ సెక్రటరీ గానీ వారు మైనారిటీ వ్యక్తి వస్తే చట్టం అడ్డు రాదా అని అడుగుతున్నాను . హిందూ దేవాలయాలలో మైనారిటీ వారు వద్దనే చట్టం ఉంది . రేపు అటువంటి పరిస్థితి వస్తే వారికి అర్హత ఉంటుందా ? తెలియజేయాలని కోరుతున్నాను . అర్బన్ డెవలప్‌మెంట్ ఛైర్మన్‌కోసం మీరు ఈ బిల్‌ను పెట్టినట్లు మాకుఅర్థం అవుతున్నది . అతనిమీద అభిమానంతో లేక పలుకుబడితో పెట్టారని తెలుస్తున్నది . టిటిడిలో జరిగిన అవకతవకలపై ఒక మంచి అధికారితో, లేక సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించితే బాగుంటుంది . ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత హిందూ దేవాలయాల మీద గౌరవం పోతున్నది . తిరులలో అవినీతి, అశుభ్రత విపరీతంగా పెరిగిపోయింది . నేనే కాదు, ప్రతి ఒక్కరూ అనడం జరుగుతున్నది . దయచేసి మంత్రిగారు శ్రద్ధ వహించి అవకతవకలు అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను .

శ్రీ ఎం. సత్య నారాయణ రావు : అధ్యక్షా, మొట్టమొదట సోదరుడు నర్సింహయ్యగారు స్టాట్యుటరీ రిజల్యూషన్ పెట్టారు దాని విషయం చెబుతున్నాను . నాకేమీ అభ్యంతరం లేదు గానీ 1, 2 మాసాలలో అసెంబ్లీ సెషన్ వస్తున్నపుడు ఆర్డినెన్స్ చేయవలసిన అర్జంటు అవసరం ఎందుకు వచ్చింది అని అన్నారు . దీనిని నేను అభినందిస్తున్నాను . తప్పు లేదు . కొన్ని పరిస్థితులలో అవకతవకలు ఎక్కువ జరుగుతున్నాయి అనే ఉద్దేశ్యంతో నేను కూడా వేరే ఉద్దేశ్యం కాదు గానీ కళా వెంకట రావుగారు చెప్పిన విషయం, ఇవన్నీ నా దృష్టికి వచ్చింది కాబట్టి వెంటనే చేయాలనే ఉద్దేశ్యంతో చేస్తున్నాను . సరే . నర్సింహయ్యగారి ఆవేదన అర్థం చేసుకున్నాను . అసెంబ్లీకి త్వరలోనే వచ్చేప్పుడు ఆర్డినెన్స్ ఎందుకు చేస్తారు అని అడిగారు . పై విషయాలు దృష్టిలో ఉంచుకునిచేశాము, అది పెద్ద పట్టించుకోవద్దు . ఇకముందు ఇది కాకుండా జాగ్రత్త పడదాము .

సెషన్ ఒదు ఆర్డినెన్స్ చేయకూడదు అనే దానితో నేను కూడా మీతో ఏకీభవిస్తున్నాను గానీ ఏమి చేయాలి ? ఏమయితే ఏమి గానీ దీని పట్టింపు లేదు . కళా వెంకటరావుగారు విషయాలు చెప్పారు . అక్కడ జరుగుతున్న అవకతవకలు, వచ్చినవారికి చీరలు పెట్టడం, సన్మానించడం, సినిమా యాక్టర్లు ఇతరులు ఏదైతే చెప్పారో నేను మినిస్టర్ అయి వెళ్లిన తరువాత నా దృష్టికి వచ్చింది . వ్యవహారం సరిగా లేదు . ఎట్లా కంట్రోల్ చేయాలి అంటే మీ మంత్రులు వాళ్లు ఉన్నపుడు డైరెక్ట్ డీలింగ్ చీఫ్ మినిస్టరు చేస్తున్నారు . నేను మంత్రినయినా ఇతర దేవాలయాలకు గానీ, తిరుమలకు కాదు అని ఆయన పబ్లిక్‌గా చెప్పారో లేదో తెలియదు గానీ ప్రైవేటుగా చెప్పారు . నేను ఆ మాదిరిగా కాదు . నాకు సంబంధించినంతవరకు వారికి ఉండే ఇబ్బంది నాకు లేదు . ఏది వున్నా దానిని కంట్రోల్ చేయాలి నేను సభకు సమాధానం ఇవ్వాల్సి ఉంది .
సా.6.10

ఇవ్వాళ తిరుమల తిరుపతికి సంబంధించి ఏ వ్యవహారం వచ్చినా, దానికి ఛైర్మన్ జవాబు చెప్పడు, ఇ.ఓ. చెప్పడు. ఎండోమెంట్స్ మినిస్టరే జవాబు ఇస్తాడు. కాబట్టి ఏ పొరపాటు జరిగినా నన్ను తగులుకుంటారు మీరంతా. నేను ఎండోమెంట్స్ మినిస్టర్‌గా వచ్చిన తరువాత వెంటనే మా ఆఫీసర్‌ను పిలిచి అడిగాను. ఆయన అన్నాడు, సార్, ఇప్పటి వరకూ వస్తున్నది, అటానమి బాడీ మాది, దీంట్లో గవర్నమెంట్‌కు సంబంధం లేదు, ఇండిపెండెంట్ డెసిషన్ తీసుకొంటామని చెపుతున్నారు, మేము ఎంత చెప్పినా వినడం లేదు అని నాతో చెప్పడం జరిగింది. కాబట్టి అక్కడ జరిగే అవకతవకలన్నింటిని కంట్రోల్ చేయాలనే ఉద్దేశ్యంతో నా రిప్రజెంటేటివ్ అక్కడ ఉంటే ఇవన్నీ జరగవు అనే ఉద్దేశ్యంతో ప్రిన్సిపల్ సెక్రటరీని కూడా బోర్డులో చేర్చడమయింది. ఇందాకే కళా వెంకట్రావు గారు చెప్పారు. అవన్నీ నా దృష్టికి కూడా వచ్చాయి. కాబట్టే వాటిని కంట్రోలు చేయడం కోసం మా ప్రిన్సిపల్ సెక్రటరీని పెట్టాలని డెసిషన్ తీసుకున్నాము. కాబట్టి ఇది మంచి ఉద్దేశ్యంతోనే చేసింది. మీరు బాధ పడవద్దు.

ఇక రెండవ అబ్జెక్షన్ తుడా ఛైర్మన్‌ను చేర్చడం గురించి వచ్చింది. ఏదో ఉద్దేశ్యంతో పెట్టారని కొంత మంది అంటున్నారు. కిషన్‌రెడ్డిగారు చెప్పిన పాయింట్ కూడా వ్యాలిడే. I agree with you. రేపొద్దున తుడా ఛైర్మన్ మైనార్టీ వర్గాల నుండి ఎన్నిక కావచ్చును, అప్పుడు టి.టి.డి. చట్టం అడ్డం వస్తుంది కదా అన్నారు. నిజమే, ఇది సెక్యులర్ స్టేట్ కాబట్టి ఎవరైనా ఎలక్టు కావచ్చు. నేను యాక్ట్ కూడా చూశాను. There is a provision. చట్టంలో ఉంది. Whether he is Principal Secretary or TUDA Chairman or aybody - he must be compulsorily Hindu. కిషన్‌రెడ్డిగారు ఇచ్చిన అమెండ్‌మెంట్‌ను చూడగానే నేను కూడా ఆలోచించాను. మా లా సెక్రటరీని సంప్రదిస్తే, యాక్ట్‌ను నాకు చూపించారు. దానిని కిషన్‌రెడ్డిగారికి చూపించాను, ఆయన satisfy అయ్యాడు. మరి ఎందుకో మళ్లీ అమెండ్‌మెంట్ ఇచ్చాడు. If he is not a Hindu he cannot be a Member of the TTD Board. కాబట్టి మీరు బాధపడవలసిన అవసరం లేదు. దానిని విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇక మిత్రులు కొమ్మిరెడ్డి రాములు మాట్లాడుతూ, 23 జిల్లాల నుండి ఒక్కొక్క ప్రతినిధిని టిటిడి బోర్డులో మెంబర్లుగా చేర్చాలని కోరారు. కళా వెంకట్రావుగారు ఇంతకు ముందే చెప్పారు, ఎక్కువ మందిని పెట్టుకుంటూ పోతుంటే, వారికి చీరెలు, సారెలు అంటూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు, కాబట్టి ఇంత మంది ఎందుకు అని ఆయన అంటాడు. 13 మందే ఎక్కువ అని ఆయన అంటున్నారు. పాపం, ఈయనేమో, 23 మందిని చేర్చాలంటారు.....

శ్రీ కొమ్మిరెడ్డి రాములు :అందులో అన్యాయం ఏముంది?

శ్రీ ఎం.సత్యనారాయణ రావు : న్యాయమైనా సరే, ఇప్పుడు ఇద్దరిని ఎందుకు చేరుస్తున్నామో మీకు చెప్పాను. ప్రిన్సిపల్ సెక్రటరీని పెట్టేంతవరకు It is my decision. నా రిప్రజెంటేటివ్ అక్కడ ఉంటే కంట్రోలు చేస్తాడని. అవకతవకలను కంట్రోలు చేయాలనే ఉద్దేశ్యంతోనే చేశాము. ఇంతకు ముందు అయితే మీ (తెలుగుదేశం పార్టీని ఉద్దేశించి) ముఖ్యమంత్రే డైరక్టుగా అక్కడ

డీల్ చేసేవారు, వ్యవహారాలు నడిపేవారు. మీ మంత్రి ఉత్సవ విగ్రహంగా ఉండేవాడు. Really I am sorry for that. అప్పటి ఎండోమెంట్స్ మినిస్టర్ So far as the TTD is concerned పాపం ఆయనకు టి.టి.డి.తో ఏ మాత్రం సంబంధం లేకుండే. ఆయన ఒకసారి ఆల్ పార్టీ మీటింగ్‌కు వచ్చాడు. దాంట్లో నోముల నరసింహయ్యగారు కూడా ఉన్నారు. ఆయన్ని అడగండి. పాపం మీ మాజీ మంత్రిగారు ఎంతగానో ఆవేదనతో చెప్పారు. You do not interfere అని మా సి.ఎం. చెప్పారు అని బాధతో చెప్పారు ......

శ్రీ ఇ.దయాకర్‌రావు : ధర్మారెడ్డి వేసినపుడు మీకు తెలియదా ?

శ్రీ ఎం.సత్యనారాయణ రావు :ఏది ఏమైనా జరిగింది. జరిగిన విషయం మీకు చెపుతున్నాను. దానికి నోముల నరసింహయ్యగారే విట్‌నెస్. ఆల్‌పార్టీ మీటింగ్ పెట్టినపుడు ఆయన చెప్పిన విషయాల్ని మీకు చెపుతున్నాను. మీరు వచ్చారు కాబట్టి మీరు మీ సి.ఎం.ను ఓవర్ రైడ్ చేయడానికి అవకాశం ఉంది. కాబట్టి మీరు కంట్రోల్ చేస్తారు అని పాపం ఆయన నాతో చెప్పాడు.

ఇకపోతే, వేయి కాళ్ల మండపం గురించి జారీ చేసిన జి.ఓ. గురించి ప్రెస్ మీట్‌లో కూడా నాకు చెప్పారు. ఇప్పుడు సభ్యులు ప్రస్థావించిన జీయంగార్ వ్యవహారంలో టిటిడి ఛైర్మన్‌ను గాని, అక్కడి వాళ్లను కాని కన్సల్ట్ చేయకుండా ఏ విధంగా మీరు జి.ఓ. తీసారు, అది అటానమస్ బాడీ కదా అని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో చెప్పడం జరిగింది. Ultimately, after all, the Government is supreme. I made it very clear that the Government is supreme. After all, TTD Board is a nominated body. ఇకపోతే, నేను కూడా వాటికన్ సిటీకి రెండుసార్లు పోయాను. అయితే దానిని కూడా ఓవర్‌టేక్ చేసింది మన తిరుమల తిరుపతి దేవస్థానమే. ప్రపంచంలోనే నంబర్ వన్. అటువంటి టెంపుల్ వ్యవహారాలను కంట్రోలు చేయడంలో గవర్నమెంట్ కంట్రోలు ఉండొద్దు, మినిస్టర్‌కు సంబంధం ఉండొద్దు, ప్రిన్సిపల్ సెక్రటరీకి సంబంధం ఉండొద్దు అని ఆర్గ్యూ చేసుకుంటూ వచ్చారు. అందుకే గవర్నమెంట్ కంట్రోలు కూడా ఉండాలని ప్రూవ్ చేయడానికే I wanted my own Principal Secretary as a member. He will be controlling. అతను ఉంటే బోర్డు మీటింగ్‌లో జరిగే ప్రొసీడింగ్స్‌ను నాకు చూపిస్తాడు, అక్కడ ఏమైనా అవకతవకలు జరిగితే నా దృష్టికి తీసుకుని వస్తాడు. అప్పుడు అవకతవకలేవీ జరగకుండా చర్య తీసుకోవడానికి వీలుంటుంది. అందుకే ప్రిన్సిపల్ సెక్రటరీ, రెవిన్యూను పెట్టాము. So far as the Principal Secretary is concerned he is my own man. It is my decision and it is a good decision and it will yield good results. ఇప్పటికే అక్కడ అంతా భయపడిపోతున్నారు. ఇంతకు ముందు జరిగిన వ్యవహారాలు ఇప్పుడు జరగకుండా ఉంటాయి.

తరువాత, తుడా ఛైర్మన్‌ను పెట్టడానికి కారణం ఏమిటో అందరికీ తెలుసు. తిరుపతి పట్టణంలో అనేక అభివృద్ధి వ్యవహారాలు జరుగుతున్నాయి. కాబట్టి తుడాకు చెందిన వారిని పెట్టాలని పెట్టడం జరిగిందనుకోండి. కొంత మందికి objection ఉండొచ్చు. మీ objection ను పూర్తిగా కాదను లేను కాని, దానిని అంత పెద్దగా పట్టించుకోకండి. అదేమంతా పెద్ద విషయం కాదు. ఈ పరిస్థితుల్లో బోర్డు మెంబర్ల సంఖ్యను 13 నుండి 15కు పెంచుతూ తీసుకుని వచ్చిన బిల్లు ఇది......

శ్రీ కొమ్మిరెడ్డి రాములు : లోకల్ ఎం.ఎల్.ఏ.ను అయినా పెట్టండి....

శ్రీ ఎం.సత్యనారాయణ రావు : నీ కంటే ఎక్కువుగా నేను లోకల్ ఎం.ఎల్.ఏ. గురించి ప్లీడ్ చేశాను. అయితే సి.ఎం.గారు ఏమన్నారంటే, ఇప్పుడు లోకల్ ఎం.ఎల్. ఏ. అంటే, రేపొద్దున లోకల్ ఎం.పి.ని చేర్చాలంటారు. After all, he is an elected man. లోకల్ ఎం.పి.ని చేరిస్తే, మున్సిపల్ ఛైర్మన్ వస్తాడు. కాబట్టి దీనికి అంతు అంటూ ఉండదు. కాబట్టి ప్రాక్టికల్‌గా ఇది అంత సాధ్యమయ్యేది కాదు అన్నారు. నేను మీ తరపున ఇంతకు ముందే ఆర్గ్యు చేశాను. వారు చెప్పిన దాంట్లో కూడా వాస్తవం ఉంది.

నాకు అర్థమయింది. అందుకే తుడా ఛైర్మన్ వరకే లిమిట్ పెట్టాము. అయితే మీరందరూ కలిసి లోకల్ ఎం.ఎల్.ఏ. కావాలని పట్టుబట్టి చేస్తే, నాకైతే సంతోషమే. నాకేమి అభ్యంతరం లేదు. అది మీ మీద ఆధారపడి ఉంది. మీరు అడగండి.

ఇక నా మిత్రుడు రాములు గారు చెప్పిన విషయాలు నా దృష్టికి ఇంతకు ముందే వచ్చాయి. జిల్లాల నుండి వెళ్లే భక్తులకు సరైన సౌకర్యాలు లేవని, దేవుడి దర్శనం దగ్గర తోసివేయడంలాంటివి జరుగుతున్నాయని, మేము లెటర్స్ ఇచ్చి పంపిస్తున్నా, వాటిని ఖాతరు చేయడం లేదు, కాబట్టి ప్రతి జిల్లా నుండి ఒక రిప్రజెంటేటివ్‌ను పెడితే బాగుంటుందని చెపుతున్నారు. దానివల్ల సమస్యలు పరిష్కారం కాకపోగా, ఇంకా ఎక్కువ అవుతాయి. ఇప్పుడే కళా వెంకట్రావుగారు చెప్పినట్లుగా, ఎక్కువ మందిని వేసుకుని పోతుంటే, ప్రతివాడు డామినేట్ చేసుకొంటూ పోతాడు. లెటర్స్ గురించి చెప్పారు. రోజుకు ఎన్ని లెటర్స్ పోతున్నాయి.? వాళ్ల అవస్థలు చూడలేకపోతున్నాము. నేను కూడా మంత్రి అయిన తరువాత నా పేషీ వాళ్లకు చెప్పను ఎవరికీ లెటర్స్ ఇవ్వవద్దని. దాదాపు నెల రోజుల వరకు ఇవ్వలేదు. అయితే రాను రాను అందరూ లెటర్స్ ఇస్తూ పోతుంటే, మా వాళ్లు చెప్పారు, మీరెందుకు ఇవ్వరు అని, మా వాళ్లు కూడా అడుగుతున్నారు లెటర్స్ ఇవ్వకపోతే ఇక నువ్వేందుకు అని. ఇక అప్పటి నుండి ఇస్తూ వచ్చాను. అయితే దానిని రిస్ట్రిక్ట్ చేస్తూ వస్తున్నాను. మీరు అన్నట్లుగా లెటర్స్ కూడా మిస్‌యూజ్ అవుతున్నాయి. నా పేరిట చాలా పోతున్నాయి. ఈ విధంగా మనమందరం లెటర్స్ ఇస్తున్నాము. అయితే ఒకటి మాత్రం నేను ఎన్ని లెటర్స్ ఇవ్వవచ్చును అని ఇ..ఓ.ను అడిగాను. ఒక లిమిట్ పెట్టుకుని ఇవ్వండి అన్నారు, అంతకంటే ఎక్కువ ఇవ్వడం లేదు. మా పేషీ నుండి ఆ లిమిట్ కంటే ఎక్కువ లెటర్స్ పోవడం లేదు. ....

శ్రీ కొమి రెడ్డి రాములు : ఎన్ని సార్?

శ్రీ ఎం.సత్యనారాయణ రావు : ఎన్ని అంటే .....ఒక లిమిట్ పెట్టు కున్నాము. ఆ లిమిట్ ప్రకారమే ఇస్తున్నాము. ఎక్కువ ఇవ్వడం లేదు.

కాబట్టి ఏమైనా టి.టి.డి.కి సంబంధించి మీరందరూ చెప్పిన విషయాలతో నేను అంగీకరిస్తాను. ఈరోజు ప్రపంచంలోనే తిరుమల తిరుపతి నంబర్ వన్ అయిపోయింది. నేను ఇటలీకి మూడుసార్లు వెళ్లితే, రెండుసార్లు వాటికన్ సిటీకి పోయాను. Vatican City, itself, is a Kingdom. అది రోమ్‌లోనే ఉంటుంది. ఉన్నప్పటికీ కూడా అది ఒక సెపరేట్ కింగ్‌డమ్.
సా.6.20

వేరే కింగు, వేరే అడ్మినిస్ట్రేషను, వేరే పోలీసు వ్యవస్థ అన్నీ ఉంటాయి అక్కడ . అప్పుడు అది నెంబర్ వన్ ఉండేది. ఇన్‌కం విషయంలో గాని పిల్‌గ్రిమ్స్ విషయంలో గాని. కాని ఇప్పుడు మన వెంకటేశ్వర్లు దానిని ఓవర్‌కం చేశాడు. సంతోషపడండి. అటువంటి వెంకటేశ్వర్లును కొంతమంది స్వాములు కాంట్రవర్సీ చేసి, భక్తుల్లో భక్తి పోయేలా చేస్తే, మాకు కావాలి, మాకు కావాలి అంటూ ప్రశ్న వేశారు చూడండి అలా ఆంధ్ర నుంచి పోతుంది.

కాస్తో కూస్తో పైసలు ఇస్తున్నామంటే అది ఆ లార్డ్ వెంకటేశ్వర స్వామి పుణ్యమే. వేరే కాదు. వారి నుంచి రూ.7 కోట్ల 50 లక్షలు సంవత్సరానికి సి.జె. ఫండు వస్తోంది. రూ.30 కోట్లు జబర్దస్తీగా వసూలు చేయడం లేదు. తప్పుగా అర్థం చేసుకున్నారు. అది డ్యూ. ఒక్కొక్క టెంపుల్ నుంచి సి.జె. ఫండ్ 3 శాతం ఇవ్వాలి. అలాగే టిటిడి నుండి కూడా ఇంత శాతం అని ఇవ్వాలి. ఏ కారణం చేతనో కొన్ని సంవత్సరాలుగా ఇవ్వలేదు. అది రూ.30 కోట్లు అయింది. మా ప్రిన్సిపల్ సెక్రటరీని ఎందుకు ప్రస్తావించామంటే మా వాడు అక్కడకు పోతున్నాడు కాబట్టి ఏదో విధంగా మేనేజ్ చేసి, మనకివ్వాల్సిన ఆ రూ.30 కోట్లు తీసుకువస్తే, సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు చాలా టెంపుల్సు కట్టాలని, దానికి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. అవి వస్తే చాలా

చేయగలమనే ఉద్దేశ్యంతో ప్రిన్సిపల్ సెక్రటరీ అక్కడకు పోతున్నాడు అని చెప్పాను. ఇది అడిషనల్ ఎమౌంటు కాదు. ఇవ్వాల్సిన డబ్బే. యాక్టు ప్రకారం ఇచ్చేదే.

నేను చెప్పాను, మాజీ మంత్రి వాళ్ల హెల్ప్‌లెస్‌నెస్ వల్ల గాని, డైరెక్టుగా ముఖ్యమంత్రే డీల్ చేసినందు వల్ల ఇలా జరిగాయి. దయాకర్, మీరు ఇవన్నీ కూడా చూసుకోండి. అన్ని విషయాలలోకి మా బాబు పోయి, ఆయన చేసుకున్నాడు. మీకు ఏం అధికారా లిచ్చాడయ్యా? ఇప్పుడు దయాకర రావు ప్రశ్నించాడు, అక్కడ ప్రాకారం కట్టడం గురించి. ఇవన్నీ మీ జమానాలో జరిగేయయ్యా. మీ ముఖ్యమంత్రి గారు మీకు ఏదైనా చేశారా? నేను ఒక రోజు అసెంబ్లీలో జవాబు చెబుతూ, బాబూ! నీ ఓటమికి అది కూడా ఒక కారణం అని చెబితే, పెద్ద మనిషి ఇలా మాట్లాడతాడా అని, బాధ పడ్డాడు. ఉన్న మాట చెప్పాను. Out of sympathy. కాస్తో కూస్తో నాకు అతని మీద సింపతీ ఉంది. సాఫ్ట్ కార్నర్‌తో అన్నీ చేశాం, పోయి పోయి మళ్లీ వస్తే మంచిదే అన్నాను. చాలా బాధ పడ్డాడు కాంగ్రెసు పార్టీలోకి రమ్మంటావా అని. చాలా పోషించి పెద్ద వాడిని చేస్తే, మీ వైపు వచ్చాడు. అది వేరే సంగతి. నాకు ఇప్పుడు కూడా సాఫ్ట్ కార్నర్ ఉంది. ఈ పార్టీలో పుట్టేడు కదయ్యా. ముగ్గురు సి.ఎం.ల వద్ద మంత్రిగా అయ్యాడు. ఎంతోమంది పోతారు, వస్తారు. అందుకొరకు అన్నాను. పెద్ద విషయం ఏం కాదిది. మీ పార్టీ మీరు పెట్టుకోండి. బాగా చేయండి. ఒకటే చెబుతాను. మీరుండి సహకరించండి, అడ్డు రావద్దని అంటున్నా. వేరే ఉద్దేశ్యం కాదు. మీ పార్టీ మీకుంది. క్షేమంగా ఉండండి. ప్రజాస్వామ్యం బాగుండాలంటే అపోజిషన్ గట్టిగా ఉండాలి. మీ ముందే వరంగల్‌లో చెప్పాను. అయ్యా, ఎప్పటికైనా మీరు వచ్చే వాళ్లే అని చెప్పాను. దాని మీద అడ్డంగా రాశాడు 'ఈనాడు' ఆర్టికల్ – తలోదారి అని, ఎవడికి వాడే కాంగ్రెస్‌లో అని. ఇది ప్రజాస్వామ్యం. అంతకు ముందు మేమున్నాం. తర్వాత మీరొచ్చారు. మీరు సరిగా చేయలేదని మళ్లీ మమ్మల్ని తెచ్చారు. ఇప్పటికీ చెబుతున్నాను, ఎన్నటికైనా వస్తారు, మంచి పనులు చేస్తే. మంచి పనులకు అడ్డు పడితే కాదు.

మేము వచ్చేమంటే చాలా చేశాం. ఎన్ని చేశాం? కేవలం పి.సి.సి. ప్రెసిడెంటుగా 3 సంవత్సరాలు ఉన్నపుడు ఎన్ని పాట్లు పడ్డాం! ఎండలో, వానలో తిరిగాం. మిత్రులు కూడా కష్టపడితే గాని ఇక్కడకు రాలేదు. మీరు కష్టపడండి. వద్దనడం లేదు. ఎవడబ్బ సొమ్మిది? ఇది ప్రజాస్వామ్యం. మంచి పనులు చేసినపుడు సహకరించండి. చెడ్డ పనులు చేసినపుడు తప్పకుండా విమర్శించండి, తీసుకుంటాం. That is your duty. ఎక్స్‌ప్లెయిన్ చేయండి. అధ్యక్షా, దీని మీద చాలా వివరాలు చెప్పాను. మీ పర్మిషనుతో దీనిని కన్సిడర్ చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎం. సత్యనారాయణ రెడ్డి : అధ్యక్షా, పెద్దలు సత్యనారాయణ రావు గారు నిన్న చంద్రబాబు నాయుడు గారి గురించి మాట్లాడుతూ మా వద్ద పుట్టి పెరిగాడు, ఎదిగేడు, మళ్లీ అక్కడకు పోయాడు అన్నారు. అలిగి వెళ్లిపోయిన కొడుకు అన్నట్లు పిలిచాడు. ఇప్పుడు మళ్లీ అంటున్నాడు. బాబు గారు ఏదో మీతో ఆహ్వానం తెప్పించుకుంటున్నాడేమో అన్న అనుమానం వస్తోంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, ఈ రోజు గవర్నమెంటు ఏదైతే ఎమెండుమెంటు ప్రపోజ్ చేసిందో దానిని గురించి ఆలోచించాలి. పెద్దలు సత్యనారాయణ రావు గారంటే మాకు చాలా గౌరవం. చాలా రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి ఆయన. కల్మషం లేకుండా తనకు ఏది న్యాయం అనిపిస్తే అది మాట్లాడతారు. ఆయన ఏదైనా గట్టిగా అన్నప్పటికీ మేము పెద్దగా పట్టించుకోము. పెద్ద మనిషిగా గౌరవిస్తాము. కాని ఈ రోజు, వారు ఒక మంత్రిగా బిల్లును ఇంట్రడ్యూస్ చేస్తున్నారు. ఈ శాసన సభలో ఇంట్రడ్యూస్ చేసినపుడు ఇది ఒక్క మంత్రివర్గం ఉండే వరకో, లేక సత్యనారాయణరావు గారు మంత్రిగా ఉండే వరకో ఉండే శాసనం కాదు. భవిష్యత్తులో ఎన్నో సంవత్సరాలకు మనం చేసే శాసనాలు అమలు కాబడుతున్నాయి. మనం ఏవైనా శాసనాలు చేసేటప్పుడు అన్ని పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, తీసుకురావలసిన అవసరం ఉంటుంది.

అధ్యక్షా, ఈ రోజు ప్రపోజ్ చేసిన ఎమెండుమెంటులో రెండు కీలకమైన అంశాలను ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. ఇందులో ఇద్దరు మెంబర్సును పెంచాలని వారి ఉద్దేశం. ఎవరా మెంబర్సు అని ఆలోచన చేస్తే, గవర్నమెంటు తరఫున ప్రిన్సిపల్ సెక్రటరీ మా ప్రతినిధి అని మంత్రి గారు వారి వాదనను వినిపించారు. రెండవ ప్రతినిధి లోకల్ టిటిడి అథారిటీ డెవలప్‌మెంట్ నుంచి అని. దీనికి ఎవరు ఛైర్మన్ అంటే ఆటోమేటిగ్గా ఎక్స్ అఫీషియో మెంబర్‌గా వారిని చేస్తూ ఎమెండుమెంటు ప్రపోజ్ చేశారు. ఈ రోజు వారి మాటలలో స్పష్టంగా చెప్పారు. ప్రిన్సిపల్ సెక్రటరీ నా నిర్ణయం అని. నేను ఇబ్బందులతో యాక్సెప్ట్ చేశానని వారు చెప్పారు. అధ్యక్షా, టిటిడి మనకు తెలియనిది కాదు. అది ఒక పవిత్రమైన స్థలం. ఎంతోమంది ప్రపంచవ్యాప్తంగా ఆ దేవాలయం పైన విశ్వాసంతో, నమ్మకంతో స్వంత డబ్బులు ఇచ్చి, పవిత్రమైన ఆ ప్రదేశాన్ని ఇంత వరకూ భక్తుల సొమ్ముతో డెవలప్ చేశారు. అంతే గాని, మన ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా టిటిడికి ఇవ్వలేదు. ఏదైనా ఉంటే వారి పైన పెత్తనం చెలాయించి, ఆ డబ్బు రకరకాలుగా వినియోగించుకునే ప్రయత్నాలే జరిగాయి తప్ప మనం ఇచ్చింది లేదు. ఈ రోజు అది ఒక రెలిజియస్, సెంటిమెంట్సు ఉన్న దేవాలయం. విశ్వాసం నమ్మకం కలిగినది. భక్తిభావంతో చేసేది. అక్కడ జరిగే ప్రతిదానిలో ప్రభుత్వం తల దూర్చి మన కంట్రోల్ ఉండాలనే ఆలోచనతో ప్రపోజ్ చేస్తున్నారు. ఇది మంచి ఆలోచన కాదని స్పష్టంగా చెప్పదలచుకున్నాను. సత్యనారాయణ రావు గారు శాశ్వతంగా మంత్రిగా ఉండరు. వారు శాశ్వతంగా టిటిడి ఉన్నంత కాలం మంత్రిగా ఉంటే అది అమలు అవుతుందేమో.

ఇకపోతే, వారు అన్నదానికి పెద్ద మనసుతో, గౌరవంతో ఊరుకున్నాము గాని, అంతకు ముందున్న మంత్రులు ఉత్సవ విగ్రహాలు అని, వారికి పవర్ లేదని అనడం మర్యాద కాదు. ప్రైవేటుగా చాలా సంగతులు సంతోషంతోనో, బాధ తోనో, అభినందనతోనో, గౌరవంతోనో మాట్లాడతాము. అంతమాత్రాన ఆయనకు ఏమీ లేదని వారికి చెప్పినట్లు, వారేదో చెప్పినట్లు చెప్పడం గౌరవంగా ఉండదు.

సా . 6 . 30

ఆయన ఇక్కడ చెప్పడం, చెప్పినా మంత్రిగా గౌరవం ఉండదు . అన్నింటికంటే కేవలం ఆ విషయం మీరు ప్రస్తావన చేయడం గౌరవంగా ఉండదు . అయినా, ఈనాడు ప్రిన్సిపల్ సెక్రటరీని గవర్నమెంట్ ప్రతినిధిగా పెట్టి కంట్రోల్ చేయాలనే విషయం ఏదయితే మంత్రిగారు చెబుతున్నారో ఈ ఆలోచన మంచిది కాదని చెప్పదలచుకున్నాను . ఎందుకు కంట్రోల్ చేయాలి ? బేసిక్‌గా మనం సెక్యులర్ ప్రభుత్వంలో ఉన్నాము . రకరకాల ఆలోచనలు, విధానాలుతో వున్న వ్యక్తులు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంటారు . ఒక ముఖ్యమైన దేవాలయాన్ని ఇక్కడ నుండి కంట్రోల్ చేస్తాననే ధోరణి మంచి ధోరణి, ఆలోచన కాదని తెలియజేస్తున్నాను . He said:"I want to control." ఎండోమెంట్స్ కమీషనర్ ప్రభుత్వ ప్రతినిధిగా ఉండనే వున్నారు . Then, why should the Government control the TTD? Why should you control the TTD?

అంతరాయం

నేను చెప్పింది అనవసరం అనిపిస్తే మీరు చెప్పండి . I am not proposing any amendment. వారు చెప్పిన వాదన ఈ బిల్‌ను నేను బేసిక్‌గా అపోజ్ చేస్తున్నాను . I am opposing this Bill, itself. మీకు అర్థం కాకపోతే నేను ఏమీ చేయజాలను . కొత్తగా వచ్చారు, కొంత నేర్చుకుంటే ...... కేకలు వేయడం కాదు శాసనసభలో . అసలు బిల్ ఏమిటి , బిల్‌లో అంశాలు ఏమిటి కొంత నేర్చుకుంటే భవిష్యత్తులో ఉపయోగపడుతుంది . ప్రభుత్వం ఒక ముఖ్యమైన రెలిజియస్‌కు సంబంధించిన సంస్థ Where Government contribution, itself, is nothing. మీరు ఇప్పుడు వాటికన్ గురించి చెప్పారు . వాటికన్ సిటీని గవర్నమెంట్ కంట్రోల్ చేస్తుందా ? ప్రిన్సిపల్ సెక్రటరీని అక్కడ పెట్టి కంట్రోల్ చేయాలని భావించడం తప్పు . అక్కడ కమీషనర్ ఉన్నారు . ఇ . వో వున్నారు , ఇంకా నామినేటెడ్‌ను అపాయింట్ చేస్తున్నారు . ప్రిన్సిపల్ సెక్రటరీ ఉంటారు . టుడా ఛైర్మన్ , వీరు కాక ఎంఎల్‌ఏ, ఎంపి, రకరకాల వ్యక్తులను మనం అక్కడ పెడితే, ముందే మా కళా వెంకట రావుగారు చెప్పారు . వారి స్వంత పనుల మీద బ్యాంకు డైరెక్టర్లు , మేనేజర్లు వచ్చి, వారి స్వంత వ్యాపారాలు నడిపించుకునే

దానికి, వారికి దేవుడిపేరు చెప్పి రకరకాలు, ఎన్నో విషయాలు అక్కడ జరుగుతాయి, ఫర్‌దర్‌గా పొల్యూట్ కావడానికి దారితీస్తుంది తప్ప దయచేసి ఇటువంటి ఆలోచన విరమించండి . ప్రభుత్వం కంట్రోల్ చేయాలని అనుకోవడం మంచి ఉద్దేశ్యం కాదని చెప్పదలచుకున్నాను . ఇది లక్షలాది, కోట్లాది ప్రజల సెంటిమెంట్‌కు సంబంధించిన వ్యవహారం కనుక దయచేసి మీకు ఏమన్నా ఉంటే - There is already a person. He is already a member on the committee. You throw your Commissioner. You kindly place them. ఎవరి గవర్నమెంట్ ఉంటే వారి సభ్యులను తీసుకుంటారు . మీ మెంబర్స్ నాన్ అఫీషియల్ మెంబర్లు ఉన్నారు . మీ సభ్యులు ఇప్పటికే అందులో వుండనే వున్నారు . ఫర్‌దర్‌గా యాడ్ చేసుకుంటూ నిరుద్యోగ రాజకీయనాయకులకు పునరావాస కేంద్రంగా చేయవద్దని తమకు తెలియజేస్తున్నాను . నేను వ్యక్తుల జోలికి పోను . ఆల్‌రడీ వున్న ఛైర్మన్ ఉన్నారు . మనం రాజకీయ అవసరాల కోసం నామినేట్ చేస్తుంటాము . ఎటువంటి వాళ్లను చేస్తున్నామో అందరికీ తెలుసు . టుడా ఛైర్మన్ మంచి క్యారక్టర్ వుండవచ్చు, చెడ్డ క్యారక్టర్ ఉండవచ్చు . అటువంటి వ్యక్తిని బోర్డులో పెడుతున్నాము . He will automatically become Chairman of the TTD. He will be a member of the Board. ఆ విధంగా ఒక ఎమెండ్‌మెంట్ ద్వారా ప్రపోజ్ చేస్తున్నారు కనుక దానిని పార్టీ అపోజ్ చేస్తున్నాము . దయచేసి విత్‌డ్రా చేసుకోండి . ఇది మంచిది కాదు . తిరుపతి పవిత్రత దెబ్బతీసే చర్య మానుకోవాలనీ, దీనిని విత్‌డ్రా చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను .

శ్రీ ఎం. సత్యనారాయణ రావు : అటువంటి ఉద్యేశ్యం మాకు అసలు లేదు . తిరుపతి కాదు, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంటే అనవసరం . ఎక్కడి టెంపుల్స్ అక్కడ మేనేజ్ చేసుకోవచ్చు అనుకుంటే, ఎండోమెంట్స్ మినిస్టర్ ఎందుకు ? సిబ్బంది ఎందుకు ? నా ఉద్దేశ్యం ఏదైతే ఉందో, ఛైర్మన్ అవసరం లేదు, కంట్రోల్ అవసరం లేదు . రోశయ్య గారికి తెలుసు . వారు కొన్ని సూచనలు చేశారు . ఎవరయితే మేనేజ్‌మెంట్ ఇవ్వాలి అంటే I fully agree. ఏదో చేసుకుంటున్నారు . మీ కాలంలో జరిగే కథలు అప్పుడు జరిగాయి . అవన్నీ చెబితే బాగుండదు . ఒక ముచ్చట చెప్పినందుకే ఇంత బాధపడుతున్నారు . మిగతావాటి జోలికి నేను పోదలచలేదు, చెప్పదలచలేదు గానీ, మా ఉద్దేశ్యం అది కాదు . ఫర్‌దర్‌గా టిటిడినే కాదు చిన్న టెంపుల్స్‌కు కూడా మా ఆఫీసర్స్‌ను ఎవరినీ కంట్రోల్ చేయరు, అర్చకులకు అన్యాయం చేస్తున్నారు . వారికి ఏమీ లేకుండా చేస్తున్నారు . ఏమన్నా కాస్త, కూస్త ఉంటే రోశయ్యగారి హుండీ లో మేమే వేస్తున్నాము గానీ మాకు ఎవరూ పైసా ఇచ్చేది లేదు . బడ్జెట్ లేదు . For that matter I do not want to control any temple. కంట్రోల్ చేసే ఉద్దేశ్యం అసలే లేదు . మా ప్రభుత్వం ఐ ఎగ్రీ ... ప్రిన్సిపల్ సెక్రటరీని ఎందుకు వేశాము అంటే, కళా వెంకటరావుగారు నా దృష్టికి తెచ్చిన కొన్ని కొన్ని విషయాలు చాలా నా దృష్టికి వచ్చాయి . నేను అక్కడికి వెళ్లినపుడు చాలామంది అర్చకులు టిటిడిలో వున్నవారు నాకు చెప్పారు . ఈ విధంగా జరుగుతున్నది, దీనిని వదలవద్దు, ఈ విధంగా జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉంది . కంట్రోల్ అంటే మా ఇష్టం వచ్చినట్లుగా వ్యవహారం చేయడం కాదు . మిస్‌యూజ్ చేయకుండా చూడడానికి వాళ్లు చెప్పిన విషయాలు జరగకుండా చూడడానికి, చెక్ కొరకు పెట్టాలనే ఉద్దేశ్యంతో పెట్టాము తప్ప నా భావన దీనిని కంట్రోల్ చేయాలని కాదు . ఈ టెంపుల్‌ను కూడా నేను కంట్రోల్ చేయాలని కాదు . There is no budget for this portfolio. This is only portfolio which does not have any budget. In principle I agree with you.

SRI KOMIREDDY RAMULU: Sir, I am withdrawing my amendment.

## 3. 2004, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూమత సంస్థలు మరియు ఎండోమెంట్ల (సవరణ) బిల్లు (ఆమోదించబడినది)

CHAIRMAN: The question is:

"That this House disapproves the Andhra Pradesh Charitable and Hindu

Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2004 (A.P. Ordinance No.4 of 2004) promulgated by the Governor on 28th October, 2004."

(Pause)

The motion was negatived and the Statutory Resolution was lost.

CHAIRMAN: Now, the question is:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2004 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

CLAUSE-2

SRI G. KISHAN REDDY: Sir, I beg to move:

"That add the following at the end of Clause 2 (b) (i):
'provided he is a Hindu'."

CHAIRMAN: Amendment moved. The question is:

"That add the following at the end of Clause 2 (b) (i):
'provided he is a Hindu'."

(Pause)

The motion was negatived and the amendment was lost.

CHAIRMAN: The question is:

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

CLAUSE 3 AND CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

CHAIRMAN: The question is:

"That Clause 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI M. SATYANARAYANA RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions

and Endowments (Amendment) Bill, 2004 be passed."

సా.6.40

శ్రీ టి.దేవేందర్ గౌడ్ : స్పీకర్ సర్, మేము ఈ బిల్‌ను అపోజ్ చేస్తూ వివరణ కూడా ఇచ్చాము. ఎందుకు అపోజ్ చేస్తున్నామో చెప్పాము. అయినా ఈ ప్రభుత్వం ఈ బిల్‌ను పాస్ చేస్తున్నందుకు గాను మేము ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

( తెలుగుదేశం సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు )

(Pause)

The motion was adopted and the Bill was Passed.

శ్రీ జి.కిషన్ రెడ్డి : సర్, నేను కూడా ప్రొటెస్ట్ చేస్తాను.

ఛైర్మన్ : బిల్ పాస్ అయిపోయింది, ఐయాం వెరీ సారీ.

శ్రీ జి.కిషన్ రెడ్డి : నేను ఎప్పటి నుంచో అడుగుతున్నాను మీరు ఇవ్వకపోతే ఎట్లా ? నాకు రైట్ లేదా ?

ఛైర్మన్ : మీకు రైట్ లేదని ఎవరంటారు ? మీరు అడగాలి కదా.

శ్రీ జి.కిషన్ రెడ్డి : మీరు అట్లా అనడం న్యాయం కాదు.

ఛైర్మన్ : మీ అమెండ్‌మెంట్ వచ్చినపుడు మీరేమీ అనలేదు. ఇప్పుడు బిల్ పాస్ అయిపోయిన తరువాత ప్రొటెస్ట్ అంటే ఎట్లా ?

శ్రీ జి.కిషన్ రెడ్డి : సర్, నేను ఈ అసెంబ్లీలో చాలా మర్యాదగా ప్రవర్తిస్తాను తప్ప సంబంధం లేని సబ్జెక్ట్‌కు ఈ రోజు వరకూ కూడా మాట్లాడ లేదు. అనవసరమైన విషయాలలో నేను ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు. కాంగ్రెస్ పార్టీ వారు ఎంత అడ్డుకున్నా కూడా నేను సంబంధం వుండే విషయాలను గురించే మాట్లాడతాను.

ఛైర్మన్ : మీరు ప్రొటెస్ట్ చేయాలనుకున్నపుడు చేయాలి కదా. బిల్ పాస్ అయిన తరువాత ప్రొటెస్ట్ చేసేది వుండదు. అందుకని మీరు ప్రెస్‌లో చెప్పండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి : శాసన సభ్యుడిగా మీరు నా హక్కులను హరించివేయడం మంచిది కాదు.

ఛైర్మన్ : నాకు హరించివేసే అలవాటు లేదు. మీకు ఇప్పుడు అవకాశం ఇవ్వడం నాకు సక్రమమైనదీ కాదు, మీకూ సక్రమమైనదీ కాదు. ప్రొటెస్ట్ చేయడానికి నాకు అవకాశం దొరకలేదని మీరు బయట ప్రెస్‌లో చెప్పండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి : బిల్ విషయం కాకుండా వేరే విషయం మాట్లాడతాను, నాకు అవకాశం ఇవ్వండి.

చైర్మన్ ః  మీరు అన్నీ తెలిసిన వారు, యువకులు. ఇట్లా మాట్లాడితే నేనేమీ చెప్పలేను.

శ్రీ జి.కిషన్ రెడ్డి ః  నేను వెల్ దగ్గరకు వస్తేనే నాకు అవకాశం ఇస్తారా ?  మర్యాదగా నా స్థానం దగ్గర కూర్చుని అడిగితే ఇవ్వరా ?  కేకలు వేస్తేనే ఇస్తారా ?

చైర్మన్ ః  నేను కాదని అనను.  ప్రొసీజర్‌లో పొరపాట్లు జరగకూడదనేదే నా కోరిక .  వారు వెళ్లిపోయిన తరువాత మీకు జ్ఞాపకం వచ్చింది.  సరే, మాట్లాడండి, ఏమి మాట్లాడతారో ?

శ్రీ జి.కిషన్ రెడ్డి ః  అధ్యక్షా, బడ్జెట్ సెషన్ అయిన తరువాత ఇది రెండో సెషన్.  మా సభ్యులం ఇద్దరమే వున్నప్పటికీ కూడా నేను ఏనాడూ క్రమశిక్షణారహితంగానూ, సబ్జక్ట్ లేకుండానూ, రాజకీయపరమైన అంశాలనూ మాట్లాడలేదు.  కావాలంటే మీరు రికార్డులు చూడండి.  నేను ఎప్పుడూ సబ్జక్ట్ గురించే మాట్లాడాను.  మీకు ప్రజలు మెజారిటీ ఇచ్చారు, మీరు బిల్ పాస్ చేసుకున్నారు.  మేము అపోజ్ చేసినప్పటికీ బిల్ ఆగదు.  అయినా మేము మా పార్టీ స్టాండ్ చెప్పాలి కదా.  నేను ఎప్పటి నుంచో చెయ్యి ఎత్తుతున్నాను.  ప్రతిసారీ అడగడం, కేకలు వేయడం నాకు అలవాటు లేదు.

తెలుగుదేశం మా మిత్రపక్షమైనప్పటికీ నాకు నచ్చని విషయాలలో వారితో నేను ఏకీభవించను. అటువంటివి అనేక విషయాలున్నాయి.  ఆ ఉద్దేశ్యంతోనే చెయ్యి ఎత్తుతున్నాను కాని మిమ్మల్ని అవమానించాలని నా అభిప్రాయం కాదు.  నా హక్కు పోయిందని నేను బాధపడుతున్నాను.  నేను సబ్జక్ట్‌లోకి పోవడం లేదు.  ఈ విషయంలో మా పార్టీ యొక్క అభిప్రాయం ప్రకారం అమెండ్‌మెంట్ మూవ్ చేసాను తప్ప, ఇదేదో కావాలని చేసింది కాదు.   మీరు టి.టి.డి. కి సంబంధించిన అమెండ్‌మెంట్ తీసుకొచ్చారు.  'తుడా'కు ఎవరు వస్తున్నారో మనకు తెలియదు.  బిల్ పాస్ అయినప్పటికీ కూడా మేము మా పార్టీ తరఫున నిరసన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

( బి.జె.పి. సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు )

## 4. 2004, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI K. RAMAKRISHNA: Sir, I beg to move:

"That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 2004 be taken into consideration."

CHAIRMAN: Motion moved.  Discussion on the consideration of the Bill.

శ్రీ కె.రామకృష్ణ ః  అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్స్ టాక్స్ యాక్ట్ బిల్ 2004లో కొన్ని ముఖ్యమైన అమెండ్‌మెంట్స్ తీసుకొచ్చి, ఆ అమెండ్‌మెంట్స్ ద్వారా అసెసీస్‌కు సులభతరం చేయాలనే ఉద్దేశ్యంతో, వారికి వెసులుబాటు కల్పించాలనే ఆలోచనతో కొన్ని ముఖ్యమైన అమెండ్‌మెంట్స్ మూవ్ చేయడం జరుగుతోంది.  ఇంతకు ముందు, చాలా కాలంగా ఒక్క చార్టర్డ్ అకౌంటెంట్‌లు మాత్రమే అసెస్‌మెంట్స్ చేసే అవకాశం వుండేది.  ఇప్పుడు ఇందులో మార్పులు తీసుకొచ్చి,  సేల్స్ టాక్స్ ప్రాక్టిషనర్స్ కూడా అసెస్‌మెంట్ చేసే అవకాశాన్ని కల్పించాలనేది ఒక ముఖ్యమైన సవరణ.

ఈ సవరణ ద్వారా సామాన్యమైన ట్రేడర్స్, చిన్న ట్రేడర్స్, వారికి అందుబాటులో వుండే సేల్స్ టాక్స్ ప్రాక్టీషనర్స్ ద్వారా అసెస్‌మెంట్ చేసుకునే అవకాశం కల్పించడం, ఈ చట్టాన్ని ఇంకా సులభతరం చేసి ఈ చట్టం ద్వారా చిన్న ట్రేడర్స్‌కు మేలు చేయాలనే ఆలోచనతో రు.20 లక్షల వరకూ వున్న ప్రస్తుత పరిధిని సెక్షన్ 14 (ఇ) (1) ద్వారా రు.40 లక్షల పరిధి వరకూ సెల్ఫ్ అసెస్‌మెంట్‌గా ట్రీట్ చేయాలనే ఆలోచనతో ఈ అమెండ్‌మెంట్ మూవ్ చేయడం జరుగుతోంది.

సా.6.50

ఈ సెల దీని వల్ల షుమారు 1 లక్ష 50 వేల మంది లబ్ధి పొంది వారికి హెరాస్‌మెంట్ లేకుండా అసెస్‌మెంట్‌కి ఆఫీస్‌కి రావలసిన అవసరం లేకుండా అసెస్‌మెంట్ ఇచ్చేందుకు ఉపయోగపడుతుంది.ఇది చాలా మందికి ఉపయోగపడే అవకాశం ఉంది. అదే విధంగా, మరొక సవరణ, సెక్షన్ 14 ఇ, సబ్ సెక్షన్ 2 క్రింద 60 రోజులది, 90 రోజులకు మార్పు చేయడం జరిగింది. అది టెక్నికల్ ల్యాప్సెస్ వల్ల సవ్యంగా చట్టంలో రికార్డ్ కాలేకపోయింది. అది మార్పు చేయడం జరుగుతుంది. వీటన్నింటికన్నా, ముఖ్యమైనది, డీలర్స్‌కి పెనాల్టీక్లాజ్ విషయంలో సెక్షన్ 15ను వారు ఆలస్యంగా పేమెంట్ కానీ, రిటర్న్స్‌కానీ ఇన్ టైమ్‌లో సబ్మిట్ చేయని పరిస్థితి వచ్చినప్పుడు లేట్ రిటర్న్స్‌కి 30 శాతం టాక్స్ వేసే ప్రస్తుత పరిస్థితి ఉంది. అదే విధంగా, ఇప్పుడు ఈ సవరణద్వారా ఆ పరిధి తగ్గించి రిటర్న్స్ లేట్ అయినప్పుడు వారికి ఒక అవకాశం ఇప్పించి ఎందువల్ల ఆలస్యం అయిందని ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకునే అవకాశం ఉంటుంది. తరువాత 30 శాతం పెనాల్టీని 10 శాతానికి పెడుతున్నాము. దానిని తగ్గించడం జరిగింది. దీనితోబాటు వేరే సవరణ తీసుకోవడం జరుగుతుంది. సెక్షన్ 17 ప్రకారంగా, ఇప్పుడు ఆలస్యంగా టాక్స్ కట్టేవారికి, ఆలస్యంగా టాక్స్‌కట్టడం వల్ల అంటే 30 రోజులు ఆలస్యమయితే 18 శాతం, వడ్డీ కట్టవలసిన అవసరం ఉంది. 30 రోజుల నుండి 90 రోజల వరకూ 24 శాతం, 90 రోజుల నుండి 1 సంవత్సర వరకూ 30 శాతం వడ్డీ కట్టవలసిన అవసరం ఉంది 1 సంవత్సరం దాటిన వారికి 36 శాతం వడ్డీ కట్టవలసిన అవసరం ఉంది. వీటిలో మార్పు తీసుకువచ్చి యూనిఫార్మ్‌గా ఇది కేవలం సంవత్సరానికి 12 శాతం వడ్డీకి తీసుకురావలసిన ఆలోచన. ఇది చాలా అన్ రియలిస్ట్‌గా ఉంది కాబట్టి ఎవాల్యూయేషన్ ఎక్కువ జరుగుతోంది కాబట్టి ఇది సింప్లిఫై చేయడంవల్ల ఇప్పుడు అన్ని బ్యాంకులు 9 శాతం నుండి 10 శాతం వరకూ వడ్డీ ఇస్తున్నాయి కాబట్టి, 12 శాతం తగ్గించాలనే ఆలోచనతో ఒక సవరణ తీసుకురావడం జరిగింది. దీనితోబాటు కొన్ని ముఖ్యమైన అప్పీల్స్‌కి వెళ్లినప్పుడు, అప్పీల్స్ రివిజిన్ చేసేప్పుడు వాటి అసెస్‌మెంట్ చేసే సమయం మూడు సంవత్సరాలు ఉంది. ఇప్పుడు ఇనీషియల్ ఆర్డర్ వచ్చిన తేదీ నుండి టైమ్ ఇచ్చే విధంగా రివైజ్డ్‌గా ఆర్డర్ ఎప్పుడు వస్తుందో ఆ తేదీ నుండి టైమ్ వచ్చే విధంగా ఇందులో సవరణ చేయడం జరిగింది. దీనితోబాటు గతంలో కిరోసిన్ మీద నాన్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో చాలా రకాలుగా మిస్ యూజ్ జరుగుతూ, దొంగ వ్యాపారానికి ఆస్కారం ఉండింది. కాబట్టి గతంలో ఒక ఉత్తర్వును ఇవ్వడం జరిగింది. దాని ద్వారా కిరోసిన్ మీద పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ క్రింద నూటికి ఇరవైఐదు పైసలు టాక్స్ వేసేది ఇది కూడా ఫర్ సేల్ ఫస్ట్ టైమ్ ఎందుకు టాక్స్ పే చేయాలనేది ఈనాడు చట్టంలో పొందుపరచడం జరిగింది. దీనితోబాటు 17, 2ఏ క్రింద ఆయిల్, పెట్రోల్ మీద ఫర్ సేల్ పాయింట్‌లో రూపాయికి రు.30.55 పై. ఉండింది. గతంలో ఉత్తర్వు నెం.930, తేదిః21.10.2003లో ఇవ్వడం జరిగింది. అది ఈనాడు సవరణ తీసకువచ్చి చట్టం ద్వారా చేయాలనే ఆలోచన వచ్చింది. డిస్టలరీస్, బ్రివరీస్‌కి సంబంధించి క్యాంటీన్‌లలో లిక్కర్ అమ్ముతారు. అది ఫర్ సేల్‌గా తీసుకొని దాని మీద టాక్స్ వేయాలనే ఆలోచనతో, గతంలో ఒక ఉత్తర్వును 9.6.2003లోచేశారు. దానిని కూడా చట్టం రూపంలో తీసుకువచ్చాము. దీనిని సులభతరం చేసి అన్ని ట్రేడర్స్‌కి మేలు చేయాలనే ఆలోచనతో ఉన్నాము. ఎవాల్యూయేషన్ లెవెల్స్ తగ్గించాలనే ఆలోచనతో మార్పులు తీసుకురావడం జరిగింది. ఈ మార్పులు చిన్న ట్రేడర్స్, పెటి ట్రేడర్స్ షుమారు 1లక్షా 50వేల మందికి దీని వల్ల ఉపయోగం గలిగే అవకాశం ఉంది. ఇటువంటి మార్పులు తీసుకురావడం జరిగింది. వీటితోబాటు భవిష్యత్తులో ఈ చట్టాలను సులభతరం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉందనేది గమనించవలసినదిగా సభ్యులను కోరుతున్నాను.

CHAIRMAN; The question is :

" That Andhra Pradesh General Sales Tax ( Amendment ) Bill,2004 be taken into consideration."

(Pause)

The motion was adopted and the bill was considered.

నేను ఇంతవరకూ ఎవరయినా అడుగుతారేమోనని చూసాను.

శ్రీ కె. కళా వెంకటరావు: అధ్యక్షా, మంత్రిగారి ద్వారా అడిగేది ఏమంటే, సెల్ఫ్ ఎసెస్మెంట్ పెట్టేటప్పుడు , ఫస్ట్ టైమ్ పెట్టినప్పుడు రు. 10 లక్షలకు వుండేది, దాన్ని రు. 20 లక్షలు చేశారు. రు. 20 లక్షలు చేయడంద్వారా ఎంతమంది ట్రేడర్స్ బెనిఫిట్ పొందుతారు? రు. 40 లక్షలు చేయడంవల్ల బెనిఫిట్ పొందే ట్రేడర్స్ ఎక్కువవుతున్నారా, తక్కువవుతున్నారా? ఇది ట్రేడర్స్ సౌలభ్యం కోసం ఇంట్రడ్యూస్ చేసింది. సెల్ఫ్ ఎసెస్మెంట్ కాబట్టి దీనిని యింప్లిమెంట్ చేయడంలో ట్రేడర్స్‌కు హెరాస్‌మెంట్ వుండరాదనేది ముఖ్య వుద్దేశం . యన్. టి. రామారావు గారి ప్రభుత్వ హయాంలో హెరాస్‌మెంట్‌తగ్గాలని, సేమ్ టైమ్ సెల్ఫ్ ఎసెస్మెంట్ యిచ్చేటప్పుడు ట్యాక్స్ కరెక్ట్‌గా వస్తుందనే వుద్దేశంతో దీన్ని యింట్రడ్యూస్ చేశారు. ఇది మూడవసారి ఎమెండ్‌మెంట్‌కి వస్తోంది. దీనివల్ల ట్రేడర్స్ హెరాస్‌మెంట్ తగ్గుతుందా? దీనివల్ల ర్యాండం చెకప్‌కి అవకాశం వుంటుందన్నారు. దాని శాతం ఎలా తీసుకుంటారు? ఆ రోజుల్లో ఒకొక్క సిటివోకి 250 ఫైల్స్ వుండేవి. ఇప్పుడు ఎన్ని ఫైల్స్ వుంటున్నాయి? అందులో సెల్ఫ్ ఎసెస్మెంట్ ఫైల్స్ ఎన్ని వస్తున్నాయి? అందులో ఎవరి ఫైల్స్ అయినా వారు ర్యాండం చెకప్ చేయవచ్చునా? అప్పట్లో నాట్ మోర్ దేన్ 10 పర్సెంట్ వుండేది. ఇప్పుడు అదే విధంగా వుందా? ఉంటే ట్రేడర్స్‌కి సమస్యలు తగ్గుతాయా? అప్పట్లో ట్యాక్స్ పర్సెంటేజ్ ఆఫ్ హైక్ బాగా వుంది. ఇప్పుడు కూడా అలాగే వుందని అనుకుంటున్నాను. రెండవ పాయింట్ 12 శాతానికి తీసుకువచ్చారు. ఉద్దేశం మంచిదే. దురదృష్టవశాత్తు నీరి ఫేట్ బాగా లేక విధి వక్రించి నష్టపోయి కట్టలేని పరిస్థితి వుంటే ఎలా? గతంలో 25 శాతం, 30 శాతం ఈ రకంగా యిర్రేషనల్‌గా వుండేది. అలా కాకుండరాం౦ 12 శాతం అంటే ఫరవాలేదు. ఇది ప్రాస్పెక్టివా లేక రిట్రాస్పెక్టివా? చిన్న ట్రేడర్ కానీ, పెద్ద ట్రేడర్ కాని చేసుకునే బిజినెస్‌ని 12 శాతం తగ్గించారు కాబట్టి వారు మరలా రిస్టార్ట్‌చేసుకునే అవకాశం వుంది. ఓవరాల్‌గా 12 శాతం రిట్రోస్పెక్టివ్ అని పెడితే బాగుంటుందని కోరుతూ, ఈ బిల్లును సమర్థిస్తున్నామని తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

రా.7.00

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, బిల్ ఉద్దేశ్యం మంచిదే. కళా వెంకటరావు గారు ప్రశ్నించినట్లు, దీని వల్ల ప్రభుత్వ ఆదాయానికి వెసలుబాటు వచ్చి, ఆదాయం అదనంగా పెరుగుతుందా? వర్తకులపై వేదింపులు పెరుగతాయా, తగ్గుతాయా? ఈ రెండింటిలో ఏ అవసర నిమిత్తం ఈ బిల్ చేశారో చెప్పాలి. మనందరం రైతు కుటుంబాల నుండి వచ్చిన వారం. వ్యవసాయ వినియోగానికి వాడే విద్యుత్‌మోటర్స్, సబ్‌మెర్జబుల్ మోటార్స్ కానీ, కపుల్డ్ మోటర్స్ గానీ, ఏవైనా సరే వాటిపై వేస్తున్న ట్యాక్స్ అబ్‌నార్మల్‌గా పెరుగుతోంది. మార్కెటులో అసెంబుల్డ్ మోటర్లు సగం ధరకు వస్తుంటే, కంపెనీ మోటర్స్ డబుల్ ధరకు వస్తున్నాయి. అందుకని రైతులు అసెంబుల్డ్ మోటర్లకు వెళుతున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి సేల్స్ ట్యాక్స్ ద్వారా రావాల్సిన ఆదాయం రాకుండా పోతోంది. కాబట్టి, ట్యాక్స్‌లో కొంత కన్‌సెషన్ ఇస్తే కంపెనీల సేల్స్ పెరిగి, ట్యాక్స్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని తెలియజేస్తున్నాను. కంపెనీ మోటర్లకు, విద్యుత్ వినియోగం తక్కువగా అవుతుంది. అసెంబుల్డ్ మోటర్స్‌కి విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి సేల్స్ ట్యాక్స్ ఎగ్జంప్షన్ ఇస్తే రైతులకు ఉపయోగంగా ఉంటుంది. పవర్ ఆదా కావడానికి కుడా అవకాశం ఉంటుంది. టిల్లర్స్ మరియు ట్రాక్టర్ల విషయంలో కూడా వేస్తున్న ట్యాక్స్, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో ఎక్కువగా ఉంది. అలా ఎక్కువగా ఉండడం వల్ల, రైతాంగానికి సంబంధించి ఇబ్బందులు వస్తున్నాయి. దీని విషయంలో ఆలోచిస్తే రైతాంగానికి, వినియోగదారులకు వెసలుబాటు వస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ జి.దేముడు :- అధ్యక్షా, మేము మా పార్టీ తరఫున ఈ బిల్‌ని సంపూర్ణంగా సమర్థిస్తున్నాము. ఈ బిల్ ద్వారా ట్రేడర్స్‌కి ఎటువంటి ఇబ్బంది రాకుండా ఉంటుంది. దీంట్లో ఆదాయం కూడా ఎక్కువ వస్తుంది. కొంత మంది అధికారులు మిస్‌గైడ్ చేసి రావాల్సిన ఆదాయాన్ని తప్పుడు లెఖ్ఖలు చూపించి చేయకుండా, మనకు రావాల్సిన ఆదాయం కరెక్టుగా వచ్చేట్లు చూడాలని కోరుతున్నాను.

డా. కె. నగేష్ :- అధ్యక్షా, ఈ బిల్‌ని మా పార్టీ తరఫున మేము సమర్థిస్తున్నాము. మోలాసిస్ పై నాలుగు శాతం పెంచడం వల్ల రైతులకు ఫీడ్‌పై ఎక్కువ ఖర్చు వస్తోంది. కరువు ప్రాంతాలలో, తెలంగాణా ప్రాంతంలో కమర్షియల్ ట్యాక్ తగ్గిస్తే బాగుంటుంది. మనం మనుషులం ఏదో విధంగా బ్రతుకుతున్నాము. పశువులకు కష్టంగా ఉంది. కమర్షియల్ ట్యాక్స్ తగ్గించాల్సిందిగా కోరుతున్నాము.

శ్రీ పి. ప్రకాశరావు (గూడూరు) :- అధ్యక్షా, ఈ బిల్ ద్వారా పన్ను చెల్లింపుదార్లకు ఊరట కల్గుతుంది. గతంలో రాజశేఖరరెడ్డి గారు, రాజమండ్రి వచ్చినప్పుడు, వర్తక లోకం ఆయనకు అనేక విషయాలను విన్నవించుకొన్నారు. పది నుండి 15 గంటలు కష్టపడి రాష్ట్రం ప్రభుత్వానికి, రూ.11వేలకోట్ల పై చిలుకు ట్యాక్సు రూపంలో కడుతున్న వర్తకులకు, ఈ బిల్ ద్వారా ఊరట కలుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ బిల్‌ని ప్రవేశ పెట్టినందుకు వాణిజ్య శాఖమంత్రి గార్ని, ముఖ్యమంత్రి గార్ని అభినందిస్తున్నాను. ఈ బిల్ ద్వారా వర్తకుల అవసరమైన చాలా విషయాలను పరిష్కరించారు. రూ.20 లక్షల నుండి రూ 40 లక్షలకు పరిమితిని పెంచారు. దీని ఒక కోటి రూపాయలకు పెంచితే వర్తకులు ఎంతో హర్షిస్తారు. ఈ పెనాల్టీని విధించేటప్పుడు, వర్తకులకు సంబంధించి, తదుపరి పెనాల్టీ వేసే క్లాజ్ గురించి చాలా విషయాలు పొందుపరిచారు. నేను గతంలో ఛేంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా, కోస్తా జిల్లా ట్రేడర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా చేశాను. అప్పుడు ఎన్నో రిప్రజంటేషన్స్ గత ప్రభుత్వానికి ఇచ్చినప్పటికీ, వారు చేయలేదు. ఈ బిల్‌ని ఇప్పుడు ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టినందుకు యావత్ వర్తకుల తరఫున ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

SRI K.RAMULU: Sir, I am supporting this Bill in toto. I request the House to pass it.

శ్రీ పి. శ్రీనివాసులురెడ్డి :- అధ్యక్షా, గౌరవ కమర్షియల్ ట్యాక్స్ మంత్రి గారు ప్రవేశపెట్టిన బిల్‌ని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను. ఇది ఒక మంచి బిల్. మంచి ఆలోచనతో చేశారు. దీని వల్ల ప్రభుత్వానికి ఏమైనా నష్టం కలిగే అవకాశం ఉందా? లేక ఆదాయం పెరగడానికి అవకాశం ఉందా, తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.రామకృష్ణ :- అధ్యక్షా, సభ్యులందరు, ఈ బిల్‌ని సమర్థిస్తూ మాట్లాడినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. కళా వెంకటరావు గారు మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ప్రతిపాదనలు చేయగా ఇప్పుడు రూ.40లక్షలకు పెంచడం జరిగిందని చెప్పారు. దీని వల్ల హర్రాస్‌మెంట్ ఎట్లా ఉంటుందని, రాన్‌డం స్క్రూటినీలో పది శాతం ఉండేదని ఆ సీలింగ్ పెంచరా అన్నారు. రాన్‌డమ్ సీలింగ్‌ని పది శాతంగానే ఉంచడం జరిగింది. అది పెంచితే మళ్లీ హర్రాస్‌మెంట్ ఉంటుంది. కాబట్టి పది శాతమే పెట్టాము. రూ.40 లక్షల టర్నోవర్ వల్ల, ఈ అసెస్‌మెంట్ వల్ల 24,25 వేల మంది అదనంగా లబ్ది పొందుతారు. ఇది వర్తకులకు వెసలుబాటు పెంచడానికి చేశాము. ప్రభుత్వాదాయం పెరుగుతుందని కాదు. హర్రాస్‌మెంట్ లేకుండా చిన్న చిన్న ట్రేడర్స్‌కి ఇబ్బంది లేకుండా చూడాలి.సుమారు మూడు లక్షల వరకు ఈ గ్రూప్‌లో వచ్చే వర్తకులు లబ్ది పొందుతారు. కాబట్టి హర్రాస్‌మెంట్ లేకుండా ఉంటుంది. కమర్షియల్ ట్యాక్స్, సేల్స్ ట్యాక్స్ వారు అంటే 'యమదూతలు' వాచ్చారన్న డిపార్ట్‌మెంట్ ఇమేజ్‌ని మార్చాలన్న ఆలోచన చేసి ఈ రకమైన వెసలుబాటు చేశాము. అంతేకాకుండా ఏప్రియల్ 1వ తేదీ నుండి రానున్న 'వ్యాట్' లో

కూడా రూ.40లక్షల టర్నోవర్ వరకు ఈ ట్యాక్స్ అప్లై కాకుండా ఒక శాతం టర్నోవర్ ట్యాక్స్ అప్లై ఆయేట్లు మార్పులు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాము. అది వస్తే, ట్రేడర్స్‌కి ముఖ్యంగా చిన్న ట్రేడర్స్‌కి మంచి జరుగుతుంది. అంతేకాకుండా, రూ.5లక్షల వరకు ఉన్న చిన్న చిన్న వర్తకులకు పూర్తిగా ట్యాక్స్ ఎగ్జంషన్ ఉంటుంది. ఒక్క రూపాయి కూడా కట్టక్కర లేదు. వచ్చే వ్యాట్‌లో ప్రవేశపెడతాము. రిజిస్ట్రేషన్ విషయంలో, ట్రేడర్స్ రిజిస్ట్రేషన్ చేసేప్పుడు ఆఫీస్‌కి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన పని లేదు. వారు పోస్టు ద్వారా రిజిస్ట్రేషన్ ధరఖాస్తును సక్రమంగా పూర్తి చేసి పంపిస్తే, వారు పంపిన 15 రోజుల్లో వారు తెలిపిన చిరునామాకు రిజిస్ట్రేషన్ లెటర్ పంపించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. 'వ్యాట్' వచ్చే ఏపియల్ కి ఇంకా సులభతరం చేస్తూ, రిజిస్ట్రేషన్ కూడా రెగ్యులర్ డిపార్ట్‌మెంట్‌లో లేకుండా, సపరేట్ డిపార్ట్‌మెంట్‌గా ఉంచాలన్న ఆలోచన ఉంది. డీసెంట్రలైజేషన్ చేయాలన్న ఆలోచనతో అన్ని కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌ని కంప్యూటరైజ్ చేసి on line connectivity తో, interaction between traders and Officers లేకుండా చేయాలన్న ఆలోచనతో చేస్తాము. Interaction లేకపోతే harassment levels బాగా తగ్గుతాయి. On line లో వీరికి కావాల్సిన బిజినెస్ గానీ రొటీన్ అన్నీ సబ్మిట్ చేసుకొనే అవకాశం కలిగే విధంగా ఎప్రియల్ ఒకటి నదుండి కంప్యూటరైజేషన్ విస్తృతంగా చేయడం జరుగుతుంది.

**రా.7.10**

దీనితోబాటు ఈ ఇంట్రెస్ట్ 10 శాతం తగ్గించడం వల్ల చాలా మందికి వెసులు బాటు కలుగుతుంది. దీని వల్ల హెరాజ్‌మెంట్ ఉండదు. హెరాజ్‌మెంట్ ఉండటం మూలంగానే ఈ ఇంట్రెస్ట్ 10 శాతం తగ్గించడం జరిగింది. అంతకు ముందు 36 శాతం ఉండేది. ఈ రూ. 40 లక్షల సీలింగ్ కు , గతంలో అయితే 1.5 శాతం టర్నోవర్ ట్యాక్స్ పెట్టాలనే ఆలోచన ఉండేది. అయినా దానిని ఇప్పుడు 1 శాంతానికే పెంచడం జరిగింది.

నోముల నర్సింహయ్య గారు మాట్లాడుతూ ఈ బిల్లును సమర్థిస్తూ , వారు అగ్రికల్చరల్ మోటార్స్ విషయంలో రైతులకు వెసులుబాటు కల్పించే విధంగా ట్యాక్స్ తగ్గించాలన్న సూచన చేశారు. వారి సూచనను తప్పనిసరిగా పరిశీలిస్తాము. దీని మీద ట్యాక్స్ ఇంప్లికేషన్స్ ఏ విధంగా ఉంటాయో ఆలోచించి , ఏవిధంగా వెసులు బాటు చేస్తే రైతులకు డైరెక్టుగా మేలు చేకూరుతుందన్నది చూస్తున్నాం. ఈ విషయంలో చాలా మటుకు ఇండస్ట్రియలిస్టులకు మేలు కలుగుతుంది. రైతులకు మేలు కలిగే పరిస్థితులు లేవని వారంటున్నారు. అయినా వారికి మేలు కలిగే విధంగా వారు చెప్పిన దానిని పరిశీలిస్తాము. వారి సూచనను తీసుకుని పరిశీలిస్తాము. చర్యలు తీసుకుంటాము.

పౌల్ట్రీ ఫీడ్, ఆక్వా ఫీడ్ గురించి వారు చెప్పారు. వాటి విషయాలను కూడా పరిశీలిస్తామని , రానున్న వ్యాట్‌లో పరిశీలిస్తామని చెబుతున్నాను. ఎందుకంటే ఇప్పటికే సంవత్సరం చివరికి వచ్చాం. ఇంక రెండు, మూడు మాసాలే ఉన్నాయి. ఇంతలో ఏమి చేయాలన్నా మనకు సమయం లేదు. ఏప్రెల్ ఫస్ట్ నుంచి వ్యాట్ ఎలాగూ వస్తున్నది కాబట్టి అందులో కావలసిన చర్యలను తీసుకుని పౌల్ట్రీకి సంబంధించి, అక్వాకు ఫీడ్ విషయాలకు సంబంధించి తగు చర్యలు తీసుకుంటాము. తగు విధంగా వెసులుబాటు కల్పించేందుకు ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను. అందుకు గాను చట్టాన్ని సులభతరం చేస్తూ హెరాజ్‌మెంట్ తగ్గిస్తూ, ఎంటువంటి అదనపు ట్యాక్స్ వేయకుండా ఎఫిషియెన్సీని పెంచడం వల్ల ఈ డిపార్టుమెంట్ చాలా పట్టుదలగా ఉంది. ఇప్పటికే మనకి రెవిన్యూ కలెక్షన్స్ నవంబర్ 30 వ తేదీ వరకు 19.9 శాతం గ్రోత్ రేట్ రిజిస్టర్ అయింది. సుమారు రూ. 1100 కోట్లు గత ఏడాది కంటే ఎక్కువగా ట్యాక్స్ కలెక్టు అయి ఉంది. తప్పనిసరిగా ఈ గ్రోత్ రేట్ ఉండేట్లు, ఆరోగ్యకరమైన ట్యాక్స్ స్ట్రక్చర్స్ వచ్చే విధంగా చూస్తాము. దాని ఇంప్లికేషన్స్ ద్వారా ఆదాయం తప్పకుండా పెరుగుతుంది. మన ట్యాక్సేషన్స్ తగ్గడం వల్ల పాజిటివ్‌గా ఈ ప్రభుత్వం వెళుతున్నదని, తప్పనిసరిగా రైతులకు రెవిన్యూ వచ్చే విధంగా తగు చర్యలు చేపడతామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

## 4. 2004, ఆంధ్రప్రదేశ్ సాధారణ అమ్మకపు పన్ను (సవరణ) బిల్లు

(ఆవెదించబడినది)

CHAIRMAN : Now, the question is :

Now, I will put the Clauses to vote.

There are no amendments to Clauses 2 to 8, Clause-1, Enacting Formula and Long Title and they are before the House.

Now, the question is :

" Clauses 2 to 8, Clause-1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 8, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

CHAIRMAN : Now, I will ask the Minister for Commercial Taxes to move the Bill for passing.

SRI K RAMAKRISHNA : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 2004", be Passed.

CHAIRMAN : Motion moved. Now, the question is :

" That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 2004", be Passed.

(Pause)

The motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: Now, I request Sri Nomula Narasimhaiah to move the Statutory Resolution.

SRI NOMULA NARASIMHAIAH: Sir, with your permission, I beg to move:

"That this House disapproves the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2004 (A.P.Ordinance No.4 of 2004) promulgated by the Governor on 28th of October, 2004. "

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That this House disapproves the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 2004 (A.P.Ordinance No.4 of 2004) promulgated by the Governor on 28th of October, 2004. "

(PAUSE)

The motion was negatived and the Statutory Resolution lost.

## 5. 2004, ఆంధ్రప్రదేశ్ రెండవ గ్రేడు భాషాపండితుల (వేతన స్కేలు క్రమబద్ధీ కరణ)బిల్లు

(ప్రతిపాదించబడినది)

SMT. N RAJYALAKSHMI : Sir, with your permission, I beg to move :

" That the Andhra Pradesh Language Pandits Grade-II (Regulation of Scale of Pay) Bill, 2004", be taken into Consideration.

CHAIRMAN : Motion moved. Now, discussion on the Bill.

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి : అధ్యక్షా, భాషా పండిట్స్ బిల్లు మీద చాలా మందికి చాలా అనుమానాలు ఉన్నాయి. వారికి రావలసినటువంటి శాలరీ లేదా అర్హతలలోను ఏదో నష్టం వస్తుందని వారికి అనుమానాలు ఉన్నాయి. ప్రభుత్వం మీద పడే భారాన్ని తగ్గించుకోవడానికి ఈ ఆర్డినెన్స్‌ను తెచ్చింది అనే అపోహ, అనుమానాలు కూడా చాలా మందికి ఉన్నాయి . ఇది వాస్తవం కాదని మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను.

ప్రభుత్వం జి.ఓ.ఎమ్.ఎస్. నెం .330, తేదీ 10.8.83 ద్వారా, తేదీ. 11.3.1982 తేదీ నాటికి దీనిని అందరూ బాగా గుర్తు పెట్టుకోవాలి. గ్రేడ్ –1 భాషా పండితులకు విహితమైన విద్యార్హతలు కలిగి ఉన్న గ్రేడ్–2 భాషా పండితులందరికీ కూడా గ్రేడ్ –1, భాషా పండితుల వేతన స్కేలును అనుమతిస్తూ ఉత్తర్వులను ఇవ్వడం జరిగింది అధ్యక్షా. ప్రభుత్వ, పంచాయితీరాజ్ మరియు ప్రయివేటు యాజమాన్యాలకు సంబంధించినటువంటి ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాంలల్లోని భాషాపండితులందరికీ కూడా ఈ ప్రయోజనం వర్తిస్తుంది.

గ్రేడ్ – 1 భాషాపండితులకు విహితమైన విద్యార్హతలు కలిగి తేదీ 11.3.1982 తేదీ తదుపరి నియమించబడిన గ్రేడ్ –2 భాషాపండితుల్లో కొందరు మరియు 11.3.82 తేదీ కంటే ముందు నియమించబడి 11.3.82 తేదీ తదుపరి గ్రేడ్ – 1 భాషాపండితులకు విహితమైన విద్యార్హతలు పొందిన గ్రేడ్ –2 భాషాపండితుల్లో కొందరు ఈ నిర్ధారణ తేదీని ఆంధ్రప్రదేశ్ ట్రిబ్యునల్‌లో సవాలు చేశారు. ఆంధ్ర ప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ తేదీ 17.8.1989 నాటి తమ తీర్పులో ఆర్.పి. నెం .2158/86 లో రివిజన్ పిటీషన్‌ను అనుమతిస్తూ నిర్ధారణ తేదీని కొట్టివేసింది. అంతేకాకుండా నిర్ధారణ తేదీకి సంబంధించిన మరికొన్ని ఈఅధికార అభ్యర్థనలను తోసిపుచ్చడం జరిగింది.

ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ ప్రవేశ పెట్టబడటంతో జీఓ.ఎమ్.ఎస్. నెం . 330, తేదీ 10.8.1983 నాటి ఉత్తర్వులను జి.ఓ.ఎమ్.ఎస్. నెం . 176 ,తేదీ 22.12.2000 ద్వారా రద్దుపరచడం జరిగింది. రద్దు పరచిన ఉత్తర్వులను ఎపిఎటి ఓఎ నెం . 377/2001 మరియు బ్యాచ్ తేదీ. 13.6.2000 ద్వారా హైకోర్టు తన తీర్పులో ఎపిఎటి 13.6.2000 తేది నాటి పై ఉత్తర్వులను డబ్ల్యు నెఠ 26260/2000 మరియు బ్యాచ్ తేది 12.2.2003 ద్వారా నిలుపుదల చేసింది. ప్రభుత్వ ఉత్తర్వు నెం . 330 జిఓను నిర్ధారణ తేదీ లేకుండా అమలు పరచాలంటే ఈ సుదీర్ఘ కాలంలో పెద్దమొత్తంలో అంటే సుమారు 394 కోట్ల రూపాయలను, 56,750 మంది గ్రేడ్ –2 భాషా పండితులకు బకాయిల రూపంలో ప్రభుత్వం చెల్లించవలసి వస్తోంది. అంతేగాకుండా ప్రతి సంవత్సరం కూడా ఈ పద్దులో 63 కోట్ల రూపాయల రికరింగ్ ఖర్చు అవుతుంది .

.

సభ్యులందరూ కూడా కేవలం ఈ రెండు పాయింట్స్ మీదనే ప్రభుత్వం తప్పు చేస్తుందనే అర్థం వచ్చేలాగా దీనిని అర్థం చేసుకుంటున్నారు. అది ఒక్కటే కాదు తర్వాత చెప్పే దానిని సరిగా అర్థం చేసుకుంటే ఈ బిల్లు ఎందుకు తీసుకు రావలసి వస్తున్నదీ సరిగా అర్థం అవుతుంది.

రా.7.20

ఎలాంటి సంశయాలకు అవకాశాలు లేకుండా ప్రస్తుతం ఆర్డినెన్సు రూపంలో ఒక చట్టాన్ని ప్రవేశపెట్టి శాసన సభ సమావేశాలు ప్రారంభమైనప్పుడు వెంటనే దానిని బిల్లుగా తీసుకురావాలని నిర్ణయించడం జరిగింది. దానికి అనుగుణంగానే గ్రేడు 2 భాషా పండితుల వేతన స్కేలు క్రమబద్ధీకరిస్తూ 6.11.04తేది నాడు ప్రభుత్వం ఆర్డినెన్సు నెం .5/2004 విడుదల చేయడం జరిగింది. వాస్తవాలు అన్నిటిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత శాసన సభ సమావేశాల్లో ఆర్డినెన్సు నెం .5/2004 6.11.04 బదులుగా ప్రభుత్వ, పంచాయితీరాజ్, ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాలకు సంబంధించిన ఉన్నత, ప్రాధమికోన్నత పాఠశాలలోని గ్రేడ్ 2 భాషా పండితులకు ఉన్నత విద్యాఅర్హతలతో సంబంధంలేకుండా వారి వేతన స్కేలు క్రమబద్ధీకరణ చేస్తూ ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. గ్రేడ్ 1 విద్యాఅర్హతలు ఉన్న గ్రేడ్ 2 భాషా పండితులకు విద్యా అర్హతలాధారంగా గ్రేడ్ 1 వారి స్కేల్ మొదలు అమలుచేసినట్లయితే ఇది సాంప్రదాయంగా మారి ఇతర శాఖలలో పనిచేస్తున్న ఇతర కేటగిరిల ఉద్యోగుల నుండి కూడా ఇదే రీతిలో డిమాండ్ వచ్చే అవకాశం వున్నది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర విశాల ప్రయోజనాలను కాపాడే ఉద్దేశ్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని గౌరవ సభ్యులందరికి మనవిచేస్తున్నాను. ఉద్యోగస్తులకు ప్రయోజనాలను కల్పించడానికి ఈ ప్రభుత్వం వ్యతిరేకంకాదు అని మీ ద్వారా తెలియచేస్తున్నాను. కోర్టు తీర్పుల మీద మాకు విశ్వాసం వున్నది మాశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరం కూడ మా పిల్లలు వంటి వారెనని వారి మీ ద మాకు ప్రేమ వుంది. అయితే రాష్ట్రప్రయోజనాల దృష్ట్యా అలవికాని ఆర్ధిక భారాన్ని మోయగలిగే పరిస్థితిలేకనే ఈ బిల్లును తేవడం జరిగింది. గౌరవసభ్యులందరూ వాస్తవ పరిస్థితిని రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని ఈ బిల్లును ఆమోదించాలని కోరుతున్నాను.

చైర్మన్: మోషన్ మూవ్‌డ్

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావు(సిరిసిల్ల):అధ్యక్షా, గౌరవ విద్యాశాఖ మాత్యులు ప్రవేశపెట్టిన బిల్లు మన రాష్ట్రంలో వివిధ రంగాలలో ప్రమోషన్ ఇచ్చేటప్పుడు అనుసరించే విధానాలపైన మన లా డిపార్టుమెంటు కాని ప్రభుత్వ యంత్రాంగంయొక్క ఉన్నతస్థాయి అధికారులు కాని ఎంత లోతుగా ఆలోచిస్తారో ఎంత ఆపత్కాల నిర్ణయాలు తీస్తారో రాజ్యాంగం ఉండగా మొత్తం రాష్ట్ర ప్రజలయొక్క ప్రయోజనాలు ఉండగా సమగ్రమైన ఆలోచన లేకుండా అప్పటికప్పుడు అవసరాలు తీర్చుకోడానికి జి.ఒ.లు జారీ చేసే పద్దతులు, ఈ పద్దతిలోనే ఇవాళ 11 మార్చి 1982 నిర్దిష్టంగా పెట్టుకొని 1987లో ఒక జిఒ. జారీ చేశారు. గ్రేడ్ 1 పండితులకు ప్రమోషన్ కావడానికి తగిన వారు కొరత ఉండడంవల్ల ఆ ప్రమోషన్ విద్యా అర్హతలు కనుక ఉన్నట్లయితే గ్రేడ్ 1 ఉపాధ్యాయులకు ఉండలవలసినఅర్హత గ్రేడ్ 11 వాటికి ఉన్నట్లయితే అది కూడా మార్చి, 1982 నా టికి కల్గి ఉన్నట్లైతే ఈ గ్రేడ్ 11 ఉపాధ్యాయులు గ్రేడ్ 1 ఉపాధ్యాయులుగా మారవచ్చు, ప్రమోషన్ పొందవచ్చు అని ఆ నాటి అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ఒక జనరల్ సిద్దాంతాన్ని ప్రవేశపెట్టారు. దానిని ఆధారం చేసుకొని ప్రమోషన్ కొంతమంది పొందారు. త్కాత్కాలిక అవసరాలతోటు కాని అవసరం పైన ఇతరులకు కూడ ఏదో పద్దతుల్లో న్యాయమైన వారికి చేయాలని కోరితే దాని పైన వాజ్యాలు మొదలై అడ్మినిస్ట్రేషన్ ట్రిబునల్ దాని నిర్ణయాలు అది సవాల్‌చేస్తూ హైకోర్టులో హైకోర్టు నిర్ణయాలు సవాలుచేస్తూ సుప్రీంకోర్టులో ఇచ్చారు. ఇవి అన్ని గందరగోళం పడిపోయి కట్‌ఆఫ్ డేట్ తీసివేయాలి, తరువాత ఉంచాలని ఇవి అన్ని చేసింది కూడా ఒకపొరపాటు ఆలోచనతో ప్రధమంలో మార్చి 1983 ప్రకటించిన తీసిన జి.ఒ. కారణంగా ఇవి అన్ని జరిగాయి. దాదాపు 20 సంవత్సరాలు గందరగోళం జరిగి ఇవాళ రాజ్యాంగ బద్దమైన దృష్టితో రాజ్యాంగ మీద అందరు ఉద్యోగులు సమానమే. ప్రభుత్వుద్యోగులు కేవలం విద్యా పండితులు , అదే విధ్యాశాఖలో పండితులు కాని ఇతర శాఖలకు సంబంధించిన సబ్జెక్ట్సు చేప్పేటటువంటి ఉపాధ్యాయులు వందల మంది లక్షాలాది మంది ఉన్నారు. అలాగే ప్రభుత్వ రంగం మొత్తం శాఖల్లో కూడా అనేక మంది ఉద్యోగులు ఉన్నారు. అందరికి కూడా తమయొక్క విద్యాఅర్హతలను దృష్టిలో పెట్టుకుని మొదలు ఏ గ్రేడ్‌లో ఉన్నప్పటికిని

ఉన్నత గ్రేడ్ అర్హత కల్గి ఉన్నట్లయితే ప్రమోషన్ దొరుగుతుందని ఆశాలు కల్గించడం దాని కొరకు అందరు ఆంధోళన చెందడం జరిగింది. తరువాత ప్రభుత్వం సరిగానే నిర్ణయం చేసినా 10,15 సంవత్సరాల తరువాత ఉద్యోగాలు చేసిన తరువాత వాళ్లకి క్రమంగానే సహజంగానే ప్రమోషన్ ఇచ్చే ఆస్కారం కల్పించి దీనివల్ల ఏమి అయిపోయింది కానిఫ్లిక్టు వచ్చింది . ఒక జి.ఒ.కి రెండవ జి.ఒ.కి ఈ ప్రత్యేకమైన శాఖకు సంబంధించి బాషా పండితులకు సంబంధించి గ్రేడు 11 వాళ్లకి ప్రమోషన్ ఇవ్వడానికి గ్రేడ్ 1 అర్హత కల్గిన హోదాలో ప్రమోషన్ పొందడం అలాగే 10,15 సంవత్సరాల సీనియారిటిని ఉపయోగించుకొని కూడా ప్రమోషన్ పొందడం రెండు రకాల ప్రమోషన్ పొందగల్గిన అర్హత కొంతమందికి రావడం మిగతా ఉపాధ్యాయులు కాని మిగతా ప్రభుత్వ సిబ్బంది కాని ఎవరికి ఈ రెండు అవకాశాలు లేకుండా పోవడం అనే విచిత్రమైన పరిస్థితి ఈ డిపార్టుమెంటులో చోటు చేసకుంది. ఈ నిర్ణయం ప్రకారం మంత్రిగారు చెప్పినట్టు సుమారు 400 కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాలి. ప్రతిసంవత్సరం , 60, 70 కోట్ల రూపాయలు చెల్లించాలి. ఈ గందరగోళ పరిస్థితికి కారణం రాజ్యాంగం ఉన్నప్పుడు రాజ్యాంగ దృష్టిని ప్రక్కనపెట్టి సమానత దృష్టిని ప్రక్కనపెట్టి జి.ఒ. తయారు చేయడంవల్లనే ఇది జరిగింది. ఏది ఏమైనప్పటికి ఈ పరిణామం తరువాత ఇన్ని అనుభావాలు తరువాత ఇప్పటికైన దీనిని సవరించి సమగ్రమైన ఒక సంపూర్ణమైన దృక్పదంతో ఈ చట్టాన్ని ప్రవేశపెట్టడం ముదావహం, మేము ఈ బిల్లును బలపరుస్తున్నాము.

శ్రీ నోముల నరసింహ్మయ్య: అధ్యక్షా, అమ్మగారు చాలా తియ్యటి మాటలతో పంతుళ్లను చేదుగుళికలు మింగిస్తుంది. నేను ఎందుకు అంటున్నాను అంటే ఈ మాట 1983లో జి.ఒ. వచ్చింది. 10.8.1983 కట్ ఆఫ్ డేట్‌తో ఒక జి.ఒ. వచ్చింది. కట్ ఆఫ్ డేట్‌తో జి.ఒ. వచ్చి కొంతమంది మాత్రం గ్రేడ్ 11 పండితులకు గ్రేడ్ 1గా అబ్జార్బు చేసుకొనేటటువంటి జి.ఒ. ఇక్కడ లాజిక్ ఏమంటే 1983లో వచ్చిన తరువాత కట్ ఆఫ్ డేట్ వద్దు ఎవరికైతే భాషా పండితుల క్రింద తమరికి తెలియంది హిందీ, తెలుగు మొత్తం భాషా మీదతోబాటు అనుభవశాలలు మన భాషకు సంబంధించి అనేక రకాల విజ్ఞానానికి సంబంధించి భావితరాలకు అందించే వారు. కట్ ఆఫ్ డేట్ వద్దు అన్న తరువాత మళ్లీ జి.ఒ. సవరించి కొంతమందని గ్రేడ్ 1గా అబ్జార్బు చేశారు. దాని తరువాత ఒక్కరి, ఇద్దరు కాదు సుమా మాకు కూడా కావాలని చెప్పితే వాళ్ల అందరికి కూడా చేశారు. అసలు ఇక్కడ పాయింట్ ఏమంటే ఇంతమందికి ఇవ్వాలని చెప్పిన అడ్మినిస్ట్రేటివ్ ట్రిబునల్ ప్రభుత్వ అనుకూలమైన ఆర్డరు ఇస్తే హైకోర్టు మాత్రం ఇది తప్పు అని ప్రభుత్వానికి వ్యతిరేకంగా గ్రేడ్ 11 పండితులను అబ్జార్బు చేసుకుని ఇంతకుముందు ఇచ్చిన వాళ్లకి మాదిరిగానే ఇవ్వాలని చెప్పి చెప్పింది. ఇక్కడ నా సబ్‌మిషన్ ఏమంటే తమరి ద్వారా ప్రభుత్వం ఎందుకు ఈ రకంగా చేదుగుళికలు మింగించినారని చెప్పింది నేను అంటున్నాను ఇప్పటికే అసలు విద్య భోధించే వాళ్లలో హైస్కూలు హెడ్ మాస్టర్సు, ప్రయిమరీ స్కూల్సులో ఉన్న హెడ్ మాస్టర్సు 10, 15 వేల రూపాయలకు ఉద్యోగాలు చేసే వాళ్లు ఉన్నారు. అదే పాఠశాలలో అదే క్లాస్ అదే సబ్జెక్టు మీద రెండు వేల రూపాయలుకు ఉద్యోగాలు చేసే వారు ఉన్నారు. ఆఖరుకు 394 రూపాయలకు ఉద్యోగాలు చేసేవారు ఉన్నారు. మనది అంతా బరబాస్ చేసుకొని అంతా ప్రయివేటు పరం చేయాలని తల్లుల కమిటి, పిల్లల కమిటి, బడి కమిటి అని వేసి , చివరకు విద్యావాలంటరీస్ వచ్చారు వెయ్యి రూపాయలకు పోస్టు గ్రాడ్యువేట్సు. ఇంత ఇన్‌ఈక్వాలటిసీతో వాళ్లను ఈ రకంగా పనిచేయిస్తున్నాము. ఇది ఏమేరకు విజ్ఞానవంతులైన వాళ్లు చెబుతున్నటువంటి ఈ శ్రమకు సరైనదని మొట్టమొదట మనం ఆలోచించవలసిన ప్రశ్న .

రా.7.30

మంత్రిగారు చెబుతున్నారు, బాగుంది. ఇప్పుడు వారు చెప్పినటువంటి తీరు ఒకటి. జి.ఓ.330 ఇస్తూ పదోన్నతి కోసం 10-08-1983ను కటాఫ్ డేటాగా పెట్టటం జరిగింది. అందరికి కటాఫ్ డేట్ పోవాలన్న తరువాత దానిని సవరిస్తూ జి.ఓ.771, తేది.26-05-1997లో తీసుకురావటం జరిగింది. ఈ జి.ఓ.771లో పిటీషనర్ ఒక్కరికే కాదు, అందరికీ ఇవ్వాలని జి.ఓ.664, జి.ఓ.665లను మాడిఫై చేసే కార్యక్రమంచేస్తూ ట్రిబ్యునల్ కొంత రివర్ట్ చేసింది. అర్హులైన వారందరికీ ఇవ్వాలని హైకోర్ట్ చెప్పింది. దానిమీద ప్రభుత్వం సుప్రీంకోర్ట్‌కు వెళ్లింది. ఆ ఎస్.ఎల్.పి.ని తీసేశారు. సుప్రీంకోర్ట్ ఆ చర్య సరైనది కాదని ప్రక్కకుపెట్టటం

జరిగింది. హైకోర్ట్‌లో కంటెంప్ట్ ప్రొసీడింగ్స్ కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. ఈ సిరీస్ అంతా సుమారు 15 సంవత్సరాలు పట్టింది. కంటెంప్ట్స్ వస్తున్నాయనే మాట చెప్పినందుకు మంత్రిగారిని అభినందించాలి. అధ్యక్షా, ఇది తప్పు కదా? వారు మంత్రిగారైనా, నేను ఎమ్.ఎల్.గారైనా, మన సభ అయినా రాజ్యాంగాన్ని అనుసరించాలి. రాజ్యాంగానికి లోబడే ఇవన్నీ ఉన్నాయి. రాజ్యాంగాన్ని పరిరక్షించవలసిన బాధ్యత పాలకులుగా మన మీన ఉన్నది. రాజ్యాంగంలోని హక్కులను అడుగుతుంటే, కొండనాలికకు మందువేస్తే ఉన్న నాలిక ఊడిపోయే పరిస్థితి ఉన్నది. హైకోర్ట్‌లో కంటెంప్ట్ వేసి ఉన్నాము, మాకు డబ్బులు వస్తాయి, ఇప్పటిదాకా విద్యార్థులకు మేము బాగా చదువుచెబుతున్నాము, మా కుటుంబ అవసరాలు ఏవో కొన్ని అయినా తీరతాయని వారందరూ ఎదురుచూస్తుంటే మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్లు ఆర్డినెన్స్‌ను ఎందుకు ఇవ్వాలి. ఇది బాషాపండితులకు సంబంధించినంతవరకు నల్లచట్టం కాదా? ఇదెట్లా కరెక్ట్ అవుతుంది? ప్రొద్దునలేచిన దగ్గరనుండి సభ్య సమాజంగురించి, ప్రజాస్వామ్యంగురించి, రాజ్యాంగంగురించి 24 గంటలూ చెప్పే మనలాంటివారికి ఇదెట్లా కరెక్ట్ అవుతుంది? హైస్కూల్స్ హెడ్‌మాస్టర్స్, హైస్కూల్‌లో ఉన్న టీచర్స్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేట్స్, పి.హెచ్.డి. చేసినవారు ఉన్నారు. వారందరినీ జె.ఎల్స్.గా చేశాము. జె.ఎల్స్.గా చేసి వారికి ఆ పే ఇవ్వటంలేదా? ఆ పే ఇవ్వకుండానే వారు పనిచేస్తున్నారా? పోనీ జె.ఎల్స్.ను సీనియర్ లెక్చరర్స్‌గా ప్రమోట్‌చేస్తే వారు ఆ పే తీసుకోకుండానే పనిచేస్తున్నారా? ఇదెట్లా ఉందంటే, ''చేంతాడు బావిలో నీటికి తగలటంలేదని చెంతాడు అందేవరకు బావినే పూడ్చిందంట.'' ఈ ప్రభుత్వానికి సలహా ఇచ్చే తెలివిగల పెద్ద మనుష్యుల సలహా అంతే ఉంది. మీ పంతం నెగ్గించుకోవటంకోసం కాన్‌స్టిట్యూషనల్ రైట్‌ను కర్బ్‌చేసే అధికారం మీకు ఎవరు ఇచ్చారు? ప్రజలు మీకు ఆ అధికారం ఇచ్చారా? ప్రజలు ఈ రకమైన అప్రజాస్వామిక చర్యలు చేయమని మీకు అధికారం ఇవ్వలేదు. తమరు పరిశీలించే ఉంటారు. ఇంతకుముందు ఈ పద్ధతిలోనే రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో హైస్కూల్ ఎయిడెడ్ టీచర్స్ అందరికీ పంగనామాలు పెట్టారు. ఇది రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌కాకపోవచ్చు. పాతదానితో జరిగిందేమిటి? హైకోర్ట్ రివర్ట్‌చేసి Mr. you should not supposed to do like that అని చెప్పి గట్టిగా అక్షింతలు వేసిన తరువాత మరలా ఇక్కడ బిల్లు పెట్టారు. ఆ రోజు కూడా ఇదే మాట చెప్పాను. అక్షింతలు వేసినతరువాత ఎయిడెడ్ టీచర్స్‌కు డబ్బులు ఇచ్చారు. నేను ఇప్పుడు అదే చెబుతున్నాను. మీరు ఇప్పటికే ఇచ్చిన వారంతా సజ్జనులా? మధ్యలో తీసుకున్నవారు మరొక సజ్జనులా? ఇప్పుడు మీరు ఎగ్గొడుతున్నవారంతా దుర్జనులా? ఈ రకమైన వేరియేషన్ ఎట్లా ఉంటుంది? మీకు అధికారులే ఈ రకమైన సలహా ఇచ్చారా? కాన్‌స్టిట్యూషనల్ వేలిడిటిగురించి మీరు ఏమనుకుంటున్నారు? ఈవిధంగా బైపాస్‌చేసే పద్ధతిని మీరు ఏవిధంగా సమర్ధిద్దామని అనుకుంటున్నారు? ఇంతకంటే కిరాతకమైన బిల్లు మరొకటి లేదు. It is against the constitutional rights. పెద్దలు రాజేశ్వరరావుగారు మాలాంటివారికి నిన్నటిదాకా పాఠాలు చెప్పారు. పాపం, ఆయన ఆత్మను ప్రక్కకుపెట్టి దీనిని బలపరుస్తున్నానని చెప్పారు. ఈరోజు ఈ తియ్యటి మాటలతో కాదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు: నోముల నర్సింహయ్యగారు నా ప్రియమైన కామ్రేడ్. ఆయన మాట్లాడేప్పుడు నాగురించి ప్రత్యేకించి ప్రస్తావిస్తే ఒకవిధంగా ఉంటుంది. అయితే నన్ను విమర్శించే పద్ధతిలో మాట్లాడినప్పుడు నాకు అవకాశం ఇవ్వకుండా చేయటం న్యాయం కాదు. మీరు ఆ బిల్లు చదవండి. బిల్లుయొక్క చరిత్ర ఇప్పుడు మంత్రిగారు ఇచ్చి వివరణలో ఉన్నది. ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న లక్షలాదిమంది ఉద్యోగులకు సాధ్యపడనటువంటి, వీలుపడనటువంటిది ప్రత్యేకంగా బాషాపండితులకే కట్టపెట్టటం జరిగింది. ఆ పొరపాటో, గ్రహపాటో సవరించుకోవటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఎవరో పొరపాటుచేశారు. ఇది రాజ్యాం గాన్ని ధిక్కరించేవిధంగా మొదలే జరిగింది. ఆ ధిక్కరణము ఇప్పుడు సవరించుకోవటం జరుగుతోంది. మీరు ఏదో రాజకీయంగా దీనిని అపార్ధంచేయటం మంచిది కాదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పెద్దలు రాజేశ్వరరావుగారు నాకు గురువులాంటివారు. నేను ఆయనను ఎప్పుడూ తప్పుపట్టను. పెద్దలు ఆయనకు బాగా తెలుసు. తమరికి కూడా చాలా విషయాలు తెలుసు.బ అసలు ఈ భాషాపండితులు ఎతమంది ఉన్నారో ఒక్కసారి మంత్రిగారిని చెప్పమనండి. ఎన్ని వేలమంది ఉన్నారు? మొత్తం ఉన్న పాఠశాలల సంఖ్య ఎంత?

లక్షల్లో ఉంటే మన విద్యా రేటు అక్కడ ఎందుకు ఉంటుంది? 1983 నుండి ఈ ప్రక్రియ స్టార్ట్ అయినది. 2001 వరకు ఇది కొనసాగింది. అసలు వారికి ఆవిధమైన అవకాశం ఇవ్వాలన్న ఆలోచన మీకెందుకు వచ్చింది? 1983లో మీరు ఇచ్చిందే తప్పు? రూ.394కు పంతులుగారు పనిచేస్తున్నారు. వారు ఎబ్సార్బ్ చేసుకోమని కోర్టుకు వెళితే రూ.2000 ఇస్తున్నారు. ఇంకా వారికి ట్రైనింగ్ పీరియడ్ అని పెట్టారు. ఇది న్యాయమా? మంచి స్కిల్ ఉన్న మేసన్‌కు ఒక్కరోజు కూలిక్రింద రూ.394 ఇస్తున్నారు. అంతకంటే అధ్వాన్నమా? మీరు చేసింది తప్పు. పాపం మంత్రివర్యులు రాజ్యలక్ష్మీగారికి సంబంధం లేదు. ఈ పెద్దలు అధికారంలో ఉన్నప్పుడు కూడా అదేరకంగా తడుముకుంటూ వచ్చారు. మీరు అటుచేసినా, ఇటుచేసినా చివరకు గుండుసున్నా పెట్టలేరు. కంటెప్ట్‌ను తప్పించుకోవటానిక చేయకండి. ఒకసారి ఎంతమంది ఉన్నారో చూడండి. లక్షల్లో, కోట్లలో ఉన్నారని మీరు మాకు చెప్పకండి. ఒకవేళ లక్షలమంది ఉంటే సర్వీస్ యాడ్‌చేయండి. ఒకసారి వారితో మాట్లాడండి. వారు మీవద్ద పనిచేసేవారు, వారు మీ బిడ్డలు. అందరిని సమదృష్టితో చూస్తానని మంత్రిగారు అంటున్నారు. బాబూ, ఇది మన పరిస్థితి, మనకు ఈ రకంగా ఇబ్బందులు ఉన్నాయి, ఈరకంగా సర్వీస్‌ను కౌంట్‌చేసుకోండి, ఈరకంగా ఇంక్రిమెంట్ తీసుకోండి, దీని తరువాత ఈ రకమైన వెసులుబాటు ఉంటుందని చెప్పండి. అది చేయకుండా ఈ రకమైన చట్టం చేయటం రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధం. రాజ్యలక్ష్మీగారిని రాజ్యానికి సంబంధించిన లక్ష్మి అని అనుకోను, సరస్వతీదేవి అని నేను అనుకుంటాను. ఎందుకంటే ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ రన్‌చేసే ఎక్స్‌పీరియన్స్ ఆ అమ్మకు ఉన్నది. ఇప్పటికైనా సరే మీరు అనుకునే పద్ధతులు ఆచరించి తద్వారా కొంతమంది భాషాపండితులు మానసికవ్యథకు గురయ్యే ప్రయత్నం చేయకూడదు. ఈ బిల్లును మీరు విత్‌డ్రా చేసుకోండి. విత్‌డ్రా చేసుకుని వారితో ఒకసారి మాట్లాడండి. ఆరకమైన స్ఫూర్తి ఉండేట్లు చూడండి. ఎలుకలు ఉన్నాయని ఇళ్లు తగలబెడితే అసలు ఇళ్లే లేకుండాపోయే ప్రమాదం ఉన్నది. ఆరకమైన దుస్థితికి దారితీయవద్దు. బ్యూరోక్రాట్స్ ఏదైనా గైడ్ చేయగలరు. అది రెండు వైపులా పదునున్న కత్తి. నిన్ననే దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతూ ఒకాయన పేరుపెట్టి ఆయనను ఉరితీయాలని చెప్పారు. ఆ మాటకు వస్తే 10% మాత్రమే మిగులుతారు. అంత గొప్ప పనులు వారు చేయించిపోయారు. బ్యూరోక్రాట్స్ ఇచ్చే ఎడ్వైజ్‌లతోకాకుండా రాజ్యాంగపరమైన దృష్టితో చూడండి. కాన్‌స్టిట్యూషనల్ స్పిరిట్ అనేది అవసరం. అటువైపునుండి చూడండి. ఇంతకుముందు భాషా పండితులకుకాకుండా హైస్కూల్ టీచర్స్‌కు సంబంధించి హైకోర్ట్ రివర్ట్ చేస్తే ఏరకంగా అయితే ఆరోజు ప్రభుత్వం బెండ్ అయినదో ఇప్పుడు కూడా సుప్రీంకోర్ట్‌తో మొట్టికాయలు తినే కార్యక్రమం జరుగుతుందని తమరిద్వారా మనవిచేస్తున్నాను.

రా.7.40

శ్రీ చాడ వెంకటరెడ్డిః అధ్యక్షా, హిందీ పండిట్స్‌కు సంబంధించి సెకండ్ గ్రేడ్ నుండి ఫస్ట్ గ్రేడ్‌కు ఆనాడు ప్రమోషన్స్ కల్పించిన జీఓలు తీసిన బ్యురాక్రాట్స్ ఎవరు? ఆనాడు వారు చేసిన తప్పులను ఈనాడు ఈ మంత్రివర్యులు రెక్టిఫికేషన్ చేయవలసిన సరిస్థితి ఏర్పడింది. దాని కొరకు తీసుకొచ్చిన బిల్లుగానే దీనిని భావించవలసివస్తున్నది. అయితే గతంలో తప్పు చేసిన వారెవరు? వారు ఎందుకు అలా చేయవలసివచ్చింది? అలాంటి తప్పులు చేసిన వారిపైన ఎందుకు చర్యలు తీసుకోలేదు? తరువాత ఇంకొక అపాయమేమంటే రాష్ట్రంలో హిందీ పండితులకు సంబంధించి ఈ మధ్య కాలంలో రిక్రూట్‌మెంట్స్ లేకుండాపోయాయి. అలాగే హిందీ జాతీయ భాష అయినప్పటికీ మన రాష్ట్రంలో హిందీ భాష ప్రాధాన్యత తగ్గిపోయింది.అంతకుమునుపు ఈభాషను మన రాష్ట్రంలో మూడోతరగతి నుండి ప్రవేశపెట్టగా ఇప్పుడు ఐదో తరగతిలో పెట్టారు. దీనితో సెకండ్ గ్రేడ్ హిందీ పండితులకు ఇంకా సర్వీస్ వుంది కాబట్టి అనాడున్న అధికారులు అవినీతికి పాల్పడి,ముడుపులు తీసుకొని వీరిని ఫస్ట్ గ్రేడ్ పండితులుగా ప్రమోషన్స్ ఇచ్చి వుంటారు. ఈరోజున ఈ జిఓ విషయం ఇంత రాద్ధాంతం ఎందుకయ్యిందంటే ఈ విషయం ఇక్కడ ట్రిబ్యునల్‌కు, హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు వెళ్లవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? దీనికున్న కారణాలను పరిశీలించవలసిన అవసరం వుంది. నర్సింహయ్యగారు చెప్పినట్లు బ్యూరోక్రాట్స్ ఎలా వుంటారంటే రెండు వైపులా పదునైన కత్తిలా ఉంటారు. మనం ప్రజాప్రతినిధులం వారికి చెప్పి పనులు చేయించుకోవలసిన పరిస్థితిలో వుండాలి గాని వారు చెప్పినట్లు మనం వినే పరిస్థితి ఉండకూడదు . కాని ప్రస్తుత పరిస్థితి ఎలా వుందంటే మనం పాలసీలు చేస్తే వాళ్లు అమలుచేసే పరిస్థితి కాకుండా, అమలు

చేయవలసిన వారే పాలసీలు కూడా తయారుచేసే పరిస్థితికి వచ్చారు. దీనికి కారణం – మనం అన్ని విషయాలపై క్షుణ్ణంగా అవగాహన కలిగివుండకపోవడమే . ఈ బిల్లు విషయంలో తప్పులు జరిగాయి. దీనికి సంబంధించి ఫ్యాక్ట్స్ ఏమిటనేది తెలియవలసిన అవసరం ఉంది. రూ. 394 కోట్లు ఇప్పుడు చెల్లించవలసి వచ్చింది. 56, 750 మంది టీచర్లకు ఇప్పుడు అదనంగా చెల్లిస్తున్న రూ. 394 కోట్ల భారమేగాకుండా ప్రతి సంవత్సరం ఇది రూ. 63 కోట్లు అవుతుంది. అంటే ఇది ఎప్పటి నుంచి పెండింగులో వుంది, అసలు ఈ జీఓ. జారీ చేసిన తర్వాత అమలు అయిందా, లేదా? దీనిపై తగిన క్లారిటీ లేదు. ఇప్పుడు రూ. 394కోట్లు చెల్లించవలసి వస్తోందని అంటున్నారు, ఈ రకమైన పద్ధతిలో గతంలో జరిగిన తప్పులను ఏవిధంగా సవరించగలుగుతామో, దాని తీరుతెన్నులేమిటనేది స్పష్టంగా తెలియవలసిన అవసరం వుంది. ఆయితే 1982 నుంచి ఉన్న బకాయిల విషయంలో 23 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత మళ్లీ మార్పు తీసుకరావడం కోసం ఈ బిల్లును తీసుకరావడం జరిగింది. కాబట్టి ఇలాంటి తప్పులు పునరావృతం గాకుండా చూసుకోవలసిన అవసరం వుంది.

శ్రీ కొమిరెడ్డి రాములు : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు శ్రీమతి రాజ్యలక్ష్మిగారు బిల్లును ప్రవేశపెట్టారు. వారు పూర్తిగా క్షుణ్ణంగా చదివి సరిగా ప్రిపేర్ చేసి సీనియర్ ఆఫీసర్స్‌తో చర్చించి లీగల్ ఒపీనియన్ తీసుకున్న తర్వాతనే బిల్లును పెట్టారు,నేను దీన్ని పూర్తిగా సమర్థిస్తున్నాను. దీన్ని క్రిటిసైజ్ చేయడానికి ఎలాంటి ఆస్కారం గాని, అవకాశం గాని లేదు. అంతేగాకుండా సీనియర్ సభ్యులు శ్రీ రాజేశ్వరరావుగారు ఈ బిల్లును సమర్థించడం జరిగింది. కాబట్టి ఈ బిల్లును ఈ హౌస్ సమర్థించాలని కోరుతున్నాను. టీచర్స్‌కు ఉన్నన్ని సమస్యలు ఎవరికీ లేవు. 1983 లో టిటిసి నుంచి వచ్చిన స్పెషల్ టీచర్స్ ఈపాటికి రిటైర్ అయి వుంటారు, ఆ తర్వాత నుంచి డిఎస్‌సి లు జరుగుతూనే వున్నాయి. ఎప్పుడో రెండు వేల మంది టీచర్లు నాదగ్గరకు వచ్చి వారి సమస్యలు విన్నవిస్తే నేను చెల్లప్పగారికి చెప్పాను. ఇప్పటివరకు డిఎస్‌సి సెలక్షన్స్ అవుతూనే ఉన్నాయి. రిక్రూట్‌మెంట్స్ జరుగుతూనే వున్నాయి. ఈ టీచర్స్ రిక్రూట్‌మెంట్‌లో కనీసం ఒక లక్షమందిని రిక్రూట్ చేసినట్లయితే మొత్తం వంద శాతం ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యతను తీసుకరావచ్చు . కాబట్టి టీచర్స్ రిక్రూట్‌మెంటు ఎక్కువ చేసి వారి సర్వీసు కండీషన్స్ సక్రమంగా చేసి రాబోయే రెండు, మూడు ఏళ్లలో మొత్తం వంద శాతం అక్షరాస్యత తీసుకరావడానికి కృషి చేయాలని కోరుతున్నాను. I request the House to pass the Bill.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ బిల్లు ఆర్థిక సమస్యలతో కూడుకున్నది కాబట్టి , దీంట్లో చాలా కాంప్లికేషన్స్ వున్నాయి కాబట్టి ఈ జీ.ఓ. జారీ చేయడంలో సమగ్రంగా ఆలోచించవలసి వుండాల్సింది. ఒక విద్యా శాఖలోనే కాకుండా ఇతర శాఖలలో కూడా దీని ఎఫెక్ట్ ఉంటుంది కాబట్టి రాష్ట్రంపై దాదాపు రూ. 394 కోట్లు భారం అవుతుంది కాబట్టి 56 వేల పైచిలుకు టీచర్లకు సంబంధించిన విషయం కావచ్చు, కాని ప్రతి సంవత్సరం రికరింగ్ ఎక్స్‌పెండిచర్ చాలా ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని discriminative attitude చూపించకుండా అందరికీ సమాన న్యాయం చేకూర్చాలనే అభిప్రాయంతో ఈ బిల్లును తీసుకరావడమనేది చాలా ముదావహమైన విషయమని మనవి చేస్తున్నాను. దీనిని పరిపూర్తిగా సపోర్టు చేస్తున్నాను. దీనికి సంబంధించి జీ.ఓ.ఎంస్. నెం . 164, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డేటెడ్ 1.6.1988 ను జారీ చేస్తూ ఒక స్కీమును ఫార్ములేట్ చేశారు. ఆ స్కీమును ఫార్ములేట్ చేసి మళ్లీ జీ.ఓ. ఎంఎస్. నెం . 330 , ఎడ్యుకేషన్, డేటెడ్ 10. 8.1993 with retrospective from 11.3.1983 అని పెట్టి ఈవిధంగా contradictory G.O. Issue చేసి కాంప్లికేట్ చేశారు. దీనిని బట్టి ఈ జీ.ఓ. జారీ చేసిన ప్రభుత్వ అధికారుల యాటిట్యూడ్‌ను ఆలోచించవలసిన అవసరం వుంది. లా డిపార్టుమెంటు, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఏవిధంగా దీన్ని జారీ చేయడానికి కారణభూతులయ్యారనే విషయాన్ని మనం మరచిపోకూడదు. ఇవన్నీ సమగ్రంగా ఆలోచించిన తర్వాత 11.3.1982 retrospective తో జీ.ఓ. ఇష్యూ చేశారు. దాన్ని అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కొట్టివేసింది. cut of date తప్పు అని చెప్పడం జరిగింది. దానిపై మళ్లీ హైకోర్టుకెళితే cut of date చెప్పవలసిన అవసరం లేదని చెప్పడం జరిగింది. 11.3.1982 న జారీ చేసిన జీ.ఓ. ను హైకోర్టు కొట్టేసిన తర్వాత దానిపై సుప్రీంకోర్టుకెళ్లి ఫైనల్ ఎస్ఎల్‌పి నెం . 5869 డేటెడ్ 27.7.2004ను వేశారు. సుప్రీంకోర్టు దాన్ని డిస్‌మిస్ చేసింది. దాంతో ఇది కాంప్లికేట్ ఇష్యూ అయింది. తర్వాత ప్రభుత్వం సమగ్రంగా ఆలోచించి, ఈ రాష్ట్ర ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకుని తక్కిన శాఖలలో పని చేస్తున్న ఉద్యోగులను దృ

ష్టిలో ఉంచుకుని సమగ్రమైన ఆర్డినెన్స్‌ను తీసుకరావడం జరిగింది. ఆ ఆర్డినెన్స్ స్థానంలో ఈ బిల్లును తీసుకరావడం జరిగింది, దీన్ని అందరూ బలపరచవలసిన అవసరం వుంది. నరసింహయ్యగారు దీంట్లో constitutional defect వుందన్నారు. కాని Art.309 లో ఏవిధమైన ఆదేశాలున్నాయో వాటిని ఎక్కడా కుడా ఉల్లంఘించే పరిస్థితి లేదు. గతంలో ఇచ్చిన ఆర్డర్స్‌లో కొన్ని తప్పొప్పులుండవచ్చు, వాటిని సవరించడానికి ఈ బిల్లును తీసుకరావడం జరిగింది కాబట్టి దీన్ని సమర్థించవలసిన అవసరం వుంది. పెద్దలు శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుగారు కూడా ఈ బిల్లు చక్కగా వుందని, అన్నీ ఆలోచించి ప్రభుత్వం ఈ బిల్లును తీసుకొచ్చిందని, ఈ బిల్లును తీసుకొచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందించడం జరిగింది. నరసింహయ్యగారు ఏదో ట్రేడ్ యూనియన్ యాక్టివిటీస్‌లో ఎక్కువగా తిరుగుతుంటారు కాబట్టి అదే దృక్పథంతో ఆలోచిస్తున్నారు. కాని వారు కూడా దీనిలోని విషయాలను అర్థం చేసుకుని దీన్ని సపోర్టు చేయవలసిందిగా కోరుతున్నాను. రా.7.50

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, పెద్దలు వెంకటరెడ్డిగారి లాంటి వారికి నేను చెప్పకూడదు. The Constitution of India is clyster clear that equal opportunities for all and equality before the Law. మీరు 1983 నుంచి 1995 వరకు ఇచ్చిన వాళ్లు ఎంత మంది? 95 నుంచి 2001 వరకు ఇచ్చిన వాళ్లు ఎంత మంది? ఈ మధ్యన పోయినోడు ఏమి పుణ్యం చేశాడు, కొసకు వచ్చినోడు ఏమి పాపం చేశాడు? ఒకవేళ పాపం పుణ్యం మీద మీకు నమ్మకం వుంటే నాకు లేదు. Why there is discrimination? Is it not a violation of rights f the individuals.

శ్రీ గాదె వెంకటరెడ్డి : మేము అంటున్నది కూడా అదే, డిస్క్రిమినేషన్ ఉండకూడదనే అంటున్నాం . There cannot be discrimination between the Grade - II Pandits and other employees in the Government. ఉదాహరణకు బిఇడి పోస్టులకే పిలిచారు లేదా సెకండ్ గ్రేడ్ పోస్టులకే పిలిచారు అనుకుందాం . బిఇడి అర్హత గల అభ్యర్థి సెకండ్ గ్రేడ్ పోస్టుకు సెలెక్ట్ అయి, నాకు బిఇడి క్వాలిఫికేషన్ వుంది, నాకు బిఇడి స్కేల్ ఇవ్వమంటే ఇదెక్కడి న్యాయం? You cannot give double benefit to a single employee while discriminating the other Government Employees. It is unconstitutional I can say. Uniformity should be there. It is not desirable to incur about Rs. 350 crores causing a financial burden to the State Exchequer by giving promotions to the Language Pandits. This is not good. So far as I am concerned, the Constitution of India has never said. It is the Order of the Government and it was also questioned in the Court of Law and the same thing was upheld by the Court.

శ్రీ నోముల నరసింహయ్య : అధ్యక్షా, నేను ఎవరికో ఏదో చెప్పాలని కాదు. పెద్దలు వెంకటరెడ్డిగారికి నేను చెప్పేదేమంటే రాజ్యాంగం ముందు అందరూ సమానులే, అందరికీ సమాన హక్కులు కావాలని చెప్పాను. అయితే ఈ బిల్లుతో అందరికీ సమానత్వం వస్తుందని చెప్పారు. వారు చాలా తెలివైన వారు. ఒక గీత అక్కడ గీసి దాన్ని చెడపకుండా చిన్న గీత చేయమన్నారట, దాన్ని చెరపకుండా చిన్న గీత గీయడమెలా అని అక్కడున్న వారందరూ పరేశాన్ అవుతున్నారు. అయితే వారి లాంటి పెద్ద మనిషి పోయి దాని ప్రక్కనే మరొక పెద్ద గీత గీశారు, అది చిన్నదైపోయింది, ఇది పెద్దదైంది. అంత తెలివిగా చెప్పగలరు వారు. ఇక్కడ కొంతమంది ఇండివిడ్యువల్స్‌కు ఇబ్బంది కలుగుతోంది. ఈ విషయంలో మీరు ఎక్కువ కామెంట్ చేయకపోతే గౌరవప్రదంగా వుంటుందని నా అభిప్రాయం .

డా. కె. నగేష్ : అధ్యక్షా, మేము ఈ బిల్లును సమర్థిస్తూనే ఒక మాట చెప్పదలుచుకున్నాం . ఒకరే రెండు బెనిఫిట్లు పొందకూడదన్నదే ఈ బిల్లు యొక్క ఉద్దేశ్యం . అయితే నేను ఒకటే చెబుతున్నాను. 1983లో డిపార్టుమెంటులో వున్నటువంటి వారు రాజ్యాంగాన్ని సరిగా అర్థం చేసుకోలేదా? లేకపోతే రాజ్యాంగాన్ని అర్థం చేసుకున్న వాళ్లు డిపార్టుమెంటులో లేరా? 20 సంవత్సరాలు ఇంత మంది ఎన్నో రకాలుగా సుప్రీంకోర్టు, హైకోర్టు, బెంచ్‌లు తిరగవలసిన అవసరం ఏర్పడింది. నెక్స్ట్ ఎవరు బిల్లు తయారు చేసినా అక్కడ వుండే వాళ్లను రిస్క్‌లోకి వచ్చే విధంగా మీరు తీసుకొస్తే తప్పు ఇది కాదు. ఇంత చిన్న

పుస్తకమైన రాజ్యాంగాన్ని 50 సంవత్సరాల నుంచి మనం సరిగా అర్థం చేసుకోలేకపోతున్నాం . చదివింది ఇంప్లిమెంట్ చేయలేకోతున్నాం . ఈ చట్ట సభల ద్వారా ప్రజలకు సమాన న్యాయం చేయలేకపోతున్నాం కాబట్టి ఎవరైతే ఈ బిల్లును తయారు చేస్తారో వాళ్లను కూడా సిస్టమేటిక్‌గా రిస్క్‌లోకి తీసుకుంటే తప్ప ఇలాంటి బిల్స్ అమెండ్‌మెంట్స్‌కు రావని, ఇలాంటి అమెండ్‌మెంట్స్ లేకుండా చక్కగా పోగలమని ఆశిస్తున్నాను. ఇదొక్కటే కాదు ప్రతి దాంట్లో కూడా ఇలాగే జరుగుతోంది. అడ్మినిస్ట్రేటివ్ పోస్టులను, టీచింగ్ పోస్టులను సెపరేట్‌గా చేస్తే ఇలాంటి భేదాభిప్రాయాలు రావు. రెగ్యులర్‌గా టీచింగ్‌సైడ్‌లోనే పోయే వాళ్లకు వారి డిగ్రీస్ ను బట్టి ఇన్‌సెంటివ్స్ ఇస్తే ఇవ్వవచ్చు గాని, డిగ్రీలు పెరిగిన తర్వాత వారు అడ్మినిస్ట్రేటివ్ పోస్టులకు రావడం వల్ల ఇక్కడ కాంపిటీషన్ వచ్చి వందల మంది, వేల మంది, లక్షల మంది బెనిఫిట్ పొందడానికి అవకాశం ఏర్పడుతుంది. కాబట్టి మెడికల్, ఇంజినీరింగ్, లా ఈ విధంగా ఏ డిపార్టుమెంటులోనైనా అడ్మినిస్ట్రేటివ్ పోస్టులను సెపరేట్‌గా, అకాడమిక్ కెరీర్ కోసం వేరే రకంగా పెడితే ఇలాంటి భేదాలు రావని నా అభిప్రాయం . ఇలాంటి చట్టాలు అన్ని డిపార్టుమెంటుల్లో వున్నాయి. 50 సంవత్సరాల నుంచి మనం ఇంకా బ్రిటిష్ పద్ధతులనే పాటిస్తున్నాం . కాని మనం ఈనాడు అమెరికన్ సిస్టంలో ఎంటర్ అయ్యాం . బ్రిటిష్ స్కూల్‌ను వదలేసి పది, పదిహేను సంవత్సరాలు అవుతోంది. అయినా మనం ఇంకా బ్రిటిష్ స్కూల్‌లోనే వున్నాం . అమెరికన్ స్కూల్స్‌కు అనుగుణంగా మన చట్టాలను చేయవలసిన అవసరం వుంది . దీన్ని చట్టబద్దంగా చేస్తే ఇంకా మంచి అవకాశాలు వస్తాయని తెలియజేస్తూ ఈ బిల్లును టిఆర్ఎస్ పార్టీ తరపున పూర్తిగా సమర్థిస్తున్నాం .

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, సీనియర్ శాసనసభ్యులు శ్రీ రాజేశ్వరరావుగారు వాస్తవాలను ఈ సభ ముందు ఉంచడం జరిగింది. 1983లో దూరదృష్టి లేకుండా జీ.ఓ. నెం . 330 ను జారీ చేయడం జరిగిందని వారు చెప్పారు. వారి అభిప్రాయంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. దాని ఫలితంగా ఈరోజు ఈ బిల్లును మనం ప్రవేశపెట్టడం జరిగింది. తర్వాత గౌరవ సభ్యులు నోముల నరసింహయ్యగారు మాట్లాడుతూ, ఈ బిల్లును నల్ల చట్టంగా అభివర్ణించారు. అధ్యక్షా, వారు ఎంఏ, ఎల్ఎల్‌బి చేశారు, నాకు ఓనమాలు రావు . నాకు సంబంధించినంత వరకు వాస్తవంగా ఆనాడు ఏమి జరిగిందో తెలుసుకుని సభ ముందు వుంచగలనే కాని ఈ చట్టం తెచ్చింది నేను కాదు. అయితే ఈరోజు చాలా మందిలో ఒక అభిప్రాయం ఏర్పడింది. బయట చోటు చేసుకున్న అలజడి, అలాగే ఉపాధ్యాయులు చేస్తున్న ఆందోళన వల్ల – వాళ్లకు ప్రభుత్వం వల్ల ఏదో అన్యాయం జరిగిపోతోంది, దాన్ని అరికట్టాలనే ఆలోచనతో చాలా మంది శాసనసభ్యులు ఈరోజు సభ ముందుకు తమ అభ్యంతరాలను తీసుకరావడం జరిగింది. అయితే మనం గనుక జీ.ఓ.330 ను నిర్ణాయక తేదీ అన్నది లేకుండా అమలు చేసే పక్షంలో రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులన్నీ కూడా ఈరోజు సంక్షోభంలో పడతాయి. ఈ బిల్లు రాజ్యాంగపరంగా లేదని నోముల నరసింహయ్యగారు చెప్పారు. అయితే ఈ బిల్లును రాజ్యాంగానికి లోబడే సభలో ప్రవేశపెట్టడం జరిగింది. కేవలం విద్యార్హతలే ప్రాతిపదిక కాకుండా పై పదవులకు వర్తించే స్కేల్స్‌ను ఇవ్వడం మొదలు పెడితే మనం సంక్షోభానికి గేట్లు తీసిన వారమవుతాం . ఒకసారి గేట్లు తీసిన తర్వాత ఇక ఆ ప్రవాహం ఎక్కడి వరకు పోతుందో, ఎక్కడ ఆగుతుందో మనకు తెలియదు. పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా సమానత లోపించి, మిగతా వారి పట్ల వివక్షత చూపించి, గ్రేడు–2 భాషా పండితులకు ప్రత్యేక పీట వేయడం న్యాయం కాదని భావించడం వల్లనే ఈరోజు ఈ బిల్లు తీసుకరావడం జరిగింది. నోముల నరసింహయ్యగారు చెప్పినట్లు మేము గ్రేడు–2 భాషాపండితులకు ఈరోజు అన్యాయం చేయడం లేదు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ ఇంక్రిమెంట్ అన్నది వుంది. 1982లో వారు కోరినపుడు వారికి ప్రమోషన్స్ లేవు, ఈ ఇంక్రిమెంట్లు లేవు, అందువల్ల వాళ్లు తమ అభ్యర్థనలను ప్రభుత్వ దృష్టికి తీసుకరావడం జరిగింది. మాకు కూడా ప్రమోషన్స్ ఇవ్వండి, మా విద్యార్హతలను గుర్తించి మాకు ఏదైనా సహాయం చేయండంటే, వారిని ప్రభుత్వం తరపున ఆదుకోవడానికి ఆరోజు స్కూల్స్ సంఖ్య తక్కువగా వుంది, టీచర్స్ సంఖ్య కూడా తక్కువగా వుంది, వారికి కావలసిన ప్రమోషన్స్ ఇచ్చే పరిస్థితుల్లో లేము గనుక వారికి ఈ విధమైన జీ.ఓ. తీసుకొచ్చి ఒక వెసులుబాటు కల్పించడం జరిగింది. గ్రేడ్–1 భాషా పండితులకు ఒక విద్యార్హత వుండేది, గ్రేడ్–2 భాషా పండితులకు మరొక విద్యార్హత వుండేది . వీరికి ప్రమోషన్ రాలేదు కాబట్టి అర్హత ఆధారంగా గ్రేడ్–1 గా మనం భావించామని చెప్పి ఒక కట్ ఆఫ్ డేటును పెట్టడం జరిగింది. పది సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్నా, పదిహేను సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్నా వారికి ప్రత్యేకమైన వెసులుబాటు

కూడా కల్పించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో వున్న వారికేవైతే వున్నాయో అవన్నీ కూడా వీరికి వర్తిస్తున్నాయి. గ్రేడు-2 భాషా పండితులకు ఈరోజు అన్నీ కూడా వర్తింపజేస్తున్నాం . కనుక ఇపుడు మనం జీ.ఓ. 330 ను వర్తింపజేస్తే రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులో వున్న ఇతరులకు ఒక న్యాయం, భాషా పండితులకు ఒక న్యాయం చేసిన వాళ్లం అవుతాం . ఇది వివక్షత క్రిందకు వస్తుందనే ఆలోచనతో, వివక్షణ రాజ్యాంగ విరుద్ధం కాదా అని ప్రశ్నిస్తూ, ఈ ప్రభుత్వ ఉద్యోగులను కూడా సమానంగా చూడాలనే మా ప్రయత్నానికి మీరందరూ సహకరించాలని సభ్యులందరినీ కోరుతున్నాను. 1983, ఆగస్ట్10 నాడు జీ.ఓ. 330 ను జారీ చేసే ముందు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని వేయడం జరిగింది. అన్ని రకాల పరిశీలనలను జరిపిన తర్వాతే జీ.ఓ.330 ను జారీ చేసినట్లు రికార్డుల్లో వుంది.

రా.8.00

ఈ జి.ఒ. భవిష్యత్తులో సంక్షోభం కలిగించకూడదని, ఇది చెడు సాంప్రదాయానికి దారితీయకూడదని నిర్ణాయక తేదిని నిర్ణయించడం జరిగింది. ఆ నిర్ణాయక తేదిని అమలు చేయాలని ప్రభుత్వం భావించింది. ఆ మేరకు చర్యలు తీసుకోవడం జరిగింది. కొంతమంది భాషా పండితులు జి.ఒ.330 నిర్ణాయక తేదిని ఎత్తి వేయాలని కోర్టుకు వెళ్లడం జరిగింది. ప్రభుత్వానికి భాషా పండితులకు అన్యాయం జరగడం లేదని అన్యాయం చేయలేదని మనవి చేస్తున్నాను. ఎంతమంది భాషా పండితులున్నారని నర్సింహయ్యగారు అడిగారు. 56,750 మంది భాషా పండితులున్నారని చెప్పాను. చట్టం ముందు అందరూ సమానులే. జి.ఒ.330ని అమలు చేస్తే వివక్షతకు దారితీస్తుంది. అందుకు ఈ బిల్లు తేవడం జరిగింది. వెంకటరెడ్డిగారు మాట్లాడారు. అధికారుల సలహా మేరకు మాత్రమే ఈ చట్టం రూపకల్పన కాలేదు. ప్రభుత్వం దృష్టి , ప్రజా హితాన్ని దృష్టిలో ఉంచుకొని 1983లో మంత్రి మండలి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. నగేష్‌గారు అడిగారు. పాఠశాల విద్య నుండి పరిపాలన పోస్టు లను విడిగా ఉంచాలని అన్నారు. నేను కూడా ఏకీభవిస్తున్నాను. నేను చెప్పిన దానికి అందరికి కొంత విసుగు కనిపించినా నాకు ఐదు నిమిషాలు టైము ఇవ్వండి . 1982 నుండి చరిత్ర మొత్తం చెబ్ప బోతున్నాను. అందరికీ తెలియాలి. ఏమైనా సవరణలు చేయమంటే చెబుతాను. ఒక నేరారోపణ చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవలసిన అవసరం ఉంది. ఇది కేవలం భాషా పండితులకు ప్రభుత్వం అన్యాయం చేస్తుంది. ప్రభుత్వ ఆర్థిక భారాన్ని తగ్గించడానికి చేస్తుందని ఆరోపిస్తున్నారు. కాని అది వాస్తవం కాదు. దీని వెనుక ఎంత చరిత్ర ఉందో అందరికీ తెలియాలి. మీరు పర్మిషన్ ఇస్తే చెబుతాను. సభ్యులంతా అర్థం చేసుకోండి. నా భావనతో ఏకీభవిస్తూ ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డిః అధ్యక్షా, సెకండ్ గ్రేడ్ హిందీ పోస్టులు తగ్గించారా, లేదా? ఎన్ని ఉన్నాయి? హెచ్‌పి గ్రేడ్‌ను తగ్గించి అబ్‌సార్బ్ చేశారా? దానికి సంబందించి జవాబు రాలేదు. యుపిసిలు హింది పండిట్సు లేరు. గతలో మూడవ తరగతి నుండి హిందీ ఉండేది. ఈ పోస్టులు తగ్గించడం వల్ల ఈ పరిస్థితి వచ్చిందని నా అభిప్రాయం .

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్‌గారు చాలా మృదువుగా చెప్పారు. మీరు చెప్పిన 56,750 మంది హిందీ పండిట్సు గ్రేడ్-2 ఎన్ని పాఠశాలల్లో పని చేస్తున్నారు? మీరు చెబుతున్న లెక్క రు.399కోట్లు ఏరియర్స్‌కు సంబంధించి పేమెంట్‌కు సంబంధించి సంవత్సరానికి రు.63 కోట్లు రికరింగ్ ఎక్స్‌పెండిచర్ . వాటన్నిటితో నాకు నిమిత్తం లేదు. మీరు చేస్తున్న చర్య వల్ల ఇప్పటి వరకు ఇచ్చిన వారికి ఎక్కువై వీరికి తక్కువ అవుతుందా, లేదా 1982 నుండి 1985 వరకు ఇంకా కొంత ఇచ్చారా, లేదా. 1985 నుండి ఉత్తగా వదిలి వేశారా? మిగిలిన వారు అడుగుతున్నారా? ఇది రికరింగ్ ఎక్స్పెండిచర్ పెరుగుతుందా? కొంతమంది సుప్రీంకోర్టుకు వెళ్లి ఉంటారు. ఇది ప్రభుత్వోద్యోగుల మీద పడుతుంది ఎలా? ఇటీజ్ ఓన్లీ ఎ డిపార్ట్‌మెంట్ బిలాంగ్స్ టు స్కూల్ ఎడ్యుకేషన్. పండిట్సుకు సంబంధించింది. ఇది వారికి అమలు చేయవలసిందని ఎలా చెబుతున్నారు. ఎలా వారు క్లెయిమ్ చేస్తారో క్లియర్ చేయండి.

శ్రీ మతి ఎన్.రాజ్యలక్ష్మిః ఇప్పటి వరకు చాలా క్లియర్‌గా చెప్పాను. నర్సింహయ్యగారి ఆవేదన అర్థం కావడం లేదు. నిర్థారణ తేది లేకుండా జి.ఒ.ని అమలు చేసి 82 తరువాత కూడా కట్ ఆఫ్ డేట్ పెట్టి ప్రమోషన్ను పొందడానికి వారి విద్యార్హతను గుర్తిస్తూ జి.ఒ. అమలు చేయమని చెప్పడం జరిగింది. విద్యార్హతను బట్టి స్కేల్ పెంచుకుంటూ పోతే అటెండర్ ఉద్యోగానికి కూడా డబుల్ గ్రాడ్యుయేట్ వస్తాడు . అతనికి అటెండర్‌గా జీతం ఇస్తామా? లేక డబుల్ గ్రాడ్యుయేట్‌గా జీతం ఇస్తామా? నేను చెప్పిన రు.300కోట్లు చిల్లర అందరికి ఇవ్వాలని కాదు. 82 నుండి కట్ డేట్ ఆఫ్ పెట్టి అమలు చేస్తే ఇప్పుడు రిటైర్ అయిన వారికి కూడా పే చేయవలసి ఉంటుంది. వారు కూడా లేవలేని పరిస్థితిలో ఉన్నా జీతం వస్తుందని అంటే పరిగెత్తుకు వచ్చే పరిస్థితి ఉంది. ఇది చేయాలంటే 82 నుండి ఉన్న ఉద్యోగస్తులకు అందరికీ ఇవ్వాలంటే ఆ డేట్ వరకు ఇవ్వడం జరిగింది. నర్సింహయ్యగారు తృప్తి చెందలేదు. మిగతా వారు విసుగు చెంది ఉన్నారు. ఆ రోజు తీసుకున్న జిఒ వల్ల అది అప్పటికి పరిమితము. కాని 22 సంవత్సరాల చరిత్ర కావాలంటే సమయం చాలదు. ఆ రోజు తీసుకున్న నిర్ణయం సాధ్యం కాదు. ప్రభుత్వం మీద ఉన్న భారాన్ని తగ్గించాలని ఈ జిఒ తెచ్చాము. ఈ అసమానతలు తగ్గించి అందరికి సమానంగా వర్తించేలా చేయాలని తీసుకువచ్చాము. దీనిని సహృదయంతో సమర్థించాలని కోరుతున్నాను.

## 5. 2004, ఆంధ్రప్రదేశ్ రెండవ గ్రేడు భాషాపండితుల (వేతన స్కేలు క్రమబద్ధీ కరణ)బిల్లు

(ఆమోదించబడినది)

CHAIRMAN: Now the Statutory Resolution is before the House.

(Pause)

The Motion was adopted and the Statutory Resolution was lost.

THE ANDHRA PRADESH LANGUAGE PANDITS GRADE-II (REGULATION OF SCALE OF PAY) BILL, 2004

**CHAIRMAN:** The question is:

"That the Andhra Pradesh Language Pandits Grade-II (Regulation of Scale of Pay) Bill, 2004 be taken into consideration"

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 6, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

**CHAIRMAN: There are no amendments to the Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.**

(Pause)

Clauses 2 to 6, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SMT. N. RAJYA LAKSHMI: Mr. Chairman, Sir, I beg to move:

"That the the Andhra Pradesh Language Pandits Grade-II (Regulation of Scale of Pay) Bill, 2004 be passed".

CHAIRMAN: The question is:

"That the the Andhra Pradesh Language Pandits Grade-II (Regulation of Scale of Pay) Bill, 2004 be passed".

(Pause)

The Motion was adopted and the Bill was passed.
రా.8.10

శ్రీ నోముల నర్సింహయ్య: మా అడ్వకేట్ బల్ల విరగొట్టారని తెలిసినా, కేసు ఓడిపోయారన్నట్లు ఉంది. వారికి మెజారిటి ఉంది. వారు పాస్ చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. కాగల కార్యాన్ని గంధర్వులే నిర్వహించునట్లు, సుప్రీం కోర్టే చూసుకుంటుంది. ప్రభుత్వం ఈబిల్లుని అన్యాయం చేస్తూ, వారికున్న మెజారిటి తో పాస్ చేసుకుంటున్నందుకు సి.పి.ఐ.యం., పార్టీ పక్షాన ప్రొటెస్ట్ తెలుపుతూ, కూర్చుంటున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: వాస్తవంగా ఈబిల్లులో అసలు ఆ ఉత్తర్వుకాన్నా మొదలు, పర్మిషన్ ఇచ్చిన తరువాత చెల్లించాలని స్పష్టమైన సమాచారం లేదు. దీనితో సుప్రీం కోర్ట్ రెవ్యూ పిటీషన్ కొట్టేసిన తరువాత ఈబిల్లు తరువాత అయినా కూడా పోవడానికి అవకాశాలు ఉన్నాయి. అందువల్ల ఈబిల్లుని
సి.పి.ఐ. పార్టీ తరఫున ప్రొటెస్ట్ చేస్తున్నాము.

## ప్రభుత్వ బిల్లు

## 2004, ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా సంఘాలు (సవరణ) బిల్లు

(ప్రతిపాదించబడినది)

SRI J.C.DIWAKAR REDDY: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh District Planning Committees Bill, 2004 be taken into consideration"

నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఇప్పుడు సమయం 8 గంటలయింది. ఇది పెద్ద బిల్లు.

శ్రీ కె. రోశయ్య: లోకల్ బాడీస్‌ని ఎంపవర్ చేయడానికి ఉద్దేశించిన బిల్లు. దయచేసి తరువాత ఆ రకమైన ఆలోచనలో ఉన్న వారు ఉన్నారు. ఇప్పుడు సమయం 8.15 అయింది. ఇబ్బంది పడడం మా ఉద్దేశ్యం కాదు. మాకు వాస్తవం చెప్పాలంటే, ఒక్కోక్కరికి మూడు, నాలుగు ప్రోగ్రామ్స్ ఉన్నాయి. లెజిస్లేటివ్ బిజినెస్ ఇంపార్టెంట్ కాబట్టి, వారందరికి ఇక్కడి నుండే నమస్కారం పెట్టి రాలేకపోతున్నామని చెబుతున్నాము. ఈ ఒక్క బిల్లు కొద్ది సేపట్లో అవుతుంది. పెద్దగా చర్చకి ఆస్కారం ఉండేది కాదు. ఈ ఒక్క బిల్లు మనం ఉదయం అనుకున్నాము. ప్రభుత్వ బిజినెస్. రేపు ఆఖరి రోజు. గవర్నమెంట్ బిల్లు చేపట్టడానికి పెద్దగా అవకాశం ఉండదు. అనేక అంశాలు ఉంటాయి. రేపు దీనిని పోస్ట్‌పోన్ చేసుకునే దానికన్నా ఈ రోజు ఈ ఒక్క బిల్లును స్పెషల్ కన్సిడరేషన్‌తో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావుః గౌ.న ఆర్ధిక శాఖామాత్యులతో నేను ఏకీభవిస్తున్నాను. పెద్ద సమస్య కాదు. మంచి బిల్లు. సానుకూలంగా మాట్లాడాలి. వివరాలు మాట్లాడకపోతే బిల్లు క్రింద మన చేసే చట్టం ఉపయోగపడదు. మంత్రిగారికి సరయిన సలహాలు చెప్పడానికి సమయం కావాలి. బిల్లు అనుకూల వ్యతిరేకతలు ప్రక్కన పెడితే ఈ సమస్య చాలా ముఖ్యమైనది. దీని మీద టైమ్ తీసుకోవాలి. అప్పుడు చర్చిస్తే బాగుంటుంది. రెండవది, మన శాసనసభ సెక్రటేరియట్‌కి మనవిచేస్తున్నాను. ఈ ఫార్మ్ అందచేయడంలో కొద్దిగా తొందరపాటుగా చేస్తున్నారని అనుకుంటున్నాను. మనది చాలా చారిత్రాత్మకమైన శాసనసభ. ఈ బిల్లు మూవ్ చేసేది సెక్రటరి గారు కాదు. మొదలు మంత్రిగారు మూవ్ చేయాలి. మంత్రిగారి పేరు మొదలు ఉండాలి. అది లేకపోవడం జరిగింది. ఈబిల్లు ఫార్మ్ ఆదరాబాదరాగా అచ్చు వేసి ఇచ్చినట్లు ఉంది. కొద్దిగా దీని స్వరూపం మార్చి చక్కగా పెట్టమంటున్నాను. రేపటి వరకూ సమయం తీసుకోమని చెబుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః తమరి ద్వారా రోశయ్యగారికి సబ్మిషన్. ఇప్పుడు రా.8.15 అయింది. ఉద్ధేశ్యాలు, కారణాలు చూస్తే రెండు పేజీలు ఉన్నాయి. వీరన్నీ స్థానిక సంస్థలకు అధికారాలు ఇవ్వమన్నారు. అత్రుత వారికి ఉంది. దానికిగాను వారిని స్వాగతిస్తున్నాము. ఆరు నెలలు అయింది. స్థానిక సంస్థలకు ఇస్తామన్న ఇతరత్రా అంశాలలో 20 ఇవ్వమంటున్నాము. దీనికేమి తొందర లేదు. రోశయ్యగారు పెద్ద మనిషి చెప్పారు. వారిని మేము గౌరవిస్తాము. మాకు ఇది బుర్రకు ఎక్కడం లేదు. ఏమి చర్చ చేయాలి , స్థానికంగా ఎలా ఉపయోగం ఉండేది, ఏ రకంగా ఉపయోగం ఉంటుందిఅని మన బుర్ర దీనిలో వాడతామంటే లేదు. కాస్త చూడవలసిన అవసరం ఉంది.

శ్రీ చాడా వెంకటరెడ్డిః రాజ్యాంగ సవరణ 73,74 ద్వారా పంచాయితీలకు మునిసిపాలిటీలకు రావలసిన హక్కులు ఉన్నాయి. 29 అంశాలు పంచాయితీలకు, 18 అంశాలు మున్సిపాలిటీలకు రావలసినవి అనేక అంశాలు యాక్ట్‌లో ఉన్నాయి. బిల్లుకి సంబంధించి క్షుణ్ణంగా చర్చించవలసిన అవసరం ఉంది. దీనిని తరువాత ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డిః ఇది గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందులో పెద్దగా చర్చించవలసింది ఏమీ లేదు. కొద్దిగా మార్చాము. అంతే తప్ప రేపు కాదు, ఈ రోజే దయచేసి టేకప్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. రాములుః తమ ద్వారా కోరేదేమంటే, ఈ బిల్లుని ప్రవేశపెట్టాలనీ, దీనిని ఆమోదించాలని మనవిచేస్తున్నాను.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e. on Friday, the 17th December, 2004)